www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

తెలంగాణ నుంచి లోక్‌సభ బరిలో 525 మంది!
13

సికింద్రాబాద్‌లో అత్యధికంగా 45 మంది
ఆదిలాబాద్‌లో అత్యల్పంగా 12 మంది
ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

ఆరో దశ నోటిఫికేషన్ విడుదల
7 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో..
57 స్థానాలకు మే 25న ఎన్నికలు
6 వరకు నామినేషన్ల స్వీకరణ.. 9న ఉపసంహరణ

కాంగ్రెస్‌కు మరో షాక్!
12

నామినేషన్ ఉపసంహరించుకొని
బీజేపీలో చేరిన ఇండోర్ అభ్యర్థి అక్షయ్ బమ్
తప్పుకొన్న ఇండిపెండెంట్లు.. ఇక సీటు బీజేపీదే!

మంగళవారం | 30-4-2024 | పేజీలు: 14 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 22 సంచిక (Issue) : 31
శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంతరుతువు, చైత్రమాసం, బహుళపక్షం; తిథి: షష్ఠి ఉ. 7.05, సప్తమి తె. 5.45 వరకు; నక్షత్రం: ఉత్తరాషాఢ తె. 4.09 తదుపరి శ్రవణం; వర్జ్యం: మ.12.31-2.04; దుర్ముహూర్తం: ఉ.8.24-9.15, రా.10.14-10.58; అమృతఘడియలు: రా.9.53-11.27; రాహుకాలం: మ.3.00-4.30; సూర్యోదయం: 5.53; సూర్యాస్తమయం: 6.31
వరంగల్
Warangal | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

1న ఢిల్లీకి రండి

అమిత్ షా డీప్‌ఫేక్ వీడియో కేసులో సీఎం రేవంత్‌కు ఢిల్లీ పోలీసుల సమన్లు

ఉపయోగించిన ఫోన్లు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలను తీసుకురావాలని సూచన
నోటీసులకు భయపడేది లేదు: రేవంత్
రేవణ్ణ కేసు నుంచి మళ్లించడానికే: టీపీసీసీ
15 రోజులు సమయం కోరాం: లీగల్‌సెల్
రేవంత్‌ను కోర్టుకీడుస్తాం: కిషన్‌రెడ్డి


గాంధీభవన్‌లో కాంగ్రెస్ నేతలకు నోటీసులిస్తున్న ఢిల్లీ పోలీసులు

న్యూఢిల్లీ/హైదరాబాద్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): రిజర్వేషన్లు రద్దుచేస్తామంటూ అమిత్‌షా చెప్పినట్లుగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన డీప్‌ఫేక్ వీడియో కేసు దర్యాప్తులో భాగంగా.. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని విచారించాలని ఢిల్లీ పోలీసులు నిర్ణయించారు. సోమవారం ఈ మేరకు రేవంత్‌రెడ్డికి నోటీసులు జారీ చేశారు. బుధవారం(మే 1న) ఉదయం 10.30కు ఢిల్లీలోని ఇంటెలిజెన్స్ ఫ్యూజన్ అండ్ స్ట్రాటజిక్ ఆపరేషన్స్ సెల్(ఐఎఫ్ఎస్‌వో) ఇన్‌స్పెక్టర్ నీరజ్ చౌదరి ఎదుట విచారణకు హాజరవ్వాలని ఆ నోటీసుల్లో ఆదేశించారు. విచారణకు వచ్చేప్పుడు రేవంత్ వినియోగించే మొబైల్ ఫోన్‌తోపాటు.. అన్ని ఎలక్ట్రానిక్ ఉపకరణాలను తీసుకురావాలని సూచించారు. రేవంత్‌తోపాటు.. అమిత్‌షా ఫేక్ వీడియోను షేర్ చేసిన మరో నలుగురు కాంగ్రెస్ నేతలకు కూడా ఢిల్లీ పోలీసులు సమన్లు జారీ చేశారు. వీరిలో కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి మన్నె సతీశ్, సోషల్ మీడియా బృందంలోని నవీన్, శివకుమార్, తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి అస్మా తస్లీమ్ ఉన్నారు. వీరికి సంబంధించిన సమన్లను గాంధీభవన్‌లో టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ రామచంద్రారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సోషల్‌మీడియా, లీగల్‌టీమ్‌తో చర్చించారు. కాగా.. అమిత్‌షా ఫేక్ వీడియోను సీరియస్‌గా తీసుకున్న బీజేపీ, కేంద్ర హోం శాఖ చేసిన ఫిర్యాదు మేరకు

మిగతా 3వ పేజీలో...

ఏఐతో కాంగ్రెస్ కుట్ర
మా ప్రసంగాలను వక్రీకరిస్తూ వీడియోలు
బీజేపీని నేరుగా ఢీకొనలేక కుతంత్రాలు
ఈసీ వీటిని తీవ్రంగా పరిగణించాలి
12
ప్రజలు జాగ్రత్తగా ఉండాలి.. ఫిర్యాదు చేయాలి
ఎన్నికల ర్యాలీల్లో ప్రధాని మోదీ వ్యాఖ్యలు
కాంగ్రెస్‌ది దివాలా కోరు విధానం
తెలంగాణ, కర్ణాటకల్లోనూ అదే తీరు
సంపద పంపిణీ అర్బన్ నక్సల్ ఆలోచన: మోదీ



కర్ణాటకలో డర్టీ పిక్చర్

దేవెగౌడ మనవడు ప్రజ్వల్ రేవణ్ణ రాసలీలల సంచలనం
పెన్‌డ్రైవ్‌లో 2,976 అశ్లీల వీడియోలు.. జేడీఎస్‌లో కలకలం
ప్రజ్వల్ లీలలపై గత డిసెంబరులోనే పార్టీ
రాష్ట్ర అధ్యక్షుడికి బీజేపీ నేత దేవరాజె గౌడ 2 పేజీల లేఖ
ఐనా కూటమి కేటాయింపుల్లో భాగంగా అతనికి హాసన్ సీటు
బీజేపీ, జేడీఎస్‌పై విరుచుకుపడుతున్న కాంగ్రెస్
మోదీజీ.. ఇంకా మౌనమేనా: ప్రియాంక గాంధీ
ప్రజ్వల్ వ్యవహారంపై సొంత పార్టీ నాయకుల ధ్వజం
ఆయనపై సస్పెన్షన్ వేటు వేయాలని డిమాండ్

బెంగళూరు, న్యూఢిల్లీ, హైదరాబాద్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): కర్ణాటక రాజకీయాలను మాజీ ప్రధాని దేవెగౌడ మనవడి డర్టీపిక్చర్ కుదిపేస్తోంది! ఇప్పటికే ఒక దశ ఎన్నికలు ముగిసి, మే 7న మరో దశ ఎన్నికలకు సిద్ధమవుతున్న ఆ రాష్ట్రంలో.. దేవెగౌడ పెద్దకుమారుడైన రేవణ్ణ కొడుకు.. హాసన్ సిటింగ్ ఎంపీ అయిన ప్రజ్వల్ రేవణ్ణకు సంబంధించిన 2976 అశ్లీల వీడియోల వ్యవహారం పెనుసంచలనం సృష్టిస్తోంది. ఆ వీడియోల్లో వందలాది మంది సాధారణ మహిళలతోపాటు.. పలువురు ప్రభుత్వ ఉద్యోగినులు కూడా ఉన్నట్టు సమాచారం. ఆ వీడియోలన్నీ అతడి ఫోన్‌లో రికార్డ్ చేసుకున్నవే! ఎలా బయటపడ్డాయోగానీ.. ఆ వీడియోల పెన్‌డ్రైవ్‌లు కర్ణాటకలో

మిగతా 12వ పేజీలో...

టెన్త్ ఫలితాలు నేడే
ఉదయం 11 గంటలకు వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలను మంగళవారం విడుదల చేయనున్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఉదయం 11 గంటలకు విద్యా శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం టెన్త్ ఫలితాలను వెల్లడిస్తారు. విద్యార్థులు http://results.bse.telangana.gov.in, http://results.bsetelangana.org వెబ్‌సైట్ల ద్వారా తమ ఫలితాలను తెలుసుకోవచ్చు. కాగా, మార్చి 18వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు నిర్వహించిన పదో తరగతి పరీక్షలకు సుమారు 4.93 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు.



కండోమ్‌ల వాడకం ముస్లింల్లోనే అధికం
ఇలా చెప్పేందుకు సిగ్గుపడడం లేదు
మోదీ విమర్శకు అసదుద్దీన్ ఒవైసీ జవాబు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సంపదను లాక్కొని 'సంతానాన్ని ఎక్కువగా కంటున్న వారికి, చొరబాటుదార్లకు పంపిణీ చేస్తుందంటూ ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యపై మజ్లిస్ చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగిస్తూ ముస్లింలు ఎక్కువ మంది పిల్లలను కంటున్నారన్న ప్రధాని వ్యాఖ్యను ఖండించారు. దళితులు, ముస్లింలను ద్వేషించడమే మోదీ ఏకైక గ్యారెంటీ అంటూ విమర్శించారు. మోదీని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ "ముస్లింలు ఎక్కువ మంది పిల్లలను కంటున్నారంటూ ఎందుకు భయాందోళన కలిగిస్తున్నారు? మోదీ ప్రభుత్వం ఇచ్చిన గణాంకాల ప్రకారం ముస్లింల సంతాన సాఫల్య రేటు, జనాభా వృద్ధి రేటు తగ్గుతున్నాయి. ముస్లింలే ఎక్కువగా కండోమ్‌లు వాడుతున్నారు. ఇలా చెప్పడానికి నేనేమీ సిగ్గుపడడం లేదు. ముస్లింలు మెజార్టీగా మారుతారని మోదీ హిందువుల్లో భయం సృష్టిస్తున్నారు. ఎంతకాలం ఇలా ముస్లింల పట్ల భయం కలిగిస్తారు? మా మతం వేరే కావచ్చు. కానీ మేము ఈ దేశ వాసులమే" అని అన్నారు. దీనిపై బీజేపీగానీ, ప్రధానిగానీ ఇంతవరకు స్పందించలేదు.


కొత్తగూడెం సభలో అభివాదం చేస్తున్న నడ్డా, పార్టీ అభ్యర్థులు, నేతలు

కూటమి ప్రధాని అభ్యర్థి ఎవరు..?
జైల్లో కూటమి నేతలు హేమంత్ సోరెన్, కేజ్రీవాల్
అలాంటి వారికి అధికారమిస్తే పాలన ఎలా?
తెలంగాణలో కాంగ్రెస్ అసమర్థ పాలన
14
పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అవినీతి రాజ్యమేలింది
మానుకోట, కొత్తగూడెంలో సభల్లో బీజేపీ చీఫ్ నడ్డా
పక్కాగా ప్రచారం చేయాలని పార్టీ నేతలకు సూచన
కేసీఆర్.. ఢిల్లీకెళ్లి ఏం పొడుస్తారు?
మీ కూతురు చక్రం తిప్పింది చాలదా?: కిషన్‌రెడ్డి
బీజేపీలో చేరిన వెంకటేశ్ నేత, పెద్దిరెడ్డి


No. 752 /CWO/H&M/OU/2023. Dated:-12.05.2023.

NOTICE

It is hereby informed to all the P.G. Boarders of University Hostels and Messes that the University has declared Summer Vacation to the students and also there is a acute shortage of water and electricity in the University Hostels & Messes. The Messes will be closed w.e.f. 14.05.2023 (After Lunch) and will be reopened on

గత ఏడాది ఉత్తర్వుల్లోనూ నీరు, కరెంటు కొరతలను ప్రస్తావించిన చీఫ్ వార్డెన్

ఓయూ సెలవులపై రాజకీయ దుమారం!
మే 1 నుంచి 31 వరకు సెలవులు ఇస్తున్నట్లు చీఫ్ వార్డెన్ ఉత్తర్వులు
ఏటా ఇలాగే ఇస్తామని, నీటి, కరెంటు సమస్య ప్రస్తావిస్తామని వెల్లడి
నిరుటి ఉత్తర్వుల్లోనూ స్పష్టం.. **ఈ ఏడాది సెలవులపై కేసీఆర్ విమర్శ**
రాష్ట్రంలో విద్యుత్తు, తాగునీటి కొరతకు నిదర్శనమంటూ ట్వీట్
కొరత అవాస్తవం.. మీటర్ రీడింగ్‌లోనూ స్పష్టం
14
తప్పుడు ప్రకటన చేసిన అధికారికి షోకాజ్ నోటీసు
విద్యార్థులు ఖాళీ చేయనక్కర్లేదు.. నిశ్చింతగా చదువుకోండి: భట్టి



సుల్తానా అమీన్‌రెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం

రిజర్వేషన్లు ఉండాలంటే కాంగ్రెస్‌ను
గెలిపించండి
మోదీ 400 సీట్లు అడిగేది వాటిని రద్దు చేయడానికే
కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
నల్లధనం వెనక్కి తెచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షలు
వేస్తామని చెప్పిన మోదీ.. పైసా వేయలేదు
11
కర్ణాటకకు మోదీ ఖాళీ చెంబు తప్ప ఇచ్చిందేమీ లేదు
గుర్మిట్కల్‌లో ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి
హస్తం గూటికి గుత్తా కుమారుడు, సోదరుడు
కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సీఎం రేవంత్
కరీంనగర్, వరంగల్, చేవెళ్లలో నేడు సీఎం ప్రచారం
5న ఆదిలాబాద్, భువనగిరిలో రాహుల్ సభలు



'గ్లాసు'పై కుట్ర
ఓట్ల చీలికకు వైసీపీ పన్నాగం
కామన్ సింబల్‌గా మారిన గాజుగ్లాసు
జనసేన అభ్యర్థులందరికీ అదే గుర్తు
జనసేన లేని చోట్ల స్వతంత్రులకు
16 అసెంబ్లీ, 3 ఎంపీ స్థానాల్లో
గ్లాసును ఎంచుకున్న ఇండిపెండెంట్లు
ఏపీలో జనసేన అభిమానులను
గందరగోళపరిచే కుట్ర
10
పొద్దుపోయేదాకా అవకాశమిస్తూ
రిటర్నింగ్ ఆఫీసుల సహకారం!

కాళేశ్వరం 'కహానీ'-2
బీఆర్ఎస్ సర్కార్ తప్పు మీద తప్పు
కాళేశ్వరం నిర్మాణంలో భౌగోళిక, సాంకేతిక పరిశోధనలు సరిగా చేయలేదు
డీపీఆర్‌కు అసాధారణ మార్పులు చేశారు
4



భద్రాద్రి జిల్లా జిన్నెలగూడెంలో మామిడి చెట్టు నీడలో సేద తీరుతున్న పశువులు

వడదెబ్బకు ఒక్కరోజే 11 మంది మృతి
నిప్పుల కుంపటిని తలపిస్తున్న రాష్ట్రం
చాలా జిల్లాల్లో 45 డిగ్రీలకు పైనే ఉష్ణోగ్రతలు
నాలుగు రోజుల పాటు వడగాడ్పుల తీవ్రత

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)

రాష్ట్రం నిప్పుల కుంపటిలా మండిపోతోంది. ఎండలు ఠారెత్తిస్తున్నాయి. బయటే కాదు.. ఇంట్లో గోడలు, కింద బండలు కూడా వేడెక్కిపోతున్నాయి. ఉక్కపోత, ఎండ వేడితో జనం సతమతమవుతున్నారు. ఇక వడదెబ్బతో చాలా మంది ఆస్పత్రుల పాలవుతున్నారు. సోమవారం ఒక్కరోజే వడదెబ్బకు 11 మంది

మిగతా 14వ పేజీలో...






బిజినెస్

ఇప్పటికీ నగదే రారాజు

ఆర్థిక వ్యవస్థలో చలామణిలో ఉన్న నగదు రెట్టింపు

ఏటీఎంల నుంచి సగటున నెలకు రూ.1.43 కోట్లు విత్‌డ్రాయల్స్



న్యూఢిల్లీ: పెద్ద నోట్ల రద్దు, యూపీఐ చెల్లింపుల వంటి మార్పులెన్ని వచ్చినా.. దేశంలో ఇప్పటికీ కరెన్సీ నోట్లదే హవా. 2017 మార్చిలో ఆర్థిక వ్యవస్థలో రూ.13.35 లక్షల కోట్లుగా ఉన్న నగదు చలామణి (సీఐసీ) 2024 మార్చి నాటికి రూ.35.15 లక్షల కోట్లకు చేరడమే ఇందుకు సాక్ష్యం. బ్యాంక్ ఖాతాదారులూ, ఏటీఎంల నుంచీ పెద్ద మొత్తంలో నగదు విత్‌డ్రా చేస్తున్నారు. వీరు గత ఆర్థిక సంవత్సరం (2023-24) ఒక్కో ఏటీఎం నుంచి నెలకు సగటున రూ.1.43 కోట్ల వరకు నగదును విత్‌డ్రా చేశారు. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం (2022-23)తో పోలిస్తే ఇది 5.51 శాతం ఎక్కువని సోమవారం వెలువడిన 'సీఎంఎస్ కన్‌జంప్షన్ రిపోర్ట్' తెలిపింది. రూ.2,000 నోట్లలో 97.83 శాతం బ్యాంకుల్లో డిపాజిట్ అయినప్పటికీ దేశంలో నగదు వినియోగం పెరగడం విశేషం.

మెట్రోల్లో మరింత ఎక్కువ

దేశంలోని మెట్రో నగరాల్లో నగదు వినియోగం మరింత ఎక్కువగా ఉంది. 2022-23 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే మెట్రో నగరాల్లో ఏటీఎంల నుంచి నగదు విత్‌డ్రాయల్స్ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 10.37 శాతం పెరిగాయి. ఇదే సమయంలో సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో ఏటీఎంల నుంచి నగదు విత్‌డ్రాయల్స్ 3.94 శాతం, సెమీ మెట్రో ప్రాంతాల్లో 3.73 శాతం మాత్రమే పెరిగాయి.

ఈ రాష్ట్రాల్లో మరింత ఎక్కువ: దేశంలోని మిగతా ప్రాంతాలతో పోలిస్తే కర్ణాటకలో ఏటీఎంల ద్వారా పెద్ద మొత్తంలో నగదు విత్‌డ్రా చేస్తున్నారు. గత ఆర్థిక సంవత్సరం అక్కడి బ్యాంక్ ఖాతాదారులు ఒక్కో ఏటీఎం నుంచి నెలకు సగటున రూ.1.83 కోట్లు విత్‌డ్రా చేశారు. రూ.1.82 కోట్లతో ఢిల్లీ రెండో స్థానంలో, రూ.1.62 కోట్లతో పశ్చిమ బెంగాల్ మూడో స్థానంలో ఉంది. పెద్ద ఎత్తున యూపీఐ చెల్లింపులు జరుగుతున్నా.. ఏటీఎంల ద్వారా ప్రతి నెలా విత్‌డ్రా చేసే నగదు గత ఆర్థిక సంవత్సరం 5.51 శాతం పెరగడం విశేషం. పెరుగుతున్న నగదు చెల్లింపులు, పెరుగుతున్న వినియోగ ఖర్చులకు సంకేతమని నివేదిక తెలిపింది.

వడ్డీ వసూళ్లలో అడ్డదారులొద్దు

బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు ఆర్‌బీఐ ఆదేశం



ముంబై: వడ్డీల విషయంలో అనుచిత ధోరణులకు పాల్పడవద్దని బ్యాంకులు, ఆర్థిక సంస్థలను భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) ఆదేశించింది. ఒకవేళ ఇంతకు ముందే ఇలాంటి అనుచిత చర్యలకు పాల్పడి ఉంటే తగు దిద్దుబాటు చర్యలు చేపట్టి కస్టమర్ల నుంచి అదనంగా వసూలు చేసిన చార్జీలను వాపసు చేయాలని కోరింది. 2003 నుంచి నియంత్రిత సంస్థలకు (ఆర్‌ఈ) ఆర్‌బీఐ ఫెయిర్ ప్రాక్టీసెస్ కోడ్ కింద మార్గదర్శకాలు అందిస్తోంది. రుణచార్జీల విషయంలో వాటికి అవసరమైనంత స్వేచ్ఛ ఇస్తూనే వడ్డీ వసూళ్లపై స్పష్టత, పారదర్శకతలను ఈ కోడ్ ప్రోత్సహిస్తుంది. "2023 మార్చి 31వ తేదీతో ముగిసిన సంవత్సర కాలంలో ఆర్‌ఈలపై క్షేత్రస్థాయిలో నిర్వహించిన తనిఖీల్లో అవి వడ్డీ చార్జీల విషయంలో అనుచిత ధోరణులకు పాల్పడుతున్నట్టు తేలింది" అని ఆర్‌బీఐ తాజా సర్క్యులర్‌లో తెలిపింది. ఈ నేపథ్యంలో ఆర్‌ఈలన్నీ రుణ బట్వాడా, వడ్డీ రేట్లు, ఇతర చార్జీల నిర్ణయం విషయంలో తమ ధోరణులను సమీక్షించుకుని వ్యవస్థాపరమైన మార్పులు సహా అవసరమైన దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ సర్క్యులర్ తక్షణం అమలులోకి వస్తున్నట్టు ఆర్‌బీఐ తెలిపింది. కొన్ని సంస్థలు అనుసరిస్తున్న నిర్దిష్టమైన అనుచిత ధోరణులకు ప్రత్యేకంగా వెలుగులోకి తెచ్చింది. ఆర్‌బీఐ ప్రస్తావించిన కొన్ని అనుచిత ధోరణులివే...

- రుణగ్రహీతకు వాస్తవంగా రుణం బట్వాడా చేసిన తేదీ నుంచి కాకుండా రుణం మంజూరైన తేదీ నుంచి లేదా రుణ అంగీకారంపై సంతకాలు చేసిన తేదీ నుంచే వడ్డీ వసూలు చేస్తున్నాయి.
- చెక్కును తయారుచేసిన తేదీ నుంచే ముక్కు పిండి వడ్డీ వసూలు చేస్తూ ఆ తర్వాత ఎన్నో రోజులకు కస్టమర్ చేతికి చెక్కును అందిస్తున్నాయి.
- రుణం తిరిగి చెల్లించే సమయంలో కూడా ఏ తేదీతో అయితే రుణం తీరిపోయిందో అంతవరకు కాకుండా నెల మొత్తానికి వడ్డీ వసూలు చేస్తున్నాయి.
- కొన్ని కేసుల్లో ఆర్‌ఈలు ఒకటి లేదా రెండు వాయిదాలు అడ్వాన్స్‌గా వసూలు చేసినా పూర్తి రుణ మొత్తానికి వడ్డీ వసూలు చేస్తున్నాయి.

ఈ చర్యలేవీ స్వచ్ఛత, పారదర్శకత పరిధిలోకి రావని, ఇవన్నీ తమను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయని ఆర్‌బీఐ వ్యాఖ్యానించింది. ఆర్‌బీఐ బృందాల తనిఖీల్లో ప్రస్తావించిన ఈ తరహా కేసులన్నింటిలోనూ ఆర్‌ఈలు కస్టమర్ల నుంచి అదనంగా వసూలు చేసిన మొత్తాన్ని వాపసు చేయాలని ఆదేశించింది.

ఐవీఎంఏ ప్రెసిడెంట్‌గా కృష్ణ ఎల్లా

» వైస్ ప్రెసిడెంట్‌గా మహిమ దాట్ల

హైదరాబాద్: 'ది ఇండియన్ వ్యాక్సిన్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్' (ఐవీఎంఏ) కీలక పదవులకు ముగ్గురు తెలుగు తేజాలు ఎన్నికయ్యారు. భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ కృష్ణ ఎం ఎల్లా ప్రెసిడెంట్‌గా, బయోలాజికల్-ఈ (బీఈ) మేనేజింగ్ డైరెక్టర్ మహిమ దాట్ల వైస్ ప్రెసిడెంట్‌గా, భారత్ బయోటెక్ సీఎఫ్‌ఓ టీ శ్రీనివాస్ ట్రెజరర్‌గా ఎన్నికయ్యారు. వీరు రెండేళ్ల పాటు ఈ పదవుల్లో కొనసాగుతారు. ఐవీఎంఏ ప్రస్తుత డైరెక్టర్ జనరల్ డాక్టర్ హర్షవర్ధన్ అదే పదవిలో కొనసాగుతారు. 'అంతర్జాతీయ ఆరోగ్యానికి వ్యాక్సిన్లు ప్రధాన మూలస్తంభాలు. ఎవరు ఎక్కడ నివసిస్తున్నారనే దానిపై సంబంధం లేకుండా, ప్రతి వ్యక్తికీ వ్యాధి నిరోధక టీకాలు అందుబాటులో ఉండాలన్నదే ఐవీఎంఏ ధ్యేయం' అని కృష్ణ ఎం ఎల్లా ఒక ప్రకటనలో తెలిపారు.

హైసియా అధ్యక్షుడిగా ప్రశాంత్

హైదరాబాద్: హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ (హైసియా) నూతన అధ్యక్షుడిగా ఫస్ట్‌సోర్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీఓఓ) ప్రశాంత్ నందెళ్ల ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన హైసియా 32వ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు ఆయనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. 2024-26 కాలానికి ప్రశాంత్ ఈ పదవిలో ఉంటారు. ఇన్ఫోసిస్ హైదరాబాద్, ఇండోర్ క్యాంపస్ హెడ్ మనీషా సాబు నుంచి ఆయన ఈ బాధ్యతలు స్వీకరించారు. ప్రశాంత్ ఇంతకు ముందు హైసియా వైస్ ప్రెసిడెంట్‌గా, హైసియాకు చెందిన వివిధ కమిటీల్లో సభ్యుడిగా కీలక పాత్ర పోషించారు.



బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	72,600 ▼	66,550 ▼	87,500 ▼
ముంబై	72,373 ▼	66,294 ▼	81,128 ▼

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



30వ తేదీ			
హైదరాబాద్	355	విజయవాడ	355
వరంగల్	357	గోదావరి	355
చిత్తూరు	453	విశాఖపట్నం	400
		డజను గుడ్లు రూ.48	

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	127	గోదావరి	133
వరంగల్	127	విజయవాడ	133
కరీంనగర్	127	గుంటూరు	135
మహబూబ్‌నగర్	127	ఒంగోలు	135
కర్నూలు	127	చిత్తూరు	125
విశాఖపట్నం	125		



బుల్ జోష్

సెన్సెక్స్ 941 పాయింట్లు అప్

ముంబై: భారత స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు సోమవారం భారీ లాభాలను నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ర్యాలీ సహా దేశీయంగా ఇన్వెస్టర్లు బ్యాంకింగ్, ఇన్‌ఫ్రా రంగ షేర్లలో పెద్దఎత్తున కొనుగోళ్లు జరపడం ఇందుకు దోహదపడింది. సెన్సెక్స్ 941.12 పాయింట్లు (1.28%) ఎగిసి 74,671.28 వద్దకు చేరుకోగా.. నిఫ్టీ 223.45 పాయింట్ల (1%) వృద్ధితో 22643.40 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లోని 30 లిస్టెడ్ కంపెనీల్లో 26 లాభపడ్డాయి. కొనుగోళ్ల జోరుతో ఈక్విటీ మదుపరుల సంపదగా పరిగణించే బీఎస్ఈ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.2.48 లక్షల కోట్లకు పైగా పెరిగి సరికొత్త జీవితకాల గరిష్ఠ స్థాయి రూ.406.52 లక్షల కోట్లకు (4.90 లక్షల కోట్ల డాలర్లు) చేరుకుంది.

వచ్చే నెల 6 నుంచి ఇండిజీన్ ఐపీఓ: హెల్త్‌కేర్ టెక్నాలజీ కంపెనీ ఇండిజీన్ లిమిటెడ్ తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) వచ్చే నెల 6న ప్రారంభమై 8న ముగియనుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా షేరు ధరల శ్రేణిని కంపెనీ రూ.430-452 గా నిర్ణయించింది.

బీఎస్ఈ షేరు 19% పతనం

రెగ్యులేటరీ ఫీజుపై సెబీ తాజా ఆదేశాలే కారణం

దేశంలో తొలి స్టాక్ ఎక్స్ఛేంజ్ బీఎస్ఈ షేరు ఇంట్రాడే ట్రేడింగ్‌లో దాదాపు 19% క్షీణించి రూ.2,612.10 వద్దకు పతనమైంది. చివరికి 13.31% నష్టంతో రూ.2,783 వద్ద ముగిసింది. రెగ్యులేటరీ ఫీజుపై బీఎస్ఈకి మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ జారీ చేసిన తాజా ఆదేశాలే ఇందుకు కారణం. ఆప్షన్స్ కాంట్రాక్టుల వార్షిక టర్నోవర్‌పై ప్రీమియం విలువకు బదులు నోషనల్ వేల్యూ ఆధారంగా ఫీజు చెల్లించాలని బీఎస్ఈని ఆదేశించింది. దాంతో ఎక్స్ఛేంజ్ ప్రస్తుతం చెల్లిస్తున్న దాని కంటే అధిక రుసుము చెల్లించాల్సి వస్తుంది. ఇకపై చెల్లించబోయే రుసుముతో పాటు గత కాలానికీ కొత్త నిబంధన వర్తిస్తుందని సెబీ స్పష్టం చేసింది. కాబట్టి, గత సంవత్సరాలకు చెందిన వ్యత్యాస రుసుమును సైతం 15 శాతం వార్షిక వడ్డీతో కలిపి చెల్లించాలని ఆదేశించింది. దీన్నిబట్టి 2006-07 నుంచి 2022-23 వరకు వ్యత్యాస రుసుము కింద బీఎస్ఈ రూ.68.64 కోట్లు (జీఎస్‌టీ అదనం), 2023-24 ఆర్థిక సంవత్సరానికి మరో రూ.96.30 కోట్లు+జీఎస్‌టీ చెల్లించాల్సి ఉంటుంది.



మహీంద్రా ఎక్స్‌యూవీ 3ఎక్స్ఓ

» ప్రారంభ ధర రూ.7.49 లక్షలు

ముంబై: మహీంద్రా అండ్ మహీంద్రా (ఎం అండ్ ఎం) కాంపాక్ట్ ఎస్‌యూవీ విభాగంలో సరికొత్త ఎక్స్‌యూవీ 3ఎక్స్‌ఓని విడుదల చేసింది. ఈ కారు ప్రారంభ ధర రూ.7.49 లక్షలు. కాంపాక్ట్ ఎస్‌యూవీ విభాగంలో 3ఎక్స్ఓ సరికొత్త బెంచ్‌మార్క్‌ను సృష్టిస్తుందని ఎం అండ్ ఎం ఆటోమోటివ్ డివిజన్ ప్రెసిడెంట్ వీజే నక్రా తెలిపారు. 6-స్పీడ్ ఏఐఎస్ఐఎన్ ఆటోమెటిక్ ట్రాన్స్‌మిషన్‌తో పెట్రోల్ వేరియంట్, 6 స్పీడ్ ఆటోషిఫ్ట్ ప్లస్‌తో డీజిల్ వేరియంట్స్ అందుబాటులో ఉంటాయని కంపెనీ తెలిపింది. 1.2 లీటర్ ఎంస్టాలియన్ టీజీడీఐ ఇంజన్, సీఆర్‌డీఈతో 1.5 లీటర్ టర్బో డీజిల్ ఇంజన్‌తో ఈ ఎస్‌యూవీని తీసుకువచ్చినట్లు పేర్కొంది. ఈ ఎక్స్‌యూవీ 3ఎక్స్ఓ బుకింగ్స్ మే 15 నుంచి ఆన్‌లైన్‌తో పాటు మహీంద్రా డీలర్‌షిప్స్‌లో ప్రారంభమవుతాయని తెలిపింది. అదే నెల 26 నుంచి ఈ కారు డెలివరీలను ప్రారంభించనున్నట్లు పేర్కొంది.

కాకినాడలో రూ.1,000 కోట్లతో ప్లాంట్

కోరమాండల్ ఇంటర్నేషనల్

హైదరాబాద్: ఎరువుల తయారీ కంపెనీ కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్.. ఆంధ్రప్రదేశ్, కాకినాడలోని తన ఎరువుల ఫ్యాక్టరీ వద్ద బ్యాక్‌వర్డ్ ఇంటిగ్రేషన్ చేపట్టింది. ఇందులో భాగంగా రూ.1,000 కోట్ల అంచనాతో ఫాస్ఫరిక్ యాసిడ్, సల్ఫ్యూరిక్ యాసిడ్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తోంది. ఫాస్ఫరిక్ యాసిడ్ ప్లాంట్ రోజువారీ ఉత్పత్తి సామర్థ్యం 650 టన్నులు, సల్ఫ్యూరిక్ యాసిడ్ ప్లాంట్ రోజువారీ ఉత్పత్తి సామర్థ్యం 1,800 టన్నులు ఉంటుందని కంపెనీ తెలిపింది. ఈ రెండు ప్లాంట్ల నిర్మాణం రెండేళ్లలో పూర్తి కానుంది.



- టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) మార్కెట్లోకి న్యూ గ్రేడ్ టయోటా రుమియాన్ తీసుకువచ్చింది. ఈ కారు ప్రారంభ ధర రూ.13 లక్షలు. 1.5 లీటర్ కే సిరీస్ పెట్రోల్ ఇంజన్, 6-స్పీడ్ ఆటోమెటిక్ ట్రాన్స్‌మిషన్, నియో డ్రైవ్ (ఇంటిగ్రేటెడ్ స్టార్టర్ జెనరేటర్-ఐఎస్‌జీ)తో రుమియాన్‌ను తీసుకువచ్చినట్లు టయోటా తెలిపింది.
- భారతీయ స్టార్టప్స్ కోసం మాగ్నిఫిక్ క్యాపిటల్ ట్రస్ట్, థైరోకేర్ భాగస్వామ్యంలో రూ.50 కోట్లతో ఫండ్‌ను ఏర్పాటు చేసినట్లు ది యంగ్ ఆంత్రప్రెన్యూర్స్ అసోసియేషన్ (వైఈఏ) వెల్లడించింది. వైఈఏ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ ఫండ్‌ను ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇన్నోవేటివ్ కంపెనీలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ ఫండ్‌ను నెలకొల్పారు.

స్పోర్ట్స్

పారిస్ ఒలింపిక్స్‌కు ఏడుగురు భారత షట్లర్లు





- సింధు, ప్రణయ్, లక్ష్య సేన్‌కు చోటు
- డబుల్స్‌లో సాత్విక్, అశ్విని జోడీలు
- శ్రీకాంత్‌కు మళ్లీ నిరాశే

న్యూఢిల్లీ: మాజీ వరల్డ్ చాంపియన్ పీవీ సింధు సహా ఏడుగురు భారత షట్లర్లు పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించారు. మహిళల సింగిల్స్‌లో సింధు, పురుషుల్లో హెచ్ఎస్ ప్రణయ్, లక్ష్యసేన్‌లు ఎప్పుడో తమతమ బెర్త్‌లను ఖరారు చేసుకొన్నా.. కటాఫ్ డేట్ అయిన సోమవారం అంతర్జాతీయ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) అధికారికంగా ప్రకటించింది. నిబంధనల ప్రకారం 2023, మే 1 నుంచి 2024, ఏప్రిల్ 30 వరకు సాగే ఒలింపిక్ సైకిల్‌లో.. డెడ్‌లైన్ లోపు వరల్డ్ ర్యాంకింగ్స్‌లో టాప్-16లో ఉన్న వారు పారిస్‌కు అర్హత సాధిస్తారు. ఈ నేపథ్యంలో 12వ ర్యాంక్‌లో నిలిచిన సింధు.. 9, 13 ర్యాంకులు సాధించిన ప్రణయ్, లక్ష్యసేన్‌లు అర్హత సాధించారు. సూపర్ ఫామ్‌లో ఉన్న డబుల్స్ టాప్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ షెట్టి జంట మూడో ర్యాంక్‌లో నిలిచి ఒలింపిక్ బెర్త్‌ను సొంతం చేసుకొంది. కాగా, మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప-తనీషా క్రాస్టో జంట 13వ స్థానంతో జాక్‌పాట్ కొట్టేయగా.. ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్ జోడీకి నిరాశే ఎదురైంది. ఈ ఏడాది పేలవ ప్రదర్శన చేసిన కిడాంబి శ్రీకాంత్ కూడా అర్హత సాధించలేక పోయాడు. శ్రీకాంత్ గత టోక్యో ఒలింపిక్స్‌కూ దూరమైన సంగతి తెలిసిందే.

థామస్ కప్ క్వార్టర్స్‌లో భారత్



చెంగ్డూ (చైనా): డిఫెండింగ్ చాంపియన్ భారత్ ప్రతిష్ఠాత్మక థామస్ కప్ బ్యాడ్మింటన్ టోర్నీలో ముందంజ వేసింది. గ్రూప్ 'సి'లో తలపడుతున్న మనోళ్లు సోమవారం జరిగిన రెండో పోరులో ఇంగ్లండ్‌ను 5-0తో చిత్తు చేసి క్వార్టర్‌ఫైనల్లోకి అడుగుపెట్టారు. ఉబెర్ కప్‌లో భారత మహిళల జట్టు ఇప్పటికే రౌండ్-8కి చేరిన విషయం విదితమే. తొలి పోరులో థాయ్‌లాండ్‌పై 4-1తో గెలిచిన పురుషుల జట్టు వరుసగా రెండో విజయంతో నాకౌట్ బెర్త్ ఖాయం చేసుకుంది. తొలి సింగిల్స్‌లో ప్రణయ్ 21-15, 21-15తో హ్యారీపై నెగ్గి జట్టుకు 1-0 ఆధిక్యం అందించాడు. మొదటి డబుల్స్‌లో సాత్విక్/చిరాగ్ 21-17, 19-21, 21-15తో బెన్/వెండీపై పోరాడి గెలిచారు. అనంతరం వరల్డ్ మాజీ నెం.1 కిడాంబి శ్రీకాంత్ 21-16, 21-11తో నదీమ్‌ని ఓడించడంతో భారత్ 3-0తో తిరుగులేని స్థితిలో నిలిచింది. రెండో డబుల్స్‌లో అర్జున్/ధ్రువ్ 21-17, 21-19తో ఈస్టర్/అలెక్స్‌పై, చివరి మ్యాచ్‌లో కిరణ్ జార్జ్ 21-18, 21-12తో కయన్‌పై నెగ్గడంతో భారత్ విజయం పరిపూర్ణమైంది. బుధవారం జరిగే గ్రూపు చివరి పోరులో పటిష్ఠమైన ఇండోనేసియాతో భారత్ తలపడనుంది.

ఇప్పటికి వీరే..

పరుగులు	వికెట్లు
విరాట్ కోహ్లీ (బెంగళూరు)	బుమ్రా (ముంబై)
500 (10 మ్యాచ్‌లు)	14 (9 మ్యాచ్‌లు)

నేటి మ్యాచ్ — రాత్రి 7.30 గం. వేదిక: లఖ్‌నవూ

లఖ్‌నవూ X ముంబై

సంజూకే తొలి ప్రాధాన్యం



- కీపర్ పోటీలో పంత్, రాహుల్, ఇషాన్
- టీ20 వరల్డ్‌కప్ జట్టు ఎంపిక నేడు

న్యూఢిల్లీ: టీ20 ప్రపంచకప్‌లో తలపడే భారత జట్టును నేడో.. రేపో ప్రకటించబోతున్నారు. ఈ జాబితాలో వికెట్ కీపర్‌గా తొలి ప్రాధాన్యం సంజూ శాంసన్‌కే దక్కనుందని సమాచారం. మరోవైపు ఈ స్థానం కోసం రిషభ్ పంత్, కేఎల్ రాహుల్, ఇషాన్ కిషన్ కూడా పోటీలో ఉన్నారు. అయితే రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్‌గా ఉన్న శాంసన్ చక్కటి ఫామ్‌లో ఉన్నాడు. తాజా సీజన్‌లో ఇప్పటిదాకా 161.08 స్ట్రయిక్ రేట్‌తో 385 పరుగులు సాధించాడు. ఇందులో నాలుగు అర్ధసెంచరీలున్నాయి. పంత్ సైతం ఫామ్ కనబరుస్తున్నా అతన్ని రిజర్వ్ కీపర్‌గా ఎంపిక చేయనున్నారు. కేవలం ఐపీఎల్ ఫామ్‌నే కాకుండా ఇతర అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుంటామని బోర్డు అధికారి తెలిపాడు. యువ పేసర్ మయాంక్ యాదవ్ బౌలింగ్ వేగం సెలెక్టర్లను ఆకట్టుకున్నా అతడు గాయంతో బాధపడుతుండడంతో బెర్త్ దక్కడం కష్టమే. ఇక టాప్-4లో రోహిత్, యశస్వి జైస్వాల్, కోహ్లీ, సూర్యకుమార్ ఎంపిక దాదాపు ఖాయమే. ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాకు శివమ్ దూబే, రింకూ సింగ్‌ల నుంచి గట్టి పోటీనే ఎదురవుతోంది. పైగా పాండ్యా పూర్తి స్థాయిలో బౌలింగ్ చేయలేకపోతున్నాడు. జడేజా, కుల్దీప్ స్పిన్నర్ల పాత్ర పోషించనుండగా, పేసర్లుగా బుమ్రా, అర్ష్‌దీప్‌లతో పాటు మూడో స్థానం కోసం ఆవేశ్, సిరాజ్‌ల మధ్య పోటీ నెలకొంది.

చాంపియన్స్ ట్రోఫీ వేదికలు

కరాచీ, లాహోర్, రావల్పిండి

లాహోర్: వచ్చే ఏడాది స్వదేశంలో జరగనున్న చాంపియన్స్ ట్రోఫీ (సీటీ) కోసం కరాచీ, లాహోర్, రావల్పిండిని వేదికలుగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఖరారు చేసింది. అయితే ఇందులో టీమిండియా పాల్గొనే విషయమై ఎటువంటి స్పష్టతా రాలేదు. కానీ, భారత ప్రభుత్వం పాకిస్థాన్ వెళ్లేందుకు అనుమతించకపోతే.. హైబ్రిడ్ విధానంలో తటస్థ వేదికలో టీమిండియా మ్యాచ్‌లు నిర్వహించాలని ఐసీసీ భావిస్తున్నట్టు సమాచారం. అయితే, టోర్నీ మొత్తం తమ దేశంలోనే నిర్వహించాలని పాక్ క్రికెట్ బోర్డు పట్టుబడుతోంది.

రచిన్, హెన్రీకి చోటు



విలియమ్సన్‌కు సారథ్యం

టీ20 వరల్డ్‌కప్‌నకు కివీస్ జట్టు

ఆక్లాండ్: కేన్ విలియమ్సన్ సారథ్యంలోని 15 మంది సభ్యుల న్యూజిలాండ్ టీ20 వరల్డ్‌కప్ జట్టును సోమవారం ప్రకటించారు. రచిన్ రవీంద్ర, పేసర్ మ్యాట్ హెన్రీకి తొలిసారి పొట్టికప్ టీమ్‌లో చోటు దక్కింది. మెగా ఈవెంట్‌లో కివీస్ జట్టుకు విలియమ్సన్ నాలుగోసారి నాయకత్వం వహించనున్నాడు. గాయం కారణంగా ఐపీఎల్‌కు దూరమైన డెవాన్ కాన్వేకు కూడా టీమ్‌లో స్థానం లభించింది. అమెరికా-వెస్టిండీస్ సంయుక్తంగా నిర్వహిస్తున్న టీ20 వరల్డ్ కప్ జూన్‌లో జరగనుంది.

న్యూజిలాండ్ జట్టు: విలియమ్సన్ (కెప్టెన్), అలెన్, బౌల్ట్, బ్రేస్‌వెల్, చాప్‌మన్, కాన్వే, ఫెర్గూసన్, హెన్రీ, మిచెల్, నీషమ్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, శాంట్నర్, సోధీ, టిమ్ సౌథీ, బెన్ సీర్స్ (ట్రావెల్ రిజర్వ్).

కోల్‌కతా అవలీలగా..

ఫిల్ సాల్ట్ మెరుపు అర్ధ శతకం
7 వికెట్లతో ఢిల్లీ చిత్తు
వరుణ్‌కు మూడు వికెట్లు



కోల్‌కతా: ఈడెన్ గార్డెన్స్‌లో చివరి ఆరు మ్యాచ్‌ల్లోనూ 200కు పైగా స్కోర్లు నమోదు కాగా.. ఢిల్లీ క్యాపిటల్స్ చేసింది కేవలం 153 పరుగులే. దీంతో ఈ సునాయాస లక్ష్యాన్ని కోల్‌కతా నైట్‌రైడర్స్ అవలీలగా ఛేదించింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (33 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్స్‌లతో 68) తుఫాన్ ఇన్నింగ్స్‌తో పవర్‌ప్లేలోనే సగానికి పైగా రన్స్ అందించాడు. ఫలితంగా సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో కేకేఆర్ ఏడు వికెట్లతో ఘనవిజయం సాధించింది. దీంతో 12 పాయింట్లతో రెండోస్థానంలో నిలిచిన కోల్‌కతా ప్లేఆఫ్స్ అవకాశాలను మరింత మెరుగుపర్చుకుంది. ముందుగా ఢిల్లీ 20 ఓవర్లలో 9 వికెట్లకు 153 పరుగులు చేసింది. కుల్దీప్ యాదవ్ (26 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 35 నాటౌట్), పంత్ (20 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్‌తో 27) మాత్రమే రాణించారు. వరుణ్ చక్రవర్తికి మూడు.. హర్షిత్, వైభవ్ అరోరాలకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆ ఛేదనలో కోల్‌కతా 16.3 ఓవర్లలో 3 వికెట్లకు 157 పరుగులు చేసి గెలిచింది. శ్రేయాస్ (23 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్‌తో 33 నాటౌట్), వెంకటేశ్ అయ్యర్ (23 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్‌తో 26 నాటౌట్) ఆకట్టుకున్నారు. అక్షర్‌కు రెండు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా వరుణ్ చక్రవర్తి నిలిచాడు.

సాల్ట్ జోరు: కోల్‌కతా ఓపెనర్ సాల్ట్ ఎప్పటిలాగే తన ధాటిని కొనసాగిస్తూ ఇన్నింగ్స్ తొలి ఓవర్‌నే సంచలన రీతిలో ఆరంభించాడు. విలియమ్స్ వేసిన ఈ ఓవర్‌లో అతడు 4,6,4,4తో 23 రన్స్ రాబట్టడంతో ఢిల్లీ ఓటమి ఖాయమనిపించింది. రెండో ఓవర్‌లోనే సాల్ట్ అవుటవ్వాల్సి ఉన్నా మిడాన్‌లో విలియమ్స్ క్యాచ్ వదిలేశాడు. ఈ చాన్స్‌ను సద్వినియోగం చేసుకుంటూ మూడో ఓవర్‌లో రెండు వరుస సిక్సర్లు బాదిన సాల్ట్.. ఆరో ఓవర్‌లో 4,6,4,4తో 26 బంతుల్లోనే ఫిఫ్టీని పూర్తి చేశాడు. ఈ బాదుడుకు కేకేఆర్ పవర్‌ప్లేలో 79 పరుగులతో నిలిచింది. అనంతరం వరుస ఓవర్లలో స్పిన్నర్ అక్షర్ పటేల్.. నరైన్ (15), సాల్ట్‌ల వికెట్లు తీయగా, వన్‌డౌన్‌లో బరిలోకి దిగిన రింకూ సింగ్ (11) కూడా త్వరగానే నిష్క్రమించాడు. పదో ఓవర్‌లో విలియమ్స్ అతడి వికెట్ తీశాడు. కానీ అప్పటికే పటిష్ఠ స్థితిలో ఉన్న కోల్‌కతాకు కెప్టెన్ శ్రేయాస్, వెంకటేశ్ ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆడి 16.3 ఓవర్లలోనే మ్యాచ్‌ను ముగించారు.

బౌలర్లదే హవా: భారీ ఛేదనను ప్రత్యర్థి ముందు ఉంచాలన్న లక్ష్యంతో టాస్ గెలవగానే ఢిల్లీ బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ బరిలోకి దిగాక కోల్‌కతా బౌలర్లను ఎదుర్కోవడంలో బ్యాటర్లు దారుణంగా తడబడ్డారు. ఒక్కరు కూడా నిలకడగా ఆడలేక, వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయారు. కానీ టెయిలెండర్ కుల్దీప్ మాత్రం చివర్లో జట్టు పరువు కాపాడే ఇన్నింగ్స్ ఆడాడు. పేసర్ వైభవ్ అరోరా ఆరంభంలోనే రెండు వికెట్లతో దెబ్బతీయగా.. మధ్య ఓవర్లలో స్పిన్నర్ వరుణ్ ప్రభావం చూపాడు. దీంతో ఓ దశలో 150 పరుగులు కూడా కష్టంగానే అనిపించింది. తొలి ఓవర్‌లోనే ఓపెనర్ పృథ్వీ షా (13) మూడు ఫోర్లతో ఆహా.. అనిపించినా అరోరా తన వరుస ఓవర్లలో షా, హోప్ (6) వికెట్లను తీశాడు. ఇక 6,4తో జోరు చూపిన హిట్టర్ ఫ్రేజర్ (12)కు స్టార్క్ షాకిచ్చాడు. ఈ దశలో అభిషేక్ పోరెల్ (18) 4,6,4తో 16 రన్స్ సాధించడంతో పవర్‌ప్లేలో ఢిల్లీ 67/3తో పర్వాలేదనిపించింది. అప్పటికి రన్‌రేట్ బాగానే ఉన్నా వికెట్లు కాపాడుకోవడంలో విఫలమైంది. పోరెల్-పంత్ నాలుగో వికెట్‌కు అందించిన 31 పరుగులే అత్యధికం. వరుసగా పోరెల్, పంత్, స్టబ్స్ (4), అక్షర్ (15), కుశాగ్ర (1) ఇలా వచ్చి అలా వెళ్లడంతో 111/8 స్కోరుతో డీసీ పీకల్లోతు కష్టాల్లో పడింది. అయితే కుల్దీప్ మాత్రం బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ 16వ ఓవర్‌లో 6,4తో 16 రన్స్ అందించాడు. అలాగే రసిక్ (6)తో తొమ్మిదో వికెట్‌కు 29 పరుగులు అందించడంతో పాటు, ఆఖరి బంతి వరకు మ్యాచ్ తీసుకెళ్లి జట్టు స్కోరును 150 దాటించాడు.

స్కోరుబోర్డు

ఢిల్లీ: పృథ్వీ షా (సి) సాల్ట్ (బి) వైభవ్ 13, ఫ్రేజర్ (సి) వెంకటేశ్ (బి) స్టార్క్ 12, అభిషేక్ (బి) హర్షిత్ 18, హోప్ (బి) వైభవ్ 6, పంత్ (సి) శ్రేయాస్ (బి) వరుణ్ 27, అక్షర్ (బి) నరైన్ 15, స్టబ్స్ (సి) సాల్ట్ (బి) వరుణ్ 4, కుశాగ్ర (సి) సాల్ట్ (బి) వరుణ్ 1, కుల్దీప్ (నాటౌట్) 35, రసిక్ (సి) శ్రేయాస్ (బి) హర్షిత్ 8, విలియమ్స్ (నాటౌట్) 1, ఎక్స్‌ట్రాలు: 13; మొత్తం: 20 ఓవర్లలో 153/9; వికెట్లపతనం: 1-17, 2-30, 3-37, 4-68, 5-93, 6-99, 7-101, 8-111, 9-140; బౌలింగ్: స్టార్క్ 3-0-43-1, వైభవ్ అరోరా 4-0-29-2, హర్షిత్ రాణా 4-0-28-2, సునీల్ నరైన్ 4-0-24-1, వరుణ్ చక్రవర్తి 4-0-16-3, రస్సెల్ 1-0-10-0.

కోల్‌కతా: సాల్ట్ (బి) అక్షర్ 68, నరైన్ (సి) ఫ్రేజర్ (బి) అక్షర్ 15, రింకూసింగ్ (సి) కుల్దీప్ (బి) విలియమ్స్ 11, శ్రేయాస్ (నాటౌట్) 33, వెంకటేశ్ (నాటౌట్) 26, ఎక్స్‌ట్రాలు: 4; మొత్తం: 16.3 ఓవర్లలో 157/3; వికెట్ల పతనం: 1-79, 2-96, 3-100; బౌలింగ్: లిజాడ్ విలియమ్స్ 3-0-38-1, ఖలీల్ అహ్మద్ 3-0-28-0, రసిక్ సలామ్ 2.3-0-30-0, అక్షర్ పటేల్ 4-0-25-2, కుల్దీప్ యాదవ్ 4-0-34-0.

పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	ఫ.తే	పా	నె.రరే
రాజస్థాన్	9	8	1	0	16	0.694
కోల్‌కతా	9	6	3	0	12	1.096
చెన్నై	9	5	4	0	10	0.810
హైదరాబాద్	9	5	4	0	10	0.075
లఖ్‌నవూ	9	5	4	0	10	0.059
ఢిల్లీ	11	5	6	0	10	-0.442
గుజరాత్	10	4	6	0	8	-1.113
పంజాబ్	9	3	6	0	6	-0.187
ముంబై	9	3	6	0	6	-0.261
బెంగళూరు	10	3	7	0	6	-0.415

గమనిక: ఆ: ఆడినవి; గె: గెల్చినవి; ఓ: ఓడినవి; ఫ.తే: ఫలితం తేలనివి; పా: పాయింట్లు; నె.రరే: నెట్ రన్‌రేట్

త్వరలోనే కేసీఆర్ సహా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సభ్యత్వాలు రద్దు!

- టాపింగ్‌తోనే 39 సీట్లు గెలిచారు
- త్వరలో బీజేపీలోకి హరీశ్: ఎమ్మెల్యే రాజగోపాల్



చేర్యాల, ఏప్రిల్ 29: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దగ్గర రాజకీయ నాయకులెవరూ మనుగడ సాగించలేరని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆయన దగ్గర ఉన్నవారంతా బ్రోకర్లు, జోకర్లేనని చెప్పారు. భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి మద్దతుగా సోమవారం చేర్యాలలో రోడ్‌షో నిర్వహించిన అనంతరం అంగడిబజారులో రాజగోపాల్‌రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో విచ్చలవిడిగా అధికార దుర్వినియోగంతో పాటు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. పోలీసు వాహనాల్లో డబ్బు తరలించి అడ్డగోలుగా పంచి, 39 సీట్లు గెలిచారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్, అధికార దుర్వినియోగం కేసు విచారణలో ఒక్కో అంశం బయటపడుతోందన్నారు. త్వరలోనే కేసీఆర్ సహా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దు కాబోతుందని చెప్పారు. పార్లమెంటు ఎన్నికల అనంతరం కాళేశ్వరం అవినీతిలో ఎమ్మెల్యే హరీశ్‌రావు జైలుకు పోతాడని అన్నారు. బీఆర్ఎస్ పనైపోయిందని, త్వరలోనే హరీశ్‌రావు బీజేపీలో చేరబోతున్నారని చెప్పారు.

సీఎం అంటే వైఎస్‌లా ఉండాలి కేసీఆర్‌లా కాదు: కొండా సురేఖ



గజ్వేల్/కొండపాక, ఏప్రిల్ 29: ముఖ్యమంత్రి అంటే వైఎస్ రాజశేఖర్‌రెడ్డిలా ఉండాలని.. కేసీఆర్‌లా కాదని మంత్రి కొం డా సురేఖ అన్నారు. కేసీఆర్ అప్పులు చేసి.. చిప్ప చేతికిచ్చారని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆమె సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని కొడకండ్లలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో, కొండపాకలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లోనే ఐదు సంక్షేమ పథకాలను అమలు చేశామన్నారు. కోడ్ ముగిసిన అనంతరం.. ప్రతి హామీని నెరవేరుస్తామని.. పంద్రాగస్టులోగా 2లక్షల వరకు రైతు రుణమాఫీ చేసి తీరుతామన్నారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం 20 ఏళ్ల వెనక్కి వెళ్లిందని, పర్సంటేజీలతో కేసీఆర్ కుటుంబం కోట్లు వెనకేసుకుందని దుయ్యబట్టారు.

భార్య తాళినే గౌరవించని వ్యక్తి మోదీ

- రాజ్యాంగానికి ఆయన ప్రమాదకారి: కె.నారాయణ



హైదరాబాద్/న్యాశాయంపేట, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): భార్య మంగళ సూత్రాన్నే గౌరవించని వ్యక్తి ప్రధాని మోదీ అని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ విమర్శించారు. కాంగ్రెస్ వస్తే మంగళ సూత్రాలు మిగలవని మాట్లాడే హక్కు ఆయనకు లేదన్నారు. రాజ్యాంగానికి ఆయన అత్యంత ప్రమాదకారి అని ఆరోపించారు. హనుమకొండలో సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈడీ, సీబీఐ, ఐటీ లాంటి కేంద్రప్రభుత్వ వ్యవస్థలను మోదీ తన గుప్పిట్లో పెట్టుకుని, మాట వినని ఇతర పార్టీల నేతలను జైలుకు పంపుతున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రజలను, కమ్యూనిస్టు పార్టీని మోసం చేసిన తెలంగాణ ద్రోహి కేసీఆర్ అని, మోదీతో చీకటి దోస్తీ వల్లే రాష్ట్రంలో ఓడిపోయారని ఆరోపించారు. ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేస్తే ఆత్మహత్యాసదృశ్యమే అవుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు.

సంజయ్ వ్యాఖ్యలనూ వక్రీకరించిన కాంగ్రెస్

- పార్టీపై ఈసీకి ఫిర్యాదు చేస్తాం: రాణీ రుద్రమ

హైదరాబాద్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి, తప్పుడు పోస్టులు పెట్టిన కాంగ్రెస్ పార్టీ తమ కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ వ్యాఖ్యలను కూడా వక్రీకరించిందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణీ రుద్రమ ఆరోపించారు. కాంగ్రెస్ కరీంనగర్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు ఓటమి భయంతో మతపరమైన రిజర్వేషన్‌లు రద్దు చేస్తామని సంజయ్ చేసిన ప్రకటనను వక్రీకరించి ఫేక్ ప్రచారం చేశారని ఆమె ఆరోపించారు. దీనిపై కూడా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఓట్ల కోసం మతాలకు రిజర్వేషన్‌లు పెట్టిందే కాంగ్రెస్ అని మండిపడ్డారు.

కడియం కావ్య ముస్లిం


- కాదని నిరూపించండి:మందకృష్ణ మాదిగ



వడ్డెపల్లి, ఏప్రిల్ 29 : వరంగల్ లోక్‌సభ అభ్యర్థిగా పోటీలో ఉన్న డాక్టర్ కడియం కావ్య ముస్లిం అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. ఆమెది ఏ కులమో ఆమె తండ్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. హనుమకొండ బాలసముద్రంలో ఆయన మాట్లాడారు. కడియం కావ్య ముస్లిం మతం ప్రకారం వివాహం చేసుకుంటే ఎస్సీ సర్టిఫికెట్ వర్తించదని అన్నారు. ఎస్సీ సామాజిక వర్గం కాని కడియం కావ్యకు వరంగల్ లోక్‌సభకు పోటీ చేసే అర్హతే లేదని మంద కృష్ణ మాదిగ అన్నారు. ఆమె కులంపై న్యాయపోరాటం చేస్తామని, ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. కడియం శ్రీహరి ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారే కాదని ఇంతకు ముందు సీఎం రేవంత్ రెడ్డి అన్నారని మంద కృష్ణ గుర్తు చేశారు. తాను తప్పుగా మాట్లాడితే తన కులమేదో కడియం నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ముస్లింను వివాహమాడిన కావ్యకు ముస్లిం మతమే వర్తిస్తుందని, ముమ్మాటికి ఆమె ముస్లిమేనని మంద కృష్ణ స్పష్టం చేశారు. కావ్య ఒకవేళ గెలిచినా ఉప ఎన్నిక తప్పదని.. వరంగల్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఓటర్లు విజ్ఞతతో ఓటు వేసి తగిన తీర్పు ఇవ్వాలని కోరారు.

మోదీ గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదం

- ప్రొఫెసర్ యోగేంద్ర యాదవ్



హుస్నాబాద్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం జరిగే ఎన్నికలు ప్రమాదకరమైనవిగా భావించాలని, మోదీ మళ్లీ గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదం ఉందని ప్రొఫెసర్ యోగేంద్ర యాదవ్ అన్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలో నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సులో ఆయన మాట్లాడారు. రెండుసార్లు ప్రధానిగా ఎన్నికైన మోదీ ఏం చేశారని ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. 2014 ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీజేపీ ఏ ఒక్కటి అమలు చేయకుండా ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువులు, విత్తనాలు, ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. మహిళలకు రక్షణ లేకుండా పోయిందని పలు సంఘటనలను ఉదహరించారు. దేశాన్ని, రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు.

1న ఢిల్లీకి రండి

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీ పోలీసులు ఆదివారం ఎఫ్ఐఆర్ నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించిన విషయం తెలిసిందే.! వివిధ వర్గాల మధ్య సామరస్యాన్ని దెబ్బతీసి, శాంతి భద్రతలకు భంగం కలిగించే ఉద్దేశంతోనే ఈ నకిలీ వీడియోలను వ్యాప్తి చేశారని బీజేపీ, కేంద్ర హోంశాఖ పేర్కొన్నాయి. తొలుత తెలంగాణ కాంగ్రెస్ ఎక్స్ ఖాతా నుంచి ఈ ఫేక్ వీడియోను వ్యాప్తి చేశారని, తర్వాత అనేకమంది దాన్ని రీషేర్ చేశారని ఢిల్లీ పోలీసులు తమ ఎఫ్ఐఆర్‌లో వెల్లడించారు. ఈ కేసులో ఇప్పటికే అసోం రాజధాని గువాహటికి చెందిన రీతంసింగ్ అనే వ్యక్తిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. ఆయన నుంచి రెండు మొబైల్ ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్‌ను సీజ్ చేశారు. గువాహటి హైకోర్టు న్యాయవాది అయిన రీతంసింగ్.. అసోం కాంగ్రెస్ ఎన్నికల వార్‌రూమ్ సమన్వయకర్త అని.. అమిత్‌షా డీప్ ఫేక్ వీడియోను సృష్టించింది అతనేనని పోలీసులు తెలిపారు. తెలంగాణలో ముస్లింలకు 4% రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని, తాము దాన్ని తొలగిస్తామని అమిత్‌షా ఎప్పుడో చెప్పిన ఓ వీడియోను ఎడిట్ చేసి, ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను పూర్తిగా తొలగిస్తామని మార్చారని వివరించారు. అయితే.. రీతంసింగ్ తన వ్యక్తిగత ఎక్స్ ఖాతా నుంచి అమిత్‌షా ఫేక్ వీడియోను పంచుకున్నారే తప్ప.. అసోం కాంగ్రెస్ అధికారిక ఖాతా నుంచి కాదని ఆ రాష్ట్ర పీసీసీ ప్రతినిధి మెహ్దీఆలమ్ బోరా వెల్లడించారు. కాగా.. కర్ణాటకలో మాజీ ప్రధాని దేవెగౌడ మనవడు, హసన్ ఎంపీగా పోటీచేస్తున్న జేడీఎస్(బీజేపీ మిత్రపక్షం) నేత ప్రజ్వల్ రేవణ్ణపై లైంగిక ఆరోపణల కేసును పక్కదోవ పట్టించేందుకే నోటీసులను పంపారని టీపీసీసీ సోషల్ మీడియా ఇన్‌చార్జి మన్నె సతీశ్ విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్‌కు ఢిల్లీ పోలీసుల ద్వారా నోటీసులు



జారీ చేయించారని టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ రామచంద్రారెడ్డి విమర్శించారు. తమ సోషల్ మీడియా వారియర్లు తప్పు చేయబోరన్నారు. నవీన్, మన్నె సతీశ్, శివశంకర్, అస్మా తస్లీమ్‌లకు నోటీసులు ఇవ్వడానికి ఢిల్లీ ఇన్‌స్పెక్టర్ నీరజ్ చౌదరి.. గాంధీభవన్‌కు వచ్చారని.. ఆ నోటీసులను తానే తీసుకున్నానని చెప్పారు. సమాధానానికి 15 రోజులు గడువు కోరినట్లు వెల్లడించారు. ఎఫ్ఐఆర్‌ను పూర్తిగా అధ్యయనం చేశాక ముందుకు వెళ్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ మెజారిటీ సీట్లు గెలుస్తుందనే బీజేపీ వాళ్లు ఈ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

నోటీసులకు భయపడం: రేవంత్

సామాజిక మాధ్యమాల్లో ఎవరో పోస్టులు పెడితే.. టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న తనకు నోటీసులు ఇవ్వడానికి ఢిల్లీ పోలీసులు గాంధీభవన్‌కు వచ్చారంటూ సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. నోటీసులకు భయపడేది లేదని, తాము కూడా దీటుగా బదులిస్తామని స్పష్టం చేశారు. "బీజేపీ ఇప్పటి వరకు ఎన్నికల్లో గెలవడానికి ఈడీ, సీబీఐ, ఐటీ విభాగాలను వాడుకుంది. ఇప్పుడు ఢిల్లీ పోలీసుల వంతు వచ్చింది" అని ఆయన ఎద్దేవా చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో మోదీ, అమిత్‌షాలను ఓడించి తీరుతామని.. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అభిప్రాయపడ్డారు. సోమవారం ఆయన ఖర్గేకు మద్దతుగా కర్ణాటకలోని సేడం పరిధిలో ఉన్న గుర్మిట్‌కల్‌లో మాట్లాడుతూ ఢిల్లీ పోలీసుల నోటీసులపై స్పందించారు.

రేవంత్‌ను కోర్టుకీడుస్తాం: కిషన్‌రెడ్డి

అమిత్‌షా వ్యాఖ్యలను వక్రీకరించి డీప్‌ఫేక్ వీడియో చేసిన ఘటనలో సీఎం రేవంత్‌రెడ్డిని కోర్టుకీడుస్తామని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ప్రకటించారు. సోమవారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. హోంమంత్రి వీడియోను డీప్‌ఫేక్ చేయడం కంటే ఘోరమైన నేరం ఇంకోటి ఉండదని వ్యాఖ్యానించారు. ఈ ఉదంతాన్ని రాజకీయ కోణంలో చూడలేమని, ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశమని.. ఉద్రిక్తతలను రెచ్చగొట్టి, శాంతిభద్రతలకు భంగం వాటిల్లే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఏమాత్రం నైతికత ఉన్నా.. రేవంత్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎలాంటి ఆధారాల్లేకుండా ఓ ముఖ్యమంత్రి మాట్లాడడం దుర్మార్గమన్నారు. వాగ్దానాలను తప్పిన కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదని, అందుకే అబద్ధాలతో గెలిచేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఓవైపు కాంగ్రెస్, మరోవైపు బీఆర్ఎస్.. వాటికి తోడుగా మజ్లిస్ కుమ్మక్కై.. బీజేపీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

అరెస్టు చేయకుంటే.. రేవంత్-మోదీ కలిసినట్లే: హరీశ్‌రావు

సదాశివపేట, ఏప్రిల్ 29: అమిత్‌షా డీప్‌ఫేక్ వీడియో కేసులో రేవంత్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రేవంత్-మోదీ కలిసినట్లేనని భావించాల్సి వస్తుందని అన్నారు.

రాముడిలా విల్లు ఎక్కుపెట్టడం నేరం కాదు

- నాపై కేసును కొట్టేయండి.. హైకోర్టులో మాధవీలత పిటిషన్


హైదరాబాద్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): శ్రీరాముడి తరహాలో విల్లు ఎక్కుపెట్టే పోజ్ ఇవ్వడం నేరం కాదని, అందులో నేరపూరిత ఉద్దేశమేమీ లేదని బీజేపీ అభ్యర్థి మాధవీలత పేర్కొన్నారు. ముస్లింలను కించపర్చే విధంగా వ్యాఖ్యలు చేశానని, మసీదుపైకి విల్లు ఎక్కుపెట్టి రెచ్చగొట్టేలా ప్రవర్తించాననే ఆరోపణలతో బేగంబజార్ పీఎస్‌లో నమోదైన కేసు కొట్టేయాలని ఆమె హైకోర్టులో సోమవారం ఆమె పిటిషన్ దాఖలు చేశారు. మసీదును ఉద్దేశించి తాను అలా చేసినట్లు తప్పుడు ప్రచారం చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

గ్యాస్ కట్టర్‌తో ఏటీఎం యంత్రం కట్

- మంటలు రేగడంతో పారిపోయిన దొంగలు
- కోదాడ మండలం గుడిబండలో 8 లక్షలు బుగ్గి
- చౌటుప్పల్‌లోనూ ఏటీఎంలో చోరీకి యత్నం

కోదాడరూరల్, చౌటుప్పల్ రూరల్, ఏప్రిల్ 29: ఉమ్మడి నల్లగొండ జిల్లా కోదాడ, చౌటుప్పల్ ప్రాంతాల్లోని ఏటీఎం యంత్రాల్లో నగదు చోరీకి దుండగులు విఫలయత్నం చేశారు. దొంగతనం చేస్తుండగా కథ అడ్డం తిరగడంతో కాలికి బుద్ధి చెప్పారు. శని, ఆదివారాల్లో సెలవులు కావటంతో సూర్యాపేట జిల్లా కోదాడ మండలం గుడిబండ గ్రామంలోని యూనియన్ బ్యాంకు ఏటీఎంలో శుక్రవారం సాయంత్రం బ్యాంకు సిబ్బంది రూ.10లక్షల నగదు ఉంచారు. శనివారం రాత్రి రెండు గంటల సమయంలో నలుగురు దుండగులు కారులో వచ్చి బ్యాంకు కింది భాగంలో ఉన్న ఏటీఎం సెంటర్‌లోకి వెళ్లారు. లోపల ఉన్న సీసీ కెమెరాలపై రసాయనం చల్లారు. అలారం వైరును కట్ చేశారు. గ్యాస్ కట్టర్‌తో ఏటీఎం ముందు భాగాన్ని కోస్తుండగా మంటలు వ్యాపించాయి. దీంతో దొంగలు భయపడి పరారయ్యారు. ఓ ఆటోడ్రైవర్ ఈ విషయాన్ని పోలీసులకు తెలిపాడు. పోలీసులు, గ్రామస్థులు ఘటనా స్థలానికి చేరుకుని ఏటీఎం కేంద్రంలో మంటలను అదుపు చేశారు. రూ.8.12 లక్షల నగదు కాలిపోయినట్లు బ్యాంకు సిబ్బంది గుర్తించారు. ఇక, యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లోని ఇండియన్ బ్యాంక్ ఏటీఎం సెంటర్‌లోకి ఆదివారం రాత్రి ఒంటి గంట సమయంలో ఓ దొంగ వెళ్లాడు. ఏటీఎం వెనుక భాగం నుంచి నగదు చోరీకి యత్నిస్తుండగా సైరన్ మోగటంతో పరారయ్యాడు. నగదు కోసం వెళ్లిన ఓ వ్యక్తి ఏటీఎం యంత్రంలో కొన్ని భాగాలు తొలగించినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు.

ICMR-NATIONAL INSTITUTE OF NUTRITION
(INDIAN COUNCIL OF MEDICAL RESEARCH)
Jamai Osmania Post, Tarnaka, Hyderabad - 500 007, TS.
ADMISSION NOTIFICATION
Applications are invited from eligible candidates for admission into NIN Common Entrance Test - NCET-2024 (ONLINE) for 2-year M.Sc (Applied Nutrition) & M.Sc (Sports Nutrition) at ICMR-NIN, Hyderabad "under the aegis of AcSIR".
Last date: 20th May, 2024. Please see the website https://www.nin.res.in for notification and link for application.
Sd/- SENIOR ADMINISTRATIVE OFFICER



Honda Motorcycle & Scooter India Pvt. Ltd., Registered Office: Plot No. 1, Sector - 03, IMT Manesar, Distt. Gurugram, (Haryana) - 122050, India; Website: www.honda2wheelersindia.com; Customer Care: customercare@honda2wheelersindia.com

Honda Exclusive Authorized Dealerships: WARANGAL: Nagarjuna Honda - 9704377444, 9000477444; Borra Honda - 9866623666, 9100441821; HANAMKONDA: Sri Srinivasa Honda - 0870-2531111, 8374357999; STATION GHANPUR: Sri Srinivasa Honda - 8639719161; JANGAON: Sri Srinivasa Honda - 8340043555, 7095262222; MAHABUBABAD: Nagarjuna Honda - 9908677444; BHUPALPALLY: Nagarjuna Honda - 9052190444; THORRUR: Gajalakshmi Honda - 9441770871; PARKAL: Sri Sai Honda - 8686477444, 8341776222; NARSAMPET: Sneha Honda - 7337327999, 9121304141; NAIMNAGAR: Sri Srinivasa Honda - 9160414222; CHERYAL: Sri Vigneshwara Honda - 8464806750, 9550697460; MULUGU: Borra Honda - 9100441825, 8803912345; ETTURNAGARAM: Taj Honda - 9441933582, 8790251582; EKSHILANAGAR: Nagarjuna Honda - 7095377444, 7095177444.
For Bulk/Institutional enquiries, please write us at: institutionalsales@honda2wheelersindia.com

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

సునాక్ ప్రణాళిక

బ్రిటన్ పార్లమెంటు గతవారం ఆమోదించిన రువాండా బిల్లుతో కన్సర్వేటివ్ పార్టీమీద ప్రజాభిప్రాయంలో మార్పువస్తుందని, రాజకీయంగా బలహీనంగా ఉన్న బ్రిటన్ ప్రధాని రిషీ సునాక్‌కు ఇది సానుకూలతను సాధించిపెడుతుందని విశ్లేషకుల అభిప్రాయం. అక్రమవలసలతో సతమతమవుతున్న బ్రిటన్‌ను కాపాడుకోవడానికి దీనిని మించిన దారిలేదని వాదిస్తూ, బ్రిటన్‌లోకి చొరబడిన అక్రమ వలసదారులను ఆఫ్రికాదేశమైన రువాండాకు తరలించే విధానాన్ని రిషీ సునాక్ తీసుకువచ్చారు. విపక్షాలు అడ్డుపడినా, ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తంచేస్తున్నా ఆయన వెనక్కుతగ్గలేదు. ఆశ్రయం కోరుతున్నవారిని మరోదేశానికి పంపించేయడం చట్టవిరుద్ధం, ఇది ఒక కొత్తతరహా అనుచిత విధానానికి అన్ని దేశాలను పురిగొల్పుతుంది, ప్రపంచవ్యాప్తంగా ప్రమాదకరమైన పరిస్థితులను సృష్టిస్తుంది అని ఐక్యరాజ్యసమితి ఒక పక్క హెచ్చరిస్తుంటే, అంతర్జాతీయ వలసల నిర్వహణలో ఇంత కుమించిన అద్భుతమైన విధానం మరొకటి లేదు అని సునాక్ వాదిస్తున్నారు.

అనుకున్నదానికంటే ముందుగానే బ్రిటన్‌లో సోమవారం నుంచి గాలింపులు కూడా ఆరంభమైనాయని, అక్రమవలసదారుల వేట మొదలైందని వార్తలు వస్తున్నాయి. ఇమ్మిగ్రేషన్ సర్వీస్ ఆఫీసులముందు క్యూలు కడుతున్నవారిని సైతం దొరకబుచ్చుకుంటారట. దేశవ్యాప్తంగా ఓ రెండువారాల పాటు విస్తృతంగా గాలింపులు జరిపి అక్రమవలసదారులను అరెస్టులు చేసి, ప్రత్యేక శిబిరాలకు తరలించడం వంటి పనులు వేగవంతమవుతాయట. ఇంగ్లండ్‌లో గురువారం లోకల్ కౌన్సిల్ ఎన్నికలు జరగబోతున్నాయి, ఉన్నవాటిలో సగం సీట్లను టోరీలు కోల్పోతారన్న ప్రచారమూ జరుగుతోంది. అక్రమవలసల నిరోధాన్ని టోరీలు ఈ ఎన్నికల్లో ప్రధానాంశంగా ప్రచారం చేసుకుంటున్నారు. ఈ ఎన్నికల దృష్ట్యా కూడా వలసదారులమీద ప్రభుత్వం అధికంగా దృష్టిపెట్టినట్టు కనిపిస్తోంది. ఇక, అక్రమవలసదారులతో నిండిన ఒకటి రెండు విమానాలు ఆరునూరైనా బ్రిటన్‌నుంచి నాలుగైదువారాల్లో బయలుదేరి రువాండాలో వాలాలని సునాక్ పట్టుదలగా ఉన్నారట. తరలింపు ఆరంభమైనపక్షంలో ప్రజల్లో టోరీలమీద నమ్మకం పెరుగుతుందని, మాటకు కట్టుబడినందుకు మెచ్చుకుంటారని సునాక్ నమ్మకం. డజను విమానాలు సిద్ధంగా ఉన్నాయి, దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన వారు ఇక విమానం ఎక్కి రువాండా పోవాల్సిందేనని ఆయన చెబుతున్నారు.

బ్రిటన్‌లోకి అక్రమవలసలు పెరుగుతున్నమాట నిజం. ఇంగ్లీష్ చానెల్ ఈదుతూ, పడవల్లో ప్రయాణిస్తూ వందలమంది మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోతున్నారు. తామంతా బ్రిటన్‌కు కాక, రువాండాకు తరలిపోతామన్న భయం ఉన్నప్పుడు వారు అంతటి సాహసానికి ఉపక్రమించరని, క్రిమినల్ గ్యాంగుల కార్యకలాపాలకు కూడా అడ్డుకట్టపడుతుందని సునాక్ వాదన. రువాండా ప్లాన్ భయంతో ఇప్పటికే చిన్నచిన్న పడవల్లో వచ్చేవారి సంఖ్య బాగా తగ్గిపోయిందని టోరీలు చెప్పుకుంటున్నారు. వలసదారులను తరలించగలిగేంత సురక్షితదేశంగా రువాండాను పరిగణించలేమంటూ గత ఏడాది నవంబరులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సునాక్ ప్రభుత్వానికి పెద్ద ఎదురుదెబ్బ. దానిని దృష్టిలో పెట్టుకొని, ఆ ఆఫ్రికాదేశాన్ని సురక్షితమైనదిగా పేర్కొంటూ సేఫ్టీ ఆఫ్ రువాండా బిల్ తయారైంది. అక్రమంగా వచ్చేవారిని ఆరున్నరవేల కిలోమీటర్ల దూరంలోని ఈ దేశానికి విమానాల్లో తరలించి, రాజధాని కిగాలీలోని ప్రత్యేక శిబిరాల్లో ఉంచుతారు. దస్త్రాల పరిశీలనతో పాటు, న్యాయపరమైన వివాదాల పరిష్కారానికి పాతికకోర్టు రూములు, నూటయాభైమంది న్యాయమూర్తులు అక్కడ ఉంటారు. దాదాపు మూడువందల మిలియన్ పౌండ్లను బ్రిటన్ ఇప్పటివరకూ ఈ వ్యవహారం కోసం ఖర్చుచేసింది. యుద్ధం, కరువు, తిరుగుబాట్లు, ఆకలి ఇత్యాది అనేకానేక సమస్యలతో తమదేశాలను వదిలి బ్రిటన్‌లోకి ప్రవేశిస్తున్నవారిని మరో దేశానికి తరలించేందుకు సునాక్ సిద్ధపడుతున్నారు. బ్రిటన్ వెళ్ళగొడుతున్న వారిని తనదేశంలో ఉంచుకొని పోషించేందుకు అంగీకరించి రువాండా ఆర్థికంగానూ ప్రయోజనం పొందుతోంది. నిజానికి, బ్రిటన్‌కు ఏటా అక్రమంగా వలసవచ్చేవారి సంఖ్యతో పోల్చితే, రువాండా ఆశ్రయం కల్పించబోయేవారి సంఖ్య చాలా తక్కువ. తమ దేశాల్లో పరిస్థితులను భరించలేక ప్రాణాలకు తెగించి మరీ బ్రిటన్ చేరుతున్న వలసదారులను ఈ నిర్ణయం భయపెడుతుందన్న నమ్మకమేమీ లేదు. శరణార్థుల విషయంలో జర్మనీ మాదిరిగా బ్రిటన్ ఉన్నతంగా వ్యవహరించడం లేదని, వలసదారుల ప్రాణాలను డబ్బుతో కొలుస్తూ, ఒక దుర్మార్గమైన దేశానికి వారిని అప్పగిస్తున్నదన్న అప్రదిష్ట, ఖజానాఖాళీకావడం వినా ఈ కార్యక్రమం బ్రిటన్‌కు ప్రయోజనం చేకూర్చదని కొందరి వాదన. రాజకీయంగా కష్టాల్లో ఉన్న సునాక్‌ను ఈ పథకం ఈ ఏడాది ఎన్నికల్లో ఒడ్డునపడేస్తుందో లేదో చూడాలి.

అవినీతి వారసులా సంపదను పంచేది?

ప్రధానమంత్రి నరేంద్రమోదీ చాలా క్లిష్టమైన సైద్ధాంతిక విషయాలను ప్రజల్లోకి సరళమైన భాషలో తీసుకువెళ్లడంలో ఆరితేరినవారనడంలో సందేహం లేదు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను విడుదల చేసిన తర్వాత ఆయన కాంగ్రెస్ భావజాలాన్ని ప్రజలకు వివరించేందుకు చాలా సరళమైన ఉదాహరణలను ఇచ్చారు. 'మీ ఇంటి ఆస్తులను, మీ స్త్రీల ఒంటి మీద నగలను కూడా కాంగ్రెస్ వారు పంచిపెడతా'రని ఆయన అనడంలో ఒక నిగూఢమైన సిద్ధాంతం ఉన్నది. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ఉన్న అంశాలను, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలను, గతంలో ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్ చేసిన వ్యాఖ్యలను, శ్యామ్ పిట్రోడా వంటి ఆ పార్టీ సలహాదార్ల ప్రకటనలను చూసిన తర్వాత కాంగ్రెస్ ఉద్దేశాలను మోదీ చాలా తేలిక భాషలో ప్రజల్లోకి తీసుకువెళ్లారు. వారసత్వ పన్ను విధిస్తామని, సామాజిక ఆర్థిక జన గణన చేసి సంపదను పంచిపెడతామని ప్రజలకు తాము చెప్పిన విషయాలనే ప్రధాని ప్రజలకు సరళమైన భాషలో వివరిస్తే ఆయన తమ మాటల్ని వక్రీకరిస్తున్నారని కాంగ్రెస్ నేతలు విరుచుకుపడుతున్నారు. సోనియాగాంధీ చేతిలో కీలుబొమ్మగా వ్యవహరించిన మన్మోహన్ సింగ్ ఈ దేశ వనరుల్లో, సంపదలో ముస్లింలకు తొలి హక్కు ఉంటుందని చెప్పిన మాట నిజమా కాదా? కుల, మత, జాతి గణనను నిర్వహించి జాతి సంపదను సమానంగా పంచిపెడతామని రాహుల్ గాంధీ హైదరాబాద్‌లోని తుక్కుగూడలో ఎన్నికల మేనిఫెస్టో విడుదల సందర్భంగా ప్రకటించిన విషయం వాస్తవమా కాదా? హైదరాబాద్‌లో మేనిఫెస్టో విడుదల చేయడం ద్వారా ఆయన ఏ వర్గానికి సంకేతం పంపించదలచుకున్నారో అర్థం చేసుకోవాలి.



■ వై. సత్యకుమార్

సత్యకాలమ్

అమెరికాలో వారసత్వ పన్నును ఉదహరిస్తూ సీనియర్ కాంగ్రెస్ నేత శ్యామ్ పిట్రోడా ఇదే సమయంలో వ్యాఖ్యలు చేయడాన్ని యాదృచ్ఛికమని భావిద్దామా? ఒక వ్యక్తి మరణించిన తర్వాత ప్రభుత్వం అతడి సంపదలో 55 శాతం స్వాధీన పరుచుకునే విధానాన్ని భారతదేశం పరిశీలించాలని శ్యామ్ పిట్రోడా ఎందుకు అన్నారు? ఉదాహరణకు ఒక వ్యక్తి అమెరికన్ డాలర్లలో రూ. కోటి సంపాదిస్తే రూ. 55 లక్షలు ప్రభుత్వానికి, రూ. 45 లక్షలు మాత్రమే అతడి పిల్లలకు చెందుతుందని ఆయన ఇచ్చిన ఉదాహరణ యథాలాపంగా చేసిన వ్యాఖ్యగా ఎందుకు అనుకోవాలి? ఆరు దశాబ్దాలకు పైగా ఈ దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీతో చేతులు కలిపిన కుల, మత పార్టీలకు ఇప్పుడు కుల, జన గణన, సంపదను పంచిపెట్టడం గురించి ఆలోచన ఎందుకు వచ్చింది?

18వ సార్వత్రిక ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో బీజేపీ వరుసగా మూడోసారి అఖండ విజయం సాధిస్తుందని తెలిసినందువల్లే దిక్కుతోచని స్థితిలో కాంగ్రెస్‌కు దేశంలో ఆర్థిక, సామాజిక అసమానతలు గుర్తుకు వస్తున్నాయి. తామే ఈ అసమానతలను సృష్టించిన విషయం కాంగ్రెస్ మరిచిపోయింది. కాంగ్రెస్‌కే కనుక నిజాయితీ ఉంటే తమ హయాంలోనే మండల్ కమిషన్‌ను అమలు చేసి సామాజిక న్యాయానికి పూనుకునేది. కమిషన్ నివేదికను కాంగ్రెస్ తొక్కి పెట్టినందువల్లే విపి సింగ్ ఈ కమిషన్ నివేదికను ప్రజల ముందు పెట్టి రాజకీయాలు ఆడగలిగారు. తమ హయాంలో ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు సరిగా అమలు కాలేదని కాంగ్రెస్‌కు తెలుసు. తామిచ్చిన వంద రూపాయల్లో రూ. 15 కూడా పేదలకు చేరదని, మిగతా మొత్తాన్ని దళారులే కొట్టివేస్తారని ఒకప్పటి ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ కూడా వాపోయారు. కాని ఆయనేం చేశారు? అధికారం రాగానే భీకరమైన అవినీతికి పాల్పడ్డారు.



మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ దాదాపు రూ. ఆరున్నర లక్షల కోట్లు ప్రజల ఖాతాల్లో జమ అయ్యాయి. ఈ మొత్తం చేరింది అణగారిన వర్గాలకే కాదా? ఎవరు సామాజిక, ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు చర్యలు తీసుకున్నట్లు? కాంగ్రెస్ ప్రభుత్వమా, బీజేపీ ప్రభుత్వమా? కొత్తగా కులజనగణన చేసి ఎవరికి న్యాయం చేయాలని కాంగ్రెస్ భావిస్తున్నట్లు?

పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి ఉండకపోతే ఇవాళ దేశం ఆర్థికంగా నిలదొక్కుకుని ఉండేదే కాదు. ప్రధాని మోదీ ఈ సంస్కరణలను మరింత వేగవంతంగా, మరింత నిర్మాణాత్మకంగా అమలు చేస్తూ దేశంలో వేగంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నందువల్లే ప్రపంచంలో మన దేశం ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగగలిగింది. అందుకే కాంగ్రెస్ ద్వంద్వ నీతిని ప్రధానమంత్రి నరేంద్రమోదీ బట్టబయలు చేస్తూ ఆ పార్టీ అధికారంలోకి వస్తే జరిగే దోపిడీని గుర్తు చేస్తున్నారు. సామాజిక ఆర్థిక న్యాయం పేరుతో ప్రజల ఆస్తులను దోపిడీ చేసి, వాటిని పంచిపెడతామంటూ అణగారిన వర్గాలను నమ్మించి తాము మాత్రం అధికారాన్ని అనుభవించాలన్నదే కాంగ్రెస్ కుట్ర. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధికారంలోకి రాగానే చేసిన మొదటి పని ప్రజల బ్యాంకు ఖాతాలను, మొబైల్‌ను, ఆధార్‌ను అనుసంధానం చేయడం. దీని ద్వారా సంక్షేమ కార్యక్రమాలకు చెందిన డబ్బులు నేరుగా జనం ఖాతాల్లో పడడం మొదలైంది. వారికెంత డబ్బు వచ్చిందో మొబైల్‌లోనే సమాచారం తెలుసుకునేందుకు ప్రజలు అలవాటు పడ్డారు. ఆధార్ మూలంగా దళారులు మధ్యలో డబ్బులు స్వాహా చేసేందుకు వీలు లేకుండా పోయింది. ఇవాళ సగటున రోజుకు రూ.90 లక్షల మేరకు ప్రజల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయి. మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ దాదాపు రూ. ఆరున్నర లక్షల కోట్లు ప్రజల ఖాతాల్లో డబ్బులు చేరాయి. రాజీవ్ గాంధీ లెక్కల ప్రకారమే అయితే ఇందులో రూ. అయిదు లక్షల కోట్లు ప్రజలకు చేరి ఉండేదే కాదు. ఈ మొత్తం చేరింది అణగారిన వర్గాలకే కాదా? ఎవరు సామాజిక, ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు చర్యలు తీసుకున్నట్లు? కాంగ్రెస్ ప్రభుత్వమా, బీజేపీ ప్రభుత్వమా? కొత్తగా కులజనగణన చేసి ఎవరికి న్యాయం చేయాలని కాంగ్రెస్ భావిస్తున్నట్లు? ఇదే ప్రశ్నను ప్రధానమంత్రి నరేంద్రమోదీ వేస్తే కాంగ్రెస్ నేతలు గుమ్మడికాయ దొంగలు భుజాలు తడుముకుంటున్నట్లు మాట్లాడుతున్నారు.

ఈ దేశాన్ని ఆరు దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ నేతలు దేశాన్ని ఎన్ని విధాల దోపిడీ చేయాలో అన్ని విధాల దోపిడీ చేశారు. పెద్ద ఎత్తున ఆస్తులు పోగు చేసుకున్నారు. తమ తర తరాలకు సరిపోయేంత సంపదను సంపాదించారు. అందువల్ల వారసత్వ పన్ను గురించి, సంపద పంపిణీ చేయడం గురించి మాట్లాడిన కాంగ్రెస్ నేతలపైనే నిజానికి వారసత్వ పన్ను వేయాలి. వారే తమ పార్టీల్లో నేతలను, వారి కుమారులను, భార్యలను, మనుమలను పెంచి పోషించారు. తండ్రి ముఖ్యమంత్రి అయిన వెంటనే తండ్రితో పాటు కొడుకు, కూతురు దోపిడీ చేసే సంస్కృతిని మనం మన తెలుగు రాష్ట్రాల్లోనే చూశాం. ఒక్క చిన్న ఉదాహరణ చెప్పాలంటే తన తండ్రి ఆరేళ్లు కూడా పూర్తిగా ముఖ్యమంత్రిగా లేనప్పటికీ ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి వేల కోట్ల ఆస్తులు ఎలా సంపాదించారో అందరికీ తెలుసు. ప్రతి వ్యాపారవేత్త నుంచీ వాటాలను లాక్కున్నారు. జగన్ మాయ మాటల్ని నమ్మి ప్రజలు ఆయనను ముఖ్యమంత్రి పదవిలో కూర్చోపెట్టారు. ఈ ఐదు సంవత్సరాల అరాచక పాలనలో అయన ఇంకెంత సంపాదించారో, ఆయన చెల్లెలు కూడా ఎందుకు ఏపీలో కాంగ్రెస్ పగ్గాలు చేబట్టారో మనం ఊహించవచ్చు. కాంగ్రెస్ నాయకత్వం ఇలాంటి వారినే దేశమంతా పెంచి పోషించింది. వారే ఇప్పుడు విషప్పురుగుల్లా దేశాన్ని పీల్చుకుతింటున్నారు. వారా దేశ సంపదను పేదలకు పంచేది? ఎవర్ని మోసగిస్తున్నారు?

(బీజేపీ జాతీయ కార్యదర్శి)

తప్పు మీద తప్పు చేసుకుంటూ పోయారు!

సాంకేతికంగా, ఆర్థికంగా ఒక ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలు ఏమిటో పరిశీలించి, దానికి పెట్టుబడులు పెట్టాలన్న ఒక నిర్ణయానికి రావాలంటే అందుకు 'వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక' (డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ – డీపీఆర్) అనేది ఎంతో ముఖ్యమైన డాక్యుమెంట్. విశ్వసనీయమైన డేటా, తగిన పరిశోధనలు, సాంకేతిక ఆర్థిక అంశాలపై సమగ్ర అధ్యయనాల తర్వాతనే ఈ డీపీఆర్‌ను రూపొందించాలి. ప్రాజెక్ట్ నిర్మాణంతో ఆశించిన లక్ష్యాన్ని సాధించాలంటే డీపీఆర్ విషయంలో అనవసరమైన హడావిడి చూపకూడదు. తగిన సమయాన్ని వనరులను కేటాయించాలి. అలా తయారు చేయబడిన విశ్వసనీయమైన డాక్యుమెంట్ తక్కువ మార్పులతో ప్రాజెక్ట్ పూర్తవటానికి, ఖర్చు దాటిపోకుండా ఉంటానికి సహాయపడుతుంది. కాళేశ్వరం డీపీఆర్ తయారీ బాధ్యతను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ వ్యాప్కోస్‌కు అప్పగించగా, దానిని తయారు చేయడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం వారికి కేవలం నాలుగు నెలల సమయాన్ని మాత్రమే ఇచ్చింది.

కాళేశ్వరం కహానీ 2




వ్యాప్కోస్ భారత ప్రభుత్వ జల్ శక్తి మంత్రిత్వ శాఖకు చెందిన సంస్థ అనీ, అందువల్ల వ్యాప్కోస్ చేసే ప్రతి పనికి కేంద్ర ప్రభుత్వ అనుమతి ఉంటుందనీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ చెప్తూ వచ్చింది. కానీ ఇది నిజం కాదు. వ్యాప్కోస్ ఒక ప్రభుత్వ రంగ సంస్థ (PSU). అది అన్ని వాణిజ్య సంస్థల మాదిరిగానే పని చేస్తుంది. మార్కెట్లో అదే కోవలోని ఇతర సంస్థలతో పోటీపడుతూ, పూర్తిగా వాణిజ్య ప్రాతిపదికన పనులు ఒప్పుకుంటుంది, ఒప్పందాలు చేసుకుంటుంది. వారు చేసే పని పూర్తిగా వారికీ, క్లయింట్‌కీ మధ్య జరిగిన ఒప్పందానికి, దాని నిబంధనలకు అనుగుణంగా ఉంటుందే తప్ప, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ అనుమతి అంటూ ఏమీ ఉండదు.

డీపీఆర్‌లో పేర్కొన్న ఏ అంశంలోనైనా డిజైన్, నిర్మాణ దశలో చిన్న చిన్న వివరాల్లో మార్పులు చేయవచ్చు. కానీ అన్నారం, సుందిళ్ల బ్యారేజీల విషయంలో ఏకంగా వాటి స్థానాన్ని (అక్షాంశాన్ని) అన్నారం 2.2కిలోమీటర్లు, సుందిళ్ల 5.4 కిలోమీటర్లు దిగువకు మార్చారు. అది కూడా నిర్మాణ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత! ఇది చాలా అసాధారణమైన మార్పు. ఎందుకంటే స్థలాలకు సంబంధించిన అన్ని పరిశోధనలు డీపీఆర్‌లో ఏ చోటున ప్రస్తావించారో అక్కడే జరుగుతాయి. కానీ ఈ కొత్త ప్రదేశాల్లో ఎలాంటి పరిశోధనలు జరగలేదు. కటాఫ్ వాల్స్ కోసం షీట్ పైల్స్ (sheet piles) స్థానంలో సెకెంట్ పైల్స్ (secamt piles) వచ్చాయి. ఈ రెండు బ్యారేజీలను నిర్మించదల్చుకున్న కొత్త ప్రదేశాలు నదీ పరీవాహక మట్టానికి దిగువన ఉండటం కూడా చాలా అసాధారణం. దీంతో అన్నారం బ్యారేజీ ఒడ్డున భారీగా ఇసుక మేటలు పేరుకుపోయాయి.

మొత్తం మూడు బ్యారేజీలలో ప్రణాళిక దశలోను, నిర్మాణ దశలోను భౌగోళిక సాంకేతిక పరిశోధనల కోసం తవ్విన బోరు గుంతల సంఖ్య సిబిఐపి మార్గదర్శకాలు, ఇంకా బిఐఎస్ కోడ్ల ప్రకారం అవసరమైనదానికంటే చాలా తక్కువగా ఉంది. మేడిగడ్డ వద్ద సిబిఐపి మార్గదర్శకాల ప్రకారం ఎనభై ఐదు బోర్లు వేయాలి. కానీ కేవలం ఆరు బోర్లు మాత్రమే తవ్వారు. ఇంతకంటే దారుణమైన విషయం ఏంటంటే– అన్నారం, సుందిళ్ల బ్యారేజీల విషయంలో డీపీఆర్ దశలో చేపట్టిన బోర్ గుంతల పరిశోధనలు ఆ తర్వాత బ్యారేజీలు నిర్మించే చోటును మార్చేయటం వల్ల నిరుపయోగంగా మారాయి. దానితో నిర్మాణ సంస్థలు బోర్లు తవ్వినా అవి సరిపోలేదు. అసలు పునాది భూగర్భ శాస్త్రం, అక్కడి భౌగోళిక అనిశ్చితిలోని వైవిధ్యాన్ని గుర్తించడానికి మూడు బ్యారేజీలకు నిర్వహించిన భౌగోళిక పరిశోధనల పరిధి ఎంత మాత్రం సరిపోదు.

డిజైన్ కోసం డేటా ఇన్‌పుట్స్ అందుకోవడానికి సంబంధించి, మూడు బ్యారేజీలకు సంబంధించి జియోటెక్నికల్ డేటాలో లోపం ఉన్నట్లు సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ (సీడీవో) ప్రస్తావించింది. డిజైన్ల తయారీకి సీడీవో నోడల్ ఏజెన్సీగా ఉండటం, డిజైన్ల తయారీకి తగిన డేటా లేకపోవడం తీవ్ర ఆందోళనకర విషయం.

రేడియల్ గేటు దిగువన హైడ్రాలిక్ జంప్ రూపంలో నీటి శక్తి అణచబడుతుంది. బైటకు వెళ్లువెత్తే నీటి శక్తిని తగ్గించే అమరిక కోసం 1:200 స్కేల్ మోడల్‌పై (ఆదర్శవంతంగా, తీసుకోవలసిన స్కేల్ 1:20) నిర్వహించిన అధ్యయనాలు 0.4 మీటర్ల వరకు సింగిల్ రేడియల్ గేటును తెరవడానికి షూటింగ్ ప్రవాహాలను (హైడ్రాలిక్ జంప్ స్వీప్ అవుట్ కండిషన్) సూచించాయి. మోడల్‌లో షూటింగ్ ప్రవాహాలు 0.4 మీటర్ల కంటే ఎక్కువగా ఉన్నాయని గమనించారు. పక్కనే ఉన్న బే లను తెరవడం ద్వారా వాటిని అణిచివేశారు. 0.5 మీటర్ల గేటు తెరవడానికి గమనించిన షూటింగ్ ప్రవాహాలు పక్కనే ఉన్న బే ఓపెనింగ్‌ను తెరవడం ద్వారా అణచివేయబడినట్లు కనుగొనబడింది. అదేవిధంగా, 0.8 మీటర్ల ఓపెనింగ్ కోసం గమనించిన షూటింగ్ ప్రవాహాలను మోడల్‌లో పక్కనే ఉన్న బేలను తెరవడం ద్వారా అణచివేయవచ్చు. ఈ మోడల్ స్టడీస్‌ను హైదరాబాద్‌లోని తెలంగాణ స్టేట్ ఇంజనీరింగ్ రిసెర్చ్ లెబొరేటరీస్ (టీఎస్ఈఆర్ఎల్) నిర్వహించింది. కానీ అవసరమైన స్థాయిలో మోడలింగ్ చేయడానికి, అన్ని కండిషన్లను నెరవేర్చడానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు, సామర్థ్యాలు టీఎస్ఇఆర్ఎల్‌కు లేవు.



డీపీఆర్‌లో పేర్కొన్న ఏ అంశంలోనైనా డిజైన్, నిర్మాణ దశలో చిన్న చిన్న వివరాల్లో మార్పులు చేయవచ్చు. కానీ అన్నారం, సుందిళ్ల బ్యారేజీల విషయంలో ఏకంగా వాటి స్థానాన్ని (అక్షాంశాన్ని) అన్నారం 2.2 కిలోమీటర్లు, సుందిళ్ల 5.4 కిలోమీటర్లు దిగువకు మార్చారు. అది కూడా నిర్మాణ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత! ఇది చాలా అసాధారణమైన మార్పు.

హైడ్రాలిక్ జంప్ సమస్య 2019 నుండి ప్రతి ఏటా ఎదురైంది. దీంతో మూడు బ్యారేజీల్లోని డీ/ఎస్ ఏప్రాన్, సీసీ బ్లాకులు కొట్టుకుపోయాయి. అయితే బ్యారేజీలు నిరంతరం పనిచేయాలని పై నుంచి వస్తున్న ఒత్తిడి వల్ల ప్రాజెక్టు అధికారులు ఈ విషయాన్ని బయటకు పొక్కనీయకుండా దాచిపెట్టారు. నిజానికి సరైన స్కేలింగ్‌తో సరైన మోడలింగ్ చేయడం ద్వారా ఈ పరిస్థితిని సరిదిద్దవచ్చు. పుణెలోని సీడబ్ల్యూపీఆర్ఎస్ (CWPRS), లేదా టీఎస్ఈఆర్ఎల్ (TSERL)కు అవసరమైన సామర్థ్యాలను అందించడం ద్వారా ఇది సాధ్యమయ్యేది. కానీ ప్రాజెక్ట్ అధికారుల గోప్యత వల్ల ఇది జరగలేదు.

అలాగే, టీఎస్ఈఆర్ఎల్ సూచించిన గేట్ ఆపరేషన్ షెడ్యూలును ప్రాజెక్ట్ ఆపరేషన్ యూనిట్ పాటించలేదు. దాన్ని నిర్లక్ష్యం చేస్తూ వారి అవసరాలకు తగ్గట్టు గేట్లను ఆపరేట్ చేశారు. టీఎస్ఈఆర్ఎల్ సిఫారసు చేసిన నీటి ప్రవాహం సజావుగా సాగేందుకు బ్యారేజీ ముందు ఉన్న అడ్డంకులను ప్రాజెక్టు నిర్మాణ యూనిట్ తొలగించలేదు. ఇప్పటికైనా, టీఎస్ఈఆర్ఎల్, లేదా సీడబ్ల్యూపీఆర్ఎస్ ప్రోటోటైప్‌లో ఆపరేట్ చేయడానికి అవసరమైన గేట్ ఓపెనింగులు, టెయిల్ వాటర్ కండిషన్ల కలయికల కోసం మోడల్‌ను అమలు చేయాలి, తదనుగుణంగా పరిష్కారాలను అందించాలి.

టెయిల్ వాటర్ లెవల్ (టిడబ్ల్యుఎల్) గురించి హైడ్రాలిక్ జంప్ అధ్యయనాలను టీఎస్ఈఆర్ఎల్ చేసిన అధ్యయనాల్లో పరిగణనలోకి తీసుకోలేదు. దిగువ కాలువలో టిడబ్ల్యుఎల్ కొంత సమయం తరువాత పెరుగుతుంది. దిగువ కాలువలో పెరుగుతున్న టిడబ్ల్యుఎల్ పరివర్తనను కలిగి ఉంది. దీనికి బ్యారేజీ గేట్ల నుండి ప్రవాహాలు రావాల్సి ఉంటుంది. టిడబ్ల్యుఎల్ పెరుగుదలలో జాప్యం హైడ్రాలిక్ జంప్ పరిస్థితిని తుడిచివేస్తుంది, బ్యారేజీ దిగువన కోతకు దారితీస్తుంది. 0.4 మీటర్ల గేటు తెరిచే కొన్ని సందర్భాల్లో హైడ్రాలిక్స్ జంప్ చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. 0.4, 0.5 మరియు 0.8 మీటర్ల గేటు తెరవడం వద్ద ఒకేసారి 3 బేలను తెరవడం ద్వారా దీనిని నియంత్రించవచ్చు.

టీఎస్ఈఆర్ఎల్ మోడలింగ్ అధ్యయనాలలో టిడబ్ల్యుఎల్ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుంటే సిసి బ్లాకులు చెక్కు చెదరకుండా ఉండేది. కానీ టీడబ్ల్యుఎల్ పరిస్థితిని టీఎస్ఈఆర్ఎల్ నిర్లక్ష్యం చేయడంతో, ఈ మూడు బ్యారేజీల్లో షూటింగ్ నీరు నేరుగా సీసీ బ్లాకులపై పడింది. ఫలితంగా దిగువన ఉన్న సీసీ బ్లాకులు కొట్టుకుపోయాయి.

■ వెదిరె శ్రీరామ్
కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ సలహాదారు

విద్వేషంతో విజయం సాధించలేరు!

భారత పార్లమెంటుకు ఐదేళ్లకోసారి జరిగే ఎన్నికలను బయటినుంచి చూసేవాళ్ళు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వేడుకగా అభివర్ణిస్తుంటారు. కానీ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి మాత్రం ఎన్నికలు ఒక సార్వత్రిక ఉత్సవంగా గాక వివాదాలు వేదికగా మారుతున్నాయి. జరుగుతున్న ప్రచారం, ప్రసారమాధ్యమాల్లో చర్చలు, వాదోపవాదాలు చూస్తుంటే దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడినట్టు కనిపిస్తోంది. ముఖ్యంగా మొదటి దశ పోలింగ్ ముగిసిన తర్వాత, దేశంలో దశాబ్దం పాటు అధికారంలో ఉండి ప్రజలను కట్టడి చేసిన బీజేపీ ఉన్నట్టుండి ఎన్నికల ఎజెండా మార్చివేయడం ఇప్పుడు దేశాన్ని కలవరపెడుతోంది. భిన్నత్వానికి ప్రతీకగా చెప్పుకునే దేశాన్ని ఏకత్వ దిశగా మలిచేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోంది. ఇంతకాలం 'జాతీయవాద' ముసుగులో లోపాయికారిగా ఉన్న హిందూత్వను ఇప్పుడు ప్రధాన ఎజెండాగా చేసుకుని ఆ పార్టీ ప్రచారం చేస్తోంది. ప్రజల మధ్య మత ప్రాతిపదికన విభజన రేఖ గీసి మరీ వేరు చేయాలని చూస్తోంది. నిజంగానే ఎన్నికల సభలు, రోడ్ షోలు ఇప్పుడు విద్వేష విష ప్రచారాల వీధులుగా మారిపోతున్నాయి.

ప్రజాస్వామ్య వ్యవస్థలో సాధారణంగా ఎన్నికల ప్రచారం ప్రజలకు తాము ఏమి చేశాం, ఏమి చేస్తాం అనే అంశాల ప్రాతిపదికన జరగాలి. అధికారంలో ఉన్న పార్టీ తాము గతంలో చేసిన పనులను, ప్రజలకు జరిగిన మేలును వివరిస్తే ప్రతిపక్ష పార్టీలు తాము భిన్నంగా ఏమి చేయాలని అనుకుంటామో చెప్పాలి. కానీ ఇందుకు భిన్నంగా ఇప్పుడు ప్రజల ఆలోచనలను విద్వేషం వైపు మలిచే విధంగా ప్రచారం జరుగుతోంది. దానికి ప్రధానమంత్రి ప్రసంగాలు కారణం కావడం చాలామందిని కలవరపెడుతోంది. నరేంద్ర మోదీ రాజస్థాన్ ప్రచారంలో ముస్లింల మీద మొదలుపెట్టిన దాడి గురించి దేశవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమైంది. కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా విమర్శించాల్సింది పోయి, ఆ పార్టీని అడ్డం పెట్టుకుని మోదీ ముస్లిం ప్రజల పట్ల అక్కసు వెళ్లగక్కుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దేశ ప్రజల సంపద వివరాలు సేకరించి, దానిని ముస్లింలకు, ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి, చొరబాటుదారులకి పంచుతారు అని మొదలైన ఈ దాడి మూడు రోజుల్లో ముస్లిం రిజర్వేషన్లు, షరియా, పర్సనల్ లా వంటి విషయాల ప్రస్తావన దాకా వచ్చింది. అవి ఎన్నికల్లో చర్చకు రావడం తప్పు కాదు, ఆయన తమ ప్రభుత్వ విధానాన్ని, పార్టీ సిద్ధాంతాన్ని ప్రకటిస్తే అభ్యంతరం ఉండదు. కానీ ఆయన కాంగ్రెస్ పార్టీ మీద నిందలు వేసే పనికి పూనుకున్నారు. కాంగ్రెస్ వస్తే హిందువులకు రక్షణ ఉండదు అంటూ ఒక అడుగు ముందుకేసి హిందూ మహిళల తాళిబొట్లకు కూడా రక్షణ ఉండదు అనేదాకా వెళ్లారు. ఇది నిజానికి తీవ్ర ఆరోపణ. ఒక ప్రధానమంత్రి స్థాయికి తగని నిరాధారపూరిత నింద. సాధారణ ప్రజలు, మహిళల భావోద్వేగాలను రెచ్చగొట్టి కలవరపెట్టే మాట. అలా ప్రధాని మాట్లాడిన మాటలు ఎన్నికల ప్రవర్తనా నియమావళికి మాత్రమే కాదు మౌలికంగా ఈ దేశ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం, నైతికంగా ఒక ప్రధాన మంత్రి స్థాయికి తగనిది. ఈ వ్యాఖ్యల పట్ల మోదీజీ కనుసన్నల్లో ఉన్న జాతీయ మీడియా సన్నాయి నొక్కులు నొక్కుతున్నా ప్రపంచ వ్యాప్తంగా అన్ని మీడియా సంస్థలు ఆందోళన చెందుతూ కథనాలు ప్రచురించాయి. ప్రజల మధ్య ఇటువంటి విభజనరేఖ గీసి ఓట్లు రాబట్టుకోవడం ప్రజాస్వామ్యానికి, భారతదేశ భవిష్యత్తుకు మంచిది కాదని హితవు పలుకుతున్నాయి. తానే విశ్వగురువునని నమ్ముతున్న మోదీకి ఇప్పుడు ఈ హితవచనాలు చెవికెక్కేలా లేవు.

అంబేడ్కర్ బ్రిటిష్ అధికారులను కలిసి భారత దేశంలో కులం, మతం, సంపద, ఆడ, మగా అనే తేడా లేకుండా పౌరులందరికీ ఓటు హక్కు ఉండాలని వాదించారు. ఓటు హక్కు ద్వారా ప్రజలకు సమానమైన, విలువ, గౌరవం, గుర్తింపు లభిస్తాయని ఆయన గట్టిగా నమ్మారు. అదే ప్రజాస్వామ్యానికి పునాది అవుతుందని కూడా విశ్వసించారు. ఆ మేరకు భారత రాజ్యాంగాన్ని ఒక బలమైన అస్త్రంగా దేశానికి అందించారు. రాజ్యాంగం ప్రకారం భారత పౌరులందరికీ సమాన హక్కులు, గౌరవం, గుర్తింపు ఉంటాయి.



బీజేపీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి ఆ పార్టీ మౌలిక సిద్ధాంతాల నుంచి దూరమవుతూ వచ్చింది. 'సమష్టి' నాయకత్వం స్థానంలో కేంద్రీకృత, ఏకవ్యక్తి ఆరాధనకు మళ్లింది. బీజేపీ మాతృక అయిన జనసంఘ్ నుంచి వారసత్వంగా వచ్చిన జాతీయవాదంతో కూడుకున్న సమగ్ర మానవతావాదం తన సిద్ధాంతంగా ప్రకటించుకుంది. ప్రజలను విడివిడిగా కులాలు మతాలతో కూడిన వ్యక్తులుగా కాకుండా సమాజంలో, దేశంతో భాగస్వామిని చేసి ఆర్థికాభివృద్ధిలో భాగం చేసి సమష్టి శక్తిగా మార్చే సమగ్ర అభివృద్ధి తమ సైద్ధాంతిక సారంగా ప్రకటించుకుంది. అలాగే సర్వ ధర్మ సంభావ్యతతో కూడుకున్న గుణాత్మక లౌకిక వాదం తమ విధానమని, సర్వ మతాలకు సమానమైన గౌరవం కల్పించే 'సర్వ పంథా సమభావం' తమ మౌలిక విలువ అని ప్రకటించుకుంది. గాంధీ ప్రతిపాదించిన సామ్యవాదం, సమరస సమాజం తమ ఆచరణగా పేర్కొంది. ఈ అంశాలతో ఎవరికీ పేచీ లేదు. కానీ ఈ సారి మాత్రమే గెలవడానికి భారతీయత అనే వసుధైక కుటుంబ భావన నుంచి దేశమంతా మోదీ కుటుంబం అని చెప్పుకునే స్థితికి చేరుకుంది. గత ఐదేళ్లుగా ఆ పార్టీ తన సిద్ధాంతాలను, సమష్టి నాయకత్వాన్ని పక్కనపెట్టి మోదీని మహిమాన్వితుడిగా, మహా పురుషుడిగా, విశ్వగురువుగా మార్చి ప్రచారం చేస్తూ వస్తోంది. అదే పద్ధతిలో మోదీ వేషభాషలను, హావభావాలనూ మార్చివేసి నిజంగానే ఆయనే రక్షకుడు అని నమ్మించే స్థాయికి తీసుకు వచ్చారు. ఇప్పుడు దేశంలో కొందరు అలా నమ్ముతున్నారు కూడా. ఇక్కడి వరకు పేచీ లేదు. కానీ ఈ ఐదేళ్లలో మోదీ చాలావరకు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుని ప్రజాస్వామ్య సూత్రాలకు విఘాతం కలిగిస్తున్నాడనే విమర్శ ఉంది. నోట్ల రద్దుతో మొదలైై కశ్మీర్, రైతాంగ ఉద్యమాలు, పౌరసత్వ చట్టాలు, కోవిడ్ కేర్, లాక్‌డౌన్ ఇట్లా అనేక నిర్ణయాలు విమర్శలకు కారణం అయ్యాయి. అలాగే పార్లమెంటులో చర్చకు తావు లేకుండా, ప్రతిపక్షాల మాటకు విలువ లేకుండా అన్ని నిర్ణయాలు ఏకపక్షంగానే తీసుకున్నాడని, ప్రజాభిప్రాయానికి విలువలేకుండా చేస్తూ దేశాన్ని హిందుత్వ వైపు నడిపిస్తున్నాడనే విమర్శలను ఆయన పెద్దగా పట్టించుకోలేదు. దీనికి కాంగ్రెస్ పార్టీ నాయకత్వ క్షీణత కూడా కారణం అయ్యింది. రాహుల్ గాంధీ యాత్రలు, ప్రసంగాలతో స్పష్టమైన ప్రజల గొంతుకగా నిలబడుతున్నా ఆయన ఈ పదేళ్ల కాలంలో తమ పార్టీకి నాయకుడిగా ఎదగలేక పోయాడు, సీనియర్లను కలుపుకుపోయి, కాపాడుకోలేకపోయాడు. బీజేపీకి పరిపూర్ణ ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీని మలచలేకపోయాడు. అలాగే ఇండియా కూటమికి సరైన దిశ చూపించడంలో కూడా విఫలం అయ్యాడు. అయినప్పటికీ రాహుల్ దేశంలో ఒక కొత్త సమష్టి వాదానికి ప్రతినిధిగా ఎదుగుతున్నాడు. భిన్నత్వంలో ఏకత్వం ప్రధానం అని ఆయన దళితులు, ఆదివాసులు, ముస్లింలు, ఇతర మైనారిటీలతో మమేకం అవుతూ సామూహిక రాజకీయాలను ప్రతిపాదిస్తున్నాడు. రాహుల్ వెంట నడిచే మేధావులు, పౌర సమాజం, ప్రజా సమూహాల సంఖ్య ఈ ఐదేళ్లలో పెరిగింది. వారిని తుకుడే తుకుడే గ్యాంగ్ అనో, అర్బన్ నక్సల్స్ అనో అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నా రాహుల్ గాంధీ పట్ల సమాజంలో కొంత సానుభూతి, కొంత గౌరవం పెరిగినట్టుగా బీజేపీ భావిస్తోంది. నిజానికి మోదీ ఈ ఎన్నికల సందర్భంగా ఆదిలాబాద్‌లో చేసిన తొలి ప్రసంగంలో ఈ దేశమంతా తన పరివారమని, దేశంలో ఉన్న 140 కోట్లు తన కుటుంబ సభ్యులని అన్నారు. ఇది మంచి పరిణామమని, దేశ ప్రధాని కుల మత జాతి విభేదాలు లేకుండా మాట్లాడాడని అంతా భావించారు. కానీ తొలి విడత పోలింగ్ తరువాత ఆయన మనసు మారింది, మాట కూడా మారింది. అనుకున్న మేరకు అనుకూల వాతావరణం కనిపించకపోవడంతోనే మోదీ, ఆయన పార్టీ ప్రతికూల అంశాలను లేవనెత్తుతున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు.

నిజానికి రాజకీయ వ్యవస్థ అదుపుతప్పినప్పుడు దానిని దారికి తెచ్చే ఆయుధం ఓటు అని నమ్మి దేశంలో ఓటు హక్కు సార్వత్రికం కావాలని కలలుగన్న మొట్టమొదటి భారతీయుడు డా. బాబాసాహెబ్ అంబేడ్కర్. 1919లోనే యువ అంబేడ్కర్ బ్రిటిష్ అధికారులను కలిసి భారతదేశంలో కులం, మతం, సంపద, ఆడ, మగా అనే తేడా లేకుండా పౌరులందరికీ ఓటు హక్కు ఉండాలని వాదించారు. ఓటు హక్కు ద్వారా ప్రజలకు సమానమైన, విలువ, గౌరవం, గుర్తింపు లభిస్తాయని ఆయన గట్టిగా నమ్మారు. అదే ప్రజాస్వామ్యానికి పునాది అవుతుందని కూడా విశ్వసించారు. ఆ మేరకు భారత రాజ్యాంగాన్ని ఒక బలమైన అస్త్రంగా దేశానికి అందించారు. రాజ్యాంగం ప్రకారం భారత పౌరులందరికీ సమాన హక్కులు, గౌరవం, గుర్తింపు ఉంటాయి. దేశంలో సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, అంతరించిపోతున్న ఆలోచించే స్వేచ్ఛను, భావప్రకటన స్వాతంత్ర్యాన్ని, మన విశ్వాసాలను కాపాడుకునే అవకాశాలను రాజ్యాంగం హామీ ఇచ్చింది. ఇప్పుడు రాజకీయ పార్టీలు మనుషులందరికీ సమాన గౌరవం, సమాన విలువ, సమాన ప్రాతినిధ్యం ఇవ్వగలిగే వ్యవస్థలను, పటిష్టమైన పరివారాన్ని నిర్మించాలి తప్ప విద్వేషాలను రగిల్చి విడదీయ రాదు. ఇంకా కులాల, మతాల పేరుతో వైషమ్యాలు పెంచి పోషించుకుంటూ విభజన రేఖలు గీసుకుంటూపోతే పరివారమే కాదు, దేశం కూడా నిలదొక్కుకోలేదు. ఈ పరిస్థితుల్లో ప్రజలు విజ్ఞతతో వ్యవహరించాలి.

● ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి
రాజకీయ విశ్లేషకులు

సోషలిజాన్ని శ్వాసించిన మహాకవి

'కష్టజీవికి ఇరువైపులా ఉండేవాడు కవి' అని కవికి ఉండవలసిన లక్షణాన్ని నిర్వచించాడు శ్రీరంగం శ్రీనివాసరావు. కష్టజీవుల స్వేదానికి ఖరీదు కట్టగల షరాబు లేడని కూడ సవాలు విసిరాడు. చైనాలోని రిక్షావాలాను, చెక్ దేశపు గని పనిమనిషినీ, ఐర్లండులోని ఓడ కళాసినీ మొత్తంగా ఖండాంతర నానాజాతుల్నీ, అణగారిన ఆర్తులందరినీ తన కవిత్వంలో స్పృశించాడు. సామ్రాజ్యపు దండయాత్రలో సాహసించిన సామాన్యుడిని, ప్రభువెక్కిన పల్లకి మోసే బోయీలను, నైలు నది నాగరికతలో సామాన్యుడి జీవితాన్ని గురించి ప్రశ్నించాడు. తాజ్ మహల్ నిర్మాణానికి రాళ్లెత్తిన కూలీల పక్షాన తాను నిలబడ్డాడు. 'బలవంతుల పన్నాగాలు, ధనవంతుల దౌర్జన్యాలు ఇకముందు సాగవని హెచ్చరించాడు. 'బతుకు కాలి, పనికి మాలి శనిదేవత రథచక్రపు టిరుసులలో పడినలిగిన హీనులను, దీనులను ఓదార్చిన మహామనీషి. కష్టజీవులకు, కర్మవీరులకు నిత్యమంగళం నిర్దేశించాడు. 'అంతేలే పేదల గుండెలు, అశ్రువులే నిండిన కుండలం'టూ బడుగుల జీవితాలను తడిమాడు. 'పాతబడిన భావాలను లోతుగ పాతర వేయగ మహిళాలోకాన్ని కదలి రమన్నాడు. నెత్తురు మండే, శక్తులు నిండే యువకులను తన మరో ప్రపంచానికి ఆహ్వానించాడు. వాళ్ళను రాబోవు యుగం దూతలుగా వర్ణించాడు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి వారసులైన భూమయ్య, కిష్టాగౌడ్‌లు ఎమర్జెన్సీ కాలంలో ఉరితీయబడ్డప్పుడు వారిని 'భూమ్యాకాశాలు'గా కీర్తించాడు. సమాజానికి కాలం పెట్టిన అప్పును వారు తమ ప్రాణాలతో తీర్చుకున్నారని తీర్పు చెప్పాడు.

ఒకరేమిటి ఆ మహాకవి రాయనిదెవరి గూర్చి, పాడనిదెవరిమీద? అందుకే ఆయన ఇరవయ్యో శతాబ్దపు మహాకవిగా కొనియాడబడ్డాడు. వివాదాలెన్నున్నా ఆయన్ను మహాకవి కాదనలేకపోవడమే ఆయనలోని గొప్పదనం. ఆయన రక్తంతో రాగాలాపన చేయించాడు, మాటలతో మంటలు పుట్టించాడు. ప్రపంచపు బాధనంతా తనబాధగా చెప్పుకున్నాడు. అందుకే ఆయన ఒక నవయుగ వైతాళికుడు, ఒక యుగకర్త. ఒక దార్శనికుడు. ఈనాటికైనా ఉద్యమాలకు ఆయన గేయాలే స్ఫూర్తి. ఆయన సాహిత్యాన్ని, భావజాలాన్ని భావితరాలకు అందించడమే మహాకవి శ్రీశ్రీకి మన ఘన నివాళి.

కవీ! నీ గళగళన్మంగళ/ కళాకాహళ హళాహళిలో/ కలిసిపోతిని కరిగిపోతిని/ కానరాకేకదలిపోతిని.

– శ్రీశ్రీకుమార్

(నేడు శ్రీశ్రీ జయంతి)

www.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

ABN ఆంధ్రజ్యోతి

Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru




బిగ్ డిబేట్ వీడియోల కోసం క్లిక్ చేయండి Click here



లోక్‌సభ ఎన్నికల కవరేజీ కోసం క్లిక్ చేయండి Click here



ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కవరేజ్ కోసం క్లిక్ చేయండి Click here





సభకు హాజరైన ప్రజలు



...చేస్తున్న నడ్డా, పక్కన మహబూబాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి అజ్మీర సీతారాంనాయక్

బీజేపీతోనే.. అభివృద్ధి

- పదేళ్ల పాలనలో అన్నిరంగాల్లోనూ పురోగతి
- జాతీయ రహదారులకు మహర్దశ
- రామప్పకు యునెస్కో గుర్తింపునిచ్చింది బీజేపీయే..
- గిరిజన యూనివర్సిటీకి సమ్మక్క-సారలమ్మ పేరు
- మానుకోట జనసభలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా




నడ్డాకు పూల మాల వేస్తున్న నాయకులు

మహబూబాబాద్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : భారతీయ జనతా పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, బీజేపీ పదేళ్ల పాలనలో అన్ని రంగాల్లోనూ పురోగతి సాధించి దేశం అభివృద్ధిలో అగ్రభాగానికి చేరిందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి అజ్మీర సీతారాంనాయక్ గెలుపును కాంక్షిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వరరావు అధ్యక్షతన మానుకోట జనసభను సోమవారం నిర్వహించారు. ఈ సభకు హాజరైన నడ్డా మాట్లాడుతూ దేశంలోని జాతీయ రహదారులకు మహర్దశ కల్పించేందుకు కృషి చేశామని, హైదరాబాద్ నుంచి మహబూబాబాద్ మీదుగా భద్రాచలం వరకు జాతీయ రహదారి నిర్మించడంతో పాటు పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంలో హైదరాబాద్ తరహాలో పాస్‌పోర్టు కేంద్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత బీజేపీదేనన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన చరిత్ర ప్రధాని మోదీదని, ప్రసిద్ధ రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు ఇవ్వడంతో పాటు జాతీయ గిరిజన యూనివర్సిటీని ములుగులో ఏర్పాటు చేసి సమ్మక్క-సారలమ్మ పేరిట నామకరణం చేశామన్నారు. మానుకోట నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థిని గెలిపిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని హామీ ఇచ్చారు. మానుకోట మునిసిపాలిటీని అమృత్ పథకంలో చేర్చేలా కృషి చేస్తామని, బంజారాల సమస్యల పరిష్కారానికి పాటుపడతామన్నారు. ఏకలవ్య రెసిడెన్షియల్, కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేస్తామన్నారు. కేంద్రంలో మళ్లీ బీజేపీ ప్రభుత్వం ఏర్పాటవుతుందని పేర్కొన్న ఆయన తమ ప్రభుత్వం ఎంతో ధైర్యంగా 370 ఆర్టికల్‌ను రద్దు చేసిందని, ఎస్టీల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు చేపట్టిందని తెలిపారు. మహబూబాబాద్ బీజేపీ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్ మాట్లాడుతూ దేశంలో మళ్లీ బీజేపీదే అధికారమని, మూడోసారి ప్రధానిగా మోదీనేనని, తనను ఆశీర్వదించి గెలిపిస్తే 24గంటలు ప్రజాసేవలో ఉంటానని పేర్కొన్నారు. బీఆర్ఎస్ తెలంగాణ ద్రోహులకు టిక్కెట్లు ఇచ్చిందని, తనకు బీఆర్ఎస్ టిక్కెట్ ఇవ్వకుండా మోసం చేస్తే బీజేపీ ఆదరించిందన్నారు. తాను గతంలో మానుకోట ఎంపీగా పనిచేసిన సమయంలో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశానని, ఇంకా చేయాల్సి ఉందన్నారు. బీజేపీ గెలిస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడడం సిగ్గు చేటన్నారు. తన మీద తనకు నమ్మకం లేక ఆయన దేవుళ్ల మీద ఒట్లు వేస్తున్నారని ఆరోపించారు. అబద్ధాల హామీలతో గద్దె నెక్కిన రేవంత్‌రెడ్డి వాటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో దోపిడీ, లంచగొండితనం పెరిగిందే తప్ప జరిగిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ఈ సమావేశంలో ఎంపీ లక్ష్మణ్, మానుకోట ఎంపీ అభ్యర్థి అజ్మీర సీతారాంనాయక్, జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, క్రమశిక్షణ సంఘం చైర్మన్ మార్తినేని ధర్మారావు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, ఎడ్ల అశోక్‌రెడ్డి, మాజీ ఎంపీ చాడ సురేష్‌రెడ్డి, యాప సీతయ్య, వద్దిరాజు రాంచందర్‌రావు, చీకటి మహేష్‌గౌడ్, మోసంగి మురళి, సింగారపు సతీష్, భూక్య సంగీత, వెంకటనారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శశివర్ధన్‌రెడ్డి, బోయినపల్లి లక్ష్మణ్‌రావు, దార ఇందుభారతి, పల్లె సందీప్, చుక్కల నరేష్, సిరికొండ సంపత్, వల్లభు వెంకటేశ్వర్లు, శ్యాంసుందర్‌శర్మ, శ్రీనివాస్, రాధాపటేల్, మదన్, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

గంట పర్యటనలో.. అరగంట ప్రసంగం..

సోమవారం మిట్ట మధ్యాహ్నం జరిగిన బీజేపీ మానుకోట జనసభ విజయవంతమైంది. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీనడ్డా అధికారిక షెడ్యూల్ ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటన ముగించుకుని మధ్యాహ్నం 3 గంటలకు మహబూబాబాద్ సభా వేదికపై ప్రసంగించాల్సి ఉంది. కానీ మధ్యాహ్నం 2 గంటలకు ఎంపీ లక్ష్మణ్, మానుకోట అభ్యర్థి అజ్మీర సీతారాంనాయక్‌తో కలిసి వచ్చిన ఆయన అక్కడ్నుంచి నేరుగా కారులో ఎన్టీఆర్ స్టేడియంలోని సభావేదికపైకి సరిగ్గా 2.21 గంటలకు చేరుకున్నారు. పది నిమిషాల పాటు ఎంపీ అభ్యర్థి అజ్మీర సీతారాంనాయక్ ప్రసంగించిన అనంతరం 2.31 గంటలకు జేపీ నడ్డా ప్రసంగం ఆరంభమైంది. 30 నిమిషాల పాటు అనర్గళంగా తన ప్రసంగాన్ని కొనసాగించి 3.01 గంటలకు ముగించారు. ఆ తర్వాత పార్టీ శ్రేణులు ఆయన్ను సత్కరించాక హైదరాబాద్ తిరుగుపయనమయ్యారు. మానుకోట సభ మధ్యాహ్నం 3 గంటలకని ప్రకటించినా 12 గంటల నుంచే జనం రాక ప్రారంభమైంది. ఇక సభలో ప్రధాని మోదీ.. జైశ్రీరామ్ నినాదాలు వినిపించాయి.



నేడు రేగొండలో.. కాంగ్రెస్ జనజాతర

సభకు హాజరుకానున్న సీఎం రేవంత్‌రెడ్డి

- పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల నుంచి భారీగా జన సమీకరణ
- ఎండ తీవ్రత దృష్ట్యా షామియానాల ఏర్పాటు
- సభికుల కోసం మజ్జిగ, తాగునీటి సదుపాయం
- మధ్యాహ్నం 3గంటలకు సభ.. యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు

భూపాలపల్లి, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో జనజాతర సభ జరగనుంది. ఈ సభకు సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి హాజరు కానుండగా ముఖ్యంగా పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల నుంచి 75వేలమందికి పైగా జనసమీకరణ చేస్తున్నారు. ఇందుకోసం స్థానిక ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు కసరత్తు పూర్తి చేశారు. వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న కడియం కావ్య సీనియర్ నేత కడియం

మిగతా 8వ పేజీలో..



మరిపెడ మండలం ఎల్లంపేట స్టేజీ దగ్గర ఓ చిన్న హోటల్‌లో ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి కాఫీ తాగుతున్న కేసీఆర్

వరంగల్ లోక్‌సభ స్థానం మనదే..

- క్షేత్రస్థాయిలో పనిచేయండి..
- బీఆర్ఎస్ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం
- బస్సు యాత్రకు నీరాజనాలు

7

దేశం కోసమే కాంగ్రెస్‌కు మద్దతు

- తెలంగాణ ద్రోహి కేసీఆర్
- సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ
- కేసీఆర్ పనైపోయింది.. ఇక కోలుకోవడం కష్టమే..
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
- పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించే బాధ్యత నాదే..
- స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



మాట్లాడుతున్న కడియం శ్రీహరి, సాంబశివరావు

న్యాయంపేట, ఏప్రిల్ 29: దేశం బాగుండాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నామని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ స్పష్టం చేశారు. సీపీఐ బలపరిచిన వరంగల్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోరుతూ హనుమకొండ హంటర్‌రోడ్‌లోని డీ కన్వెన్షన్‌హాల్‌లో సోమవారం సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ మాట్లాడుతూ.. ఈడీ, సీబీఐ, ఐటీ లాంటి వ్యవస్థలను తన గుప్పిట్లో పెట్టుకుని తన మాట వినని ఇతర పార్టీల నాయకులను మోదీ జైలుకు పంపిస్తున్నాడన్నారు. ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తూ పేద ప్రజలను పట్టించుకోకుండా ఉన్నత వర్గాలకు కొమ్ము కాస్తూ రాముడి పేరు చెప్పుకుంటూ మోదీ రాజకీయం చేస్తున్నాడని ఆరోపించారు. మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశంలో ఆర్థిక నేరగాళ్లు పెరిగిపోయారన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ హోల్‌సేల్‌గా అమ్మకానికి పెట్టాడన్నారు. మోదీ హయాంలో అంబానీ, అదానీ ప్రపంచ కుబేరులుగా మారారని అన్నారు. కాంగ్రెస్ వస్తే మంగళ సూత్రాలు మిగలవని మాట్లాడే హక్కు మోదీకి లేదని, తన భార్య మంగళసూత్రాన్నే గౌరవించని మోదీకి ఇతరుల గురించి ఎందుకని ప్రశ్నించారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ ద్రోహి అని, తెలంగాణ ప్రజలను నవిస్మంచి గొంతు కోశాడన్నారు. ఇక తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఖతం అయిందని, కోలుకోవడం కష్టమేనన్నారు.



పాట పాడి అలరించిన కడియం కావ్య

సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో డాక్టర్ కడియం కావ్య మాట్లాడటానికి ముందు 'ఎర్ర జెండ.. ఎర్ర జెండ ఎన్నియ్యల్లో.. ఎర్రెర్రని జెండా ఎన్నియ్యల్లో' అంటూ పాట పాడారు. దీంతో సీపీఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కేకలు వేశారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ అతి ప్రమాదకరమైందన్నారు.. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేస్తే ఆత్మహత్యాసదృశ్యమే అవుతుందన్నారు. మోదీకి అధికార దాహం ఎక్కువగా ఉంటుందని, దేశాన్ని తన పదవి కోసం కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టేందుకు కూడా వెనకాడటం లేదన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీకి ప్రధానిగా అవకాశం వచ్చినా దేశం కోసం వదులుకున్నారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజలను, కమ్యూనిస్టు పార్టీలను మోసం చేసిన మాజీ సీఎం కేసీఆర్ పనైపోయిందని, ఇక లేవలేడని అన్నారు. పేద ప్రజల తరఫున నికరంగా నిలబడేది కమ్యూనిస్టు పార్టీలేనన్నారు.

స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే ప్రజాస్వామ్యం పదిలంగా ఉంటుందన్నారు. ఎరుపు రంగుకు మరణం లేదని, తాను కూడా వామపక్ష భావజాలంతోనే పెరిగానని, సీపీఐ, సీపీఎం పార్టీలే తనను రాజకీయంగా నిలబెట్టాయన్నారు. ప్రస్తుతం దేశానికి మోదీ రూపంలో పెను ప్రమాదం పొంచి ఉందని, తప్పుదారిన బీజేపీకి ఓటు వేస్తే పేదల బతుకులు ఆగం అవుతాయన్నారు. వచ్చే ఎంపీ ఎన్నికల్లో సేవాగుణం కలిగిన కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే ప్రస్తుతం తాను రాజకీయాల్లో పోటీ చేస్తున్నానని అన్నారు. రాజ్యాంగాన్ని మోదీ మారుస్తానంటున్నారని, అందుకే బీజేపీ అధికారంలోకి రావొద్దని, రాజ్యాంగాన్ని, లౌకిక వాదాన్ని కాపాడే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. కేయూలో ఆదివారం సాయంత్రం మేధావులు, రచయితల సభపై మతోన్మాద శక్తులు దాడి చేశాయని, బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే ఇదే పరిస్థితి అంతటా ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రజానాట్య మండలి కళాకారులు పాడిన పాటలు అలరించాయి. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేదునూరి జ్యోతి, నాయకులు బి.విజయసారథి, టి. వెంకట్రాములు, టి. విశ్వేశ్వర్‌రావు, జిల్లాల కార్యదర్శులు రాజారెడ్డి, రాజ్‌కుమార్, నాయకులు సిరబోయిన కరుణాకర్‌తోపాటు సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమవారం ఉష్ణోగ్రత

గరిష్ఠం : 42.0° C

కనిష్ఠం : 26.0° C

అభ్యర్థుల లెక్క తేలింది..

- వరంగల్‌లో 42మంది.. మానుకోటలో 23మంది
- ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

వివరాలు 7లో..

BEFORE THE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT KARIMNAGAR
C.C.No.164 of 2022
Between: -
Jangalapell Bharathi ...Complainant
AND
1. M/s. Shubhanandini Chit Fund Private Ltd., R/by It's Branch Manager, R/o. H.No.3-1-357, 2nd Floor, CSM Plaza, 505001. Opp:Trinity Girls College, Christian Colony, Karimnagar-505001.
2. M/s. Shubhanandini Chit Fund Private Ltd., R/by It's Branch Manager: Regd.Office:2-47-161, 2nd floor, Srirama Nilayam, Ramnagar, Hanmakonda-506001. ...Opposite Parties
To
M/s. Shubhanandini Chit Fund Private Ltd., R/by it's Branch Manager, Regd.Office:2-47-161, 2nd floor, Srirama Nilayam, Ramnagar, Hanmakonda-506001.
...(Opposite Party No.2)
WHEREAS the above named Complainant filed the above case for payment of the Chit amount of Rs.63,800/- along with interest and compensation and costs of the proceedings vide Chit No.SKNT02F. As per the orders in I.A.No.57/2024 dated 03-04-2024 this notice served upon the Opposite Party No.2 whose appearance for adjudication of the above case. Now, the case is posted on 09-05-2024 at 10.30 AM for your APPEARANCE. Therefore, you are hereby directed to appear before the above said Commission on the said date and time in person or through a pleader.
In default of your appearance the matter will be heard and determined in your absence.
"By order of the Court"
Sd/- GANGADHAR, ADVOCATE
H.No: 1-3-77 / 22, Flat No:44 IV th Floor,
Sai Jayanthi Towers Opp: Srinivasa Theatre,
KARIMNAGAR - 505 001 (TS)



Economy Classified Display COLOUR CLASSIFIED DISPLAY
ఆంధ్రజ్యోతి లో ప్రకటన ఇవ్వండి - అధిక ప్రచారం పొందండి
బ్లాక్ & వైట్ స్క్వేర్ సెం.మీ. Rs.170/-
ప్రతి మంగళ వారం & శుక్ర వారం కలర్ స్క్వేర్ సెం.మీ. మాత్రమే Rs.220/-
సింగిల్ మరియు డబుల్ కాలమ్స్ మాత్రమే...
వివరాలకు సంప్రదించగలరు
హన్మకొండ : 9985411677, 9985411676,
వరంగల్ : 9985406150, 9985408173
జనగామ : 9866431354, మహబూబాబాద్ : 9985418040
తొర్రూరు : 9985408003 జయశంకర్ : 9985401232

మామునూరు ఎయిర్‌పోర్టు పనులు పూర్తి చేయిస్తా..

- అంతర్గత కుమ్ములాటలకు కేరాఫ్ కాంగ్రెస్ పార్టీ
- వరంగల్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్



కొండూరులో మహిళతో మాట్లాడుతున్న అరూరి రమేష్



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న రమేష్

రాయపర్తి, ఏప్రిల్ 29 : వరంగల్ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి, తనను గెలిపిస్తే మామునూరు ఎయిర్‌పోర్టు పనులు పూర్తి చేయిస్తానని వరంగల్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ హామీ ఇచ్చారు. సోమవారం మండలంలోని పెర్కవేడు, కొండూరు, గట్టికల్లు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి, రాయపర్తిలో జరిగిన కార్నర్ మీటింగులో పాల్గొని మాట్లాడారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే, వరంగల్ లోక్‌సభ పరిధిలో ఉన్న ప్రతీ సమస్యను తీరుస్తానని స్పష్టం చేశారు. దేశంలో కాంగ్రెస్ చేసిన పాపాలను కడిగిన పార్టీ బీజేపీనేనని గుర్తు చేశారు. అంతర్గత కుమ్ములాటలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని, నేతలు చేసే ప్రచారాలను తిప్పికొట్టాలని సూచించారు. దేశంలో మూడోసారి బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వస్తే వందేళ్ల అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. బీజేపీ రాజ్యాంగాన్ని మారుస్తుందని కాంగ్రెస్ నేతలు విషప్రచారం చేస్తున్నారని, వారి కల్లబొల్లి మాటలు నమ్మి మళ్లీ మోసపోవద్దని గుర్తుచేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయని, కానీ చేతలు తంగేళ్లు దాటడం లేదంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చారని, కానీ ఒక్కటి కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. ప్రపంచ నాయకుడిగా కీర్తి ప్రతిష్ఠలు అందుకుంటున్న ప్రధాన మంత్రి మోదీ మళ్లీ వస్తేనే దేశ ప్రజలు సుభిక్షంగా ఉంటారని స్పష్టం చేశారు. ఆర్టికల్ 370 రద్దు చేసి కశ్మీర్‌లోని సమస్యను పరిష్కరించిన ఘనత నరేంద్ర మోదీదని, ఇది మోదీ, అమిత్‌షాల వల్లే సాధ్యమైందన్నారు.

అంతకుముందు గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో ఇంటింటికి వెళ్లి ప్రజలను అరూరి రమేష్ కలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు బ్రహ్మరథం పట్టారు. హారతులు ఇచ్చి, బొట్టు పెట్టి, పూలు చల్లి స్వాగతం పలికారు. కూరగాయల షాపుల వద్ద సైతం ప్రజల బాధలు తెలుసుకుని, బీజేపీ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, పాలకుర్తి నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి లేగ రాంమోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, టి.రాజేశ్వర్ రావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీమాన్, రాయపర్తి మండల అధ్యక్షుడు రవి, జనరల్ సెక్రటరీ నవీన్, మహిళా మోర్చా అధ్యక్షురాలు హేమ, పార్లమెంట్ మండల ఇన్‌చార్జి అనిల్, బీజేవైఎం కన్వీనర్ శ్రావణ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

'ఓపెన్' పరీక్షల నుంచి ఇద్దరు ఇన్విజిలేటర్ల తొలగింపు

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 29: ఓపెన్ స్కూల్ వార్షిక పరీక్షల్లో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఇద్దరు ఇన్విజిలేటర్లను పరీక్షల ఉమ్మడి జిల్లా ప్రత్యేక పరిశీలకుడు పి.రాజీవ్ విధుల నుంచి తొలగించారు. సోమవారం హనుమకొండ వరంగల్, ములుగు జిల్లాలోని వివిధ పరీక్ష కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా పరకాలలోని టీఎస్ఆర్‌డబ్ల్యు ఎస్-బి సెంటర్‌లో కాపీకి పాల్పడుతున్న విద్యార్థిని డీబార్ చేస్తూ అక్కడ విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తున్న ఇన్విజిలేటర్‌ను విధుల నుంచి తొలగించారు. ఇక ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల కేంద్రంలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఇన్విజిలేటర్‌ను విధుల నుంచి తొలగించారు. వరంగల్ జిల్లా కేంద్రంలోని మట్టెవాడ ప్రభుత్వ పాఠశాల కేంద్రాన్ని ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్‌రావుతో కలిసి సందర్శించారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల

ADVANCE BOOKING IN FULL SWING

Ace Director Shankar, Music Maestro A.R.Rahman, Indian Michael Jackson Prabhudeva కలయికతో వస్తున్న Block Buster Re-Release



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00,11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 8.00am
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లికార్జున 70 ఎంఎం - కూకట్‌పల్లి 7.30,11.15,2.30,6.15,9.30	కోణార్క్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 8.00,11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 8.00am	భుజంగ 70 ఎంఎం - జీడిమెట్ల 8.00am
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15	మహాలక్ష్మి - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
కాశ్మోరి - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15	స్వప్న 70 ఎంఎం - కాటేదాన్ 2.00,9.00
ఇంద్రనాగేంద్ర 70 ఎంఎం - కర్మన్‌ఘాట్ 2.30pm	సుష్మ 70 ఎంఎం - వనస్థలిపురం 8.00am
సెన్సేషన్ - ఖైరతాబాద్ 11.15,2.30,9.15	వెంకటరమణ 70 ఎంఎం - కాచిగూడ 8.00am

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.45,8.15	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00,4.30,6.50	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.10,7.10

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20 p.m	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.30,4.20,7.30
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.15,10.30	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.35,4.20,7.30,10.35
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 3.45 p.m	ఏషియన్ రాధిక - కాప్రా 10.45,4.30
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.30 p.m	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,1.15,7.25
PVR గలేరియా - పంజాగుట్ట 1.05 p.m	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30,1.35,7.40
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 11.00 p.m	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 3.20 p.m
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 7.00 p.m	

CMR PRODUCTIONS

మే 3న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి	తారకరామ 70ఎంఎం - కాచిగూడ	కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్	వైజయంతి 70 ఎ/సి - నాచారం
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి

GLOBAL CINEMAS RELEASE

మే 3న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి	తారకరామ 70ఎంఎం - కాచిగూడ	మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్
సంపూర్ణ 70 - వనస్థలిపురం	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల	ఆరాధన 70 ఎ/సి - తార్నాక
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి

GLOBAL CINEMAS RELEASE

అన్ని థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును

రేపే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.30,6.15,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.30,6.00,9.30	SVC శివశక్తి 70 - కాప్రా 11.00,2.30,6.00,9.30

విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	సెన్సేషన్ 70 ఎంఎం - ఖైరతాబాద్ 11.30,6.15
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00	కాస్మోరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30	నర్తకి 70ఎంఎం - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00	స్వప్న 70 ఎంఎం - కాటేదాన్ 11.00,6.00
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.15,2.30,6.15,9.30	సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.30,9.30	రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00,2.00,5.00,7.50,10.45	జిఎస్ఎమ్ - మదీనగూడ 11.45,3.00,6.15,9.30	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 12.00,3.10,6.20,9.30
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 9.30,1.20,4.20,7.25,10.35	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.10,1.25,7.35,10.40	సినిమాస్ - బాలానగర్ 12.00,3.10,6.20,9.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.30,2.45,6.00,9.15	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.20,4.00,7.30,10.15	సినిమాస్ - చందానగర్ 12.00,3.10,6.20,9.30
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.10,4.20,7.30,10.40	సినీటౌన్ - మియాపూర్ 12.00,3.10,6.20,9.30
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 12.00,3.15,6.30,9.45	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.10,4.20,7.30,10.40	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 12.00,3.10,6.20,9.30

మే 3న బ్రహ్మాండమైన విడుదల



ONE MEDIA (GANESH BHARI) 9296509333

మే 3న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ | మహాలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - కొత్తపేట

లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్	ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	జిఎస్ఎమ్ - మదీనగూడ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	సినిమాస్ - బాలానగర్	టివోలి - సికింద్రాబాద్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	నెక్లెస్ సత్య - కవాడిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	లక్ష్మీనరసింహ - మియాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఆర్.కె. - బంజారాహిల్స్	అట్రియమ్ - గచ్చిబౌలి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	ధా షమోహిఫా - చింతల్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఎస్‌జి నోవ - మల్లాపూర్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	మూవీమ్యాక్స్ - మౌలాలి
గలేరియా - పంజాగుట్ట	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	మంత్రామాల్ - అత్తాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మూవీటైమ్ - అమీర్‌పేట	కె.పి.సినిమాస్ - చందానగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎం.పి మాల్ - కాచిగూడ	సుధా - శాలిబండ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	

MAHA MOVIES 7799172022

BLOCKBUSTER HIT నేడే చూడండి



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI THEATRES జగదాంబ 70 ఎంఎం ఎ/సి - ఘట్‌కేసర్
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

రాజధాని 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి | అంజలి 70ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్ | ఏషియన్ ముక్త సెన్సేషన్ కాంప్లెక్స్ - ఖైరతాబాద్

కుమార్ 70ఎంఎం - కాచిగూడ	SVC సంగీత - ఆర్.సి.పురం	అలంకార్ 70 - లంగర్‌హౌస్	BR హైటెక్ 70 - మాదాపూర్	శ్రీరమణ 70 - అంబర్‌పేట్	జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం
సినీటౌన్ ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్	వైజయంతి 70ఎంఎం - నాచారం	సూపర్ 70ఎంఎం - బాలాపూర్	శ్రీకృష్ణ 70ఎంఎం - ఉప్పల్	గణేష్ 70ఎంఎం - శంషాబాద్
రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్	SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా	సాయిరాం 70 - మల్కాజ్‌గిరి	విజేత 70ఎంఎం - బోరబండ	ఏషియన్ రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్	శ్రీకృష్ణ 70ఎంఎం - ఆలియాబాద్
కాశ్మోరి 70ఎంఎం - ఇసిఐఎల్	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల	సాయిరంగ 70 - మియాపూర్	శ్రీదేవి 70 - చిలకలగూడ	నర్తకి 70ఎంఎం - అల్వాల్	ముకుంద్ 70 - మేడ్చల్
శ్రీరాములు 70 - మూసాపేట్	సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం	SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు	స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్	సాయిపూజ 70 - సూరారం	సాయిరాం 70 - పోచంపల్లి

MYTHRI MOVIE DISTRIBUTORS LLP



తారకరామ 70 - కాచిగూడ 11.15,2.15,6.00,9.00 | భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45

మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | సినీటౌన్ ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 6.00,9.15 | ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ సస్పెన్షన్ - ఖైరతాబాద్ 6.30 pm | సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15 | పద్మావతి - కాచిగూడ 6.30pm | రంగ - జీడిమెట్ల 11.15,2.15,6.15,9.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.25,8.55	PVR ఎస్‌జి నోవ - మల్లాపూర్ 2.20 pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.40,10.20	మూవీటైమ్ - అమీర్‌పేట 2.15,7.45
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.20 pm	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 2.05,7.45	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.50,7.20	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 7.15 pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.15,4.50,11.00	INOX ఎం.పి మాల్ - కాచిగూడ 4.40 pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.45,7.35,10.25	ప్రైమ్ మాల్ - సనత్‌నగర్ 9.45 pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,11.00	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.55,1.45,7.45,10.40		టివోలి - సికింద్రాబాద్ 4.50,10.40
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 5.05 pm	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.40,4.55,10.30	ఏషియన్ రాధిక - కాప్రా 10.45 pm	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.20,8.05	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.00,7.55,10.50	ఎంజెఆర్ - నారపల్లి 4.35,7.30,10.30	11.15,2.45,6.15,9.45
PVR గలేరియా - పంజాగుట్ట 10.25,10.15			విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.15,7.30

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

కేసీఆరే పెద్ద మోసగాడు

● రాజకీయంగా ఎదుర్కోలేక నన్ను టార్గెట్ చేశాడు ● వరంగల్ అంటే కేసీఆర్‌కు గిట్టదు ● ప్రశ్నించే గొంతుకలు ఉంటాయని భయం
● ప్రజాస్వామ్య పరిరక్షణకు కావ్యను గెలిపించాలి ● స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హనుమకొండ సిటీ, ఏప్రిల్ 29: వరంగల్ రోడ్ షోలో తనను మోసగాడని అంటున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆరే అసలైన పెద్ద మోసగాడని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధ్వజమెత్తారు. తాను ఎక్కడ మోసాలకు పాల్పడ్డానో కేసీఆర్ బయటపెట్టాలని శ్రీహరి సవాల్ విసిరారు. కేసీఆర్, ఆయన కుటుంబం చేసిన అక్రమాలు, మోసాలు ప్రజల ముందుకు వస్తున్నాయన్నారు. సోమవారం హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో కలిసి మాట్లాడారు.


కేసీఆర్ తనను రాజకీయంగా ఎదుర్కోలేక టార్గెట్ చేసి నిరాధారణ ఆరోపణలు చేస్తున్నారన్నారు. కేసీఆర్ నిజ స్వరూపం భయంకరంగా ఉంటుందని కడియం శ్రీహరి ఆరోపించారు. కేసీఆర్ మోసపూరిత వైఖరి, కుట్రలు, అక్రమాలను దగ్గరగా చూసిన వాడిగా చెబుతున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఓఆర్ఆర్ చుట్టూ వేల కోట్ల విలువ చేసే భూములు కేసీఆర్, ఆయన కుటుంబసభ్యులు కాజేశారని ఆరోపించారు. రైతులు, భూ యజమానులు, నిరుపేదలను భయపెట్టి భూములు లాగేసుకున్నారని చెప్పారు. ఎమ్మెల్సీ కవిత తీరుతో కేసీఆర్ సిగ్గుపడాలని శ్రీహరి విమర్శించారు. కవిత నిర్దోషి అయితే ఎందుకు బెయిల్ రావడం లేదని శ్రీహరి ప్రశ్నించారు. కవిత వల్లనే ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ జైలుకు వెళ్లాడని వ్యాఖ్యానించారు. ఉద్యమాల గడ్డ ఓరుగల్లు అంటే కేసీఆర్‌కు గిట్టదని కడియం శ్రీహరి స్పష్టం చేశారు. ఇక్కడ ప్రశ్నించే, చైతన్యవంతమైన గొంతుకలు ఉంటాయని, ఇది తనకు ప్రమాదకరమని భావించే వరంగల్ జిల్లాను కేసీఆర్ ఆరు ముక్కలుగా విభజించారన్నారు. నగరానికి అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ తీసుకురాలేదని, మాస్టర్‌ప్లాన్ విడుదల చేయలేదని, ఇవన్నీ కూడా వరంగల్‌పై కేసీఆర్‌కు ఉన్న వ్యతిరేకతకు నిదర్శనమన్నారు. కేయూలో జరిగిన ఘటన భయాందోళనలకు గురి చేస్తోందని కడియం శ్రీహరి ఆందోళన వ్యక్తం చేశారు. లౌకికవాదం, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా భావిస్తూ ఈ పరిణామాన్ని ఖండిస్తున్నట్లు చెప్పారు.


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

రానున్న మూడు నెలల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ దుకాణం బంద్ కానున్నట్లు శ్రీహరి చెప్పారు. భూకబ్జాదారుడు అరూరి రమేశ్‌ను బీజేపీలోకి పంపించిందే కేసీఆర్ అని ఆరోపించారు. బీజేపీతో కేసీఆర్ కుమ్మక్కు అయ్యారని, లోక్‌సభ ఎన్నికల్లో డమ్మీ అభ్యర్థులను బరిలో నిలుపారని చెప్పారు. మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టరు టి. రాజయ్యను చూస్తే జాలి వేస్తోందని కడియం శ్రీహరి చెప్పారు. రాజయ్యను తన ఫామ్‌హౌస్‌లోకి కేసీఆర్ అడుగు పెట్టనివ్వలేదన్నారు. ఈ తరుణంలో రాజయ్య కేసీఆర్ రోడ్ షోలో డ్యాన్సులు వేయడం, డప్పు కొట్టడం చూస్తే జాలి వేస్తోందని పునరుద్ఘాటించారు. నరేంద్రమోదీ మళ్లీ ప్రధానమంత్రి అయితే దేశంలో వినాశనమే అని కడియం శ్రీహరి ఆందోళన వ్యక్తం చేశారు. కులం, మతం పేరిట రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ వరంగల్ నగరానికి చేసిన అభివృద్ధి అంటూ ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే అభివృద్ధి పట్టాలెక్కి పరుగులు తీస్తోందన్నారు. పశ్చిమలో వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారంగా నిర్మాణాలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ నెల 24న మడికొండలో జరిగిన జన జాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ జిల్లా అభివృద్ధికి స్పష్టమైన హామీలు ఇచ్చిన సంగతి గుర్తుచేశారు. పట్టభద్రుల విభాగం కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి చింతపండు నవీన్(తీన్మార్ మల్లన్న) మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పరిరక్షణకోసం మోదీని ఓడించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ దొందు దొందేనని చెప్పారు.

కాగా, బీఆర్ఎస్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ బోడ డిన్నాతో పాటు ఆయన అనుచరులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరారు. డీసీసీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో నాయిని రాజేందర్‌రెడ్డి, కడియం శ్రీహరి పార్టీ కండువాలతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బంక సరళా, కూచన రవళి, బత్తిని శ్రీనివాస్, ఈవీ శ్రీనివాస్, డాక్టర్ శ్రవణ్‌కుమార్, అజీజ్‌ఖాన్, తాడిశెట్టి విద్యాసాగర్, కూర వెంకట్‌తో పాటు కార్పొరేటర్లు తోట వెంకన్న, జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలీ, వేముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.











వరంగల్ లోక్‌సభ స్థానం మనదే..

క్షేత్రస్థాయిలో పనిచేయండి.. : బీఆర్ఎస్ నేతలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ దిశానిర్దేశం



బస్సులో ఖమ్మం వెళుతున్న మాజీ సీఎం కేసీఆర్

రాంనగర్, ఏప్రిల్ 29: 'వరంగల్ లోక్‌సభ స్థానం మనం గెలుస్తున్నాం.. నేతలంతా ఫీల్డ్ వర్క్ చేయండి..' అని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా నేతలకు సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నగరంలో రోడ్ షో నిర్వహించిన కేసీఆర్.. రాత్రి హనుమకొండలోని మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు నివాసంలో బస చేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, హనుమకొండ జిల్లా పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయభాస్కర్, వరంగల్ లోక్‌సభ అభ్యర్థి సుధీర్‌కుమార్, ఎమ్మెల్సీలు బండా ప్రకాశ్, సారయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రాజయ్య, గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి, సతీష్‌బాబు తదితరులతో భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. సర్వేలు బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్నాయని, మనమే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. నేతలు ఫీల్డ్ వర్క్ చేయాలని సూచించారు. సభ సక్సెస్ కావడంపట్ల నేతలను ప్రశంసించారు. కేడర్‌లో మంచి జోష్ ఉందని తెలిపారు. కేడర్‌కు భరోసా ఇస్తూ ప్రచారం చేయాలని, సుధీర్‌కుమార్ గెలుపునకు నేతలు ఐక్యంగా పనిచేయాలని సూచించారు. కాగా, కేసీఆర్ సోమవారం వినయభాస్కర్‌తో పాటు కొంతమంది ఉద్యమకారులను మినహా ముఖ్యనేతలను ఎవరినీ కలువలేదు. సాయంత్రం ఎన్నికల ప్రచారం కోసం కేసీఆర్ బస్సులో ఖమ్మం బయలుదేరి వెళ్లారు. మంగళవారం ఖమ్మం, కొత్తగూడెంలో ప్రచారం నిర్వహించి అక్కడే బస చేస్తారు. బుధవారం మహబూబాబాద్‌లో రోడ్ షోలో పాల్గొని రాత్రికి హనుమకొండలోని కెప్టెన్ నివాసానికి చేరుకుని ఇక్కడే బస చేయనున్నారు. మొత్తంగా నగరంలో కేసీఆర్ రోడ్ షో సక్సెస్ కావడం నేతలు, క్యాడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

కేసీఆర్ బస్సు యాత్రకు నీరాజనాలు

తొర్రూరు: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రచార సభలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వరంగల్ నుంచి ఖమ్మం సభకు వెళ్తున్న క్రమంలో సోమవారం సాయంత్రం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో బస్సులో నుంచే ప్రజలకు అభివాదం చేశారు. ఈ క్రమంలో కార్యకర్తలు 'జై తెలంగాణ.. జై కేసీఆర్' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అక్కడ కాసేపు ఆగిన కేసీఆర్.. వరంగల్ లోక్‌సభ అభ్యర్థి సుధీర్ కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కేసీఆర్ వెంట మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, తదితర నేతలున్నారు.

బజ్జీలు తిని.. కాఫీ తాగి..

మరిపెడలో స్థానికులతో మాట్లాడిన కేసీఆర్

మరిపెడ, ఏప్రిల్ 29: వరంగల్‌లో ఆదివారం రాత్రి బస్సుయాత్ర, కార్నర్‌మీటింగ్ పూర్తిచేసుకున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్.. సోమవారం సాయంత్రం ఖమ్మంలో జరిగే బస్సుయాత్ర, సభకు వెళుతూ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట స్టేజీ దగ్గర ఆగారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఓఎస్డీ దేశపతి శ్రీనివాస్‌తో కలిసి రోడ్డు పక్కన ఉన్న ఓ చిన్న హోటల్‌లోకి వెళ్లిన ఆయన.. బజ్జీలు తిని, కాఫీ తాగారు. కేసీఆర్‌ను చూసిన జనాలు కొందరు అక్కడికి చేరుకోగా ఆయన వారి బాగోగులను అడిగారు. ఆ తర్వాత కేసీఆర్ రైతులను పలకరించగా.. రైతులు తమ కష్టాలను ఏకరువు పెట్టారు. దాంతో ఏ మాత్రం ధైర్యం చెడొద్దని రానున్నవన్ని మంచి రోజులేనని వారికి భరోసానిచ్చారు.


మరిపెడ మండలం ఎల్లంపేట స్టేజీ దగ్గర ఓ హోటల్‌లో స్థానికులతో ముచ్చటిస్తున్న మాజీ సీఎం కేసీఆర్

నిబంధనల మేరకే గుర్తుల కేటాయింపు

రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ కలెక్టరేట్, ఏప్రిల్ 29: ఎన్నికల సంఘం నిబంధనల మేరకే ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు గుర్తుల కేటాయించినట్లు వరంగల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, వరంగల్ ప్రావీణ్య తెలిపారు. సోమవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం కలెక్టరేట్‌లోని సమావేశపు మందిరంలో కేంద్ర సాధారణ ఎన్నికల పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ సమక్షంలో అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు జరిపారు. అనంతరం ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్రంలో గుర్తింపు పొందిన పార్టీలకు ప్రత్యేకంగా ఎన్నికల సంఘం గుర్తులు కేటాయించిందని, ఎన్నికల సంఘంచే గుర్తింపు పొందని, రిజిస్టర్ కాని, స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల సంఘం సూచించిన నిబంధనల మేరకు తెలుగు అక్షరమాల ప్రామాణికంగా గుర్తులు కేటాయించినట్లు తెలిపారు. ఒకే గుర్తును ప్రతిపాదించిన ఇద్దరు అభ్యర్థులకు డ్రా పద్ధతిలో గుర్తు కేటాయించామన్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సహాయ ఆర్‌ఓ కె.శ్రీనివాస్, ఏఆర్‌ఓలు డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, రాధిక గుప్తా, పీయూష్ కుమార్, డిఎస్.వెంకన్న, రోహిత్‌సింగ్, నారాయణ, వెంకటయ్య, మంగీలాల్, సీదం దత్తు, కె.వెంకటేశ్వర్లు, జిల్లా ఎన్నికల పోలీస్ నోడల్ అధికారులు, వివిధ పార్టీల నుంచి పోటీలో ఉన్న అభ్యర్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వరంగల్ లోక్‌సభ రిటర్నింగ్ అధికారి, వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య


ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతున్న మంద కృష్ణ మాదిగ

కావ్య కులమేంటో బహిర్గతం చేయాలి

● ముస్లిం మత ప్రకారం వివాహం చేసుకుంటే ఎస్సీ సర్టిఫికెట్ చెల్లదు
● ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

వడ్డెపల్లి, ఏప్రిల్ 29: వరంగల్ లోక్‌సభ అభ్యర్థిగా పోటీలో ఉన్న డాక్టర్ కడియం కావ్యది ఏ కులమో ఆమె తండ్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బహిర్గతం చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కడియం కావ్య ముస్లిం మతం ప్రకారం వివాహం చేసుకుంటే ఎస్సీ సర్టిఫికెట్ వర్తించదని అన్నారు. ఎస్సీ సామాజికవర్గం కాని కడియం కావ్యకు వరంగల్ లోక్‌సభకు పోటీ చేసే అర్హతేలేదని మంద కృష్ణ మాదిగ అన్నారు. కడియం కావ్య కులంపై న్యాయపోరాటం చేస్తామని, ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే కడియం శ్రీహరిది బైండ్ల కులం కాదని, అసలు అతడు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారే కాదని ఇంతకుముందు రేవంత్‌రెడ్డి అన్నారని మంద కృష్ణ గుర్తు చేశారు. ఆయన కులమేదో కడియం నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. నకిలీ ఎస్సీ సర్టిఫికెట్‌తో కడియం శ్రీహరి 40 ఏళ్లుగా నిజమైన దళితుల అవకాశాలను దోచుకుంటున్నాడని దుయ్యబట్టారు. కడియం కావ్యకు రిజిస్టర్ మ్యారేజ్ చేశారా? ముస్లిం సంప్రదాయం ప్రకారం పెళ్లి చేశారా? హిందూ మత ప్రకారం వివాహం జరిపించారా? అనేది కడియం శ్రీహరి స్పష్టం చేయాలని అన్నారు. ముస్లింను వివాహమాడిన కావ్యకు ముస్లిం మతమే వర్తిస్తుందని, ముమ్మాటికీ కడియం కావ్య ముస్లిమేనని మంద కృష్ణ స్పష్టం చేశారు. కడియం కావ్య వివాహంపై తమకు అనుమానాలు ఉన్నాయని చెప్పారు. కడియం కావ్య ఎస్సీ సర్టిఫికెట్ జారీపై తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్‌తోపాటు ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తామని, న్యాయపోరాటానికి సైతం వెనుకాడబోమని మంద కృష్ణ తెలిపారు.

కడియం శ్రీహరికి నీతి, నిజాయితీ, విలువలులేని వ్యక్తి అని, నిజమైన దళితుల అవకాశాలను అనుభవిస్తున్నాడని మందకృష్ణ విమర్శించారు. కడియం కావ్య ఒకవేళ గెలిచినా.. ఉప ఎన్నిక తప్పదన్నారు. వరంగల్ లోక్‌సభ పరిధిలోని ఓటర్లు విజ్ఞతతో ఓటు వేసి తగిన తీర్పును ఇవ్వాలని మంద కృష్ణ మాదిగ కోరారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం తాను క్షమాపణ చెబుతాడని కడియం శ్రీహరి ప్రకటించడం హాస్యాస్పదమని అన్నారు. అసలు ఆయన ముఖమే చూడనని, అలాంటిది క్షమాపణ చెప్పడమేంటని ఎద్దేవా చేశారు. అంబేద్కర్ విగ్రహం వద్దకు కడియం శ్రీహరిని లాక్కొచ్చి తప్పులన్నీ ఒప్పించి నేలకు ముక్కును రాయిస్తామని మందకృష్ణ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంఎస్‌పీ జాతీయ నాయకుడు మంద కుమార్ మాదిగ, వేల్పుల సూరన్న కాపు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు బండారి సురేందర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్ను దినేష్ మాదిగ, ఎంఎస్‌పీ వరంగల్ ఇన్‌చార్జి మంద రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్‌తో పాటు జిల్లా నాయకులు జేరిపోతుల సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రోడ్డు షోలో నిబంధనలు పాటించని పలువురిపై కేసు

హనుమకొండ టౌన్, ఏప్రిల్29: మాజీ సీఎం కేసీఆర్ ఆదివారం నిర్వహించిన రోడ్డుషోలో అనుమతులు లేకుండా గ్యాస్‌తో పేపర్లు చల్లుతున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి వాహనాలు సీజ్ చేసినట్లు హనుమకొండ పోలీసులు తెలిపారు. పోలీసులు కథనం ప్రకారం.. కేసీఆర్ రోడ్డుషో సందర్భంగా మర్కజీ సెంటర్‌లో రోడ్డుపై కొంతమంది వ్యక్తులు ఆటోలో గ్యాస్, బీఆర్ఎస్ జెండాలు ఏర్పాటు చేసుకొని పేపర్లను చల్లారు. అక్కడే ఉన్న ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం సదరు వ్యక్తులను అనుమతులు ఉన్నాయా? అని ఆరా తీశారు. ఎలాంటి అనుమతులు లేవని ఒప్పుకున్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ లెక్చరర్ ఎ.శ్రీను ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్లు రహీమ్, శ్రీను, రంజిత్, సుధాకర్, స్వామిలపై కేసు నమోదు చేసి వాహనాలు సీజ్ చేశారు.

అభ్యర్థుల లెక్క తేలింది..

వరంగల్‌లో 42మంది.. మానుకోటలో 23మంది ● ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

వరంగల్ కలెక్టరేట్/ మహబూబాబాద్, ఏప్రిల్ 29: పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ సోమవారం ముగియడంతో అటు వరంగల్, ఇటు మహబూబాబాద్ నియోజకవర్గాల బరిలో నిలిచే అభ్యర్థుల లెక్క తేలింది. ఉపసంహరణ అనంతరం వరంగల్‌లో 42మంది, మానుకోటలో 23మంది బరిలో నిలిచారు. ఈనెల 18 నుంచి 25వతేదీ వరకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ జరగ్గా మొత్తం 58 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఆ తర్వాత 26వ తేదీన నిర్వహించిన పరిశీలనలో 10మంది నామినేషన్లు తిరస్కరణకు గురవడంతో.. 48 మంది అభ్యర్థులు మిగిలారు. వారిలో ఆరుగురు సోమవారం తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో బరిలో 42 మంది మిగిలారు. వీరిలో ప్రధాన పార్టీల అభ్యర్థులతోపాటు చిన్నచితక పార్టీల నుంచి 15 మంది, స్వతంత్ర అభ్యర్థులు ఏకంగా 27మంది పోటీ చేస్తున్నారు. మహబూబాబాద్ పార్లమెంట్‌కు తొలుత మొత్తం 30 మంది నామినేషన్లు వేయగా.. వారిలో పరిశీలనలో ఐదుగురి నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. ఇక ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు సోమవారం తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో బరిలో 23 మంది మిగిలారు.

ఉపసంహరించుకున్న అభ్యర్థులు

● వరంగల్ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు వేసిన ఇల్లందుల శోభన్‌బాబు, కుమ్మరి కన్నయ్య, బర్ల బాబు, మార్త రాజభద్రయ్య, డాక్టర్ విజయ్ కుమార్, ఇసంపెల్లి వేణు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు.

● మానుకోటలో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు పోరిక సామ్యుల్, పోరిక అశోక్ తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు.

వరంగల్, మానుకోటల్లో బరిలో నిలిచింది వీరే..

వరంగల్ నియోజకవర్గం నుంచి మొత్తం 42మంది బరిలో నిలిచారు. అరూరి రమేశ్ (బీజేపీ), కడియం కావ్య (కాంగ్రెస్), మారపల్లి సుధీర్ కుమార్ (బీఆర్ఎస్), పంజా కల్పన (బీఎస్పీ), ఏఆర్.నేనా ప్రేమ్ రెడ్డి రిపిక (మన తెలంగాణ రాష్ట్ర సమైక్య పార్టీ), అంబోజు బుద్దయ్య (అలయెన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్ పార్టీ), మాస్ సావిత్రి (ఎంసీపీఐ(యూ), గాదం మల్లేశ్ (జై భారత్ నేషనల్ పార్టీ), పెండెల దేవరాజ్ (రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (సెక్యూలర్), నర్మద ప్రవీణ్ (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా), పసుల రవి (రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలె), బుంగ జ్యోతి రమణ (ఐప్రో నేషనల్ పార్టీ), మచ్చ దేవేందర్ (విడుతలై చిరుతైగల్ కట్చి పార్టీ), మేకల సుమన్ (ధర్మసమాజ్ పార్టీ), ఎస్‌పికే.సాగర్ (జై మహాభారత్ పార్టీ) బరిలో ఉన్నారు. వీరితో పాటు స్వతంత్రులుగా నామినేషన్లు వేసిన గాదెపాక అనిల్ కుమార్, కొయ్యడ నరేశ్, కొంగర అనిల్ కుమార్, గడ్డం చిరంజీవి, గన్నారపు రవీందర్, గనిపాక ప్రదీప్, ఆర్‌కే గణపురం, చిలుముల్ల సుజాత, చిలువేరు ప్రతాప్, తాటికాయల సతీష్‌బాబు, తాండ్ర ఈశ్వర్, తాళ్లపల్లి వెంకటయ్య, గజ్జి దయాకర్, పుట్ట వినోద్ కుమార్, పైతర అచ్యుత్, పోగల అశోక్, పోతరాజు నరసింహరాజు, జన్ను ప్రమీల, బరిగెల శివ, బొచ్చు రాజు, బొల్లం విజయ్ కుమార్, బాషిపాక సుధాకర్, మోత్కుపల్లి ప్రభాకర్, మంగళంపెల్లి ఆశయ్య, మంద నరేశ్, శనిగరపు రమేశ్‌బాబు, పోలెపాక రూప బరిలో ఉన్నారు.


నామినేషన్ ఉపసంహరించుకుంటున్నట్లు రిటర్నింగ్ అధికారి, వరంగల్ కలెక్టర్ ప్రావీణ్యకు లేఖ సమర్పిస్తున్న స్వతంత్ర అభ్యర్థి

● మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో 23 మంది పోటీలో ఉన్నారు. అజ్మీర సీతారాం నాయక్(బీజేపీ), మాలోతు కవిత(బీఆర్ఎస్), కోనేటి సుజాత(బీఎస్పీ), పోరిక బలరాంనాయక్(కాంగ్రెస్), మైపతి అరుణ్‌కుమార్(ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్), బుర్క కృష్ణవేణి(సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా), బానోత్ లింగన్న(బ్లూ ఇండియా పార్టీ), జాటోతు రఘువర్మ(ఆధార్ పార్టీ), రవ్వ భద్రమ్మ(ధర్మ సమాజ్ పార్టీ), వాంకుడోతు రవికుమార్(తెలంగాణ జాగీర్ పార్టీ), సోడె వెంకటేశ్వర్లు(గోండ్వానా దండకారణ్య పార్టీ), సోయం కన్నరాజు(గోండ్వానా గణతంత్ర పార్టీ) బరిలో నిలిచారు. ఇక స్వతంత్రులుగా బోడ అనిల్‌కుమార్, గుగులోతు శేఖర్‌నాయక్, చందా లింగయ్య, పాల్వంచ దుర్గ, డీవీ నాయక్, పడిగె ఎర్రయ్య, పాయం సింగరాజు, బానోత్ ప్రేమ్‌నాయక్, బానోత్ లింగ్యానాయక్, బోడ ప్రశాంత్, మోకాళ్ల మురళీకృష్ణ పోటీ చేస్తున్నారు.



ఓటు హక్కుపై ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

ఓటు హక్కును వినియోగించుకోవాలి

సుబేదారి, ఏప్రిల్ 29 : సమాజంలోని ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా యువజన, క్రీడల అధికారి గుగులోత్ అశోక్‌కుమార్ పిలుపునిచ్చారు. స్వీప్ ప్రోగ్రాంలో భాగంగా సోమవారం సుబేదారి, అలీపూర్, కనకదుర్గా కాలనీలలో లోక్‌సభ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగంపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని కోరారు.

సీపీఐలో భారీగా చేరికలు

న్యూశాయంపేట, ఏప్రిల్ 29: వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 మంది కుటుంబాలు సోమవారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా పార్టీ కార్యాలయంలో సీపీఐలో చేరారు. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ కార్యదర్శి డాకర్ కే.నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తక్కెళ్లపల్లి శ్రీనివాస్‌రావులు పార్టీలో చేరిన వారికి సీపీఐ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. సీపీఐలో చేరిన వారిలో కేయూ సమీపంలోని పలివేల్పుల, జీఎంఆర్ గార్డెన్ వెనకాల ఉన్న కాలనీకి చెందిన వారు పెద్ద సంఖ్యలో చేరా రు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, ఇతర నాయకులు ఉన్నారు.

కిషన్ రెడ్డిని కలిసిన బీజేపీ నాయకులు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని జిల్లాకు చెందిన బీజేపీ నాయకులు సోమవారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీ చేసే అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు పులి సరోత్తంరెడ్డి కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కిషన్ రెడ్డిని కలిసిన వారిలో డాక్టర్ తిరువరంగం ప్రభాకర్, లక్మారెడ్డి, విజయలక్ష్మీ, అశోక్, సుభాష్‌రెడ్డి, రమణారెడ్డిలు ఉన్నారు.

రైల్వేలో ప్రైవేటీకరణను వ్యతిరేకించాలి

కాజీపేట, ఏప్రిల్ 29: రైల్వేలో ప్రైవేటీకరణను వ్యతిరేకించాలని డిమాండ్ చేస్తూ, ప్రైవేట్‌పరంతో వచ్చే నష్టాలతో కూడిన బుక్‌లెట్‌ను సోమవారం కాజీపేట చౌరస్తాలో కేవీపీఎస్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. రైల్వేలను ప్రైవేట్ పరం కాకుండా పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి సాంబయ్య, ప్రజాసంఘాల నాయకులు జంపాల రమేశ్, నంటి రవి, తొట్టి మల్లేశం, గడ్డం నరహరి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కానిస్టేబుల్‌పై దాడి

హనుమకొండ టౌన్, ఏప్రిల్29: హనుమకొండ ఆర్టీసీ బస్టాండ్‌లో విధుల్లో ఉన్న ఔట్ సోర్సింగ్ కానిస్టేబుల్ శ్రీధర్‌పై ఆదివారం గుర్తు తెలియని వ్యక్తి దాడి చేసి గాయపరిచినట్లు హనుమకొండ పోలీసులు తెలిపారు. వారి కథనం ప్రకారం.. ఆదివారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తి ఎగ్జిట్ గేట్ నుంచి కారును నిర్లక్ష్యంగా నడుపుకుంటూ లోపలికి వచ్చాడు. రాంగ్ రూట్‌లో ఎందుకు వస్తున్నావని విధుల్లో ఉన్న కానిస్టేబుల్ ప్రశ్నించాడు. దీంతో కానిస్టేబుల్ కాలుపై నుంచి డ్రైవర్ కారును ఎక్కించాడు. ఈ క్రమంలోనే కానిస్టేబుల్ దగ్గర ఉన్న లాఠీని డ్రైవర్ గుంజుకొని కొట్టాడు. బాధితుడు సోమవారం ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఐపీఈ ఫలితాల్లో 'వరంగల్ నారాయణ' సత్తా



అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న బ్రాంచి ఏజీఎం అనిల్ గవాస్కర్

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 29: ఇంటర్ ఫలితాల్లో వరంగల్‌లోని నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు ఆల్‌టైమ్ రికార్డు సాధించినట్లు నారాయణ విద్యాసంస్థల జీఎం ఎం.కె.శ్రీనివాస్, కోఆర్డినేటర్ రాధాకృష్ణ అన్నారు. సోమవారం కళాశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఎంపీసీ విభాగంలో పి.జాహ్నవి 469 మార్కులు సాధించగా, మరో 18 మంది విద్యార్థులు 460 మార్కులకు పైగా సాధించారు. బైపీసీ విభాగంలో కె.సంజనశ్రీ, డి.శ్రావిక 436 మార్కులు సాధించగా మరో ఐదుగురు విద్యార్థులు 400మార్కులకు పైగా సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో జి. ఆశ్రిత 990 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలువగా, హాషితరెడ్డి 988 మార్కులు సాధించారు. బైపీసీలో ఎ.హర్షిత 986 మార్కులు సాధించారు.

వరంగల్‌లో నారాయణ జూనియర్ కళాశాలను స్థాపించిన నాటి నుంచి విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌తో పటిష్టమైన మైక్రో షెడ్యూల్స్‌ను రూపొందించి కాన్సెప్చువల్ ఓరియెంటేషన్ పద్ధతిలో విద్యాబోధన చేస్తుండటంతో విద్యార్థులు ఆరంభంలోనే అదుర్స్ అనిపించారని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో వరంగల్ బ్రాంచి ఏజీఎం అనిల్ గవాస్కర్, ప్రిన్సిపాల్ కె.తిరుపతిరెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ కె.అశోక్‌కుమార్, ఏవో మామిడాల హరీష్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



WANTED

★ Wanted Teachers to teach 1st to 5th Class English, E.V.S. Wardens (Male and Female), Cook (Female) Cell : 8801802586, 9397696508

AJW-188079

PLOTS FOR SALE

★ KUDA Layout Plots for Sale & Independent Houses for Sale. Near KITS College, Erragattu Gutta, Ambala Road. Contact : Srikanth : 7013397258, 8328168015

AJW-188076

కావలెను

★ ప్రముఖ పర్చేజీ యందు పనిచేయుటకు మంచి వాక్‌చాతుర్యం కల్గిన 10th అపైన చదివిన మహిళలు కావలెను. జీతం : 8000+ ఇన్సెంటివ్+ టి.ఎ.డి.ఎ కలిపి 20,000/- అపైన సంపాదించవచ్చు. రూమ్ సౌకర్యం కలదు. సంప్రదించండి: 80080 49607, 90008 44266.

AJK-165850

PLOTS FOR SALE

★ KUDA Layout Plots for Sale & Independent Houses for Sale. Near Gorrekunta, Potharajpally, Warangal. Contact : Srikanth : 7013397258, 8328168015

AJW-188075

TUITIONS

★ Tuitions for Regular / Backlog Students for Intermediate, B.Tech Students for all Branch Students. 100% Pass assistant couse. Kaleshwari Institute of Maths & Science, WGL. Cell : 9032857572, 8186050481

AJW-188071

PLOT FOR SALE

★ ఆరేపల్లి ప్రతిమ హాస్పిటల్ & NSR కు దగ్గరలో NH కు 20 మీటర్ల దూరంలో 150 గ॥ నుండి 1000 గ॥ ప్లాట్లు మరియు కమర్షియల్, వ్యవసాయ భూములు అమ్మబడును. సం॥ప్ర॥ 9281131001

AJW-3858

CHANGE OF NAME

★ I, MOUTHAM UMADEVI (Old Name) H.No. 2-9-450, Snehanagar, Hanumakonda, T.S. have changed my name from MOUTHAM UMADEVI TO PITTALA UMADEVI (New Name) W/o. PITTALA GANGADHAR in all my Records.

AJW-188034

TEA STAND FOR SALE

★ మా వద్ద అన్ని హంగులతో తయారు చేయబడ్డ టీ స్టాండ్ కొత్తది అమ్మకానికి కలదు. సంప్రదించాల్సిన ఫోన్ నెం. 7396503113

AJW-5876

ఒరిజినల్ పట్టా పాస్‌బుక్ పోయినది

★ సుర్గం సంధిత భర్త: సతీష్, ఇ.నెం. 4-369/1, గ్రా : ఎల్కతుర్తి, మం: హసన్‌పర్తి, జిల్లా : హనుమకొండ. నేను హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మం: వంగర శివారులో సర్వే నెం. 683/3బి లో ఎ.1-20గుం. & 683/3E లో ఎ. 3-00 గుం. భూమిగలదు. దీనికి సంబంధించిన పట్టాదారు పాస్ బుక్ నెం.T21010011368 (ఖాతా నెం.1445) పోయినది. దొరికినవారు తెలుపగలరు. సంప్ర : 99081 94923

AJK-15247

TO-LET

★ REC పెట్రోల్ పంప్ (తారాగార్డెన్ ఎదురుగా) మెయిన్ రోడ్‌లో 1780 చ॥అ॥ విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగ్ మరియు 3000 చ॥అ॥ విస్తీర్ణంలో గల వర్క్‌షాప్ పూర్తి కవరేజ్ షెడ్‌తో టూవీలర్స్, ఫోర్‌వీలర్స్ షోరూంలకు, వ్యాపార సంస్థలకు కిరాయికి ఇవ్వబడును. సం.ప్ర॥ 9704445770, 8897678810

AJW-5877

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి..

తాగునీటి సరఫరా ప్రత్యేక పర్యవేక్షణాధికారి డాక్టర్ బి. గోపి ● బల్దియాలో వివిధ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి బి.గోపి

వరంగల్ కార్పొరేషన్, ఏప్రిల్ 29: గ్రేటర్ వరంగల్ నగరంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా తాగునీటి సరఫరా ప్రత్యేక పర్యవేక్షణాధికారి డాక్టర్ బి.గోపి అధికారులకు సూచించారు. సోమవారం వరంగల్ నగర పాలక సంస్థ కౌన్సిల్ హాల్‌లో వివిధ విభాగాల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా కేయూలో ఫిల్టర్ బెడ్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రతీ రోజు ఎన్ని ఎంఎల్‌డీల నీరు సరఫరా చేస్తున్నారు.. ఏయే ప్రాంతాల్లో తాగునీటి సమస్యలున్నాయి.. ఏ ప్రాంతాల్లో వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు.. అనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం గోపి మాట్లాడుతూ.. వేసవికాలంలో భూగర్భజలాలు అడిగంటి పోతాయని, తాగునీటి ఎద్దడి తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రేటర్‌లోని 66 డివిజన్‌లకు సరిపడా తాగునీటి వనరులు అందుబాటులో ఉన్నాయని, అధికారులు సమన్వయంతో పని చేసి తాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. ప్రస్తుతం ప్రతీ రోజు 210 ఎంఎల్‌డీల నీటి సరఫరా చేస్తున్నారని, దీనికి అదనంగా మరో 40 ఎంఎల్‌డీల నీరు సరఫరా చేయాలని సూచించారు. వేసవికాలం ముగిసే వరకు సిబ్బందికి సెలవులుండవని, ప్రతీ క్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో లీకేజీలు లేకుండా చూసుకోవాలన్నారు. నగరంలో సమస్యాత్మకమైన ప్రాంతాల్లో అధికారులు దృష్టిసారించాలన్నారు. ఇంకా నీటి సరఫరాలో సమస్యలు తలెత్తితే స్వయం సహాయక బృందాలు, రెసిడెంట్ వెల్ఫేర్ సంఘాల సహాయాన్ని తీసుకోవాలన్నారు.

హనుమకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ.. నీటి సరఫరాపై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, నీటి సమస్యను ఎప్పటికప్పుడు త్వరితగతిని పరిష్కరించాలన్నారు. ప్రతీ కాలనీకి చివరి వరకు నీటి సరఫరా అందే వరకు అధికారులు చొరవ చూపాలన్నారు. రెండు మాసాల పాటు ప్రణాళికాబద్ధంగా నీటి సరఫరా అందించాలన్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ.. ధర్మసాగర్ రిజర్వాయర్ నుంచి నాలుగు ఫిల్టర్‌బెడ్‌ల ద్వారా 66 డివిజన్‌కు తాగు నీరు అందిస్తున్నామన్నారు. సమస్యాత్మక ప్రాంతాలకు ప్రస్తుతం 24 ట్రాక్టర్ల ద్వారా మంచి నీరు సరఫరా చేస్తున్నామని, ఈ వేసవిలో మరో 25 ట్రాక్టర్‌లను తీసుకుని నీటి సరఫరా చేస్తామన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం తాగునీరు అందిస్తున్నామన్నారు. ప్రతీ డివిజన్‌కు ఒక ఏఈ స్థాయి అధికారి ద్వారా పర్యవేక్షిస్తున్నారని వివరించారు. ఈ సమావేశంలో బల్దియా ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, పీహెచ్ ఈఈ రాజ్‌కుమార్, రాజయ్య, బి.ఎల్. శ్రీనివాస్, ప్రత్యేక అధికారులు, ఏఈలు, లైన్‌మెన్‌లు పాల్గొన్నారు.

ప్రభాకర్ జైనీకి దాసరి ఫిల్మ్ అవార్డు

రేపు హైదరాబాద్‌లో ప్రదానం

హనుమకొండ కల్చరల్, ఏప్రిల్ 29: నగరానికి చెందిన ప్రముఖ సినీ దర్శకుడు డాక్టర్ ప్రభాకర్ జైనీ తాజాగా నిర్మించిన ప్రజాకవి కాళోజీ బయోపిక్‌కు దాసరి ప్రతిభ అవార్డు ప్రకటించారు. తమ్మారెడ్డి భరద్వాజ, సి.కల్యాణ్, రేలంగి నర్సింహరావు, జర్నలిస్టు ప్రభు, దాసరి అరుణ్‌కుమార్ తదితర ప్రముఖులతో కూడిన అవార్డు కమిటీ ప్రభాకర్ జైనీకి ప్రతిష్ఠాత్మక దాసరి ప్రతిభ అవార్డును ప్రకటించారు. మే 1న తెలుగు చలనచిత్ర నిర్మాతల, దర్శకుల సంఘం ఆధ్వర్యంలో ప్రసాద్ ల్యాబ్‌లో హైదరాబాద్‌లో ఈ అవార్డును సినీ ప్రముఖులచే అందుకోనున్నారు. 2023లో ఇదే జైనీ పతాకంపై పద్మ విభూషణ్, కాళోజీ నారాయణరావు జీవిత విశేషాలతో వరంగల్, హైదరాబాద్ కేంద్రంగా నిర్మించిన బయోపిక్ విడుదలకు ముందే విశేష ఆదరణ లభించింది. మరో రెండు నెలల్లో తెలుగు రాష్ట్రాల్లో కాళోజీ బయోపిక్‌ను విడుదల చేయనున్నట్లు ప్రభాకర్ జైనీ తెలిపారు.

నేడు రేగొండలో.. కాంగ్రెస్ జనజాతర

(5వ పేజీ తరువాయి)

శ్రీహరి కుమార్తె కావడం, ఈ ఎన్నికలు కాంగ్రెస్‌కు ప్రతిష్ఠాత్మకంగా మారిన నేపథ్యంలో వ్యూహాత్మకంగానే ఈ సభ నిర్వహిస్తున్నారని, సభ కు భారీగా జనాన్ని సమీకరించడం ద్వారా ప్రత్యర్థి పార్టీలపై పై చేయి సాధించాలన్న వ్యూహంతో కాంగ్రెస్ శ్రేణులు అడుగులు వేస్తున్నాయని తెలుస్తోంది. కేవలం రెండు రోజుల వ్యవధిలోనే భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, పరకాల ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రేవూరి ప్రకాష్‌రెడ్డి సభ ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన చేయిస్తున్నారు. సోమవారం సాయంత్రానికి ఈ ఏర్పాట్లు తుదిదశకు చేరుకున్నాయి. అయితే ఎండల తీవ్రత నేపథ్యం లో సభకు హాజరయ్యే వారు ఇబ్బందులకు గురికాకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. వాహనాల ఏర్పాటు మొదలుకొని దారి పొడవునా సభకు వచ్చే వారి కోసం తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లను అందుబాటులో ఉంచ నున్నారు. ఇందుకోసం 2.50లక్షల మజ్జిగ ప్యాకెట్లను సిద్ధం చేస్తున్నారు. సభా స్థలంలో 25వేల మంది కూర్చునేలా సీటింగ్ ఏర్పాట్లతో పాటు మరో 50 వేల మందికి సరిపడేలా షామియానాలను నిర్మిస్తున్నారు. ఉదయం కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో జరిగే సభలో పాల్గొన్న తర్వాత రేవంత్‌రెడ్డి రేగొండ రానున్నారు. సీఎం రాకకోసం రేగొండలో హెలిప్యాడ్ నిర్మాణ పనులు కూడా పూర్తి చేశారు. ముఖ్యమంత్రి ప్రచార షెడ్యూల్ ప్రకారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట నుంచి బయల్దేరనున్న రేవంత్‌రెడ్డి మధ్యాహ్నం 3గంటలకు హెలికాప్టర్‌లో రేగొండకు చేరుకొని జన జాతర సభలో పాల్గొంటారు. ఆయనతో పాటు ఈ సభకు మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయ అలియాస్ సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తదితరులు కూడా హాజరుకానున్నారు.

కావ్యకు పెన్షనర్ల మద్దతు

హనుమకొండ సిటీ, ఏప్రిల్ 30: వరంగల్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టరు కడియం కావ్యకు ఉపాధ్యాయులు, అధ్యాపకుల పెన్షనర్ల సంఘం ప్రతినిధులు మద్దతు ప్రకటించారు. సోమవారం రాత్రి హనుమకొండలోని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో పాటు రిటైర్డ్ కాలేజీ, టీచర్స్ అసోసియేషన్స్ ప్రెసిడెంట్ పులి సారంగపాణి, బి.సత్యనారాయణ రావు, మల్లారెడ్డి, సర్వన్ హుస్సేన్, నర్సింహారెడ్డి, బాల్నే రామయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

ధర్మసాగర్: వేలేరు మండల కేంద్రానికి చెంది బీఆర్ఎస్ నాయకులు 50 మంది మాజీ 'కుడా' డైరెక్టర్ బిల్లా యాదగిరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ అభ్యర్థి డాక్టర్ కావ్య సమక్షంలో హనుమకొండలోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరారు. వీరికి కడియం శ్రీహరి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సంపత్‌రెడ్డి, చంద్రమౌళి, రాజయ్య, మహిపాల్, మల్లయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సాహిత్యకారులపై దాడులు దుర్మార్గం

దాడులు చేసిన వారిని అరెస్టు చేయాలి : ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేస్తున్న కవులు

వడ్డెపల్లి, ఏప్రిల్ 29: కవులు, సాహిత్యకారులపై దాడులు చేయడం దుర్మార్గమని, దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని కేయూ తెలుగు శాఖలో సీనియర్ ప్రొఫెసర్, సాహిత్య విమర్శకురాలు కాత్యాయని విద్మహే డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ సెనెట్‌హాల్‌లో 'లౌకిక విలువలు సాహిత్యం' అనే అంశంపై రాష్ట్రస్థాయి సదస్సును ఆదివారం నిర్వహించిన సందర్భంగా కొందరు సభపై దాడి చేసి బీభత్సవం సృష్టించారు. దీనిని నిరసిస్తూ సోమవారం హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కవులు, కళాకారులు, సాహితీవేత్తలు, ప్రజాసంఘాల నాయకులు ప్రదర్శన నిర్వహించారు.

ఈ సందర్భంగా కాత్యాయని విద్మహేతో పాటు విముక్త చిరుతల కక్షి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య భారతదేశంలో భావ ప్రకటన స్వేచ్ఛను హరించివేస్తూ పాలన కొనసాగిస్తున్న బీజేపీ, దాని అనుబంధ సంస్థల ఫాసిస్టు విధానాలను దేశంలోని ప్రతీ ఒక్కరు ఖండించాలని అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో సాహిత్యకారులు కవులపై దాడి చేసిన మతోన్మాదులను వెంటనే అరెస్టు చేసి చట్టరీత్యా కఠినచర్యలు తీసుకోవాలన్నారు. ఈ దాడులకు వరంగల్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్, మాదిగలను బీజేపీకి తాకట్టు పెట్టిన మంద కృష్ణ మాదిగ తదితరులు బాధ్యత వహించాలని అన్నారు.

ఈ ధర్నాలో పౌర హక్కుల సంఘం సభ్యులు పాణి, ప్రణవ్, జయంత్, ప్రజా సంఘాల నాయకులు మచ్చ దేవేందర్, రాజమహ్మద్, మదార్ సాహెబ్, దోలి రాజయ్య, చుంచు రాజేందర్, చాపర్తి కుమార్ గాడ్గే, జె. కళ, అనిత, సారంగపాణి, నాగపురి రాజయ్య, సోమిడి అంజన్‌రావు, కేడల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో సాహిత్యకారులపై జరిగిన దాడులను కాత్యాయని విద్మహేతోపాటు అనిశెట్టి రజిత, వడ్డెబోయిన శ్రీనివాస్, కోడం కుమార్, మెట్టు రవీందర్, పాణి, రాచర్ల బాలరాజు, జనగాం కుమారస్వామి, అవినాష్ తదితరులు ఖండించారు.

కవులు, రచయితలపై జరిగిన దాడి అప్రజాస్వామికం

కాళోజీ జంక్షన్: కాకతీయ యూనివర్సిటీలో ఆదివారం కవులు, రచయితలపై జరిగిన దాడిని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు ఒక ప్రకటనలో ఖండించారు. సమూహ సెక్యులర్ రైటర్స్ ఫ్రంట్ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర సదస్సులో వక్తలు ప్రసంగిస్తుండగా ఏబీవీపీకి చెందిన విద్యార్థులు దాడి చేయడం అప్రజాస్వామికమని అన్నారు. ఏ విషయంపై అయినా భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడం అంటే భావప్రకటన స్వేచ్ఛ ఉందని అర్థమని ఆయన తెలిపారు. సాహిత్యపరంగా చర్చ జరుగుతున్న సమయంలో భౌతిక దాడికి దిగడం కేయూలో హిందూమతోన్మాదుల అరాచకాలకు నిదర్శనమని అన్నారు. యూనివర్సిటీలో ప్రజాస్వామిక వాతావరణం ఏర్పాటు చేయాలని ఆయన వైస్ ఛాన్స్‌లర్‌ను ప్రకటనలో డిమాండ్ చేశారు.

కవులపై దాడి హేయనీయం

వరంగల్ ఎడ్యుకేషన్: సమూహ సెక్యులర్ రైటర్స్ ఆధ్వర్యంలో ఆదివారం కేయూలో నిర్వహించిన సదస్సును విచ్ఛిన్నం చేస్తూ కవులపై ఏబీవీపీ, సంఘ్ పరివార్ కార్యకర్తలు దాడి చేయడాన్ని డీటీఎఫ్ ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు డీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.శ్రీనివాస్, కె.భారతి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భావ ప్రకటన స్వేచ్ఛను హరించడం సబబు కాదని హితవు పలికారు. దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నిప్పుల కొలిమి

• భానుడి భగభగతో జనం విలవిల

• ఉమ్మడి జిల్లాలో 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రత

హనుమకొండ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : భానుడు భగ్గుమంటున్నారు. నిప్పుల కొలిమిని తలపిస్తుండటంతో జనం విలవిల్లాడుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా.. దీనికితోడు వడగాలులతో ప్రజలు అల్లాడుతున్నారు. సోమవారం రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రత రికార్డయిన జిల్లాల్లో నల్లగొండ మొదటి స్థానంలో ఉండగా, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలు రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. నల్లగొండ జిల్లా మాగుడలపల్లిలో అత్యధికంగా 45.4 డిగ్రీలు నమోదవగా, ములుగు జిల్లా మంగపేటలో 45.3 డిగ్రీలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండలో 45.2 డిగ్రీలు రికార్డయింది. మహబూబాబాద్ జిల్లాలో 44.9 డిగ్రీలు, వరంగల్‌లో 44.4 డిగ్రీలు, హనుమకొండలో 44.3 డిగ్రీలు, జనగామలో 44.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వారంరోజులుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో సగటున 42 నుంచి 45డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండ తీవ్రత, వడగాలులకు చిన్నపిల్లలు, వృద్ధులు తట్టుకోలేకపోతున్నారు. మధ్యాహ్నం బయటకు అడుగు పెట్టాలంటేనే ప్రజలు భయపడిపోతున్నారు. అయితే ఎండలు మండుతున్నవేళ వాతావరణశాఖ కాస్త చల్లటి కబురు అందించింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో మంగళవారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని తెలిపింది.

వడదెబ్బతో ముగ్గురి మృతి.. మృతుల్లో అంగన్‌వాడీ టీచర్

వడదెబ్బ కారణంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో సోమవారం ముగ్గురు మృతిచెందారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రం శివారు సాలార్‌తండాకు చెందిన భూక్యా మల్సూర్(45) హమాలీ కార్మికుడు సోమవారం పనికి వెళ్లిన మధ్యాహ్నం ఇంటికి వచ్చి సొమ్మసిల్లిపడిపోయాడు. అతడిని కుటుంబసభ్యులు జిల్లా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం అమ్మపాలేనికి చెందిన వేముల ఉప్పలయ్య(46) కూలీ పనులకు వెళ్లిన క్రమంలో వడదెబ్బకు గురై సోమవారం మృతి చెందాడు. వరంగల్ జిల్లా గిర్మాజిపేట కాలనీకి చెందిన రామగిరి ప్రేమలీల (70) అనే అంగన్వాడీ టీచర్ 40ఏళ్లుగా ఏటూరునాగారం మండలంలోని భూటారంలో నివసిస్తోంది. అంగన్వాడీ టీచర్‌గా పని చేస్తున్న ఆమె ఐదురోజుల క్రితం వడదెబ్బకు గురైన ఆమె సోమవారం ఉదయం తన ఇంట్లో కుప్పకూలడంతో గమనించిన స్థానికులు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందింది.

5 శాతం రాయితీతో ఆస్తిపన్ను చెల్లింపులు

వరంగల్ కార్పొరేషన్, ఏప్రిల్ 29: ఎర్లీబర్డ్ ఆఫర్ ద్వారా 5 శాతం రాయితీలలో బల్దియా అధికారులకు సోమవారం పలువురు ఆస్తి పన్నులు చెల్లించారు. హనుమకొండకు చెందిన అజర ఆస్పత్రి, ఎస్‌వీఎస్ విద్యాసంస్థలు బల్దియా డిప్యూటీ కమిషనర్ రవీందర్‌కు ఆస్తిపన్నులు చెల్లించారు. అజర ఆస్పత్రి నిర్వాహకులు రూ.16.22లక్షలు, ఎస్‌వీఎస్ విద్యాసంస్థల యాజమాన్యం రూ.14.11లక్షల చెక్కులను అందించారు. మొత్తంగా రూ.30.33లక్షల చెక్కులను బల్దియాకు చెల్లించారు. ఈ కార్యక్రమంలో రెవన్యూఅధికారి యూసుఫ్, ఆర్ఐ సురేష్, బిల్‌కలెక్టర్ సంపత్ పాల్గొన్నారు.

మే డేను నిర్వహించండి

వరంగల్ క్రైం, ఏప్రిల్ 29: భారత విప్లవోద్యమంపై, భారత విప్లవ ప్రజానీకంపై కొనసాగిస్తున్న హిందుత్వ మోదీ ప్రభుత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా పట్టణాలలో, నగరాలలో, ఫాక్టరీలలో, పని స్థలాల్లో, గ్రామ, గ్రామాన మే డేను జరిపి భవిష్యత్ పోరాటాలకు ఊపిరిలూదండని భారత కమ్యూనిస్టు పార్టీ జయశంకర్ భూపాలపల్లి, ములుగు, వరంగల్, పెద్దపల్లి (జేఎండబ్ల్యూపీ) డివిజన్ కమిటీ కార్యదర్శి వెంకటేశ్ ఒక ప్రకటనలో పిలుపిచ్చారు. బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటూ కార్మిక వర్గాల హక్కులను కాలరాస్తోందన్నారు.

రక్తదాన శిబిరం

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 29: ఆర్ట్స్ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సోమవారం ఉదయం ఆర్ట్స్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి వారిద్దరు రక్తదానం చేశారు. రెడ్ క్రాస్ సొసైటీకి బ్లడ్ ప్యాకెట్లను అందించారు.

విద్యార్థులు ఒత్తిడికి లోనుకావొద్దు..

వరంగల్ మెడికల్, ఏప్రిల్ 29: విద్యార్థులు పరీక్షా ఫలితాలు వెలువడినప్పుడు ఎలాంటి ఒత్తిడికి గురికావొద్దని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఫెయిల్ అయితే పట్టుదలతో చదివి సప్లమెంటరీ పరీక్షలు రాసి పాస్ కావాలే తప్ప.. ఆత్మహత్య లాంటి ప్రయత్నాలకు పాల్పడవద్దని సూచించారు. మానసిక సమస్యలు ఉంటే టోల్‌ఫ్రీ నెంబర్ 14416కు కాల్ చేయాలని సూచించారు.

'రిజర్వేషన్లు తొలగిస్తే తరిమికొడతారు'

హనుమకొండ సిటీ, ఏప్రిల్ 29: దేశంలో రిజర్వేషన్లను తొలగిస్తే బీజేపీని ప్రజలు తరిమికొడతారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. రిజర్వేషన్ల తొలగింపు, రాజ్యాంగాన్ని మారుస్తామంటూ బీజేపీ చేస్తున్న ప్రకటనలు దేశాన్ని కలవరపెడుతున్నాయన్నారు.

హెడ్‌కానిస్టేబుల్‌కు సన్మానం

కాజీపేట, ఏప్రిల్ 29: కాజీపేట పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందుతున్న తిరుపతి దంపతులను సోమవారం పోలీస్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ వై. సుధాకర్ రెడ్డి తిరుపతి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎస్సైలు నవీన్‌కుమార్, శివకృష్ణ, లవణ్‌కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

యువకుడి బైండోవర్

వరంగల్ క్రైం, ఏప్రిల్ 29: డయల్ 100ను దుర్వినియోగం చేసిన ప్రశాంత్ అనే వ్యక్తిని పోలీసులు తహసీల్దార్ ఎదుట సోమవారం బైండోవర్ చేశారు. హసన్‌పర్తి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వంగపహాడ్ గ్రామానికి చెందిన ప్రశాంత్ తండ్రికి అదే గ్రామానికి చెందిన ముస్కు వీరేశం అనే వ్యక్తి రూ.1లక్ష 50వేలు ఇవ్వవలసి ఉండగా, ఈనెల 27న 100కు కాల్ చేశాడు. స్పందించిన పోలీసులు అక్కడికి వెళ్లి షయం తెలుసుకుని సివిల్ వివాదం కావడంతో కోర్టులో తేల్చుకోవాలని చెప్పారు. అయినప్పటికీ శనివారం, ఆదివారం ఐదుసార్లు 100కు కాల్ చేశాడు. సివిల్ వివాదం అని చెప్పినప్పటికీ ప్రశాంత్ వినకుండా డయల్ 100కు ఫోన్ చేయడంతోపాటు వీరేశంపై దాడి చేసే అవకాశం ఉన్నదని గ్రహించిన పోలీసులు.. ప్రశాంత్‌ను అదుపులోకి తీసుకుని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు.

వాహనదారులకు జరిమానా

హనుమకొండ టౌన్, ఏప్రిల్29: నిబంధనలు ఉల్లఘించిన 23 మంది వాహనదారులకు జరిమానా విధించినట్లు హనుమకొండ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ షూకూర్ తెలిపారు. 23 మందిని సోమవారం కోర్టులో హాజరుపరచగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 26 మందికి రూ.16,300, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పట్టుబడ్డ ఏడుగురికి రూ.4,300 జరిమానాను న్యాయమూర్తి రమేశ్ విధించారన్నారు.

హత్య కేసులో ఇద్దరి అరెస్టు

వరంగల్ క్రైం, ఏప్రిల్ 29: ఐదురోజుల కిందట కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ప్లంబర్ హత్య కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. సీఐ బి.సంజీవ్ తెలిపిన వివరాల ప్రకారం.. పెగడపల్లి గ్రామానికి చెందిన పేరం రవిందర్ నూతన గృహాన్ని నిర్మించుకున్నాడు. అదే గ్రామానికి చెందిన పేరం శ్రీనివాస్ ఈ ఇంట్లో ప్లంబర్ పని చేశాడు. ఈ క్రమంలో ఇంట్లో ప్లంబర్ సామాను కనిపించకుండా పోయింది. దీంతో ప్లంబర్ శ్రీనివాస్‌పై రవీందర్ అనుమానం పెంచుకున్నాడు. ఈ కోపంతో ఈనెల 24న తన సోదరుడు శ్రీనివాస్‌తో కలిసి రవిందర్ ప్లంబర్ శ్రీనివాస్‌పై దాడి చేశారు. దాడిలో తీవ్రంగా గాయపడిన పేరం శ్రీనివాస్(45) ఎంజీఎంలో చికిత్స పొందుతూ ఈనెల 26న మృతి చెందాడు. మృతుడి తండ్రి మొగిలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు సోమవారం ఇద్దరిని అరెస్టు చేశారు.

గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యం

హనుమకొండ టౌన్, ఏప్రిల్29: ములుగురోడ్డులో గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం లభించినట్లు హనుమకొండ పోలీసులు తెలిపారు. వారి కథనం ప్రకారం.. ములగురోడ్డులోని ముస్లిం కమ్యూనిటీ హాల్ ఎదుట సుమారు 60 యేళ్ల వయస్సు గల బిక్షాటన చేసే వృద్ధారాలు ఎరుపు, నీలి రంగుగల నైటీ ధరించి మరణించి కనిపించిందని హనుమకొండ గీర్దావర్ జంగం కృష్ణారావు ఫిర్యాదు చేశాడు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

ఆర్ట్స్ కళాశాల వార్షిక నివేదిక విడుదల

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 29: కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలపై సంవత్సరం పాటుగా వివిధ మీడియా సంస్థల్లో వచ్చిన కథనాల సంపుటిని కేయూ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్ విడుదల చేశారు. సోమవారం కళాశాలలోని ప్రిన్సిపాల్ చాంబర్‌లో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతితో కలిసి కళాశాల పౌర సంబంధాల ఆధ్వర్యంలో రూపొందించిన వార్తా కథనాల సంపుటి వార్షిక నివేదికను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... న్యాక్, తదితర తనిఖీ బృందాలు సందర్శించినప్పుడు ఇలాంటి కథనాల సంపుటి ఎంతగానో ఉపయోగపడతుందన్నారు. ఈ సందర్భంగా సంపుటిని రూపొందించిన కళాశాల పీఆర్వో విభాగాన్ని అభినందించారు.

నవ్య

డాక్టర్

ఫ్రూట్ డైట్, మిల్లెట్ డైట్, ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్, కీటో, పాలియో... ఇలాంటి డైట్లను దీర్ఘ కాలం పాటు కొనసాగించడం కష్టం. కాబట్టి వీటికి బదులుగా హైపో క్యాలరిక్ డైట్ (శరీరం ఖర్చు చేసే క్యాలరీ కంటే, తక్కువ క్యాలరీలున్న ఆహారం) అనుసరించాలి.



లివర్ కేర్



సమతులాహారం, వ్యాయామం... ఇవి రెండూ కాలేయానికి ప్రాణ స్నేహితులు. ఈ రెండింటి మీదా దృష్టి పెడితే కాలేయాన్ని దెబ్బ తీసే ఫ్యాటీ లివర్, లివర్ కేన్సర్ లాంటి శత్రువులు దరి చేరకుండా ఉంటాయంటున్నారు వైద్యులు.

కాలేయం కులాసాగా..

కాలేయానికి సంబంధించిన సమస్య కామెర్లు అనే విషయం మనందరికీ తెలుసు. లక్షణాలను బట్టి కామెర్లను కనిపెట్టేసి, కొద్ది రోజుల పాటు జాగ్రత్తలు పాటించి నయమైపోయిందని అనుకుంటూ ఉంటాం. కానీ ఎన్నో రకాల కాలేయ వ్యాధులు కామెర్ల రూపంలోనే బయల్పడుతూ ఉంటాయి. కాబట్టి మూల కారణాన్ని కనిపెట్టడం అవసరం. ప్రధానంగా రెండు రకాల వైరస్‌ల మూలంగా కామెర్లు వస్తూ ఉంటాయి. కలుషితాహారంతో సోకే హెపటైటిస్ 'ఎ'వైరస్ పిల్లలకు సోకితే, హెపటైటిస్ 'ఇ' వైరస్ పెద్దలకు సోకుతూ ఉంటుంది. కొన్ని సందర్భాల్లో కొన్ని రకాల మందుల వల్ల కూడా కాలేయం దెబ్బతిని, కామెర్ల రూపంలో సమస్య బయల్పడుతూ ఉంటుంది. ఫైబ్రోసిస్ లేదా స్కార్ టిష్యూ కలిగి ఉన్న కాలేయ సమస్య క్రానిక్ హెపటైటిస్. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే అది సిర్రోసిస్‌గా మారి, అంతిమంగా లివర్ ఫెయిల్యూర్‌కు దారి తీస్తుంది. కాలేయ కేన్సర్ కూడా కామెర్లతోనే బయటపడుతుంది. కాబట్టి కామెర్లకు మూల కారణాన్ని కనిపెట్టి, తదనుగుణ చికిత్స తీసుకోవడం అవసరం.

అపోహలు వీడాలి

కామెర్లు సోకితే పత్యం ఉంటూ ఉంటాం. కానీ నిజానికి జబ్బుపడిన కాలేయం త్వరగా కోలుకోవడం కోసం బలవర్థకమైన ఆహారం తీసుకోవడం అవసరం. కామెర్లు సోకినప్పుడు గ్లూకోజ్, చెరకు రసం, నూనె, ఉప్పు, కారం లేకుండా వండిన పదార్థాలు, పెరుగన్నం తీసుకుంటూ ఉంటాం. కానీ ఈ సమయంలో ఎక్కువ క్యాలరీలుండే ఆహారం తీసుకోవాలి. కామెర్లు సోకిన వాళ్లందరూ ఇంట్లో వండిన, సాధారణ వంటకాలన్నింటినీ తినవచ్చు. ప్రధానంగా మాంసాహారానికి బదులుగా శాకాహారం తీసుకోవాలి. మాంసాహారం తేలికగా అరగదు కాబట్టి కాలేయం మీద అదనపు భారం పడకుండా ఉండడం కోసం సమస్య అదుపులోకొచ్చేవరకూ మాంసాహారానికి దూరంగా ఉండాలి.

తీవ్ర కాలేయ సమస్యలో...

క్రానిక్ లివర్ డిసీజ్ మొదటి దశలో, స్కార్ ఏర్పడినా కాలేయం సమర్థంగానే పని చేస్తూ ఉండవచ్చు. రెండో దశలో కాలేయం పనిచేయడం మందగించే స్థితికి చేరుకుంటుంది. ఈ దశలో పొట్ట వాపు ఉంటుంది. నిస్సత్తువ కూడా వేధిస్తుంది. ఆకలి కూడా తగ్గుతుంది. చివరి దశలో కాలేయం పని చేయడం మానేస్తుంది. పొట్ట, కాళ్ల వాపు, మైకం, చిగుళ్ల నుంచి రక్తస్రావం లాంటి లక్షణాలు ఈ దశలో ఉంటాయి. లివర్ ఫెయిల్యూర్ దశకు చేరుకున్న వాళ్లకు కాలేయ మార్పిడి ఒక్కటే పరిష్కారం. కాబట్టి కాలేయ సమస్యను తొలి దశలోనే కనిపెట్టి సమర్థమైన చికిత్స తీసుకోవాలి. కాలేయ కేన్సర్ సమస్య క్రమేపీ పెరుగుతోంది. ఇంతకు ముందు హెపటైటిస్ 'బి' వల్ల కేన్సర్ తలెత్తితే, ప్రస్తుతం ఫ్యాటీ లివర్ డిసీజ్ కారణంగా కేన్సర్ బారిన పడుతున్న సందర్భాలు పెరుగుతున్నాయి. అల్ట్రాసౌండ్ స్కాన్ చేసుకున్న వాళ్లలో ఎక్కువ మందికి ఫ్యాటీ లివర్ ఉంటూ ఉంటుంది. కాబట్టి ఇదంత పట్టించుకోవలసిన విషయం కాదనే ఒక ధోరణి సర్వత్రా పెరిగిపోయింది. దాంతో ఆ సమస్యను నిర్లక్ష్యం చేస్తూ ఉంటారు. కానీ ఇదే సమస్య అంతిమంగా కాలేయ కేన్సర్‌కు దారి తీస్తుందనే విషయం అందరూ గుర్తుపెట్టుకోవాలి. మెటబాలిక్ సిండ్రోమ్, మధుమేహం, డిస్‌లిపిడీమియా, హైపర్‌గ్లిసరైడీమియా, అధిక రక్తపోటు, ఒబేసిటీ, విల్సన్స్ డిసీజ్... ఫ్యాటీ లివర్‌కు ప్రధాన కారణాలు. కాబట్టి ఫ్యాటీ లివర్ కేన్సర్‌కు దారి తీయకుండా ఉండాలంటే, అందుకు మూల కారణాలను సరిదిద్దుకోవాలి.

ఈ లక్షణాలు గమనించాలి

తొలి దశలో

- కళ్లు, చర్మం, మూత్రం పచ్చబడడం
- తల తిరగడం
- వాంతులు
- ఆకలి మందగించడం
- దురదలు
- నీరసం

తీవ్ర దశలో...

- ఏకాగ్రత లోపించడం
- ఆకలి లేకపోవడం
- నీరసించిపోవడం
- కాళ్లు, పొట్ట వాపు
- మైకం
- మానసిక అసతులనం
- కండరాల క్షీణత



నాటు మందులు వద్దు

కామెర్లకు నాటుమందులు వాడడం ప్రమాదకరం. వాటిలోని హెవీ మెటల్స్ కాలేయానికి కీడు చేసి, సమస్యను తీవ్రతరం చేస్తాయి. నాటుమందులు తీసుకోవడం వల్ల ప్రయోజనం లేకపోగా, కాలేయం మరింత దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. కాబట్టి నాటు మందుల జోలికి వెళ్లకుండా అవసరాన్ని బట్టి వైద్యుల సూచన మేరకు నడుచుకోవాలి. ఒకవేళ పదే పదే కామెర్లు వేధిస్తున్నా, నిస్సత్తువ, ఆకలి మందగించడం లాంటి లక్షణాలు కనిపిస్తున్నా కాలేయ వ్యాధిగా పరిగణించి, వైద్యులను ఆశ్రయించాలి.

సప్లిమెంట్లు వద్దు

ఏం తిన్నా కాలేయానికి చేరుతుంది. కాబట్టి అదనపు హెల్త్ సప్లిమెంట్లు, ప్రొటీన్ పౌడర్ల వాడకం మానేయాలి. వైద్యులు సూచించనిదే ఎలాంటి సొంత వైద్యం చేసుకోకూడదు. శరీర బరువు తగ్గించుకోవాలన్నా, పెంచుకోవాలన్నా ఆ ఫలితం ఆహారం ద్వారా దక్కేలా చూసుకోవాలి. శరీర బరువులో ప్రతి కిలోకు 20 నుంచి 30 కిలోక్యాలరీల చొప్పున లెక్కించి, సరిపడా క్యాలరీలున్న ఆహారం తీసుకోవాలి. అలాగే ఒక కిలో శరీర బరువుకు ఒకటి నుంచి ఒకటిన్నర గ్రాము ప్రొటీన్ అందేలా చూసుకోవాలి. అలాగే ఉప్పు, రోజుకు 4 నుంచి 5 గ్రాములకు మించకుండా చూసుకోవాలి.

బరువు తగ్గాలి

అధిక బరువును ఆహార నియమాలతో, వ్యాయామంతో తగ్గించుకోవాలి. అయితే బరువు తగ్గడం కోసం నచ్చిన డైట్‌లను అనుసరించేవాళ్లు ఉంటారు. కొందరు ఫ్రూట్ డైట్, మిల్లెట్ డైట్, ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్, కీటో, పాలియో... ఇలాంటి డైట్లను దీర్ఘకాలం పాటు కొనసాగించడం కష్టం. కాబట్టి వీటికి బదులుగా హైపో క్యాలరిక్ డైట్ (శరీరం ఖర్చు చేసే క్యాలరీ కంటే, తక్కువ క్యాలరీలున్న ఆహారం) అనుసరించాలి. ఉదాహరణకు 10 నుంచి 15% అదనపు బరువు ఉన్నవాళ్లు, రోజులో తీసుకునే ఆహారంలో 300 నుంచి 500 కిలోక్యాలరీలను తగ్గించుకోవాలి. అలాగే ఎవరు, ఎంత సమయం పాటు వ్యాయామం చేయాలనేది వాళ్ల వయసు, గుండె గరిష్ఠ వేగం మీద ఆధారపడి ఉంటుంది. వారంలో 150 నుంచి 180 నిమిషాల పాటు కార్డియో వ్యాయామాలు చేయాలి. 50 నుంచి 75 నిమిషాల పాటు రెసిస్టెన్స్ ట్రైనింగ్ చేయాలి. అలాగే అధిక బరువును నెమ్మదిగా, స్థిరంగా తగ్గించుకోవాలి. కాలేయంలో స్కార్ టిష్యూ ఉన్నవాళ్లు శరీర మొత్తం బరువులో 10% బరువును తగ్గించుకోవాలి. ఉదాహరణకు 100 కిలోల బరువున్నవాళ్లు, ఆరు నుంచి తొమ్మిది నెలల వ్యవధిలో పది కిలోల బరువు తగ్గడం లక్ష్యంగా పెట్టుకోవాలి.

డాక్టర్ ధర్మేష్ కపూర్
సీనియర్ హెపటాలజిస్ట్ అండ్ లివర్ ట్రాన్స్‌ప్లాంట్ స్పెషలిస్ట్,
యశోద హాస్పిటల్స్,
సికింద్రాబాద్.



హెల్త్ వెల్త్



ఈ వేసవి ప్రతాపంతో ఒంట్లోని ఓపికంతా ఆవిరైపోతోంది. వేడి వాతావరణాన్ని తట్టుకోలేక నీరసం ఆవహిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం!

ఎండల్లో చల్లచల్లగా...

వేసవిలో వేడి సహజం. ఫలితంగా శరీరంలోనూ వేడి పుడుతుంది. దాంతో అలసట, బడలిక కలుగుతాయి. విపరీతమైన స్వేదం, చర్మం పొడిబారడం, తలనొప్పి, మగత, ఒళ్లు నొప్పులు లాంటి లక్షణాలు కూడా కనిపించవచ్చు. ఈ లక్షణాలన్నీ ఒంట్లో వేడి పెరగడం వల్ల కలిగేవే!

ఎండ ప్రభావం

ఎండ వేడిమికి శరీర ఉష్ణోగ్రత క్రమేపీ పెరుగుతూ 104 డిగ్రీలకు చేరుకుంటే ఎండదెబ్బకు గురవుతాం! అత్యధిక ఉష్ణోగ్రతలకు గురయినా లేక వేడి వాతావరణంలో శారీరక శ్రమ వల్ల శరీర ఉష్ణోగ్రత ఆ మేరకు చేరుకున్నా ఎండదెబ్బకు గురవడం సహజం. ఈ రెండు సందర్భాలను వివరంగా చెప్పుకోవాలంటే...

- **వేడి వాతావరణానికి బహిర్గతం కావడం:** ఎక్కువ సమయంపాటు ఎండలో గడపడం వల్ల శరీర కేంద్ర ఉష్ణోగ్రత (కోర్ టెంపరేచర్) పెరుగుతుంది. ఇలాంటి స్థితి వేడిగా, తేమగా ఉన్న వాతావరణంలో ఎక్కువ సమయంపాటు గడపడం వల్ల సంభవిస్తుంది.
- **శారీరక శ్రమ:** వేడి వాతావరణంలో అత్యధిక శారరీక శ్రమకు గురయినా శరీర కేంద్ర ఉష్ణోగ్రత విపరీతంగా పెరిగి ఎండదెబ్బకు గురవుతాం. ఆ స్థితిలో అయోమయం, స్పృహ కోల్పోవడం, వాంతులు, ఒళ్లు వేడిగా మారడం, శ్వాస, గుండె కొట్టుకునే వేగం నెమ్మదించడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి.

కారణాలు

ఎలాంటి ఎండదెబ్బకు గురయినా అందుకు పలు కారణాలు ఉంటాయి. వాటిలో ప్రధానమైనవి ఏవంటే...

- గాలి ధారాళంగా చొరబడని దుస్తులు, చమటను పీల్చుకునే వీలు లేని దుస్తులు ధరించడం. వేడిని గ్రహించే వీలున్న నల్ల దుస్తులు ధరించడం.
- మద్యం తీసుకోవడం. మద్యం తాగడం వల్ల ఉష్ణోగ్రతను క్రమబద్ధం చేసే శక్తి శరీరం కోల్పోతుంది.
- స్వేదం ద్వారా శరీరం కోల్పోయిన నీటిని భర్తీ చేయక పోవడం.

నివారణ తేలికే!

ఎండదెబ్బకు గురయి బాధ పడేకంటే, ఆ స్థితి రాకుండా జాగ్రత్త పడడం మేలు. వేసవి వేడి, ఎండల ప్రభావానికి గురవకుండా ఉండాలంటే ఈ జాగ్రత్తలు పాటించాలిజ

- **దుస్తులు:** ధరించే దుస్తులు తేలికగా, గాలి చొరబడేలా, చమట పీల్చేలా సౌకర్యంగా ఉండాలి. వీలైనంతవరకూ తెల్లని దుస్తులే ధరించాలి.
- **సూర్యరశ్మి:** సూర్యరశ్మి నేరుగా సోకితే, శరీరం తనంతట తాను చల్లబడే స్వభావాన్ని కోల్పోతుంది. కాబట్టి ఎండలో బయటకు వెళ్లవలసివస్తే తలకు టోపీ, కళ్లకు చలువ కళ్లద్దాలు, గొడుగు తప్పనిసరిగా వాడాలి. వైద్యులు సూచించే సన్‌స్క్రీన్ వాడడం వల్ల చర్మం కమిలిపోకుండా, పొడిబారకుండా ఉంటుంది.
- దాహం వేసేవరకూ ఆగకుండా గంటకొకసారి నీళ్లు తాగుతూ ఉండాలి. నీళ్లతోపాటు కొబ్బరినీరు, మజ్జిగ కూడా తరచుగా తాగుతూ ఉండాలి. ఇలా ఒంట్లో నీటి పరిమాణాన్ని సక్రమంగా ఉంచుకుంటే ఎండ ప్రభావం నుంచి తప్పించుకోగలుగుతాం.
- ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ ఎండ తీవ్రత ఎక్కువ. కాబట్టి ఆ సమయాల్లో నీడ పట్టున గడపాలి. వ్యాయామానికి ఎండ లేని సమయాలను కేటాయించాలి.

దాహం తీరట్లేదా?

ఎన్ని నీళ్లు తాగినా దాహం తీరదు. ఏం చేయాలో అర్థం కాదు. వేసవిలో కొందరి పరిస్థితి ఇది. ఇలా మీకూ అనిపిస్తూ ఉంటే, గ్లాసుడు నీళ్లలో ఒక స్పూను తేనె కలుపుకుని తాగి చూడండి. ఆ తర్వాత తాగే నీళ్లతో మీ దాహం తీరడం ఖాయం. అన్నట్టు, చల్ల నీళ్లతో దాహం తీరదు. ఫ్రిజ్‌లో నుంచి గడ్డకట్టిన నీళ్ల బాటిల్ తీసి తాగటం వృథా! అతి చల్లని నీళ్లు జీర్ణమై రక్తంలో కలవడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఆలోగా ఒంట్లోని ప్రతి కణం దాహార్తితో అల్లాడిపోతుంది. కాబట్టి జీర్ణాశయం ఉష్ణోగ్రతకు దగ్గరగా ఉండేలా గోరు వెచ్చని నీళ్లు తాగితే దాహం తీరుతుంది.

చెమట పొక్కులకు చక్కని చిట్కాలు

వేసవిలో చెమటను భరించటమే కష్టం. దీనికి చెమట పొక్కులు తోడైతే ఇక ఆ చిరాకును మాటల్లో చెప్పలేం. ఈ చెమట పొక్కులు మంట పెట్టకుండా ఉండాలంటే ఈ చిట్కాలు పాటించాలి.

- మెత్తగా పొడి చేసిన ఓట్లను చల్లని నీళ్లతో నింపిన స్నానాలతొట్టిలో వేసి కలపాలి. నీళ్లు పాల రంగులోకి మారాక స్నానాలతొట్టిలో 30 నిమిషాలు సేదతీరాలి. తర్వాత మెత్తని టవల్‌తో తడి అదుకోవాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే చెమట పొక్కులు వదులుతాయి.
- వస్త్రంలో ముంచు ముక్కలు మూటగట్టి సమస్య ఉన్న ప్రదేశంలో 5 నుంచి 10 నిమిషాలపాటు ఉంచాలి. ఇలా ప్రతి నాలుగు గంటలకోసారి చేస్తూ ఉంటే 3 రోజులకి చెమట పొక్కులు మరింత పాకకుండా తగ్గిపోతాయి.
- గంధం పొడి, గులాబీనీరు సమపాళ్లలో కలిపి సమస్య ఉన్న ప్రదేశంలో పూయాలి. పూర్తిగా ఆరాక చల్లని నీళ్లతో కడిగేయాలి.
- ఒక కప్పు చల్లని నీళ్లలో ఒక టీస్పూను బేకింగ్ సోడా కలిపి, ఆ నీళ్లలో పలుచని వస్త్రం నానబెట్టి పిండేయాలి. దీన్ని చెమట పొక్కుల మీద 10 నిమిషాలు ఉంచినా ఉపశమనం కలుగుతుంది.
- ముల్తాని మట్టికి రోజ్‌వాటర్ చేర్చి ముద్దలా చేయాలి. దీన్ని చెమట పొక్కుల మీద పూసి ఆరాక చల్లని నీళ్లతో కడిగేయాలి.
- లేత వేప ఆకుల్ని మెత్తగా నూరి పూసి ఆరాక చల్లని నీటితో కడిగేసుకున్నా ఫలితం ఉంటుంది.

ఆరోగ్య సూత్రాలు

పరిపూర్ణ ఆరోగ్యం కోసం...

ఆరోగ్య సూత్రాలన్నీ అందరూ అనుసరించడానికి తగ్గట్టుగా సులభంగానే ఉంటాయి. అవేంటంటే....

- మద్యం విషంతో సమానం. ఆ అలవాటును వీలైనంత మేరకు తగ్గించేయాలి
- పీనట్ బటర్‌లో ప్రొటీన్లు తక్కువ. కాబట్టి ఆ అపోహను వదిలించుకోవాలి.
- నెమ్మదిగా తినడం అలవాటు చేసుకోవాలి. ఆకలి తీరిన తృప్తిని అందించే లెప్టిన్ హార్మోన్ విడుదలయ్యే సమయాన్నివ్వడం కోసం ఆహారాన్ని నెమ్మదిగా తినాలి
- వేగంగా క్యాలరీలను కరిగించడం కోసం కార్డియో చేయాలి. విశ్రాంత స్థితిలో మెటబాలిజాన్ని పరుగులు పెట్టించడం కోసం వెయిట్ ట్రైనింగ్ చేయాలి
- వీలైనన్ని పండ్లను తినొచ్చు. అవసరానికి మించి పండ్లను తినడం ఎవరి వల్లా కాదు
- బ్లాక్ కాఫీ, మంచి నీళ్లు ఆకలిని అరికడతాయి
- భోజనం తర్వాత చిరుతిళ్ల జోలికి వెళ్లకుండా ఉండడం కోసం, తిన్న వెంటనే బ్రష్ చేయాలి
- ఆహార పరిమాణం మన లుక్స్‌ను, ఆహార నాణ్యత మన మనసునూ ప్రభావితం చేస్తాయి
- వ్యాయామం చేయడానికి ఒళ్లు బద్ధకిస్తుంటే, వ్యాయామానికి ఉదయం వేళలే కేటాయించాలి
- గుడ్లు సూపర్‌ఫుడ్. కాబట్టి వాటిని క్రమం తప్పకుండా తింటూ ఉండాలి
- ద్రవ రూప క్యాలరీలు తగ్గించాలి. కూల్‌డ్రింక్స్, మిల్క్‌షేక్‌లు మానుకోవాలి
- కండరాలను పెంచడం ద్వారా మెటబాలిజంను పెంచవచ్చు
- అత్యధిక ప్రొటీన్ డైట్ అన్నిటికంటే ఉత్తమ డైట్
- నిద్రలేమి తర్వాతి రోజు ఆకలి హార్మోన్ల స్రావాన్ని పెంచుతుంది. కాబట్టి కంటి నిండా నిద్రపోవాలి
- 80% సహజసిద్ధ ఆహారాన్ని తిన్నంత కాలం పిజ్జా, బర్గర్, ఐస్‌క్రీమ్.... ఏది తిన్నా బరువు పెరగం
- సూర్యరశ్మి... మంచి నిద్రకూ, మానసిక ఆరోగ్యానికీ, ఎముకల దృఢత్వానికీ చర్మ ఆరోగ్యానికి తోడ్పడుతుంది.



'దిక్సూచి' వెబ్ పేజీలో...
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
లేదా ఈ కింది యూఆర్‌ఎల్ https://ejyothy.com/H1tl6dmలో చదవండి.

గుడ్ ఫుడ్

వెలగ పండు తింటే?

వెలగ పండు ఎంతో అరుదుగా తింటూ ఉంటాం. విలువైన పోషకాలతో కూడిన ఈ పండును తరచుగా తింటూ ఉంటే, పోషక లోపాలు దరి చేరకుండా ఉంటాయి.
ఈ పండులో...

- రోగనిరోధకశక్తిని పెంచే సి విటమిన్‌తో పాటు, గుండె ఆరోగ్యాన్ని కాపాడే పొటాషియం కూడా సమృద్ధిగా ఉంటుంది. అలాగే ఎముకల దృఢత్వాన్నే పెంచే క్యాల్షియం కూడా ఈ పండులో మెండుగా ఉంటుంది.
- వెలగపండులోని పీచు పెద్ద పేగుల ఆరోగ్యానికి తోడ్పడుతుంది. మలబద్ధకాన్ని తొలగించి, సుఖవిరోచనానికి తోడ్పడుతుంది. దీన్లోని సహజసిద్ధ లాక్సేటివ్స్ అయిన టానిన్లు, పేగుల కదలికలకు తోడ్పడతాయి.
- దీన్లో క్యాలరీలు తక్కువ, పీచు ఎక్కువ. కాబట్టి బరువు తగ్గాలనుకునేవాళ్లు ఈ పండును తరచూ తినవచ్చు. ఈ పండులోని ఫైబర్‌తో ఆకలి దరి చేరకుండా ఉంటుంది కాబట్టి బరువు తగ్గడం కోసం ప్రయత్నించే ఊబకాయులకు వెలగపండు ఉపయోగకరం.



ఫుడ్ ప్యాక్ట్

లవణ రహస్యం

ఖనిజ లవణాల పరిమాణం, ప్రాసెస్ ప్రక్రియల ఆధారంగానే లవణాన్ని ఆరోగ్యకరమైన లవణంగా పరిగణిస్తూ ఉంటారు. అయితే అన్ని రకాల లవణాల్లో సోడియం పరిమాణం సమానంగానే ఉన్నప్పటికీ కొన్నింటిలో ట్రేస్ మినరల్స్ అదనంగా ఉండడంతో పాటు, వాటిని ప్రాసెస్ చేసే ప్రక్రియ కూడా భిన్నంగా ఉంటుంది. కాబట్టి లవణాలు, రకాల గురించి తెలుసుకుందాం!



- **హిమాలయన్ పింక్ సాల్ట్:** లేత గులాబీ రంగులో ఉండే ఈ లవణంలో పొటాషియం, మెగ్నీషియం, క్యాల్షియం లాంటి ట్రేస్ మినరల్స్ కూడా ఉంటాయి. ఇవి పరిపూర్ణ ఆరోగ్యానికి తోడ్పడతాయి.
- **సీ సాల్ట్:** సముద్రపు ఉప్పులో సముద్ర సంబంధ ఖనిజ లవణాలుంటాయి. కానీ దైనందిన వాడకం ద్వారా పింక్ సాల్ట్‌కు మించిన ఆరోగ్య ప్రయోజనాలు దీనితో పొందే అవకాశం ఉండదు.
- **పొటాషియం సాల్ట్:** సాధారణ టేబుల్ సాల్ట్ కంటే పొటాషియం సాల్ట్‌లో 70% తక్కువ సోడియం ఉంటుంది. పొటాషియం ఎక్కువగా ఉంటుంది కాబట్టి హృద్రోగులకు ఈ ఉప్పు ఉపయోగకరం.
- **టేబుల్ సాల్ట్:** సముద్రపు నీరు, ఉప్పు కయ్యల నుంచి తయారయ్యే టేబుల్ సాల్ట్‌ను తెల్లగా, జారుడుగా మార్చడం కోసం దాన్లోని మలినాలను తొలగించి, యాంటీ కేకింగ్ ఏజెంట్లను జోడిస్తారు. అయొడిన్ లోటును భర్తీ చేయడం కోసం అయొడిన్‌ను కూడా జోడిస్తారు.

ఏ ఉప్పు తీసుకున్నా దాన్లో ఉండే సోడియం మోతాదు ఒకేలా ఉంటుంది కాబట్టి ఉప్పును వీలైనంత పరిమితంగా వాడుకోవాలి.

సమ్మర్ కేర్

పొట్ట చల్లగా...

వేసవిలో వేడి వేడిగా తినాలని అనిపించదు. శరీరాన్ని చల్లబరిచే చలచల్లని పదార్థాల వైపు మనసు లాగుతూ ఉంటుంది. అయితే ఐస్‌క్రీమ్‌లు, కూల్‌డ్రింక్‌లు లాంటి వాటితో ఒంటిని చల్లబరుచుకోడానికి బదులుగా, బ్రేక్‌ఫాస్ట్‌లో పులిసిన పెరుగన్నం ట్రై చేయాలి.

రాత్రి మిగిలిపోయిన అన్నం పారేయకుండా ఒక మట్టి పాత్రలో వేసి, గోరువెచ్చని పాలు, చెంచా పెరుగు, ఉల్లి, పచ్చిమిర్చి ముక్కలు వేసి కలిపి మూత పెట్టాలి. ఉదయానికి చక్కగా గడ్డకట్టి కమ్మని పెరుగన్నం తయారవుతుంది. దీన్లో ఉప్పు కలుపుకుని నేరుగా తినొచ్చు. లేదంటే ఆవాలు, మెంతులు, జీలకర్ర, మినప్పప్పు, కరివేపాకులతో తాలింపు వేసుకుని తినొచ్చు. ఈ పెరుగన్నం ఎండ వేడి నుంచి శరీరాన్ని చల్లబరచడమే కాకుండా, జీర్ణాశయానికి శక్తినిచ్చి, జీర్ణశక్తిని పెంచుతుంది. తేలికగా అరుగుతుంది కాబట్టి పెద్దలు కూడా నిస్సంకోచంగా తినొచ్చు.





చింటూ: అబ్బా... దెబ్బ!
చిన్నూ: ఎలక్షన్ల ముందు భలే తగులుతాయ్ రా!
చింటూ: స్టిక్కర్ వేసుకుంటే నవ్వుతున్నారేంట్రా!
చిన్నూ: ప్యాచ్‌కే పీచే క్యాహై... అని పాడుతారు కూడా!
చింటూ: మనిషన్నాక దెబ్బలు తగలవా ఏం!
చిన్నూ: ఈ సీజన్‌లో తగిలే దెబ్బలను నమ్మరులే!
చింటూ: మానవత్వం లేదేంట్రా అస్సలు...
చిన్నూ: గొడ్డలి వేటుతో నరికేశారు కదరా!



‘ఆడబిడ్డ’కే ఆదరణ!

» కడపలో వైఎస్ వారసురాలిగా షర్మిలకే జై



(కడప - ఆంధ్రజ్యోతి) 2019 ఎన్నికల కోసం తీసిన సినిమా ‘యాత్ర’! అందులో ఒక సన్నివేశంలో... “మన గడపతొక్కి సాయం అడిగిన ఆడబిడ్డ దగ్గర రాజకీయం ఏందిరా!” అని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాత్రతో ఒక డైలాగ్ చెప్పించారు! సరిగ్గా ఇప్పుడు... 2024 ఎన్నికల సమయంలో ఈ మాటలను కడప ప్రజలు గుర్తుకు తెచ్చుకుంటున్నారు. మన ముందుకు వచ్చి, కొంగుచాచి న్యాయంఅడుగుతున్న ఆడబిడ్డకు అండగా ఉండాలని భావిస్తున్నారు. ఆ ఆడబిడ్డ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూతురు కావడమే ఇక్కడ విశేషం! వైఎస్ ఒదిగి, ఎదిగిన కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర అధ్యక్షురాలిగా మారిన ఆయన కుమార్తె వైఎస్ షర్మిల కడప ఎంపీ స్థానానికి పోటీ చేస్తున్నారు. తనకు ఒక ‘కన్ను’గా వైఎస్ జగన్ పేర్కొన్న వైఎస్ అవినాశ్ రెడ్డిని ఢీ కొంటున్నారు. ఇక... పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గంలో స్వయంగా జగన్ పోటీకి నిలబడ్డారు. దీంతో... ఈ ఎన్నిక రసవత్తరంగా మారింది. “మీ ఆడబిడ్డ.. మీ ముందుకొచ్చి కొంగుచాచి చిన్నాన్నకు న్యాయం చేయమని అడుగుతోంది. హస్తం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించండి. న్యాయం వైపు నిలబడండి” అని షర్మిల పులివెందుల గడ్డపై ప్రజలను కోరారు. ఇదే విషయంపై గురువారం జగన్ పులివెందుల సభలో స్పందించారు. షర్మిల, సునీత పేరెత్తకుండా వారిపై విమర్శలు గుప్పించారు. అయితే... చెల్లెళ్లపై జగన్ విమర్శలకు జనం నుంచి అంతగా స్పందన కనిపించలేదు. పైగా... వివేకా వ్యక్తిగత జీవితంపై జగన్ మాట్లాడిన మాటలను జీర్ణించుకోలేకపోతున్నారు. దారుణంగా హత్యకు గురైన వ్యక్తిపై, అదీ ఐదేళ్ల తర్వాత వ్యక్తిగత జీవితంపై బురదజల్లడం పులివెందుల ప్రజలకు నచ్చలేదు. నాడు జగన్ జైలుకు వెళితే పార్టీని నిలబెట్టింది, అప్పటి ఉప ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి కారణమైంది షర్మిలే కదా అనే అభిప్రాయమూ వినిపిస్తోంది. అప్పుడు షర్మిల సేవలను వాడుకుని, అధికారంలోకి వచ్చాక వదిలేశారనే విమర్శలూ పులివెందులలో వినిపిస్తున్నాయి. వారంతా షర్మిలకే మద్దతు పలికే అవకాశమున్నట్లు చెబుతున్నారు. దీంతో వైసీపీ శిబిరంలో కలవరం మొదలైంది.

‘గ్లాసు’పై కుట్ర



ఓట్లచీలికకు వైసీపీ పన్నాగం.. కామన్ సింబల్‌గా మారిన గాజుగ్లాసు

» జనసేన అభ్యర్థులందరికీ అదే గుర్తు
» ఇతర స్థానాల్లో అందరికీ అందుబాటులో
» 15 అసెంబ్లీ, 2 ఎంపీ స్థానాల్లో కేటాయింపు
» రాత్రి దాకా రిటర్నింగ్ ఆఫీసుల సహకారం
» పలుచోట్ల గుర్తు కేటాయింపులో జాప్యం!

(అమరావతి - ఆంధ్రజ్యోతి)

‘జనసేన’ గుర్తు... గాజు గ్లాసు! మరి... ఇతరులకూ అదే గుర్తు కేటాయిస్తే!? ఓట్లాటలో మాయోపాయానికి తెరలేపినట్లే! కూటమి ఓట్లను చీల్చే కుట్ర అమలు చేస్తున్నట్లే! ఓటమి భయం పట్టుకున్న వైసీపీ... ఇప్పుడు ఇదే దొంగాట మొదలుపెట్టింది. జనసేన అభ్యర్థులు లేనిచోట... జనసేన గుర్తయిన గాజు గ్లాస్‌ను స్వతంత్రులకు కోరి సాధించుకునేలా కుట్ర పన్నింది. రాష్ట్రంలో టీడీపీ - జనసేన - బీజేపీ కూటమిగా ఏర్పడి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో జనసేన 21 స్థానాల్లో అభ్యర్థులను నిలిపింది. కూటమిగా పోటీ చేస్తున్నందున... జనసేనకు మాత్రమే గాజు గ్లాసు గుర్తు కేటాయించాలని, ఇతరులకు ఆ గుర్తు ఇవ్వొద్దని ఇప్పటికే ఈసీని కోరారు. అయితే... జనసేన పార్టీకి చెందిన గాజుగ్లాస్‌ను ఈసీ కామన్ సింబల్‌గా ప్రకటించింది. అంటే... జనసేన తరఫున బరిలో ఉన్న అభ్యర్థులందరికీ ఇదే గుర్తును కేటాయిస్తారు. అదే సమయంలో... ఆ పార్టీ పోటీ చేయని స్థానాల్లో కామన్ సింబల్‌గా ఇండిపెండెంట్ అభ్యర్థులకు గాజుగ్లాస్ గుర్తును ఇచ్చేశారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన కొద్ది సేపటికే ఇండిపెండెంట్లకు గుర్తుల కేటాయింపు పూర్తిచేయాలి. కానీ... సోమవారం నామినేషన్ల ఉపసంహరణ గడువు పూర్తయినా, రాత్రి పొద్దుపోయేదాకా పలుచోట్ల ఈ ప్రక్రియ ముగియలేదు. అంటే... గ్లాసు గుర్తు కోరుకునే వారికోసమే ఈ కాలయాపన చేశారనే అనుమానాలు తలెత్తుతున్నాయి. కడపటి వార్తలు అందేసరికి... రాష్ట్రవ్యాప్తంగా 16 అసెంబ్లీ, మూడు లోక్‌సభ స్థానాల్లో ఇండిపెండెంట్లు, ఇతరులకు గాజుగ్లాసు గుర్తు కేటాయించినట్లు తెలిసింది. ఇందులో... బీజేపీ ఎంపీ అభ్యర్థులున్న అనకాపల్లి, రాజమహేంద్రవరం కూడా ఉన్నాయి. నారా లోకేశ్ పోటీ చేస్తున్న మంగళగిరిలోనూ ఒక అభ్యర్థికి గ్లాసు గుర్తు కేటాయించారు.

అసలు ఉద్దేశం అదేనా...

గత ఏడాది చివర్లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లోనూ గాజు గ్లాసు కామన్ సింబల్‌గా అందుబాటులో ఉంది. కానీ... దానిని ఎవరూ కోరలేదు. ఈసీ కూడా ఎవరికీ ఇవ్వలేదు. ఇప్పుడు, ఆంధ్రప్రదేశ్‌లో కొందరు ఏరికోరి గాజు గ్లాసునే కోరుకోవడం, వారికి ఈసీ అదే గుర్తు కేటాయించడం గమనార్హం! ఆయా నియోజకవర్గాల్లో జనసేన అభిమానులు కొందరైనా ఈ గుర్తును చూసి గందరగోళానికి గురవుతారన్నదే వీరి ఉద్దేశం. ఉదాహరణకు...

1 జగ్గంపేటలో స్వతంత్ర అభ్యర్థి పాఠంశెట్టి సూర్యచంద్రకు గాజుగ్లాసు గుర్తు కేటాయించారు. ఆయన మొన్నటి వరకూ జనసేన పార్టీలో క్రియాశీలకంగా ఉన్నారు. పొత్తుల్లో భాగంగా తనకు పార్టీ నుంచి సీటు రాలేదన్న ఉద్దేశంతో బయటకు వచ్చి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఇప్పుడు ఆయనకు ఏకంగా గాజుగ్లాసు గుర్తు లభించింది. ఉమ్మడి గోదావరి జిల్లాల్లో పెద్దాపురం, కాకినాడ సిటీ, రామచంద్రాపురం, అమలాపురం, ముమ్మడివరం, కొత్తపేట, మండపేట, కొవ్వూరు స్థానాల్లో వివిధ పార్టీల, స్వతంత్ర అభ్యర్థులకు ‘గాజుగ్లాసు’ కేటాయించారు.

1 అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో ఎంపీగా పోటీ చేస్తున్న వడ్లమూరి కృష్ణస్వరూప్‌కు గాజుగ్లాస్ గుర్తు కేటాయించారు. ఆ పార్లమెంట్ పరిధిలో అనకాపల్లి, యలమంచిలి, పెందుర్తి నియోజకవర్గాల నుంచి జనసేన పార్టీ అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా బీజేపీ తరఫున సీఎం రమేశ్ పోటీ చేస్తున్నారు.

1 రాజమండ్రి లోక్‌సభ బరిలో కూటమి అభ్యర్థిగా పురందేశ్వరి పోటీలో నిలిచిన సంగతి తెలిసిందే. ఇక్కడా ఒక ఇండిపెండెంట్‌కు గాజుగ్లాసు కేటాయించారు.

అక్రమ ఇసుక తవ్వకాలు వెంటనే ఆపండి

» ఏపీ సర్కారుకు సుప్రీం ఆదేశం



న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): సుప్రీం కోర్టులో జగన్ ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలింది. రాష్ట్రంలో అక్రమ ఇసుక తవ్వకాలు నిలిపివేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. అక్రమ తవ్వకాలకు పాల్పడినవారిపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని సూచించింది సోమవారం సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో నదీ భూగర్భ జలాలతో పాటు ఇతర ప్రదేశాల్లో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ)లో గతంలో నరేంద్ర కుమార్‌తో పాటు పలు సంస్థలు పిటిషన్ దాఖలు చేశాయి. ఇసుక అక్రమ తవ్వకాలను తక్షణమే నిలిపి వేయాలని ఎన్జీటీ ఆదేశాలు జారీ చేసింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ జేపీ వెంచర్స్ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై సోమవారం సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. తొలుత నరేంద్ర కుమార్ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్ర వాదనలు వినిపించారు. దీనితో సుప్రీం కోర్టు పర్యావరణ అనుమతులు లేకుండా రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను మే 10వ తేదీకి వాయిదా వేసింది.


నందికొట్కూరు సభలో చంద్రబాబు నాయుడు

జగన్ కోట బద్దలు కొడుతున్నాం

» పిఠాపురంలో పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు

కాకినాడ, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): “వైసీపీ ఫ్యాన్ రెక్కలు విరిగిపోయాయి. అరటిపండు తొక్కలాంటి జగన్ ప్రభుత్వాన్ని చెత్తబుట్టలో పడేద్దాం. రాబోయేది కూటమి ప్రభుత్వమే” అని జనసేన అధినేత, పిఠాపురం అభ్యర్థి పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో సోమవారం ఆయన 17 గ్రామాల మీదుగా రోడ్డుషో నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వర్మతో కలిసి దారి పొడవునా ప్రజలు, రైతులు, కార్మికులను పలకరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. మరికొద్ది రోజుల్లో జగన్ అవినీతి కోటలు బద్దలు కొడుతున్నామన్నారు. మన భూములకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలపై రాజముద్ర ఉండాలి. అంతేగానీ జగన్ ఫొటోలు ఎందుకు. పాస్‌పోర్టు సహా అన్ని ముఖ్యమైన పత్రాలపై కేంద్రం, మనదేశ అధికార ముద్ర ఉంటుంది. అంతేగానీ ప్రధాని మోదీ ఫొటో ఉండదు. ఇకనుంచి దస్తావేజులు ఉండవట. జిరాక్స్ ప్రతులు ఇస్తారట. అదే జరిగితే అందరి ఆస్తులు పోతాయి. మళ్లీ వైసీపీ ప్రభుత్వం వస్తే మన ఆస్తులకు రక్షణ ఉండదు. రాష్ట్రానికి జీవనాడి వంటి పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారు. రివర్స్ టెండరింగ్ పేరుతో సాగునీటి ప్రాజెక్టులను పడుకోబెట్టారు. రాష్ట్ర క్షేమాన్ని ఆకాంక్షించి టీడీపీ, బీజేపీతో పొత్తు పెట్టుకున్నాం. వైసీపీ అధికారంలోకి వచ్చాక జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులపై దాడులు పెరిగిపోయాయి. అనేకమంది హత్యకు గురయ్యారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారు. రాష్ట్రం బాగుండాలంటే చంద్రబాబు వంటి నాయకుడు అవసరం. మనసుతో ఆలోచించి తిరుమల వెంకటేశ్వరుని సాక్షిగా ధర్మో రక్షిత రక్షితః అనే సిద్ధాంతాన్ని నమ్మి జైలులో ఉన్న చంద్రబాబును కలిసి మద్దతు విషయం తెలిపాను.


పిఠాపురం రోడ్డు షోలో మాట్లాడుతున్న పవన్‌కల్యాణ్

ఉద్యోగులకు అండగా..!

» సీపీఎస్‌పై ప్రత్యేక విధానం తెస్తాం: చంద్రబాబు

నంద్యాల, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): గత ఐదేళ్లలో ఏ ఒక్క ప్రభుత్వ ఉద్యోగికీ న్యాయం జరగలేదని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. సీఎం జగన్ వారి పాలిట రాక్షసుడిలా మారాడడని ధ్వజమెత్తారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక సీపీఎస్‌పై ప్రత్యేక విధానం తీసుకొస్తామని ప్రకటించారు. ఉద్యోగులకు న్యాయం చేస్తామని.. పీఆర్సీ, పించన్ సకాలంలో ఇచ్చి అండగా ఉంటామని వెల్లడించారు. ప్రజాగళంలో భాగంగా సోమవారం నంద్యాల జిల్లా డోన్, నందికొట్కూరుల్లో జరిగిన భారీ బహిరంగ సభల్లో ఆయన ప్రసంగించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తీసుకొచ్చి ప్రజల ఆస్తులను కొట్టేయాలని చూస్తున్నాడని.. బంగారు భవిష్యత్ ఉన్న యువతకు ఉద్యోగాలివ్వకుండా వారి జీవితాలను నాశనం చేశాడని మండిపడ్డారు. జగన్ దోపిడీ దొంగ అని, సొంత బాబాయిని చంపి చెల్లెలి మీద కేసు పెట్టిన వ్యక్తికి ఓటు వేయకుండా ఇంటికి సాగనంపాలని పిలుపిచ్చారు.

వృద్ధుల ప్రాణాలతో చెలగాటం

కర్నూలు: ‘సీఎం జగన్ రాజకీయ స్వార్థం కోసం వృద్ధుల ప్రాణాలను పణంగా పెడతారా..?’ అని చంద్రబాబు నిలదీశారు. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు అందరికి ఇంటి వద్దే పింఛన్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం కర్నూలు జిల్లా గూడూరు క్యాంప్ సైట్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో 1.26 లక్షల మంది సచివాలయ ఉద్యోగులు, 15 వేల మంది పంచాయతీ కార్యదర్శులు, 5 వేల మంది వెలుగు, మరో ఐదువేల మంది వ్యవసాయ శాఖ, 3 వేల మంది ఉద్యాన శాఖ సిబ్బంది 1.45 లక్షల మంది సిబ్బంది ఉన్నారు. ఒక్కొక్కరూ ఒక్క రోజులో 45 పింఛన్లు పంపిణీ చేయవచ్చు. ఎందుకు చేయడం లేదు? అని ప్రశ్నించారు.

నవ్య | చిత్రజ్యోతి

ఆరేళ్ల తర్వాత మళ్లీ...





‘హే జ్యూడ్’ సినిమాతో 2018లో మలయాళంలో అడుగుపెట్టారు త్రిష కృష్ణన్. ఆ తర్వాత తెలుగు, తమిళ చిత్రాల్లో బిజీగా ఉండటంతో మలయాళ చిత్రాల్లో త్రిషకు నటించే చాన్స్ రాలేదు. ఆరేళ్ల తర్వాత మళ్లీ మలయాళంలో త్రిష కృష్ణన్ నటిస్తున్న చిత్రం ‘ఐడెంటిటీ’. ‘మిన్నల్ మురళీ’, ‘ఆకాశం’, ‘2018’ చిత్రాలతో తెలుగులోనూ మంచి గుర్తింపు తెచ్చుకున్న మలయాళ నటుడు టోవినో థామస్ ఇందులో కథానాయకుడిగా నటిస్తున్నారు. ఈ క్రైమ్ థ్రిల్లర్‌ను దర్శక ద్వయం అఖిల్ పాల్, అనాస్ ఖాన్ తెరకెక్కిస్తున్నారు. గతంలో ఈ దర్శకులతో టోవినో ‘ఫోరెన్సిక్’ అనే చిత్రంలో నటించారు. రాజు మల్లియాత్, సెంచురీ కొచుమోత్ నిర్మిస్తున్నారు. తాజాగా, ఈ సినిమా చిత్రీకరణపై దర్శకుడు పాల్ ఇన్‌స్టాగ్రామ్‌లో అప్‌డేట్ ఇచ్చారు. “సినిమాలో కీలకమైన సన్నివేశాల చిత్రీకరణ ముగిసింది. దీంతో సెకండ్ షెడ్యూల్ పూర్తయింది. షూటింగ్ దాదాపు పూర్తయింది, మరికొద్ది రోజుల షూటింగే మిగిలి ఉంది” అని పోస్ట్ చేశారు.

‘వార్2’ సెట్స్‌లో అడుగుపెట్టినప్పటి నుంచి ఏదో ఒక సందర్భంలో ట్రెండ్ అవుతూనే ఉన్నారు జూనియర్ ఎన్టీఆర్. తాజాగా ఆయన ఆదివారం బాంద్రాలో బాలీవుడ్ స్టార్స్ ఏర్పాటు చేసిన పార్టీలో తన సతీమణి లక్ష్మీ ప్రణతితో కలసి సందడి చేశారు. ఈ పార్టీలో హృతిక్ రోషన్, రణబీర్ కపూర్, అలియా భట్, కరణ్ జోహార్ కూడా తళుక్కున మెరిశారు. అభిమానులతో తారక్ సెల్ఫీలు దిగారు. ఈ పార్టీకి సంబంధించిన ఫొటోలు, వీడియోల్ని ఫ్యాన్స్ సోషల్ మీడియాలో షేర్ చేయడంతో వైరల్ అయ్యాయి.





పర్ఫెక్ట్ సమ్మర్ ట్రీట్

సక్సెస్‌ఫుల్ హారర్ కామెడీ సిరీస్ ‘అరణ్మనై’లో నాలుగో భాగంగా వస్తున్న చిత్రం ‘అరణ్మనై 4’. తెలుగులో ఈ చిత్రాన్ని ‘బాక్’ పేరుతో విడుదల చేస్తున్నారు. తమన్నా భాటియా, రాశీ ఖన్నా నటించారు. సుందర్.సి స్వీయ దర్శకత్వం వహించారు. ఖుష్బు సుందర్, ఏసీఎస్ అరుణ్‌కుమార్ నిర్మించారు. మే 3న ఈ చిత్రం తెలుగులో విడుదలవుతోంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రీ రిలీజ్ వేడుకలో నిర్మాత ఖుష్బు సుందర్ మాట్లాడుతూ “అస్సామీ జానపదంలో బాక్ అనే దెయ్యం ఉండేదని డైరెక్టర్ స్క్రిప్ట్ రీసెర్చ్‌లో తెలుసుకున్నారు. అసలు ఈ బాక్ కథ ఏమిటి, తను ఏం చేస్తుందనేది సినిమా చూసి తెలుసుకోవాల్సిందే” అని చెప్పారు. హీరోయిన్ తమన్నా మాట్లాడుతూ “ఈ చిత్రం కొత్త అనుభూతిని ఇస్తుంది. తప్పకుండా అందర్నీ ఆకట్టుకుంటుంది” అని అన్నారు. హీరోయిన్ రాశి ఖన్నా మాట్లాడుతూ “ఇప్పటివరకూ చేయని ఓ కొత్త పాత్రలో ఈ సినిమాలో కనిపించబోతున్నాను. ఇందులో హారర్, థ్రిల్, కామెడీ అన్నీ ఉన్నాయి. ‘బాక్’ పర్ఫెక్ట్ సమ్మర్ ట్రీట్” అని అన్నారు.


పెళ్లి చుట్టూ తిరిగే కథ ఇది

‘అల్లరి’ నరేశ్, ఫరియా అబ్దుల్లా జంటగా నటించిన ‘ఆ ఒక్కటీ అడక్కు’ చిత్రం మే 3న విడుదల కానుంది. ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్న మల్లి అంకం సోమవారం మీడియా సమావేశంలో చిత్ర విశేషాలు వెల్లడించారు.



- మా కథకు యాప్ట్ టైటిల్ ‘ఆ ఒక్కటీ అడక్కు’. నరేశ్ సూచనతో ఆ టైటిల్ పెట్టాం. ఈ టైటిల్‌తో వచ్చిన పాత సినిమాకూ మా సినిమాకూ పోలిక లేదు. పెళ్లి చుట్టూ తిరిగే కథాంశం ఇది. అందరికీ కనెక్ట్ అయ్యే కంటెంట్ ఉంది. వినోదాత్మకంగా చెప్పాం.
- ఈ కథతో నరేశ్‌ను కలిశాను. అప్పటికే ఆయన నాలుగు సినిమాలు కమిట్ అయ్యారు. కామెడీ కథ అనగానే మొదట అంత ఉత్సాహం చూపించలేదు. అయితే ఆయన్ని నేను కన్విన్స్ చేసి కథ చెప్పాను. ఫస్ట్ హాఫ్ వినగానే షేక్‌హ్యాండ్ ఇచ్చి ‘ఈ సినిమా చేస్తాం’ అన్నారు. తను అంగీకరించిన నాలుగు సినిమాల్లో రెండింటిని వెనక్కి నెట్టి మా సినిమాను ముందుకు తెచ్చారు. ఇందులో కామెడీతో పాటు మంచి ఎమోషన్ కూడా ఉంది.
- హీరోయిన్ ఫరియా అబ్దుల్లా పాత్ర కీలకంగా ఉంటుంది. కథ ఆమె పాత్ర ద్వారానే మలుపు తిరుగుతుంది. ఫరియాలో మంచి కామెడీ టైమింగ్ ఉంది. అది ఈ సినిమాకు హెల్ప్ అయింది.
- నా ఫ్రెండ్స్‌లో కొంతమందికి పెళ్లి కాలేదు. ఓ ఫంక్షన్‌కు వారంతా వచ్చినప్పుడు వేదికపైకి రమన్నా రాలేదు. అందరూ పెళ్లి గురించి అడుగుతారు కనుక, వారికి ఏం సమాధానం చెప్పాలో అర్థం కాక వేదికపైకి రాకుండా కిందే ఉండిపోయారు. వాళ్ల పెయిన్ నాకు అర్థమైంది. అలాగే మ్యాట్రిమోనికి సంబంధించిన కొన్ని సంఘటనలు, పేపర్లలో వచ్చిన వార్తలు చదివి స్ఫూర్తి పొంది ఈ కథ తయారు చేశాను.
- జామీ లివర్ ఇందులో నరేశ్ తమ్ముడి భార్య పాత్ర పోషించారు. ఆ పాత్ర హిలేరియస్‌గా ఉంటుంది. బాలీవుడ్‌లో టాప్ కమెడియన్ జానీ లివర్ అమ్మాయి ఆమె. తెలుగు చక్కగా మాట్లాడుతుంది. సినిమాలోని పాత్రలన్నీ వినోదభరితంగా ఉంటాయి.
- నిర్మాత రాజీవ్ చిలకతో నాకు మంచి అనుబంధం ఉంది. ‘ఛోటా భీమ్’కు సంబంధించి ప్రమోషన్స్ నేనే చూసేవాడిని. ఆయనకు సినిమా తీయాలనే కోరిక ఎప్పటి నుంచో ఉంది. నేను చెప్పిన కథ నచ్చి, కావాల్సిన బడ్జెట్ సమకూర్చారు.

మృగరాజు ముఫాసా కథతో...



హాలీవుడ్ ఆల్ టైమ్ క్లాసికల్ హిట్స్‌లో ‘ద లయన్ కింగ్’ సినిమా ఒకటి. 90వ దశకంలో రిలీజైన ‘ద లయన్ కింగ్’ అప్పట్లో విశేష ప్రేక్షకాదరణ పొందింది. మృగరాజుగా ముఫాసా,బుల్లి సింహంగా సింబా పాత్రలు అబాలగోపాలన్ని ఆకట్టుకున్నాయి. ఈ సినిమాకు రీమేక్‌గా 2019లో ఇదే పేరుతో మరో సినిమా విడుదలై బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచింది. ‘ద లయన్ కింగ్’ ఒరిజినల్, రీమేక్‌లోనూ ముఫాసా పాత్ర పరిధి చాలా తక్కువగా ఉంటుంది. ఇప్పుడు ముఫాసా పాత్ర బాక్‌స్టోరీ ఆధారంగా నిర్మాణ సంస్థ డిస్నీ ‘ముఫాసా’ ‘ద లయన్ కింగ్’ సినిమాను రూపొందిస్తోంది. ఇది ‘ద లయన్ కింగ్’ సినిమాకు ప్రీక్వెల్. ఆస్కార్ విన్నింగ్ డైరెక్టర్ బారీ జెన్కిన్స్ దర్శకత్వం వహించగా, అడెల్ రొమాన్‌స్కీ, మార్క్ సెర్యాక్ నిర్మిస్తున్నారు. లైవ్ యాక్షన్ సాంకేతికతతో తెరకెక్కుతున్న ఈ సినిమా ట్రైలర్‌ను సోమవారం చిత్రబృందం విడుదల చేసింది. అత్యద్భుత విజువల్స్‌తో సాగిన ఈ ట్రైలర్‌లో రఫీకీ(కొండముచ్చు), టిమాన్(ముంగీస), పుంబా(అడవి పంది) పాత్రలు కలసి ముఫాసా కథను ఓ బుల్లి సింహానికి చెప్తాయి. డిసెంబర్ 20న ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను పలకరించనుంది.

ఘన విజయం సాధిస్తుంది



నటుడు బ్రహ్మాజీ కుమారుడు సంజయ్ రావు, ఆయేషా ఖాన్ హీరో హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం ‘గుట్టు చప్పుడు’. మణీందర్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రాన్ని డాక్టర్ లివింగ్‌స్టోన్ నిర్మిస్తున్నారు. తాజాగా, ఈ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్టైనర్ టీజర్‌ను హీరో సాయి దుర్గాతేజ్ ఆన్‌లైన్‌లో, విలేఖరుల సమావేశంలో బ్రహ్మాజీ విడుదల చేశారు. ఈ సందర్భంగా నటుడు బ్రహ్మాజీ మాట్లాడుతూ “మా అబ్బాయికి ఇది 3వ సినిమా. టీజర్ అద్భుతంగా ఉంది. ఈ సినిమా ఘన విజయం సాధిస్తుంది” అని చెప్పారు. నిర్మాత లివింగ్‌స్టోన్ మాట్లాడుతూ “డైరెక్టర్ ఈ కథ చెప్పినప్పుడు ఒక మంచి థ్రిల్ కలిగింది. ఇందులో లవ్, యాక్షన్‌తో పాటు మంచి మెసేజ్ కూడా ఉంటుంది. హీరో క్యారెక్టర్ రెండు రకాల షేడ్స్‌లో అందరినీ ఆకట్టుకుంటుంది” అని అన్నారు. దర్శకుడు మణీంద్రన్ మాట్లాడుతూ “సినిమా అవుట్‌పుట్ అదిరిపోయింది. గౌర హరి సంగీతం ఈ సినిమాకు ప్రత్యేకాకర్షణ” అని చెప్పారు. హీరో సంజయ్ రావు మాట్లాడుతూ “ఈ సినిమా నా కెరీర్‌కు టర్నింగ్ పాయింట్ అవుతుంది” అని అన్నారు.

ఇంతవరకూ రాని కాన్సెప్ట్ ఇది



‘ఫేస్ బ్లైండ్‌నెస్ కాన్సెప్ట్‌తో ఇంతవరకూ ఇండియాలోనే ఏ సినిమా రాలేదు. అన్నివర్గాల ప్రేక్షకులను అలరించేలా ‘ప్రసన్నవదనం’ చిత్రం ఉంటుంది. చివరి వరకూ సర్‌ప్రైజ్ అయ్యే కంటెంట్ ఉంది’ అన్నారు నిర్మాత జె.ఎస్.మణికంఠ. సుహాస్ హీరోగా ఆయన నిర్మించిన ‘ప్రసన్నవదనం’ చిత్రం మే 3న విడుదల కానుంది. ఈ సందర్భంగా సోమవారం విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలను పంచుకుంటూ ‘నేను ఇంతకుముందు ‘కలర్ ఫొటో’, ‘ఫ్యామిలీ డ్రామా’ చిత్రాలకు సహ నిర్మాతగా పని చేశాను. దర్శకుడు సుకుమార్ దగ్గర పని చేసిన అర్జున్ చెప్పిన కథ నాకు నచ్చింది. సుహాస్ కూడా ఆ కథను ఓకే చేశారు. అలా ‘ప్రసన్నవదనం’ ప్రాజెక్ట్ మొదలైంది. నిర్మాణంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల బిజినెస్ పరంగా లాభాల్లో ఉన్నాం. మైత్రీ, హోంబలే వంటి పెద్ద సంస్థలు మా చిత్రాన్ని విడుదల చేయడం ఆనందంగా ఉంది’ అన్నారు. హీరో సుహాస్ గురించి చెబుతూ ‘తెలుగు చిత్ర పరిశ్రమకు ఓ వరం సుహాస్. ఇప్పుడు చాలా మంది దర్శకులు ఆయన్ని దృష్టిలో పెట్టుకుని కథలు రాస్తున్నారు. తనపై కొత్త కథలు వర్కవుట్ అవుతున్నాయి. చాలా క్రమశిక్షణ కలిగిన నటుడు. దర్శకనిర్మాతలకు కంఫర్ట్‌గా ఉండే హీరో’ అని చెప్పారు మణికంఠ.

‘థ్రిల్లర్ అనగానే డార్క్ లైట్ సెట్ చేస్తారు. అందుకే మా సినిమాకు అటువంటి లైట్ వద్దనుకున్నాం. థ్రిల్లర్‌కి కావాల్సిన టోన్ సెట్ చేసి లవ్లీగా, బ్యూటిఫుల్‌గా ఉండేలా చూసుకున్నాం. మా డీఓపీ చంద్రశేఖర్‌ను ఈ విషయంలో ప్రశంసించాలి. అలాగే దర్శకుడు అర్జున్ అద్భుతమైన వర్క్ చేశారు. ఎటువంటి ఎమోషన్‌తో కథ చెప్పారో అదే తెరపైకి తెచ్చారు. తనకి కావాల్సిన ఫ్రీడమ్ ఇవ్వడంతో సినిమాను బాగా తీశాడు. భవిష్యత్‌లో పెద్ద దర్శకుడవుతాడు’ అన్నారు. తమ తదుపరి చిత్రం కూడా సుహాస్‌తోనే ఉంటుందని మణికంఠ చెప్పారు.



నేడు సీఎం విస్తృత ప్రచారం.. 5న రాష్ట్రానికి రాహుల్

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం విస్తృత ప్రచారం చేపట్టనున్నారు. కరీంనగర్, వరంగల్, చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గాల్లో జరిగే ప్రచార కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ.. రాష్ట్రంలో మరో రెండు సభల్లో పాల్గొననున్నారు. మే 5న ఆదిలాబాద్, భువనగిరి నియోజకవర్గాల్లో జరిగే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని పార్టీ వర్గాలు సమాచారమిచ్చాయి. మరోవైపు, భువనగిరి నియోజకవర్గ నేతలు గోడ శ్రీనివాస్‌గౌడ్, రాహుల్‌గౌడ్, చిన్నం శ్రీనివాస్‌ల చేరికను కాంగ్రెస్ తాత్కాలికంగా నిలిపేసింది. దీపాదాస్ మున్షీ సూచనల మేరకు వారి చేరికను తాత్కాలికంగా నిలిపేసినట్లు జగ్గారెడ్డి తెలిపారు.



గుత్తా అమిత్‌రెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, చిత్రంలో దీపాదాస్‌మున్షీ, మంత్రి కోమటిరెడ్డి

హస్తం గూటికి గుత్తా కుమారుడు, సోదరుడు

నల్లగొండ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు అమిత్‌రెడ్డి, ఆయన సోదరుడు జితేందర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. సోమవారం ఉదయం హైదరాబాద్‌లో సీఎం నివాసంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో అమిత్‌రెడ్డి, జితేందర్‌రెడ్డికి రేవంత్‌రెడ్డి స్వయంగా కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అంతకుముందు గుత్తా అమిత్‌రెడ్డి నివాసానికి వెళ్లిన కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్‌మున్షీ, మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి కాంగ్రెస్‌లో చేరాలని ఆహ్వానించారు. ఇందుకు సుముఖత వ్యక్తం చేసిన అమిత్, వారితో కలిసి సీఎం నివాసానికి వెళ్లి అక్కడ పార్టీలో చేరారు. గుత్తా తనయుడు, సోదరుడు పార్టీ మారడంతో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది చర్చనీయాంశంగా మారింది. ఆయన సైతం ఇప్పటికే పలుమార్లు సీఎం రేవంత్ పాలన బాగుందని కితాబిచ్చారు. దీంతో రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న ఆయన పదవీకాలం పూర్తయ్యేంత వరకూ కొనసాగుతారా..? లేక రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరతారా..? అనేది తేలాల్సి ఉంది.



కురుమలకు ప్రత్యేకంగా కార్పొరేషన్: మంత్రి పొన్నం

హైదరాబాద్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): ఎన్నికల కోడ్ ముగియగానే కురుమలకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇప్పటికే గొల్ల, కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేశామని గుర్తుచేసిన ఆయన.. కురుమ కార్పొరేషన్‌ను వేరుగా ఏర్పాటు చేయాలని పార్టీ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సీఎం రేవంత్‌ని కోరారన్నారు. దానికి సీఎం సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. గాంధీ భవన్‌లో జరిగిన కురుమ సమ్మేళనంలో పొన్నం మాట్లాడారు. బీజేపీ బీసీల వ్యతిరేక పార్టీ అని, రిజర్వేషన్లను ఎత్తివేయాలని చూస్తోందన్నారు. ఆ పార్టీ రిజర్వేషన్లను టచ్ చేస్తే తోఢ్కలు తీస్తమని హెచ్చరించారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రతి కురుమ బిడ్డా ఆదరించాలని సమ్మేళనం తీర్మానం చేసింది. కురుమలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని, ఒక రాజ్యసభ, రెండు ఎమ్మెల్సీ సీట్లు కేటాయించాలని మరో తీర్మానాన్ని ఆమోదించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లను ముట్టుకుంటే మాడి మసైపోతరని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. రిజర్వేషన్లను కాపాడుకోవడానికి ఈ వర్గాలన్నీ ఏకం కావాలని, రిజర్వేషన్లంటే అసహ్య భావన ఉన్న బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు.

దక్షిణ మధ్య రైల్వే
@SCRailwayIndia ను అనుసరించండి
ఈ-వేలం/టెండరు ప్రకటనల వివరాలకు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

టెండరు ప్రకటన నం. 4-CWMLGDS-ET-2024-25, తేది: 27.04.2024 PUB/0389

భారత రాష్ట్రపతి తరఫున చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్/లాలాగూడ వారు టెండరు నం. 4-CWMLGDS-ET-2024-25 కు ఎదురుగా ఇ-టెండర్లు కోరుచున్నారు. ముగింపు తేది: 20.05.2024న 11.00 గం.లకు. బిడ్డర్లు తమ ఒరిజినల్/రివైజ్డ్ బిడ్లను ముగింపు తేది & సమయం వరకు మాత్రమే దాఖలు చేయవలసి ఉంటుంది. ఈ టెండరుకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు. అట్టి మాన్యువల్ ఆఫర్లు స్వీకరించినవెంటనే తిరస్కరించబడును.
కాంట్రాక్టర్లు ఈ టెండర్లకు నెట్‌బ్యాంకింగ్, డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డ్ వగైరా వంటి వాటితో IREPS పోర్టల్ పై లభించే ఆన్‌లైన్ చెల్లింపు విధానం ద్వారా మాత్రమే టెండరు డాక్యుమెంట్ ధర మరియు బయానా చెల్లించగలరు. డిమాండ్ డ్రాఫ్ట్, బ్యాంకర్ల చెక్, డిపాజిట్ రిసీప్ట్, ఎఫ్‌డిఆర్ వగైరా ద్వారా మాన్యువల్ చెల్లింపులు అనుమతించబడవు.

క్ర.సం. 01, టెండరు నం. 4-CWMLGDS-ET-2024-25, తేది:27.04.2024. పని వివరణ: సికింద్రాబాద్, లాలాగూడ క్యారేజ్ వర్క్‌షాప్ వద్ద సంబంధిత గ్రిట్/షాట్ బ్లాస్టింగ్ ప్రక్రియ ద్వారా బేర్ మెటల్ వరకు అనుబంధ రిజర్వాయర్లు మరియు లార్జ్ కాంపోనేట్‌లతో పాటు ఐసిఎఫ్/ఎల్‌హెచ్‌బి బోగి శుభ్రపరుచుట.
సుమారు వ్యయం: రూ. 9,10,36,887.30/- (రూపాయలు తొమ్మిది కోట్ల పది లక్షల ముప్పై ఆరు వేల ఎనిమిది వందల ఎనభై ఏడు మరియు ముప్పై పైసలు మాత్రమే.) బయానా : రూ. 6,05,200/- (రూపాయలు ఆరు లక్షల ఐదు వేల రెండు వందలు మాత్రమే), పూర్తి చేయు కాలం : 36 నెలలు, ముగింపు తేది: 20.05.2024న 11.00 గం.లకు

1. వెబ్‌సైట్ వివరాలు : www.ireps.gov.in.

2. టెండరు యొక్క పూర్తి వివరాలు చూచుటకు నోటీస్ బోర్డు ప్రదేశం: చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్ కార్యాలయం, క్యారేజ్ వర్క్‌షాప్, లాలాగూడ, సికింద్రాబాద్-500017.

చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్, సిడబ్ల్యుఎస్, లాలాగూడ, సికింద్రాబాద్

టెండరు నం.: GTL-EM-03-2024-25, తేది: 26.04.2024 PUB/0390

భారత రాష్ట్రపతి తరఫున, సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/నిర్వహణ/గుంతకల్ వారు దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు కోరుతున్నారు

టెండరు నం: GTL-EM-03-2024-25. గుంతకల్ డివిజన్: (షెడ్యూలు-ఎ)- కాళహస్తి రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారం నంబర్లు 1, 2 & 3 లపై వేరు వేరు ప్రదేశాల వద్ద సిఓపి (బస్ డక్ట్) 196ఎం ఏర్పాటుకు విద్యుత్ సదుపాయాలు. (షెడ్యూలు-బి)- ఎసి డిపో/టిపిటిపై కొరకు ఆర్‌డిఎస్‌ఓ స్పెసిఫికేషన్ ప్రకారం అత్యధిక సామర్థ్యం అనగా 55 కెడబ్ల్యు/75 హెచ్‌పి నుండి 75 కెడబ్ల్యు/100హెచ్‌పికు కెపాసిటి క్రింద మోటార్‌తో అత్యధిక కెపాసిటీ ప్యానెల్ సామర్థ్యం క్రింద మోటార్‌తో ప్రస్తుతం ఉన్నట్టి డ్రైవ్ డ్రైవ్ కంట్రోల్ ప్యానెల్ రీప్లేస్‌మెంట్. (షెడ్యూలు-సి)- టిటిఇ రెస్ట్ హౌజ్, రేణిగుంట వద్ద ఎయిర్ కండిషనింగ్ సౌకర్యం మరియు ఇతర విద్యుత్ సదుపాయాలు ఏర్పాట్లు. సుమారు విలువ: రూ. 59,41,737.28.

ముగింపు తేది మరియు సమయం: 20.05.2024న 15.00 గం.లకు.

టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు http://www.ireps.gov.in కు లాగిన్ కాగలరు. టెండరుకు ఏదైనా సవరణ ఉంటే అది ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది. టెండరు డాక్యుమెంట్‌ను టెండరుదారులు ఉచితంగా http://www.ireps.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

గమనిక: ఇ-టెండరులో పాల్గొనుటకు/బిడ్ వేయుటకు టెండరుదారు చెల్లుబాటులో కలిగిన డిఎస్‌సి (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్) కలిగియుండవలెను.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, నిర్వహణ, గుంతకల్

టెండర్ నం: GTL-EM-04- 2024-25, తేది:26.04.2024 PUB/0391

భారత రాష్ట్రపతి తరఫున, సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/నిర్వహణ/గుంతకల్ వారు దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు కోరుతున్నారు

టెండర్ నం: GTL-EM-04- 2024-25, గుంతకల్ డివిజన్: గుంతకల్ డివిజన్ పై గ్రీన్ ఎనర్జీ మెజర్స్ మరియు ఎనర్జీ ఎఫిషియెన్సీలో పెంపుదల మరియు మెరుగుదలలు. సుమారు విలువ: రూ. 1,09,41,428.72/-

ముగింపు తేది మరియు సమయం: 20.05.2024న 15.00 గం.లకు.

టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు http://www.ireps.gov.in కు లాగిన్ కాగలరు. టెండరుకు ఏదైనా సవరణ ఉంటే అది ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడు తుంది. టెండరు డాక్యుమెంట్‌ను టెండరుదారులు ఉచితంగా http://www.ireps.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

గమనిక: ఇ-టెండరులో పాల్గొనుటకు/బిడ్ వేయుటకు టెండరుదారు చెల్లుబాటులో కలిగిన డిఎస్‌సి (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్) కలిగియుండవలెను.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, నిర్వహణ, గుంతకల్

భారతీయ రైల్వేలు
రైల్వే విద్యుద్దీకరణ
www.ireps.gov.in

ఇ-టెండరు ప్రకటన నం. RESC/EL/TN/24-25/01, తేది. 26.04.2024 PUB/0392

భారత రాష్ట్రపతి తరఫున చీఫ్ ప్రాజెక్ట్ డైరెక్టర్, రైల్వే ఎలక్ట్రిఫికేషన్, సికింద్రాబాద్ వారు దిగువ పనుల కొరకు (ఆన్‌లైన్) ఇ-టెండర్ కోరబడుచున్నవి.

క్ర.సం. 1. టెండరు నం.:RESC-EL-Tripshed-24-25-01. పని వివరణ: దక్షిణ మధ్య రైల్వేలో వివిధ డివిజన్‌ల క్రింద అసోసియేటెడ్ పిఎస్ఐ ఎక్విప్‌మెంట్స్ మరియు కంట్రోల్ రిలే ప్యానెల్‌తో పాటు నాందేడ్, సికింద్రాబాద్, కాచిగూడ మరియు నల్లపాడు వద్ద ట్రిప్ ట్రిప్ అటెన్షన్ షెడ్స్‌లోని 25కెవి ఒహెచ్ఇ కొరకు కమిషనింగ్ మరియు టెస్టింగ్, స్థాపన, సరఫరా, డిజైన్. సుమారు విలువ రూ: 4,16,17,242.28/- ఆన్‌లైన్ ద్వారా చెల్లించవలసిన బయానా: రూ 3,58,100/-, టెండరు ఫారం ధర రూ. & వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడింగ్ :: లేదు., పూర్తి చేయు కాలం: 6 నెలలు (నాలుగు నెలలు). టెండరు తెరచు ప్రదేశం: సికింద్రాబాద్.

క్ర.సం.1.వివరణ.: ఇ-టెండర్ (ఆన్‌లైన్) ద్వారా టెండరు ముగింపు: సమయం: 15.00 గం.లకు తేది 27.05.2024

క్ర.సం.2.వివరణ.: ఇ-టెండర్ (ఆన్‌లైన్) ద్వారా టెండరు తెరుచుట: సమయం: 15.30 గం.లకు తేది 27.05.2024

టెండరు నియమనిబంధనలు/వివరాలకు కొరకు మరియు టెండర్ల దాఖలుకు వెబ్‌సైట్ www.ireps.gov.in ను దర్శించగలరు.
గమనిక: ఏదేని టెండర్ డాక్యుమెంట్స్/సవరణ/అనుబంధంలో ఏమైనా మార్పులు అవసరమైతే పై వెబ్‌సైట్‌లో పోస్ట్ చేయబడతాయి.

చీఫ్ ప్రాజెక్ట్ డైరెక్టర్, రైల్వే ఎలక్ట్రిఫికేషన్,
A0494 సికింద్రాబాద్.

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ : https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.


రిజర్వేషన్లు ఉండాలంటే

కాంగ్రెస్‌ను గెలిపించండి

వాటిని రద్దు చేయడానికే మోదీ 400 సీట్లు కావాలంటున్నారు.. మోదీ, షాలను ఓడించి తీరుతాం

గుర్మిట్‌కల్‌లో సీఎం రేవంత్

హైదరాబాద్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను రద్దు చేయడానికే 400 సీట్లు కావాలని ప్రధాని మోదీ కోరుకుంటున్నారని, రిజర్వేషన్లు కొనసాగాలనుకుంటే కాంగ్రెస్‌కు ఓటేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు. సోమవారం కర్ణాటక రాష్ట్రం సేడంలోని గుర్మిట్‌కల్‌లో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఎన్నికల్లో మోదీ, అమిత్ షాలను ఓడించి తీరుతామన్నారు. 'మా నాయకుడు రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ దాకా పాదయాత్ర చేశారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. రానున్న రోజుల్లో మహారాష్ట్రలో, కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడనుంద'ని పేర్కొన్నారు. సేడం ప్రజలకు ఏ కష్టం, అవసరం వచ్చినా తాను వస్తానని, సేడం తన కొడంగల్ నియోజకవర్గంతో సరిహద్దు పంచుకుంటుందని గుర్తు చేశారు. '1972లో తొలిసారిగా గుర్మిట్‌కల్ ప్రజలు ఎన్నుకున్న మల్లికార్జున ఖర్గే ఏఐసీసీ అధ్యక్షుడిగా ఇప్పుడు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. గుర్మిట్‌కల్ ప్రజల ఆశీర్వాదం వల్లే ఆయన ఈ స్థాయికి చేరుకున్నార'న్నారు. ఆయన తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు ఎంపీగా కొనసాగారన్నారు. 'మీరు ఇచ్చిన స్ఫూర్తితో కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. కర్ణాటక ప్రభుత్వం ఐదు గ్యారెంటీలను అమలు చేస్తోంది. తెలంగాణలోనూ ఆరు గ్యారెంటీల్లో ఐదు గ్యారెంటీలను ఇప్పటికే అమలు చేశామ'ని చెప్పారు. ప్రధాని మోదీ గత పదేళ్లలో దేశ ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. నల్లధనాన్ని తెచ్చి, ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తానన్న మోదీ ప్రజలను మోసం చేశారన్నారు. 40 కోట్ల ఖాతాలు తెరిపించిన మోదీ.. వాటిలో ఒక్క పైసా కూడా వేయలేదన్నారు. 26 మంది ఎంపీలను ఇచ్చిన కర్ణాటకకు మోదీ ఒక్క క్యాబినెట్ పదవి మాత్రమే ఇచ్చారన్నారు. మోదీ కర్ణాటకకు ఖాళీ చెంబు తప్ప ఇచ్చిందేమీ లేదని మండిపడ్డారు. కరువు వస్తే కనీసం బెంగళూరుకు తాగునీరు కూడా ఇవ్వలేదన్నారు. ప్రజలను నమ్మించి మోసం చేసిన మోదీని ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు అండగా ఉండే కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని కోరారు. సమర్థుడు, మీ కోసం కొట్లాడే కాంగ్రెస్ అభ్యర్థికి అత్యధిక మెజారిటీ ఇవ్వాలన్నారు. కాంగ్రెస్‌కు ఒక్క ఓటేస్తే ముగ్గురు నాయకులు గుర్మిట్‌కల్ ప్రజలకు సేవ చేస్తారన్నారు.



గుర్మిట్‌కల్ సభలో ఖర్గేతో సీఎం రేవంత్

త్వరలో మాదిగలు మంచి మాట వింటారు

మాదిగ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి

త్వరలోనే మాదిగలు మంచి మాట వింటారని సీఎం రేవంత్ రెడ్డి తమతో చెప్పినట్లు కాంగ్రెస్ పార్టీ మాదిగ సామాజిక వర్గ నేతలు వెల్లడించారు. తమ సమస్యలను ఖర్గే, రాహుల్, ప్రియాంక దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారని పేర్కొన్నారు. సీఎం రేవంత్, దీపా దాస్ మున్షీలను మాజీ మంత్రి ఏ చంద్రశేఖర్, పార్టీ నేతలు సతీష్ మాదిగ, గజ్జల కాంతం, పిడమర్తి రవి తదితరులు కలిశారు. తెలంగాణలోని మాదిగల హృదయంలో ఉన్న బాధను వివరించినట్లు వారు మీడియాకు తెలిపారు. మాదిగ, మాదిగ ఉపకులాల దండోరా పేరుతో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాల్లో హాల్ మీటింగ్స్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

11 రోజులు ప్రణాళికాబద్ధంగా వెళ్లండి

- బూత్‌స్థాయి ప్రణాళిక అవసరం
- 120 రోజుల్లో..అమలు చేసిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- కాంగ్రెస్ అభ్యర్థులతో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): "నామినేషన్లు, స్క్రూటినీ ప్రక్రియ పూర్తయింది. లోక్‌సభ ఎన్నికలకు మిగిలింది 11 రోజులే..! ఈ 11 రోజులు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లండి. ప్రతి మండలంలో.. బూత్‌స్థాయిలో పోల్ మేనేజ్‌మెంట్‌కు పక్కా ప్రణాళిక అవసరం" అని కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థులకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. సోమవారం రాత్రి ఆయన తన సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఏఐసీసీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, ఏపీసీసీ కార్యదర్శి విష్ణునాథ్‌తో కలిసి.. కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థులతో జూమ్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రచారానికి జాతీయ స్థాయి నాయకులను ఆహ్వానించాలని భావించేవారు వీలైనంత త్వరగా వివరాలు ఇవ్వాలని, కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ప్రతి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లకు శాసనసభ ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ ఎట్టి పరిస్థితుల్లోనూ తగ్గకూడదన్నారు. అలా మెజారిటీ తగ్గకుండా చూసుకోవాల్సిన బాధ్యత మంత్రులు, ఆయా లోక్‌సభ నియోజకవర్గాల ఇన్‌చార్జులపై ఉందని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో పనిచేయాల్సిందేనన్నారు. ఈ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన వారికి మంచి భవిష్యత్ ఉంటుందని భరోసానిచ్చారు. "120 రోజుల్లో మన ప్రభుత్వం అమలు చేసిన పథకాలను.. పేదలకు చేకూరుతున్న లబ్ధిని గురించి, క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించండి. పంద్రాగస్టులోగా రూ.2 లక్షల దాకా రైతుల రుణమాఫీ చేసి తీరుతామన్న అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లండి. పార్టీ వ్యవస్థాగతమైన సమస్యలేమైనా ఉంటే.. దీపాదాస్ మున్షీ, ఇన్‌చార్జి సెక్రటరీల దృష్టికి తీసుకెళ్లండి. ఎవరికి కేటాయించిన బాధ్యతలను వారు కచ్చితంగా నిర్వహించి తీరాల్సిందే" అని సూచించారు.



బీజేపీ, బీఆర్ఎస్..

అవినీతి పార్టీలు

- ఎన్నికల బాండ్లలోనే ఆ అంశం రుజువైంది
- సిగ్గు లేకుండా కేసీఆర్ బస్సుయాత్ర చేస్తుండు
- భారీ మెజారిటీతో ఖమ్మం అభ్యర్థిని గెలిపిస్తాం
- డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి

ఖమ్మం, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): దేశంలో అతిపెద్ద అవినీతి పార్టీలుగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు గుర్తింపు పొందాయని, ఎన్నికల బాండ్ల పేరుతో జరిగిన అవినీతిలోనే ఇది రుజువైందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల వ్యూహంపై చర్చించేందుకు ఖమ్మం లోక్‌సభ స్థానం పరిధిలోని ఎమ్మెల్యేలతో సోమవారం వారు సమావేశమయ్యారు. అనంతరం విలేకరుల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ కొత్తగూడెం సభలో కాంగ్రెస్ అవినీతి పార్టీ అని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. గత పదేళ్లలో దేశ సంపదను మోదీ, రాష్ట్ర సంపదను కేసీఆర్ దోచుకున్నారన్నారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టబోతున్నారన్నారు. అధికారం కోల్పోయిన కేసీఆర్ నాలుగు నెలలకే ఆగలేకపోతున్నారని, సిగ్గు లేకుండా బస్సు యాత్రలు చేస్తున్నాడని దుయ్యబట్టారు. వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోతే.. అది కాంగ్రెస్ వల్లేనని విమర్శించడం అవివేకమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 15 లోక్‌సభ స్థానాలు గెలుస్తుందని, అందులో ఖమ్మం స్థానాన్ని అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నామన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పక్షాన నిలిచి రేవంత్‌రెడ్డిని సీఎంను చేసుకున్నారన్నారు. అలాగే లోక్‌సభ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచి రాహుల్‌గాంధీని ప్రధానిని చేసుకోవాలని సూచించారు. వచ్చే నెల 4న కొత్తగూడెంలో సీఎం రేవంత్‌రెడ్డి సభ ఉంటుందని, దానిని జయప్రదం చేయాలని కోరారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ ఏ మొహంతో ప్రజల వద్దకు వస్తున్నారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అనుకూల పవనాలున్నాయన్నారు. దేశంలోనూ 'ఇండియా' కూటమికి ప్రజలు మద్దతు పలుకుతున్నారని తెలిపారు.

ఎండలకు కేసీఆర్ ఆగమాగం అవుతున్నడు

- ఏడాదికి ఒకసారైనా బయటకు రాని కేసీఆర్ రోడ్ షోల కోసం రోడ్డున పడ్డారు
- రాహుల్ దెబ్బకు మోదీ, షా, భాగవత్ ఎస్సీ, ఎస్టీల గురించి మాట్లాడారు
- కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది
- బీజేపీకి ఓటమి భయం పట్టుకుంది
- అందుకే సీఎం రేవంత్ రెడ్డికి నోటీసులు
- తొమ్మిదేళ్లు ప్రజల్ని ఎగిరెగిరి తన్నిన కేసీఆర్
- అందుకే ఆయనను ఇంట్లో కూర్చోబెట్టారు
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): రాహుల్ గాంధీ దెబ్బకు మోదీ, అమిత్ షా, మోహన్ భాగవత్‌లు ఎస్సీ, ఎస్టీల గురించి మాట్లాడారని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి అన్నారు. దేశంలోని ఎస్సీ, ఎస్టీలు రాహుల్ గాంధీ వెంట వస్తున్నారని అర్థమయ్యే వారు ఎస్సీ, ఎస్టీల గురించి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. గతంలో ఎప్పుడైనా వారు ఎస్సీ, ఎస్టీల గురించి మాట్లాడారా అని ప్రశ్నించారు. ఇప్పుడు మాట్లాడుతున్నారంటే ఆ క్రెడిట్ రాహుల్ గాంధీది కాదా అన్నారు. ఎండలకు కేసీఆర్ ఆగమాగం చేస్తుండని, అలాగే బీజేపీ వాళ్లు నోటీసులు ఇచ్చి ఆగమాగవుతున్నారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తారన్నది తెరపైకి రావడంతో తెలంగాణలో ఆ పార్టీ పట్ల వ్యతిరేకత వచ్చిందని చెప్పారు. ఎన్నికల్లో బీజేపీకి దెబ్బపడుతుందనే సీఎం రేవంత్‌కి ఈ అంశంపైన నోటీసులు ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎస్సీ, ఎస్టీలు అనుకూలం కాబట్టే బీజేపీకి ఓటమి భయం పట్టుకుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌కు నోటీసులు.. ఎన్నికల స్టంట్‌లో భాగమేనని, దీనిపై న్యాయపరంగా పోరాటం చేస్తామని తెలిపారు. కేంద్రంలో హంగూ లేదు.. బొంగూ లేదని, ఇండియా కూటమిదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఒక్క సీటు కూడా గెలిచేది లేదన్నారు. ఏడాదికి ఒకసారైనా బయటకి రాని కేసీఆర్.. ఇప్పుడు రోడ్ షోల పేరుతో రోడ్డున పడ్డారన్నారు. గడిచిన 9 ఏళ్లు ప్రజలను కేసీఆర్ ఎగిరెగిరి తన్నారని, అందుకే ప్రజలు కాళ్లు విరగ్గొట్టి ఇంట్లో కూర్చోపెట్టారన్నారు. ఇప్పటికే ఆయన పార్టీలో 'టీ' మిస్సయిందన్నారు.





కేంద్రంలో వచ్చేది సంకీర్ణమే

బీజేపీకి 200 సీట్లకు మించి రావు.. సంకీర్ణ సర్కారులో మంత్రిగా నామా

- గోదావరి జలాల తరలింపునకు మోదీ ప్రయత్నిస్తుంటే కిషన్‌రెడ్డి, రేవంత్ మాట్లాడరే?
- ఖమ్మం రోడ్ షోలో మాజీ సీఎం కేసీఆర్ ప్రశ్న

ఖమ్మం, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలో వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమేనని.. ప్రధాని మోదీ చెబుతున్నట్టు ఈసారి ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు కాదు కదా 200 సీట్లకు మించి రావని మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. గోదావరి జలాలను ఇచ్చంపల్లి నుంచి కర్ణాటక, తమిళనాడుకు తరలించేందుకు ప్రధాని మోదీ ప్రయత్నిస్తుంటే.. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు నోరు మెదపడంలేదని నిలదీశారు. వారిద్దరూ చేతకాని దద్దమ్మలని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మంలో రోడ్ షో నిర్వహించి, ప్రజలనుద్దేశించి మాట్లాడిన ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. మహబూబాబాద్ జిల్లా నుంచి ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మీదుగా సోమవారం రాత్రి ఖమ్మం నగరానికి చేరుకున్న కేసీఆర్.. స్థానిక మయూరిసెంటర్ నుంచి జడ్పీసెంటర్ వరకు రోడ్‌షో నిర్వహించారు. అక్కడ జరిగిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. ధాన్యం కొనుగోలులో తెలంగాణకు కేంద్రం తీవ్ర అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. గిట్టుబాటు ధర లేక రైతులకు నష్టం జరుగుతుంటే రాష్ట్ర క్యాబినెట్‌తో వెళ్లి ఢిల్లీలో ధర్నా చేస్తే కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు రైతుల సమస్యను పట్టించుకోలేదన్నారు. వీరికి ఓట్లు, సీట్లు కావాలే తప్ప తెలంగాణ సమస్యలు పట్టవన్నారు. ఖమ్మం జిల్లాను 75 ఏళ్లుగా ఎవరు పట్టించుకోలేదని.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 37 టీఎంసీల నీటిని జిల్లాకు తరలించి సస్యశ్యామలం చేసేందుకు సీతారామ ప్రాజెక్టు ఏర్పాటు చేసుకున్నామని.. సాగర్‌లో నీరు లేకపోయినా గోదావరి జలాలతో పంటలు పండించేందుకు ప్రాజెక్టు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇప్పుడు గోదావరి జలాలు ఇచ్చంపల్లి దగ్గర ఎత్తుకెళితే జిల్లాకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రధాని మోదీ గోదావరి జలాలు తరలించే ప్రతిపాదన తెస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్రానికి వచ్చే నీళ్ల లెక్క తేల్చేదాకా తన తల తెగిపడినా సరే నీరు తీసుకెళ్లేందుకు ఒప్పుకునేది లేదని తేల్చి చెప్పానన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ 12 ఎంపీ సీట్లు గెలవబోతోందని.. ఖమ్మంలో నామాను గెలిపిస్తే కేంద్రంలో వచ్చే సంకీర్ణ ప్రభుత్వంలో ఆయన కేంద్రమంత్రి అవుతారని పేర్కొన్నారు.



ఖమ్మంలో రోడ్ షోలో మాట్లాడుతున్న మాజీ సీఎం కేసీఆర్

గెలిపించండి ప్లీజ్..

బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్టీఆర్, చంద్రబాబు స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జిల్లాలో రూ.50వేల కోట్ల అభివృద్ధి జరిగిందని వెల్లడించారు. తెలంగాణవాణి పార్లమెంట్‌లో వినిపించాలంటే బీఆర్ఎస్ ఎంపీలను గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం జడ్పీసెంటర్ నుంచి శ్రీశ్రీ సర్కిల్ వరకు బస్సుయాత్ర నిర్వహించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు బస్సుయాత్ర వెంట పరుగులు తీశారు. కేసీఆర్ రాత్రి మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నివాసంలో బస చేశారు.

14 స్థానాల్లో గెలుపుకు కృషి చేద్దాం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అనుకూల పరిస్థితులు ఉన్నాయని, 14 లోక్‌సభ స్థానాల్లో గెలిచేందుకు కృషి చేద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. బడా భాయ్ మోదీ.. చోటా భాయ్ రేవంత్‌కు తెలంగాణలో కష్టకాలం ఉందని న్యూస్ 24 సర్వే వెల్లడించిందని ఆయన సోమవారం 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఆ చానెల్ సర్వే ప్రకారం... బీఆర్ఎస్‌కు 8 సీట్లు, కాంగ్రెస్‌కు 2, బీజేపీకి 6, ఎంఐఎం ఒక స్థానంలో గెలిచే అవకాశం ఉందని తెలుస్తోందని, కాబట్టి బాగా కష్టపడితే బీఆర్ఎస్ 14 స్థానాలు దక్కించుకోగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

డబ్బు అక్రమ రవాణాపై ఎస్ఓటీ నజర్

- ఒక్క రోజులోనే రూ. 2.08 కోట్ల నగదు సీజ్

హైదరాబాద్ సిటీ/కులకచర్ల/మెదక్/మనోహరాబాద్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో అక్రమంగా తరలిస్తున్న డబ్బు, మద్యంపై సైబరాబాద్ ఎస్ఓటీ అధికారులు దృష్టి సారించారు. కమిషనరేట్ పరిధిలోని 8 ప్రాంతాల్లో సోమవారం చేసిన తనిఖీల్లో సరైన పత్రాలు లేకుండా లాజిస్టిక్ వాహనాల్లో తరలిస్తున్న రూ.1.96 కోట్లను ను ఎస్ఓటీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే వికారాబాద్ జిల్లాలో రూ.10 లక్షలు, మెదక్ జిల్లాలో రెండు లక్షల నగదును పట్టుకున్నారు. పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బ్రింక్స్ క్యాష్ లాజిస్టిక్స్ వాహనంలో తరలిస్తున్న సరైన పత్రాలు లేని రూ.74,07,791లను మేడ్చల్ ఎస్ఓటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కొత్తూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో సీఎంఎస్ వాహనంలో తరలిస్తున్న రూ.34 లక్షలను శంషాబాద్ ఎస్ఓటీ అధికారులు సీజ్ చేశారు. మాదాపూర్, చందానగర్, రాజేంద్రనగర్, నార్సింగి ప్రాంతాల్లో రైటర్ సేఫ్ గార్డ్ వాహనాల్లో వరుసగా తరలిస్తున్న రూ. 21,74,520, 19,26,405, రూ.15,49,848, రూ.11,63,560 నగదును ఎస్ఓటీ అధికారులు సీజ్ చేశారు. కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో రేడియంట్ వాహనంలో తరలిస్తున్న రూ.5,48,200 నగదును బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మోకిల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి తన ఎస్‌యూవీ (టీఎస్07ఈఎక్స్9200)లో తరలిస్తున్న రూ. 15 లక్షలను మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు సీజ్ చేశారు. అలాగే వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం అంతారం చౌరస్తా వద్ద కారులో తరలిస్తున్న రూ.10 లక్షలను పోలీసులు సీజ్ చేశారు.



ఆరో దశ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల సమరంలో భాగంగా ఆరో దశ ఎన్నికల నోటిఫికేషన్‌ను ఈసీ సోమవారం విడుదల చేసింది. 7 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలోని 57 స్థానాలకు ఈ దశలో ఎన్నికలు జరగనున్నాయి. బిహార్, హరియాణా, ఝార్ఖండ్, ఒడిశా, యూపీ, పశ్చిమ బెంగాల్, ఢిల్లీలోని పార్లమెంటు స్థానాలకు ఈ ఎన్నికలు జరుగనున్నాయి. మే 25న పోలింగ్ జరుగుతుంది. నామినేషన్ల స్వీకరణ సోమవారం ప్రారంభమైంది. ఈ దశలో తెలంగాణకు చెందిన శ్రీకళారెడ్డి యూపీలోని జౌన్‌పూర్ స్థానం నుంచి బీఎస్పీ అభ్యర్థిగా తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. కన్నయ్యకుమార్ నార్త్ ఈస్ట్ ఢిల్లీ నుంచి కాంగ్రెస్ తరఫున బరిలో నిలవనున్నారు.

కాంగ్రెస్‌కు మరో షాక్!

» నామినేషన్ ఉపసంహరించుకొని బీజేపీలో చేరిన ఇండోర్ అభ్యర్థి అక్షయ్ బమ్.. తప్పుకున్న ముగ్గురు ఇండిపెండెంట్లు


కారులో కైలాస్ విజయవర్గీయతో అక్షయ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి తక్కువ స్థానాల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్‌కు వరుస షాక్‌లు తగులుతున్నాయి. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ కాంగ్రెస్ అభ్యర్థి అక్షయ్ కాంతి బమ్ చివరి నిమిషంలో తన నామినేషన్‌ను ఉపసంహరించుకుని బీజేపీలో చేరారు. అక్షయ్ బమ్‌తో పాటు మరో ముగ్గురు అభ్యర్థులు కూడా తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారని జిల్లా కలెక్టర్ ఆశిష్ సింగ్ మీడియాకు తెలిపారు. మే 13న ఈ నియోజకవర్గంలో పోలింగ్ జరగాల్సి ఉంది. సోమవారం మధ్యప్రదేశ్ మంత్రి, బీజేపీ నేత కైలాష్ విజయ్ వర్గీయ తన కారులో అక్షయ్ బమ్‌ను చూపిస్తూ తీసిన ఫొటోను 'ఎక్స్'లో పోస్టు చేయడంతో నామినేషన్ విత్‌డ్రా అంశం వెలుగులోకి వచ్చింది. అక్షయ్ బమ్‌ను ప్రధాని నరేంద్ర మోదీ, పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా, సీఎం మోహన్‌యాదవ్ బీజేపీలోకి ఆహ్వానిస్తున్నట్లు పోస్టులో ఆయన పేర్కొన్నారు. కాగా, గతవారం సూరత్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి నీలేశ్ కుంభానీ నామినేషన్ తిరస్కరణకు గురవడం, వెనువెంటనే స్వతంత్ర అభ్యర్థులు కూడా తప్పుకోవడంతో ఎన్నికల ఫలితాలకు ముందే బీజేపీ బోణీ కొట్టిన సంగతి తెలిసిందే. తాజాగా ఇండోర్‌లో కూడా బీజేపీకి ప్రధాన పోటీదారు అయిన కాంగ్రెస్ పోటీ నుంచి తప్పుకోవడంతో.. బరిలో చిన్న పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులే ఉండటంతో కమలం అభ్యర్థి శంకర్ లాల్వానీ గెలుపు లాంఛనమే కానుంది.

మోదీపై 'అనర్హత' వేయాలన్న పిటిషన్ కొట్టివేత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: దేవుళ్ల పేరున ఓట్లు అడుగుతున్న ప్రధాని మోదీ ఎన్నికల్లో పోటీ చేయకుండా ఆరేళ్ల పాటు నిషేధం విధించాలని కోరుతూ సోమవారం ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఆయన ఎన్నికల ప్రచారంలో దేవుళ్ల, ప్రార్థనా స్థలాల పేరున ఓట్లు అడుగుతున్నారని, ఇది ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్ధమని పేర్కొంటూ న్యాయవాది ఆనంద్ ఎస్ జోంధాలే ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను పరిశీలించిన జస్టిస్ సచిన్ దత్తా ధర్మాసనం ఇందులో ఎలాంటి మెరిట్ లేదంటూ తిరస్కరించింది. ఇదే విషయమై ఆయన ఈ నెల పదో తేదీన ఈసీకి ఫిర్యాదు చేశారని, అక్కడ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోకుండానే కోర్టును ఆశ్రయించడం ఏమిటని ప్రశ్నించింది. ఒకవేళ ఈసీ తగిన నిర్ణయం తీసుకోలేదని భావిస్తే అప్పుడు కోర్టును ఆశ్రయించవచ్చని సూచించింది.

వీవీప్యాట్ స్లిప్పులను లెక్కించాలన్న పిటిషన్ కొట్టివేత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: లోక్‌సభ ఎన్నికల వేళ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో (ఈవీఎం) నమోదైన ఓట్లతో పాటు వీవీప్యాట్ స్లిప్పులను కూడా లెక్కించాలంటూ దాఖలైన మరో పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం కొట్టేసింది. అత్యున్నత న్యాయస్థానంలోని మరో డివిజన్ బెంచ్ ఇటీవలే ఇటువంటి అభ్యర్థనను తిరస్కరించిందని.. ఈ నేపథ్యంలో ఆ పిటిషన్‌ను విచారణకు స్వీకరించలేమని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సందీప్ మిశ్రాల ధర్మాసనం స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వచ్చే నెలలో జరగనున్న చార్టెడ్ అకౌంటెన్సీ (సీఏ) పరీక్షల్లో కొన్నింటిని వాయిదా వేయాలంటూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. విచారణలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) తరఫు న్యాయవాది.. పోలింగ్ రోజున దేశంలో ఎక్కడా పరీక్షను నిర్వహించడం లేదన్నారు. తేదీలను మారిస్తే విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని చెప్పారు. దీంతో, పిల్‌ను విచారణకు స్వీకరించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. సీఏ పరీక్షలు మే 2 నుంచి 17 వరకు జరగనున్నాయి.

గాండే అసెంబ్లీకి కల్పనా సోరెన్ నామినేషన్

రాంచీ, ఏప్రిల్ 29: ఝార్ఖండ్‌లోని గాండే అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో జేఎంఎం తరఫున మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ భార్య కల్పనా సోరెన్ పోటీ చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం ఆమె నామినేషన్ దాఖలు చేశారు. జేఎంఎం ఎమ్మెల్యే సర్ఫరాజ్ అహ్మద్ రాజీనామా చేయడంతో ఆ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. మే 20న రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలతో పాటు గాండే అసెంబ్లీ ఉప ఎన్నిక జరగనుంది.

మూడో దశలో మహిళా అభ్యర్థులు 123 మందే!

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న మహిళా అభ్యర్థుల సంఖ్య నామమాత్రంగానే ఉంటోంది. ఎన్నికల మూడో దశలో భాగంగా 94 స్థానాలకు పోటీ చేస్తున్న మొత్తం 1,352 మంది అభ్యర్థుల్లో మహిళలు కేవలం 123 మంది(9%) మాత్రమే ఉన్నారు. కాగా, 18శాతం మంది అభ్యర్థులు తమపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ప్రకటించారు. అభ్యర్థులు దాఖలు చేసిన అఫిడవిట్లను విశ్లేషించిన అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్(ఏడీఆర్) ఈ మేరకు నివేదిక విడుదల చేసింది. నేరచరిత్ర ఉన్న 244మంది అభ్యర్థుల్లో ఐదుగురిపై హత్య, మరో 24మందిపై హత్యాయత్నం, 38మందిపై మహిళలపై నేరాలకు పాల్పడిన కేసులు, 17మందిపై విద్వేషపూరిత ప్రసంగాలకు సంబంధించిన కేసులు ఉన్నాయి. మొత్తం అభ్యర్థుల్లో 392 మంది (29%) కోటీశ్వరులు. మూడో దశలో పోటీకి నిలిచినవారిలో 5 నుంచి 12వ తరగతి చదివినవారు 639 మంది (47%) కాగా, గ్రాడ్యుయేషన్, ఆపై విద్యార్హతలు కలిగినవారు 591మంది (44%) ఉన్నారు. వయసుల వారీగా చూస్తే 25నుంచి 40ఏళ్ల లోపువారు 411 మంది (30%). 41 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్కులు 712 మంది (41%) ఉన్నారు. కాగా, మూడో దశ లోక్‌సభ ఎన్నికల పోలింగ్ మే 7న జరగనుంది.

కర్ణాటకలో డర్టీ పిక్చర్

(మొదటి పేజీ తరువాయి)

పలు పార్టీల నేతలకు, జాతీయ స్థాయిలో పలువురు కాంగ్రెస్ నేతలకు కూడా చేరాయి. సామాజిక మాధ్యమాల్లో కూడా ఆ వీడియోలు విపరీతంగా వైరల్ కావడం.. ఈ వ్యవహారం మీడియా ద్వారా ప్రపంచమంతా టాం టాం కావడం జేడీఎస్‌ను, ఆ పార్టీతో జట్టు కట్టిన బీజేపీని ఇరుకున పెడుతోంది. నిజానికి ప్రజ్వల్ కామలీలల గురించి బయటి ప్రపంచానికి తెలిసింది ఇప్పుడేగానీ.. ఆ వీడియోలు కన్నడనాట గత డిసెంబరు నుంచే వైరల్ అవుతున్నాయి! 2023 డిసెంబరు 8వ తేదీన.. కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు, కర్ణాటక బీజేపీ చీఫ్ బీవై విజయేంద్రకు కర్ణాటక బీజేపీ నేత దేవరాజె గౌడ రెండు పేజీల సుదీర్ఘ లేఖ కూడా రాశారు. "మన (ఎన్డీయే) కూటమిలో ఉన్న జేడీఎస్ అభ్యర్థి ప్రజ్వల్ రేవణ్ణ సహా దేవెగౌడ కుటుంబానికి చెందిన పలువురు నేతలపై కిడ్నాప్, రేప్ వంటి దారుణమైన ఆరోపణలు వస్తున్నాయి. వారిలో.. ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ స్త్రీలోలుడు, సైకో. అతడు మహిళలతో లైంగికచర్యలో పాల్గొంటూ తన ఫోన్‌లో వీడియోలు తీసుకున్నాడు. ఆ వీడియోలతో కూడిన పెన్‌డ్రైవ్ ఒకటి కాంగ్రెస్ నేతల వద్దకు చేరింది. అలాంటిదే మరో పెన్‌డ్రైవ్ నా వద్దకు కూడా వచ్చింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఈ వీడియోలను ట్రంప్ కార్డులా వాడుకుంటుంది" అని ఆయన ఆ లేఖలో పార్టీ అధిష్ఠానాన్ని ముందే హెచ్చరించారు. అయినప్పటికీ జేడీఎస్ ప్రజ్వల్ రేవణ్ణకే హసన్ సీటు కేటాయించడం.. బీజేపీ అందుకు అభ్యంతరం చెప్పకపోవడం గమనార్హం. దేవరాజెగౌడ అంచనా వేసినట్టుగానే.. ఏప్రిల్ 26న కర్ణాటకలో జరిగిన తొలిదశ ఎన్నికల సమయంలో విపక్ష నేతలు ప్రజ్వల్ అకృత్యాలపై పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. ఆ ప్రచార ప్రభావం ఎన్నికలపై పడే ప్రమాదాన్ని గ్రహించిన ప్రజ్వల్ రేవణ్ణ.. ఎన్నికల్లో లబ్ధి కోసం తన మార్ఫ్‌డ్ ఫొటోలు, వీడియోలతో కొందరు తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. కానీ, ఈ వీడియోల వ్యవహారం రోజురోజుకూ పెద్దదై మహిళా కమిషన్ దృష్టికి వెళ్లడంతో.. ఎన్నికలైన మర్నాడే ఆయన జర్మనీకి వెళ్లారు. అంతలోనే.. రేవణ్ణ ఇంట్లో గతంలో పనిచేసిన ఒక మహిళ(47).. రేవణ్ణ, ప్రజ్వల్ తనను లైంగికంగా వేధించారని ఫిర్యాదు చేసింది.


ప్రజ్వల్ రేవణ్ణకు వ్యతిరేకంగా కర్ణాటకలో యూత్ కాంగ్రెస్ నిరసన

మాకేం సంబంధం లేదు..

ప్రజ్వల్ అశ్లీల వీడియోల వ్యవహారం జాతీయస్థాయిలో చర్చనీయాంశం కావడంతో బీజేపీ.. దీంతో తమకు సంబంధం లేనట్టు ప్రవర్తిస్తోంది. "ఆ వీడియోలతో మా పార్టీకి ఏ సంబంధమూ లేదు" అని కర్ణాటక రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి ఎస్ ప్రకాశ్ ప్రకటించారు. జేడీఎస్‌నైతే ఈ వ్యవహారం తీవ్ర సంక్లిష్ట పరిస్థితిలో పడేసింది. ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని సొంతపార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. అయితే.. ప్రజ్వల్ తండ్రి రేవణ్ణ మాత్రం ఆ వీడియోలు ఇప్పటివి కావని, నాలుగైదేళ్ల కిందటివంటూ తేలిగ్గా తీసిపారేసే ప్రయత్నం చేయడం గమనార్హం. ప్రజ్వల్‌ను బీజేపీయే కాపాడుతోందని కర్ణాటక మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మీ హెబ్బాల్కర్ ఆరోపించారు. "ప్రధాని మోదీ హిందూ మహిళల మంగళసూత్రాలను కాపాడటం గురించి మాట్లాడుతున్నారు. మరి ఇందులో బాధితులంతా హిందూ మహిళలు కారా? వారి మంగళసూత్రాల మాటేమిటి? ప్రధాని దీనిపై మాట్లాడాలి" అని తూర్పారబట్టారు. కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక కూడా ఈ వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వందలాది మంది మహిళల జీవితాలు నాశనమయ్యాయని ఆవేదన వ్యక్తం చేసిన ఆమె.. 'ఇంత జరిగినా ఇంకా మౌనంగానే ఉంటారా?' అని మోదీని నిలదీశారు.

తండ్రీకొడుకులకు నోటీసులు!

ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సిట్.. ప్రజ్వల్‌తో పాటు రేవణ్ణకు నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది. అయితే.. ప్రజ్వల్ ఇప్పటికే విదేశాలకు వెళ్లగా, కేసుల నుంచి ఉపశమనం పొందేందుకు రేవణ్ణ హైకోర్టును ఆశ్రయించే పనిలో ఉన్నట్టు సమాచారం. కాగా, ప్రజ్వల్ పెన్‌డ్రైవ్ వివాదం వ్యక్తిగతమని, అందులో దేవెగౌడకు, తనకు ఎటువంటి సంబంధం లేదని జేడీఎస్ సీనియర్ నేత కుమారస్వామి అన్నారు. మంగళవారం పార్టీ కోర్ కమిటీ భేటీ ముగిశాక ప్రజ్వల్‌పై వేటు వేసే అవకాశం ఉన్నట్టు సమాచారం.


ప్రజ్వల్‌ను రప్పించి శిక్షించాలి

జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ విదేశాలకు పరారయ్యేందుకు మిత్రపక్షం బీజేపీ సహకరించిందని ఏఐసీసీ మహిళా విభాగం అధ్యక్షురాలు అల్కా లంబా ఆరోపించారు. విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ద్వారా జర్మనీ ప్రభుత్వంతో చర్చించి ప్రజ్వల్‌ను వెనక్కి రప్పించాలని ఆమె కేంద్రాన్ని డిమాండ్ చేశారు. అయితే.. ప్రజ్వల్ నిజంగా విదేశాలకు వెళ్లి ఉంటే అతణ్ని వెనక్కి రప్పించే బాధ్యత సిట్‌దేనని కర్ణాటక హోం మంత్రి జి.పరమేశ్వర అన్నారు.



ఇక.. ప్రజ్వల్‌ను వెంటనే దేశానికి రప్పించి చట్టప్రకారం శిక్షించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. మహిళలపై లైంగిక వేధింపుల విషయంలో బీజేపీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. అలాగే.. మహిళలను లైంగికంగా వేధించినవారికి, అవినీతిపరులు, దొంగలకు బీజేపీ అండగా నిలుస్తోందని సినీ నటుడు ప్రకాశ్‌రాజ్ విమర్శించారు.

నా కుటుంబంపై కుట్ర: రేవణ్ణ



ప్రజ్వల్ రేవణ్ణపై వచ్చిన రాసలీలల వివాదంపై ఆయన తండ్రి, మాజీ మంత్రి హెచ్‌డీ రేవణ్ణ తొలిసారి స్పందించారు. బెంగళూరులో తన తండ్రి, జేడీఎస్ జాతీయ అధ్యక్షుడు దేవెగౌడను కలిసిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. తనతో పాటు తన కుటుంబంపై కుట్ర జరిగిందని ఆరోపించారు. దీనిపై తాను న్యాయ పోరాటం చేస్తానన్నారు. తాను అజ్ఞాతంలోకి వెళ్లానని ప్రచారం చేస్తున్నారని, తాను ఎక్కడికీ వెళ్లలేదని స్పష్టం చేశారు. ప్రజ్వల్ విదేశాలకు వెళ్లడానికి, కేసు నమోదుకు సంబంధం లేదన్నారు. ముందస్తుగా నిర్ణయించుకున్న విధంగానే ప్రజ్వల్ విదేశాలకు వెళ్లాడని తెలిపారు. ఆ తర్వాత కేసు నమోదయిందని పేర్కొన్నారు.

చెప్పుకోవడానికి ఏంలేక గాంధీ కుటుంబాన్ని తిడుతున్నారు



గుర్‌మిట్కల్(కర్ణాటక), ఏప్రిల్ 29: 'ప్రధాని మోదీకి చెప్పుకోవడానికి సొంతంగా సాధించిన విజయాలేమీ లేవు. అందుకనే గాంధీ కుటుంబాన్ని దుర్భాషలాడుతున్నారు. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో మొదటి రెండు దశల్లోనూ కాంగ్రెస్ ముందంజలో ఉంది. అది మోదీని తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. 'మోదీ పుట్టక ముందు, పుట్టిన తరువాత ఈ దేశంలో ఏం జరిగిందో ప్రతి ఒక్కరికీ తెలుసు. చెప్పుకోవడానికి తనకంటూ విజయాలేమీ లేకపోవడంతో ఆయన ఇప్పటికీ నెహ్రూ, ఇందిర, రాజీవ్, రాహుల్, ప్రియాంకను దుర్భాషలాడుతున్నారు. మోదీలో నిరాశ, నిస్పృహ పెరిగిపోయాయి. అందుకనే కాంగ్రెస్ ప్రజల ఆస్తులు లాక్కొని ముస్లింలకు పంచిపెడుతుందని ఆరోపిస్తున్నారు. అది రాజ్యాంగంలో కానీ, మా మేనిఫెస్టోలో కానీ ఎక్కడా లేదు. హిందూ, ముస్లిం ప్రస్తావన ఎప్పుడూ తీసుకొని రాలేదు. పేదల కోసం ఇందిర హయాంలోనే భూసంస్కరణలు తీసుకొచ్చాం. బ్యాంకులు, ఎల్ఐసీ జాతీయకరణ చేశాం. యూపీఏ పాలనలో ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చారు. పేదలకు ఉపయుక్తమైన ఇలాంటి పనులేమైనా మోదీ చేశారా? దేశాన్ని బలోపేతం చేస్తామని మోదీ చెపుతున్నారు. మేం బలహీనపరుస్తామా! పాకిస్థాన్‌ను రెండుగా చీల్చిందే మేము. మీరేం చేశారు' అని ఖర్గే అన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే..
కులగణన, ఆర్థిక సర్వే

» గుజరాత్‌లో ఎన్నికల ప్రచారంలో రాహుల్

పాటణ్, ఏప్రిల్ 29: కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దేశవ్యాప్తంగా కులగణన, ఆర్థిక సర్వే నిర్వహిస్తామని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలిపారు. సర్వేతో దళితులు, ఓబీసీలు, గిరిజనులు, ఓసీల్లో పేదల జనాభా కచ్చితంగా తెలుస్తుందని, తద్వారా వివిధ రంగాల్లో వారి భాగస్వామ్యాన్ని పెంచుతామని చెప్పారు. దేశ జనాభాలో 90% మంది ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీలేనని, అయితే బ్యూరోక్రాట్లుగా కానీ, కార్పొరేట్, మీడియా రంగాల్లో, ప్రైవేటు ఆస్పత్రులు, యూనివర్సిటీల్లో కానీ వారి ప్రాతినిధ్యం మాత్రం కనిపించదన్నారు. కేంద్రంలో 90 మంది ఐఏఎస్ అధికారుల్లో కేవలం ముగ్గురే వెనుకబడిన కులాలకు చెందిన వారు ఉన్నారని, అదీ అప్రాధాన్య పోస్టుల్లో కొనసాగుతున్నారని పేర్కొన్నారు. గత పదేళ్ల పాలనలో బీజేపీ ఆర్థిక అసమానతలను పెంచి పోషించిందని, 22 మంది వ్యక్తుల వద్ద సంపదంతా పోగుపడిందన్నారు.

కాంగ్రెస్‌ది దివాలాకోరు విధానం

సంపద పునఃపంపిణీ అర్బన్ నక్సల్ ఆలోచన ధోరణి.. పలు ఇంటర్వ్యూల్లో ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: కాంగ్రెస్ దివాలాకోరు విధానాలను అనుసరిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఆ పార్టీది అర్బన్ నక్సల్ ఆలోచన ధోరణి అని చెప్పారు. సంపద పునఃపంపిణీ ప్రతిపాదన ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. కొన్ని వార్తా సంస్థలకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలపై ఆయన తన మనసులోని మాట బయటపెట్టారు. కాంగ్రెస్, వామపక్షాలు జట్టుకట్టి కేరళ రాష్ట్రాన్ని ఇప్పటికే దివాలా అంచులకు చేర్చాయని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో సైతం అదే పనిలో ఉందని ఆయన అన్నారు. ప్రజల మధ్య విభజన రేఖ గీయడానికి కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోందని, దేశభక్త ప్రజానీకం దీన్ని అంగీకరించబోదని ఆయన అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో తమకు 400కు పైగా సీట్లు వస్తాయన్న విశ్వాసాన్ని మోదీ వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల హక్కులను కాపాడేందుకే తమకు ఇన్ని సీట్లు అవసరమన్నారు. దక్షిణ భారత రాష్ట్రాల నుంచి వెలువడే ఫలితాలు అనేక భ్రమల్ని పటాపంచలు చేస్తాయన్నారు. తన మాటే తన గ్యారెంటీ అని ప్రధాని స్పష్టం చేశారు. ఎక్స్‌రే లేదా సామాజిక-ఆర్థిక సర్వే చేపట్టనున్నట్టు ఇటీవల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన ప్రకటన గురించి మాట్లాడుతూ.. ఎక్స్‌రే అంటే ప్రతి ఇంటిపై దాడి చేయడమని, ఎవరైనా మహిళ ధాన్యాలు నిల్వ ఉంచే చోట బంగారాన్ని దాచి ఉంచితే దాన్ని కూడా ఎక్స్‌రే చేస్తారని చెప్పారు. ఆ ఆభరణాలను జప్తు చేస్తారని, భూమి రికార్డులను పరిశీలిస్తారని తెలిపారు. వీటిని పునఃపంపిణీ చేస్తారన్నారు. ఈ మావోయిస్టు భావజాలం ప్రపంచానికి ఎప్పుడూ సాయం చేయలేదని, ఇది పూర్తిగా 'అర్బన్ నక్సల్స్' ఆలోచన అని ప్రధాని పేర్కొన్నారు. వారు దోచుకోవడానికి ప్రణాళిక రచిస్తున్నారని, ఈ నేపథ్యంలో దేశాన్ని మేల్కొల్పడం తన బాధ్యతని ప్రధాని అన్నారు. మరోవైపు వారసత్వ పన్నుపై కాంగ్రెస్ సీనియర్ నేత శ్యాం పిట్రోడా చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపిన విషయం తెలిసిందే. దీనిపై ప్రధాని మాట్లాడుతూ.. వారసత్వ పన్నును అమలు చేసే లేదా పరిశీలించే ఆలోచన బీజేపీకి లేదన్నారు.

ఏఐతో కాంగ్రెస్ కుట్ర

ముంబై, బాగల్‌కోట్(కర్ణాటక), ఏప్రిల్ 29: ఎన్నికల్లో కృత్రిమ మేధ(ఏఐ)తో కాంగ్రెస్ కుట్రలకు పాల్పడుతోందని మోదీ ఆరోపించారు. "మా ప్రసంగాలను వక్రీకరిస్తూ ఫేక్ వీడియోలను సృష్టిస్తున్నారు. ముఖ్యంగా నా ప్రసంగాలు, అమిత్‌షా, జేపీ నడ్డా ఉపన్యాసాలకు ఫేక్ వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ వీడియోలు ఇప్పుడు పెద్ద ముప్పుగా మారాయని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి వీడియోల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. బీజేపీని నేరుగా ఎదుర్కోలేక కాంగ్రెస్ ఇలాంటి కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. కర్ణాటక రాష్ట్రం కాంగ్రెస్‌కు ఓ ఏటీఎం మాదిరిగా మారిపోయిందని.. హిందువులు హనుమాన్ చాలీసాను కూడా వినలేని పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. కర్ణాటకలో ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితికి చేరుకోవడం ఎంతో దూరంలో లేదన్నారు.

విచారణకు రాలేదని అరెస్టా?

» ఇన్నేళ్లు ఆగి ఎన్నికల ముందే ఎందుకు?

» కేజ్రీవాల్ అరెస్టుపై సుప్రీంకోర్టులో వాదనలు


న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): మద్యం విధానం కుంభకోణం కేసులో తనను అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. బెయిల్ కోసమే అయితే ముందుగా ట్రయల్ కోర్టుకు ఎందుకు వెళ్లలేదని ధర్మాసనం ప్రశ్నించింది. ఇందుకు కేజ్రీవాల్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ సమాధానం ఇస్తూ బెయిల్ కోసం తాము ఎలాంటి పిటిషన్ దాఖలు చేయలేదని తెలిపారు. అరెస్టు అక్రమమని చెప్పడానికి మాత్రమే పిటిషన్ వేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వాదనలు కొనసాగిస్తూ "2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు అరెస్టు చేయడం సరికాదు. ఏళ్ల తరబడి స్పందించని ఈడీ ఎన్నికలకు ముందే అరెస్టు చేయడం పలు సందేహాలకు తావిస్తోంది. ఎటువంటి ఆధారం లేకుండా ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని అరెస్టు చేయడం సరికాదు. ముఖ్యమంత్రి అనే విషయాన్ని పక్కన పెట్టినా, సాధారణమైన వ్యక్తిని కూడా అలా అరెస్టు చేయకూడదు. ముఖ్యమంత్రికి కూడా ఇతర వ్యక్తుల వలే హక్కులు ఉంటాయి. వాటిని ఈడీ ఎక్కడా పాటించలేదు. విచారణకు హాజరు కావడంలేదనే సాకుతో అరెస్టు చేయడం సమంజసం కాదు" అని అన్నారు. ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు హాజరయ్యారు. వాదనలు విన్న ధర్మాసనం విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

ప్రైవేటు వ్యక్తుల పక్షాన
ప్రభుత్వం పిటిషన్ వేయడమా?

» నిందితునికి లేని బాధ సర్కారుకు ఎందుకు?

» సందేశ్‌ఖాలీ కేసులో సుప్రీంకోర్టు ప్రశ్న

న్యూఢిల్లీ, ఏప్రిల్29: సందేశ్‌ఖాలీ కేసులో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం వైఖరిని సోమవారం సుప్రీంకోర్టు తప్పుపట్టింది. కొందరు ప్రైవేటు వ్యక్తుల ప్రయోజనాలను కాపాడడం కోసం రాష్ట్ర ప్రభుత్వమే ఓ పిటిషన్‌దారుగా ఇక్కడికి రావాల్సిన అవసరమేముందని ప్రశ్నించింది. సందేశ్‌ఖాలీలో కొందరు మహిళలపై నేరాలకు పాల్పడ్డారని, భూములు ఆక్రమించారంటూ వచ్చిన ఫిర్యాదులపై దర్యాప్తు చేయాలని సీబీఐని ఆదేశిస్తూ ఈ నెల పదో తేదీన కలకత్తా హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. దీన్ని సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. దీన్ని పరిశీలించిన జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ సందీప్ మెహతాల ధర్మాసనం.. ఈవిషయంలో ప్రభుత్వం పిటిషన్ వేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించింది. ఇందుకు పశ్చిమ బెంగాల్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ సమాధానం ఇస్తూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొన్ని వ్యాఖ్యలుండటంతో పిటిషన్ వేయాల్సి వచ్చిందని చెప్పారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ ఆ వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉంటే వాటిని తొలగించాలని హైకోర్టునే ఆశ్రయించి ఉంటే సరిపోయేది కదా అని ప్రశ్నించింది. తొలుత సింఘ్వీ వాదనలు ప్రారంభిస్తూ ఈ పిటిషన్‌ను 2 వారాల తర్వాత విచారణకు చేపట్టాలని కోరారు. ఉత్తర్వుల్లోని కొన్ని అంశాలపై ప్రభుత్వం సవాలు చేయాలనుకుంటోందని చెప్పారు. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కల్పించుకొని కేసు పెండింగ్‌లో ఉన్న అంశాన్ని ఇతరత్రా వినియోగించుకోకుండా ఆదేశించాలనికోరారు. ధర్మాసనం స్పందిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు అమలుకాలేదని ఒకవేళ అవతలి పక్షం వారు కోర్టు ధిక్కరణ పిటిషన్‌వేస్తే.. కేసు సుప్రీంకోర్టు పరిధిలో ఉందని హైకోర్టుకు చెప్పమని సింఘ్వీకి సూచించింది. దీనిపై ఆయన జవాబు ఇస్తూ తాను 2వారాల తర్వాత విచారణ చేపట్టాలని కోరుతున్నానన్నారు. ధర్మాసనం స్పందిస్తూ "భూ ఆక్రమణలు జరిగాయంటూ వచ్చిన ఆరోపణలపైనే దర్యాప్తు జరపాలని హైకోర్టు ఉత్తర్వులిచ్చింది కదా" అని గుర్తు చేసింది. ఇందుకు సింఘ్వీ జవాబిస్తూ దీనిపైనే చెప్పాల్సింది చాలా ఉందన్నారు. ధర్మాసనం జవాబిస్తూ "మీ కోరిక మేరకే కేసును వాయిదా వేస్తున్నాం. సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉందన్న కారణం చూపి హైకోర్టులో కేసు విచారణను సాగదీయకూడదు" అని స్పష్టం చేసింది. కొన్ని పత్రాలు సమర్పించాల్సి ఉన్నందున కేసును వాయిదా వేయాలని సింఘ్వీ కోరారు. దీనిపై బెంచ్ వ్యాఖ్యానిస్తూ "ఈ పిటిషన్‌తోపాటే ఇవ్వకుండా ఎవరు అడ్డుకున్నారు. ఇది పద్ధతి కాదు" అని పేర్కొంది. ఈ సందర్భంగానే జస్టిస్ సందీప్ మెహతా రాష్ట్ర ప్రభుత్వంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఈ కేసులో నిందితుడు అప్పీలు చేస్తే అర్థం చేసుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వానికి బాధ ఎందుకు?" అని ప్రశ్నించారు. కేసును జూలైనెలకు వాయిదా వేశారు. కాగా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని ముఖ్యంగా పోలీసు బలగాల నైతిక స్థయిర్యాన్ని దెబ్బతీశాయని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తన పిటిషన్‌లో పేర్కొంది. "సీబీఐకి అవసరమైన సహకారం అందించాలంటూ హైకోర్టు చాలా యథాలాపంగా ఉత్తర్వులు ఇచ్చింది. ఇది రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను గుంజుకోవడం కిందకే వస్తుంది" అని పేర్కొంది.



బెంగాల్ టీచర్ల భర్తీ స్కాంపై సీబీఐ విచారణ నిలుపుదల

» 25 వేల ఉద్యోగాల రద్దుపై మాత్రం స్టేకు నిరాకరణ » సుప్రీంకోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: ఉపాధ్యాయుల భర్తీ కుంభకోణంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి సోమవారం సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఈ స్కాంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారుల పాత్రపై సీబీఐ దర్యాప్తు జరపాలంటూ కలకత్తా హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులపై స్టే ఇచ్చింది. స్కూల్ సర్వీసు కమిషన్ ద్వారా నియమితులైన 25,753 టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బందిని తొలగిస్తూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై మాత్రం స్టే విధించడానికి నిరాకరించింది. తదుపరి విచారణను మే 6న చేపట్టనున్నట్టు తెలిపింది. 25వేలమంది ఉద్యోగుల నియామకాలను రద్దు చేయడం తీవ్రమైన విషయమని సుప్రీంకోర్టు పేర్కొంది. ఉద్యోగాలు పొందిన వారిలో అర్హులు ఎవరు? అనర్హులు ఎవరు? అన్నదాన్ని విడదీసి చూడలేమా? అక్రమాల ద్వారా లబ్ధిపొందిన వారెవరో గుర్తించలేమా? అని ప్రశ్నించింది. కుంభకోణంలో భాగస్వాములైన రాష్ట్ర ప్రభుత్వ అధికారులను గుర్తించేందుకు దర్యాప్తు జరపాలని సీబీఐని ఆదేశిస్తూ కలకత్తా హైకోర్టు గతంలో ఉత్తర్వులు ఇచ్చింది. నియామకాలను కూడా రద్దు చేసింది. దీనిని సవాలు చేస్తూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

కొవిషీల్డ్‌తో దుష్ప్రభావాలు

లండన్, ఏప్రిల్ 29: యూకేకు చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ ఆస్ట్రాజెనెకా తయారు చేసిన కొవిడ్ టీకా కొవిషీల్డ్‌తో అత్యంత అరుదుగా రక్తం గడ్డకట్టే అవకాశముందని సంస్థ అంగీకరించింది. ఆక్స్‌ఫర్డ్ వర్సిటీతో కలిసి ఆస్ట్రాజెనెకా కొవిడ్ వ్యాక్సిన్లను తయారు చేసింది. వాటిని కొవిషీల్డ్, వాక్స్‌జెవ్రియా పేర్లతో ప్రపంచవ్యాప్తంగా విక్రయించింది. అయితే ఆస్ట్రాజెనెకా టీకాలు తీసుకున్న తర్వాత ఆరోగ్య సమస్యలు వచ్చిన పలువురు యూకేలోని ఓ హైకోర్టును ఆశ్రయించారు. విచారణలో భాగంగా కోర్టుకు సమర్పించిన పత్రాల్లో ఈ టీకా వల్ల దుష్ప్రభావాలు వచ్చే అవకాశాలున్నాయని సంస్థ వెల్లడించింది.

సోవియట్ పాత యుద్ధ విమానాలను కొనుగోలు చేసిన అమెరికా

వాషింగ్టన్, ఏప్రిల్ 29: వేలం పాటలో అమెరికా పాత యుద్ధ విమానాలను కొనుగోలు చేసింది. ఇవన్నీ నాటి సోవియట్ యూనియన్‌లో తయారైన మిగ్ విమానాలే కావడం గమనార్హం. ఒకప్పుడు సోవియట్ యూనియన్‌లో అంతర్భాగంగా ఉన్న కజక్‌స్థాన్ తన వాయుసేన పాత కాలం నాటి యుద్ధ విమానాలను వేలం వేసింది. మొత్తం 117 విమానాలను వేలం వేయగా అందులో 81 విమానాలను అమెరికా కొనుగోలు చేసింది. ఇందులో మిగ్-31 ఇంటర్‌సెప్టర్లు, మిగ్-27 ఫైటర్ బాంబర్లు, మిగ్-29 బాంబర్లు, సు-24 బాంబర్లు ఉన్నాయి. ఇవన్నీ 1970, 1980 ప్రాంతాల్లో తయారైనవే. వీటిని 2.26 మిలియన్ డాలర్లు (సుమారు రూ.20 కోట్లు)కు కొనుగోలు చేసింది. ఒక్కొక్క యుద్ధ విమానాన్ని రూ.16 లక్షలకు దక్కించుకొంది. ఇవి ఎందుకు కొనుగోలు చేసిందన్నది తెలికపోయినా ఉక్రెయిన్ యుద్ధంలో ఉపయోగించుకునే అవకాశం ఉంది.

గుజరాత్‌లో 173కిలోల డ్రగ్స్ పట్టివేత


పోరుబందర్, ఏప్రిల్29: గుజరాత్‌లోని అరేబియా సముద్రతీరంలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, ఇండియన్ కోస్ట్‌గార్డ్, గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్‌ల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఆపరేషన్‌లో పోరుబందర్ తీరంలోని ఓ పడవలో 173 కిలోల మాదక ద్రవ్యాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. పడవ లోని ఇద్దరు భారతీయులను అదుపులోకి తీసుకున్నారు.

లోకం తీరు





మినీ ఇండియాలో.. ముక్కోణపు పోరు



- సికింద్రాబాద్ బరిలో హేమాహేమీలు
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రతిష్ఠకు సవాలు
- మోదీ గ్యారంటీయే ప్రధాన ప్రచారాస్త్రం
- ఎమ్మెల్యేల బలం కలిసొస్తుందని బీఆర్ఎస్ ధీమా
- అధికారం అండతో నెగ్గుతామని కాంగ్రెస్ అంచనా
- ఇప్పటివరకు జాతీయ పార్టీలదే విజయం

దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు నివసించే ప్రాంతం.. అన్ని మతాలు, తెగలకు చెందినవారితో 'మినీ ఇండియా'ను తలపిస్తుంది.. సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం. ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీలు, సిక్కు మతస్తులు కలిపి 20 శాతానికి పైగా జనాభా ఉన్న ఈ పార్లమెంటు స్థానంలో ఓటర్లపై రాష్ట్ర రాజకీయాల కన్నా జాతీయ రాజకీయాల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఇప్పటిదాకా ఈ నియోజకవర్గంలో జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు మాత్రమే గెలుపొందడమే ఇందుకు నిదర్శనం. అయితే ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన బీఆర్ఎస్.. తమ పూర్వవైభవం సాధించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుండడంతో సికింద్రాబాద్‌లో ఈసారి ముక్కోణపు పోటీ ఖాయంగా కనిపిస్తోంది.



హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం 1957లో ఏర్పడగా, అప్పటినుంచి జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 12 సార్లు కాంగ్రెస్ గెలిచింది. ఐదు సార్లు బీజేపీ నెగ్గింది. 1971లో మాత్రమే తెలంగాణ ప్రజా సమితి గెలిచింది. బీజేపీ తరఫున 4 సార్లు బండారు దత్తాత్రేయ విజయం సాధించారు. 1991లో దత్తాత్రేయ తొలిసారి గెలుపొందగా, 1996లో ఈ స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఇక 1998, 1999లో బీజేపీ గెలుపొందితే.. 2004, 2009లో కాంగ్రెస్ దక్కించుకుంది. 2014, 2019లో బీజేపీ గెలుపొందింది. ఇలా 25 ఏళ్లుగా బీజేపీ, కాంగ్రెస్ వరుసగా రెండు దఫాలుగా గెలుస్తూ వస్తున్నాయి. అయితే సికింద్రాబాద్‌లో గెలిచిన పార్టీయే కేంద్రంలో అధికారంలోకి వస్తుండడం విశేషం. కాగా, ఈసారి ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ తరఫున బరిలో దిగిన అభ్యర్థులు ముగ్గురూ నగరంలో రాజకీయంగా తలపండిన నేతలే. కేంద్ర మంత్రిగా పనిచేసిన అనుభవం బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డిది కాగా, కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ రాష్ట్ర మంత్రులుగా సుపరిచితమైనవారు. దాంతో పోటీ హోరాహోరీగా మారింది.




పురుషులు	10,27,808
మహిళలు	10,83,496
ఇతరులు	120
మొత్తం ఓటర్లు	21,11,424

బీఆర్ఎస్‌కు ఎమ్మెల్యేలే బలం..!

అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఏడు సెగ్మెంట్లకుగాను ఆరింటిని బీఆర్ఎస్సే కైవసం చేసుకుంది. ఓట్లపరంగా కూడా దానికే అత్యధికం వచ్చాయి. పైగా గెలుపొందిన ఎమ్మెల్యేలంతా హేమాహేమీలవడంతో పాటు స్థానికంగా పట్టున్న నేతలు. వీరిలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మినహా మిగతా ఐదుగురు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌ను అంటిపెట్టుకొని ఉండి పద్మారావు గెలుపు కోసం పనిచేస్తున్నారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యే అయిన పద్మారావుకు ఇతర నియోజకవర్గాల్లోనూ గట్టి పట్టుంది. 2019 ఎన్నికల సందర్భంగానూ ఈ లోక్‌సభ స్థానం పరిధిలో బీఆర్ఎస్‌కు ఆరుగురు ఎమ్మెల్యేలున్నారు. పైగా, రాష్ట్రంలో అధికారంలోనూ ఉంది. అయినా, ఈస్థానంలో ఓడింది. ఈసారి ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని పనిచేస్తున్నా.. సొంత పార్టీ ఎమ్మెల్యేలు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తారా? అనే అనుమానాలున్నాయి.

మోదీ గ్యారంటీతో బీజేపీ..

సికింద్రాబాద్ ఎంపీగా, కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కిషన్‌రెడ్డి మరోసారి బరిలోకి దిగారు. పార్టీలో పోటీ లేకపోవడంతో మొదటి జాబితాలోనే ఆయన పేరు ఖరారైంది. కానీ, ఎన్నికల్లో పోటీ తీవ్రంగా ఉండడం ఆయన ప్రతిష్ఠకు సవాలుగా మారింది 2019లో బీజేపీకి ఈ లోక్‌సభ స్థానంలో ఒక్క ఎమ్మెల్యే లేకపోయినా.. మోదీ హవాలో నెగ్గారు. ఈసారి కూడా మోదీ క్రేజ్‌తో గెలుస్తామనే ధీమాతో ఉన్నారు. కిషన్‌రెడ్డి కేంద్ర మంత్రిగా అభివృద్ధికి ఆశించిన మేర నిధులు తీసుకురాలేదనే అభిప్రాయాలున్నాయి. అయినప్పటికీ మోదీ గ్యారంటీతో వాటన్నింటినీ అధిగమిస్తామని బీజేపీ నేతలు అంటున్నారు. కిషన్‌రెడ్డికి మళ్లీ కేంద్ర మంత్రి పదవి దక్కడంతోపాటు కీలక బాధ్యతలు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఏ సెగ్మెంట్ ఎవరికి!?

బీఆర్ఎస్	ముషీరాబాద్, సికింద్రాబాద్, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, అంబర్‌పేట, సనత్‌నగర్
ఎంఐఎం	నాంపల్లి

అధికార పార్టీ కావడంతో నెగ్గుతామని కాంగ్రెస్..

కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్న దానం నాగేందర్.. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక అధికార పార్టీలో చేరిపోయారు. ఆయనకు వెంటనే ఎంపీ టికెట్ ఖరారు చేశారు. కాగా, సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో నాగేందర్‌కు నగరంలో విస్తృత పరిచయాలున్నాయి. పైగా, కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో ఆ చరిష్మా పని చేస్తుందని, ఆరు గ్యారంటీలతో పాటు లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలు తన విజయానికి దోహదపడుతాయనే అంచనాతో ఉన్నారు. లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో పదేళ్లుగా ఒక్క అసెంబ్లీ స్థానాన్ని కూడా కాంగ్రెస్ గెలవలేదు. దీంతో పార్టీ బలహీనంగా ఉందన్న అభిప్రాయాలున్నాయి. కానీ, మోదీ పాలనలో విఫలమైన అంశాలను ఏకరువు పెట్టి ఓటర్లను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది.



.. బజ్జీ ఓకే

ప్రచారంలో భాగంగా వరంగల్ నుంచి ఖమ్మం వెళుతున్న కేసీఆర్ మధ్యలో మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట స్టేజీ దగ్గర ఆగారు. పార్టీ నాయకులతో కలిసి ఓ చిరు హోటల్‌లో బజ్జీలు తిన్నారు. కాఫీ తాగారు.



కాంగ్రెస్ గాడిదగుడ్డు ప్రచారం

"పదేళ్లలో తెలంగాణకు బీజేపీ ఇచ్చింది.. గాడిద గుడ్డు!" అంటూ వినూత్న ప్రచారానికి కాంగ్రెస్ తెరలేపింది. రాష్ట్రానికి సంబంధించిన పలు డిమాండ్లతో కూడిన బ్యానర్‌ను గాంధీభవన్ ఎదుట ఏర్పాటు చేసి.. దాని ముందు పెద్ద గుడ్డు నమూనాను ఉంచింది. పాలమూరు ప్రాజెక్టుకు.. మేడారం జాతరకు జాతీయ హోదా, బడ్జెట్‌లో ఉత్తరాది రాష్ట్రాలతో సమాన వాటా, ఐఐఎం, ఐఐటీ, కృష్ణా జలాల్లో సరైన వాటా, బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వంటి డిమాండ్లను ఆ బ్యానర్‌లో పొందుపర్చింది.



కొండా క్లిక్ చేస్తే..

మంత్రి కొండా సురేఖ సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపాకలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ప్రచారంలోనే కెమెరా పట్టి ఫొటోలు తీశారు.

బరిలో 525 మంది!

హైదరాబాద్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో వివిధ పార్టీలకు చెందిన 525 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ సోమవారం ముగిసింది. దీంతో బరిలో నిలిచిన అభ్యర్థుల వివరాలను అధికారులు ప్రకటించారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఇతర ప్రధాన పార్టీలతో పాటు, ఇండిపెండెంట్ అభ్యర్థులు 893 మంది నామినేషన్లు వేయగా.. వాటి పరిశీలన అనంతరం 625 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం పొందాయి. కాగా, అందులో 100 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో మొత్తం 17 లోక్‌సభ స్థానాల్లో 525 మంది ఈ ఎన్నికల్లో పోటీ పడనున్నారు.

45 సికింద్రాబాద్‌లో అత్యధికం | 12 ఆదిలాబాద్‌లో అత్యల్పం

నియోజకవర్గాలవారీగా అభ్యర్థుల సంఖ్య

పెద్దపల్లి	42	మహబూబ్‌నగర్	31
కరీంనగర్	28	నాగర్‌కర్నూల్	19
నిజామాబాద్	29	నల్గొండ	22
జహీరాబాద్	19	భువనగిరి	39
మెదక్	44	వరంగల్	42
మల్కాజిగిరి	22	మహబూబాబాద్	23
హైదరాబాద్	30	ఖమ్మం	35
చేవెళ్ల	43		

మేడ్చల్ : మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్‌పై.. నామినేషన్ల తిరస్కరణకు గురైన 77 మంది స్వతంత్ర అభ్యర్థులు సీఈఓ వికాస్‌రాజ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. గౌతమ్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

సిటింగ్‌లు సగమే!

రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధిగా ఒక్కసారి ఎన్నికయ్యారంటే.. ఆ పదవిని వదులుకోవడానికి అస్సలు ఇష్టపడరు. ఎన్నికల్లో మళ్లీ తానే పోటీ చేయాలని, మరోసారి గెలిచి ఆ పదవిని చేపట్టాలని ఆరాటపడుతుంటారు. తాను ఎన్నికైన పార్టీ తరఫున తిరిగి పోటీ చేసేందుకు అవకాశం లభించకపోతే.. పార్టీ మారి అయినా పోటీ చేసేందుకు సిద్ధపడతారు. ఇలాంటి సిటింగ్‌లు కొందరికి ఇతర పార్టీలు పిలిచి మరీ పోటీ చేసే అవకాశం ఇస్తాయి. మరికొందరికి మాత్రం అలాంటి అవకాశమేదీ లభించక పోటీకి దూరం కావాల్సి వస్తుంది. ఇంకొందరు మాత్రం మరో పదవికి పోటీ చేయడం కోసం సిటింగ్ స్థానాన్ని వదులుకుంటారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లోనూ ఇలా.. దాదాపు సగం మంది సిటింగ్ ఎంపీలు పోటీకి దూరంగా ఉన్నారు. వీరిలో కొందరు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఎమ్మెల్యేలుగా గెలవగా, మరికొందరు సొంత పార్టీ నాయకత్వం టికెట్ ఇవ్వనివారు ఉన్నారు. ఇంకొందరు తమకు మళ్లీ టికెట్ రాదన్న విషయాన్ని గుర్తించి పార్టీ మారినా.. కొత్త పార్టీలోనూ అవకాశం దక్కక భంగపాటుకు గురైనవారూ ఉన్నారు. - ఆంధ్రజ్యోతి, న్యూస్ నెట్‌వర్క్

ఈసారి ఎన్నికలకు 8 మంది ఎంపీలు దూరం

ఎమ్మెల్యేలుగా గెలుపొంది కొందరు.. సొంత పార్టీలో టికెట్ దక్కక మరికొందరు.. పార్టీ మారినా భంగపాటుకు గురైన ఇంకొందరు

ఎనుముల రేవంత్‌రెడ్డి




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. సీఎం పదవి చేపట్టేదాకా మల్కాజిగిరి ఎంపీగా ఉన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్‌లో ఓటమిపాలయ్యాక.. ఆ వెంటనే 2019లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి ఎంపీగా గెలిచారు. అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి కొడంగల్‌లో ఎమ్మెల్యేగా గెలిచి ఏకంగా ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. ప్రస్తుతం మల్కాజిగిరి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పట్నం సునీతా మహేందర్‌రెడ్డిని బరిలోకి దించి.. ఆమె గెలుపు బాధ్యతను తన భుజాన వేసుకొని పనిచేస్తున్నారు.

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా మంత్రి పదవి చేపట్టేదాకా ఎంపీగా ఉన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఆయన నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గం నుంచి గెలుపొందారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్తమ్ హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచినా.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాకపోవడంతో పార్లమెంటుకు వెళ్లారు. అయితే ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి హుజూర్‌నగర్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి.. రాష్ట్ర మంత్రి అయ్యారు. తాను ప్రాతినిధ్యం వహించిన నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించేందుకు కృషి చేస్తున్నారు.

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కూడా మంత్రి పదవి చేపట్టేదాకా భువనగిరి లోక్‌సభ స్థానం నుంచి ఎంపీగా ఉన్నారు. నల్లగొండ శాసనసభ స్థానం నుంచి వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక 2018 అసెంబ్లీ ఎన్నికల్లో వెంకట్‌రెడ్డి అనూహ్య ఓటమి చవి చూశారు. అనంతరం 2019 పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి నుంచి పోటీ చేసి గెలిచారు. తిరిగి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ నుంచి మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయ్యారు. దీంతో ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి నుంచి బరిలోకి దిగిన చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం పనిచేస్తున్నారు.

పోతుగంటి రాములు



2019లో బీఆర్ఎస్ తరఫున నాగర్‌కర్నూల్ నుంచి ఎంపీగా గెలిచిన సీనియర్ రాజకీయ నేత పి.రాములు కూడా ఈసారి పోటీకి దూరమయ్యారు. స్థానిక బీఆర్ఎస్ నేతలతో పొసగకపోవడంతో పార్టీ వీడాలని ముందే నిర్ణయించుకున్న రాములు.. తాజా ఎన్నికలకు ముందు బీజేపీలో చేరారు. తన కుమారుడు భరత్ ప్రసాద్‌కు ఎంపీ టికెట్ ఇప్పించి.. పోటీకి దూరంగా ఉన్నారు.

కొత్త ప్రభాకర్‌రెడ్డి



మెదక్ నుంచి బీఆర్ఎస్ తరఫున ప్రభాకర్‌రెడ్డి వరుసగా రెండుసార్లు ఎంపీగా గెలిచారు. సిటింగ్ ఎంపీగా ఉంటూనే అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాక నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. దీంతో ఈ ఎన్నికల్లో మెదక్ నుంచి మాజీ ఐఏఎస్ వెంకట్రామారెడ్డిని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దించింది.

సోయం బాపురావు



గతంలో టీడీపీ, కాంగ్రెస్‌లో పనిచేసిన సోయం బాపురావు 2019 లోక్‌సభ ఎన్నికల ముందు బీజేపీలో చేరి.. ఆదిలాబాద్ పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసి గెలిచారు. అయితే సిటింగ్ ఎంపీగా ఉన్న బాపురావుకు ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో తిరిగి టికెట్ ఇచ్చేందుకు బీజేపీ నిరాకరించింది. ఆయన స్థానంలో గోడం నగేశ్‌కు బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దించింది. దీంతో బాపురావు సిటింగ్ ఎంపీగా ఉండి కూడా పోటీకి దూరం కావాల్సివచ్చింది.

వెంకటేశ్ నేత



2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమిపాలైన వెంకటేశ్ నేత.. అనంతరం బీఆర్ఎస్‌లో చేరి 2019 పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపల్లి నుంచి ఎంపీగా గెలిచారు. అయితే 2024 ఎన్నికల్లో బీఆర్ఎస్ అధిష్ఠానం తనకు టికెట్ ఇచ్చే యోచనలో లేదనే విషయాన్ని ముందుగానే గ్రహించి ఈ ఏడాది ఫిబ్రవరిలో తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. అయితే పెద్దపల్లి నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆయనకు అవకాశం ఇవ్వకుండా గడ్డం వంశీకృష్ణను బరిలోకి దించింది. దీంతో వెంకటేశ్ నేత సిటింగ్ ఎంపీ నుంచే మాజీ అయిపోయారు.

పసునూరి దయాకర్



పసునూరి దయాకర్‌దీ దాదాపుగా వెంకటేశ్ పరిస్థితే. వరంగల్ స్థానం నుంచి వరుసగా రెండుసార్లు బీఆర్ఎస్ తరఫున దయాకర్ ఎంపీగా గెలిచారు. ఈసారి టికెట్ దక్కే అవకాశం లేదన్న సమాచారంతో అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు కాంగ్రెస్‌లో చేరారు. కానీ, కాంగ్రెస్ మాత్రం సీనియర్ నేత కడియం శ్రీహరిని పార్టీలోకి రప్పించి ఆయన కుమార్తె కడియం కావ్యను అభ్యర్థిగా ఎంపిక చేసింది. దీంతో సిటింగ్ ఎంపీ దయాకర్‌కు పార్టీ మారినా నిరాశ తప్పలేదు.

ఓ హైదరాబాదీ.. ఓటేయి!



మహా నగరంలో 50% దాటలేకపోతున్న పోలింగ్

(ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ)

నగర వాసులంటే కాస్త చైతన్యవంతులు.. సమాజం పట్ల ఇంకాస్త అవగాహన ఉన్నవారు అనుకుంటాం..! విం..గతా విషయాల్లో ఎలా ఉన్నా.. విలువైన ఓటు హక్కు వినియోగంలో మాత్రం హైదరాబాద్ ప్రజలు చాలా వెనుకబడి ఉన్నారు. ఏ ఎన్నిక చూసినా మిగతా రాష్ట్రమంతా ఒక తీరు, రాజధాని ఒక తీరు అన్నట్లుగా ఉంటోంది పరిస్థితి. పోలింగ్ శాతం పెంపునకు లెట్స్ ఓట్ లాంటి స్వచ్ఛంద సంస్థలు వాకథాన్‌లు, రన్‌లతో అవగాహన కార్యక్రమాలు చేపట్టినా, కార్పొరేట్ కంపెనీలు ఆఫర్‌లు అందించినా ప్రజలు, ఉద్యోగులు మాత్రం పట్టనట్లే వ్యవహరిస్తున్నారు. రాజధాని చుట్టుపక్కల 24 అసెంబ్లీ స్థానాలుంటే కొన్ని నియోజకవర్గాల్లో మాత్రమే 50% ఓటింగ్ దాటుతోంది. సరాసరి మాత్రం 40 శాతం విం..చడం లేదు. గ్రేటర్ హైదరాబాద్‌లో దాదాపు 10 లక్షల మంది ఐటీ నిపుణులు ఉన్నారు. వీరిలో సగం మంది కూడా ఓటుహక్కును వినియోగించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. కాగా, ఈసారి పోలింగ్ మే 13 సోమవారం రావడం, శనివారం, ఆదివారం కూడా సెలవులు కావడంతో కొందరు ఎటైనా వెళ్దామని ప్రణాళిక చేసుకుంటుండడం గమనార్హం.

ఓటింగ్ డేను హాలీడేగా చూస్తున్నందునో.., ఓటీటీ డేగా భావిస్తున్నందునో.. పలు ఐటీ కంపెనీలు తమ ఉద్యోగులు ఓటు వేశాక పోలింగ్ బూత్ బయట సిరా మార్క్‌తో సెల్ఫీ తీసుకుని, ఆఫీసుకు వచ్చిన తర్వాత దానిని చూపితేనే సెలవుగా పరిగణిస్తామని స్పష్టం చేస్తున్నాయి. కాగా, తొలిసారి ఓటు వచ్చిన యువత హక్కును వినియోగించుకుంటే 19% రాయితీ అందిస్తామని ఎయిర్ ఇండియా ప్రకటించింది. శ్రీ సిమెంట్‌కు చెందిన బంగూర్ సిమెంట్.. ఓటు వేస్తామని తమ వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకున్నవారికి కేజీ సిమెంట్‌ను ఉచితంగా ఇస్తామంది. అసెంబ్లీ ఎన్నికల వేళ ఆఫర్లు ప్రకటించిన అమ్యూజ్‌మెంట్ పార్క్‌లు, రెస్టారెంట్లు ఈసారీ అదే ప్రయత్నం చేస్తున్నాయి.



సాహిత్యకారులపై దాడులు దుర్మార్గం

- దాడికి అరూరి రమేశ్, మందకృష్ణదే బాధ్యత
- ప్రొఫెసర్ కాత్యాయనీ విద్మహే

వడ్డెపల్లి, ఏప్రిల్ 29 : కవులు, సాహిత్యకారులపై దాడులు దుర్మార్గమని.. దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని కేయూ తెలుగు ప్రొఫెసర్, సాహిత్య విమర్శకురాలు కాత్యాయనీ విద్మహే డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ సెనెట్ హాల్‌లో ఆదివారం 'లౌకిక విలువలు సాహిత్యం' అనే అంశంపై జరిగిన సభపై ఏబీవీపీ కార్యకర్తలు దాడి చేసి బీభత్సం సృష్టించారు. దీనిని నిరసిస్తూ సోమవారం హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కవులు, కళాకారులు, సాహితీ వేత్తలు, ప్రజాసంఘాల నాయకులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కాత్యాయనీ విద్మహేతో పాటు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు. ఈ దాడికి వరంగల్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్, మాదిగలను మతోన్మాద బీజేపీకి తాకట్టు పెట్టిన మంద కృష్ణ తదితరులు బాధ్యత వహించాలని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో భావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తూ పాలన సాగిస్తున్న బీజేపీ, దాని అనుబంధ సంస్థల ఫాసిస్టు విధానాలను ప్రతీ ఒక్కరూ ఖండించాలని కోరారు. అంతకు ముందు హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో సాహిత్యకారులపై జరిగిన దాడులను కాత్యాయనీ విద్మహే, అనిశెట్టి రజిత ఖండించారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో కవులు, రచయితలు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులపై ఏబీవీపీ కార్యకర్తలు దాడులకు దిగడం భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడి చేయడమేనని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఈ దుశ్చర్యను సీపీఎం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కాంట్రాక్టు సిబ్బంది పదవీ విరమణ వయసు పెంపు

హైదరాబాద్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ బోర్డులోని కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పదవీవిరమణ వయసును 61 ఏళ్లకు పెంచుతూ విద్యా శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు ఆ సిబ్బంది పదవీవిరమణ వయసు 58 ఏళ్లుగా ఉంది. అయితే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీవిరమణ వయసును 61 ఏళ్లకు పెంచడంతో కొంతమంది కాంట్రాక్టు సిబ్బంది కోర్టుకు వెళ్లారు. దాంతో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పదవీవిరమణ వయసును కూడా 61 ఏళ్లకు పెంచుతూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అయితే ఈ నిర్ణయం కేవలం కోర్టుకు వెళ్లిన వారికే వర్తిస్తుందా లేక అందరికా అనే విషయంలో స్పష్టత రావాల్సి ఉంది.

మునిసిపాలిటీలకు రూ.155 కోట్ల నిధులు

- 15వ ఆర్థిక సంఘం నుంచి విడుదల

హైదరాబాద్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): పది లక్షలకన్నా తక్కువ జనాభా ఉన్న మునిసిపాలిటీలలో మౌలిక వసతుల కల్పన కోసం 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.155 కోట్లకుపైగా నిధులు విడుదలయ్యాయి. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి వాయిదా కింద రూ.94,38,38,000, రెండో వాయిదా కింద రూ.60,65,38,000 విడుదల చేశారు. ఈ నిధులను పురపాలశాఖ సంచాలకులు 10 లక్షలలోపు జనాభా ఉన్న మునిసిపాలిటీలకు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ నిధులతో పారిశుధ్యం, తాగునీరు, ఇతర మౌలిక వసతులకు ఆయా మునిసిపాలిటీలు ఖర్చు చేయనున్నాయి. కాగా, రాష్ట్రంలోని 142 మునిసిపాలిటీల్లో ఉన్న కుక్కల వాస్తవ లెక్కలు తేల్చాలని పురపాలక శాఖ సంచాలకులు దివ్యా దేవరాజన్ ఆదేశించారు. మునిసిపాలిటీల్లో వార్డుల వారీగా పక్కాగా వివరాలు సేకరించాలని, ఇందుకు అవసరమైతే ప్రత్యేక యాప్‌ను కూడా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

నేడు రిటైర్ కానున్న శ్రీధర్‌రావు దేశ్‌పాండే

- ఒక సీఈ, నలుగురు ఎస్ఈలు, ముగ్గురు ఈఈలు కూడా..

హైదరాబాద్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): నీటిపారుదలశాఖలో మంగళవారం కీలక అధికారులు పదవీ విరమణ చేయనున్నారు. మాజీ సీఎం కేసీఆర్‌కు ఓఎస్డీగా పనిచేసిన శ్రీధర్‌రావు దేశ్‌పాండేతో పాటు.. చీఫ్ ఇంజనీర్(సీఈ)గా పనిచేస్తున్న జి.శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఈలుగా పనిచేస్తున్న సి.శ్రీనివాస్, కె.ఎస్.ఆనంద్, సుశీల్‌కుమార్ దేశ్‌పాండే, ఎన్.రమేష్‌లతో పాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా పనిచేస్తున్న ఎ.సూర్యనారాయణరెడ్డి, ఎం.శ్రీనివాసరావు, ఎ.ఉదయ్‌కుమార్, బి.సంజీవరావు రిటైర్ కానున్న వారిలో ఉన్నారు. శ్రీధర్‌రావు దేశ్‌పాండే ప్రస్తుతం కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ(కాడా)లో ఎస్ఈగా పనిచేస్తున్నారు.

సీఎస్ ఫొటో డీపీగా పెట్టుకుని మోసాలు

- సైబర్ సెక్యూరిటీ బ్యూరోలో కేసు నమోదు

హైదరాబాద్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరగాళ్ల ఆగడాలు రోజురోజుకీ హద్దుమీరుతున్నాయి. మిలటరీ, పోలీస్ అధికారుల ఫొటోలు పెట్టుకుని ప్రజల్ని బురిడీ కొట్టించిన సైబర్ కేటుగాళ్లు ఇప్పుడు తెలంగాణ సీఎస్ శాంతి కుమారి ఫొటోను తమ మోసాలకు వాడుకుంటున్నారు. కొద్ది రోజులుగా సీఎస్ ఫొటో డిస్‌ప్లే పిక్చర్(డీపీ)గా పెట్టుకుని అధికారులు, సామాన్య ప్రజలకు ఫోన్లు చేస్తున్నారు. కొందరికి ఫోన్లు, మరికొందరికి మెసేజీలు పంపుతున్నారు. ఏకంగా సచివాలయ అధికారులకు ఫోన్ రావడంతో విషయం సీఎస్ వరకు వెళ్లింది. దీంతో సైబర్ మోసగాళ్ల పనే అని గుర్తించిన సీఎస్ శాంతికుమారి.. పోలీసులకు ఫిర్యాదు చేయాల్సిందిగాసిబ్బందిని ఆదేశించారు. కొద్ది రోజులుగా +977 984 4013103 నంబరుతో సైబర్ నేరగాళ్లు ఫోన్లు, మెసేజీలు చేస్తున్నట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు మేరకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రూ.కోటి కొట్టేసిన సైబర్ కేటుగాళ్లు

- నిమిషాల్లో పట్టేసిన సైబర్ క్రైం పోలీసులు

హైదరాబాద్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): సైబర్ కేటుగాళ్లు కొట్టేసిన కోటి రూపాయలను సైబర్ క్రైం పోలీసులు నిమిషాల్లోనే పట్టేశారు. నాచారంలో నివసించే హర్ష ఫోన్‌కు గత శనివారం ఉదయం ఆయన బ్యాంకు నుంచి మూడు మెసేజ్‌లు వెంటవెంటనే వచ్చాయి. ఒకసారి రూ.50 లక్షలు, మరోసారి రూ.50 లక్షలు, మూడోసారి రూ.10 వేలు తన బ్యాంకు ఖాతా నుంచి మరో ఖాతాకు బదిలీ అయినట్లు మెసేజ్‌ల్లో ఉంది. దీంతో వెంటనే ఆయన సైబర్ క్రైం హెల్ప్‌లైన్ నంబరు 1930కి ఫోన్ చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు హర్ష బ్యాంకు ఖాతా నుంచి సొమ్ము బదిలీ అయిన బ్యాంకు ఖాతాను గుర్తించి సదరు బ్యాంకర్ సహాయంతో ఖాతా ఫ్రీజ్ చేశారు. సైబర్ నేరాల్లో డబ్బులు పోయినట్లు గుర్తిస్తే వెంటనే ఫిర్యాదు చేయడం వల్ల తిరిగి రాబట్టే అవకాశం ఉంటుందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో చీఫ్ షీకా గోయల్ తెలిపారు.

నేడు రాష్ట్రానికి ప్రధాని మోదీ రాక

- ఆందోల్‌లో బహిరంగ సభ
- 1, 5 తేదీల్లో రాష్ట్రంలో షా ప్రచారం



హైదరాబాద్, సంగారెడ్డి, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం రాష్ట్రానికి రానున్నారు. పార్టీ జహీరాబాద్ అభ్యర్థి బీబీ పాటిల్, మెదక్ అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా ఆయన ప్రచారం చేయనున్నారు. మధ్యాహ్నం ఆందోల్ నియోజకవర్గంలోని అల్లాదుర్గ్ ఐబీ చౌరస్తా వద్ద జరగనున్న జహీరాబాద్-మెదక్ జనసభలో ముఖ్య అతిథిగా ప్రధాని పాల్గొంటారు. తిరిగి ప్రధాని మే 8న కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని వేములవాడలో పర్యటించనున్నారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామిని దర్శించుకుంటారు. అనంతరం పార్టీ కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్‌కు మద్దతుగా వేములవాడలోనే నిర్వహించే బహిరంగ సభలో మోదీ పాల్గొంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఇందుకు సంబంధించిన సమాచారం ప్రధానమంత్రి కార్యాలయం నుంచి రాష్ట్ర పార్టీకి అందింది. మరోవైపు కేంద్ర హోం మంత్రి అమిత్ షా మే 1వ తేదీన హైదరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి మాధవీ లతకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. గౌలిపురాలో నిర్వహించే రోడ్డు షోలో అమిత్ షా పాల్గొంటారు. తిరిగి 5వ తేదీన నిజామాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేయనున్నారు.

ఈ సారి తెలంగాణకు ఎక్కువ మంత్రి పదవులు: తమిళిసై

తెలంగాణ నుంచి ఎక్కువ మంది ఎంపీలకు కేంద్ర కేబినెట్‌లో పదవులు లభించే అవకాశం ఉందని మాజీ గవర్నర్ తమిళి సై సౌందర్‌రాజన్ తెలిపారు. రాష్ట్రం నుంచి మెజారిటీ స్థానాలు బీజేపీ గెలుచుకోబోతోందని ఆమె చెప్పారు. రాష్ట్ర గవర్నర్‌గా రాజీనామా చేసిన తర్వాత తమిళిసై తొలిసారిగా సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని సందర్శించారు. పార్టీ నాయకులు, సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రచారానికి రావడం, ఇక్కడి ప్రజలను కలుసుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో ప్రచారం చేస్తానని తెలిపారు. సౌత్ చెన్నైలో పోటీ హోరాహోరీగా ఉందని పేర్కొంటూ.. అయినా గెలిచి తీరుతానని ధీమా వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి ఎమర్జెన్సీ విధించింది ఎవరు? అని తమిళిసై కాంగ్రెస్‌పై మండిపడ్డారు. ఎమర్జెన్సీ సమయంలో తన తండ్రిని అరెస్టు చేశారని, అప్పుడు ఎంతో ఇబ్బంది పడ్డామని వివరించారు. అలాంటి పార్టీకి రాజ్యాంగం గురించి మాట్లాడే హక్కు లేదని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు తొలగించే ప్రసక్తే లేదని ఆమె స్పష్టం చేశారు.

కూటమి ప్రధాని అభ్యర్థి ఎవరు?

జైలులో కూటమి నేతలు సోరెన్, కేజ్రీవాల్.. వారికి అధికారమిస్తే అవినీతి పాలన

- తెలంగాణలో కాంగ్రెస్ అసమర్థ పాలన
- మేం గెలిస్తే ముస్లిం రిజర్వేషన్లు రద్దే
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా



నిజాంపేట్ రోడ్‌షోలో మాట్లాడుతున్న నడ్డా, చిత్రంలో కిషన్‌రెడ్డి, ఈటల

మహబూబాబాద్/కొత్తగూడెం, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): బీజేపీ ప్రధాని అభ్యర్థిగా మూడోసారి కూడా మోదీయే ఉంటారని, మరి ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థి ఎవరో చెప్పాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రశ్నించారు. ఇండియా కూటమిలోని ముఖ్యనేతలు సోరెన్, కేజ్రీవాల్‌తో పాటు కవిత, మనీశ్ సిసోడియా జైలులో ఉన్నారని.. అలాంటి పార్టీల కూటమి అధికారంలోకి వస్తే పాలన ఏవిధంగా ఉంటుందో అర్థం చేసుకోవాలని అన్నారు. మోదీ పాలనలో భారత్ ఖ్యాతి పెరిగిందని, దేశానికి ప్రపంచంలోనే మంచి గుర్తింపు లభించిందని తెలిపారు. సోమవారం మహబూబాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియం, కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో జరిగిన జన సభలతో పాటు హైదరాబాద్‌లోని నిజాంపేట్‌లో జరిగిన రోడ్ షోలో నడ్డా మాట్లాడారు. 60 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని రంగాల్లో కుంభకోణాలే వెలుగులోకి వచ్చాయని, కాంగ్రెస్ అంటేనే కుటుంబ పాలన అని నడ్డా విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ అసమర్థ పాలన సాగిస్తోందని ధ్వజమెత్తారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి రాజ్యమేలిందని అన్నారు. తాము ముస్లిం రిజర్వేషన్లను ఎత్తివేసి.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ ఇతర వర్గాలకు ఆ రిజర్వేషన్లను బదలాయిస్తామని తెలిపారు. తాము అన్ని రిజర్వేషన్లను రద్దుచేస్తామని కాంగ్రెస్ చేస్తున్న గోబెల్స్ ప్రచారాన్ని మానుకోవాలని చెప్పారు. మానుకోటలో రైల్వేస్టేషన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దామని, హైదరాబాద్ తరహాలో పాస్‌పోర్టు కేంద్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదేనని నడ్డా పేర్కొన్నారు. రామప్ప ఆలయానికి యునెస్కో గుర్తింపు తేవడంతో పాటు జాతీయ గిరిజన వర్సిటీని ములుగులో ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మానుకోటలో బీజేపీ అభ్యర్థిని గెలిపిస్తే మహబూబాబాద్ మునిసిపాలిటీని అమృత్ పథకంలో చేర్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఏకలవ్య రెసిడెన్షియల్, కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేస్తామని నడ్డా హామీ ఇచ్చారు.

ప్రచారం పక్కాగా చేయండి

లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని క్షేత్రస్థాయిలో పక్కాగా నిర్వహించాలని పార్టీ నాయకులకు నడ్డా పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి నడ్డా.. మల్కాజ్‌గిరి, సికిందరాబాద్, హైదరాబాద్ నాయకులతో హరిత ప్లాజాలో సమీక్ష నిర్వహించారు. మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలను ఇంటింటికీ తీసుకువెళ్లి కమల వికాసమే లక్ష్యంగా పనిచేయాలని నడ్డా పిలుపునిచ్చారు.

కమ్యూనిస్టుల తీరే వేరు

కమ్యూనిస్టు పార్టీలు కేరళలో కాంగ్రెస్‌తో కుస్తీ పడుతూ తెలంగాణలో స్నేహం చేస్తూ తమ సిద్ధాంతాలను గాలికి వదిలేశారని ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కులాలు, మతాలుగా ప్రజలను విభజించి రాజకీయ లబ్ధిపొందాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ చూస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి తీరు ఏరుదాటాక తెప్పతగలేసినట్లు ఉందన్నారు. కొందరు కాంగ్రెస్ నేతలు వారి కుటుంబసభ్యులకే ఎంపీ టికెట్లు ఇప్పించుకున్నారని విమర్శించారు.

ఢిల్లీకి వచ్చి ఏం పొడుస్తారు?

- మీ కూతురు చక్రం తిప్పింది చాలదా?
- కేసీఆర్ వ్యాఖ్యలపై కిషన్‌రెడ్డి ధ్వజం

కేంద్రంలో హంగ్ వస్తుందని, ఢిల్లీలో తామే చక్రం తిప్పుతామని కేసీఆర్ పగటి కలలు కంటున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఎమ్మెల్యేలను కాపాడుకోలేని మీరు.. ఢిల్లీ వచ్చి ఏం పొడుస్తారు? మీ కూతురు బీరు, బ్రాందీ చక్రం తిప్పింది చాలదా? అని విమర్శించారు. బీజేపీకి 150 సీట్లు మాత్రమే వస్తాయని ఫాంహౌస్‌లో ఆయనకు కల వచ్చినట్టుందని దుయ్యబట్టారు. బీజేపీ 400 సీట్లలో విజయం సాధించడం ఖాయమని, ఫాంహౌస్‌లో కూర్చొని కేసీఆర్ ఏం చక్రం తిప్పుతారో చూస్తామని అన్నారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా కేసీఆర్ మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాగా, మాజీ మంత్రి ఇ.పెద్దిరెడ్డి, పెద్దపల్లి సిట్టింగ్ ఎంపీ వెంకటేశ్ నేతతోపాటు పలువురు నాయకులు బీజేపీలో చేరారు.



రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్- బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు

- రిజర్వేషన్ల రద్దుపై దేవుడి ఎదుట ప్రమాణానికి సిద్ధమా: బండి సంజయ్

కరీంనగర్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ ఆరోపించారు. రిజర్వేషన్లపై సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలను ఆయన కొట్టిపారేశారు. ఈ మేరకు సోమవారం కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో సంజయ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రిజర్వేషన్ల రద్దుపై దేవుడి ఎదుట ప్రమాణానికి సిద్ధమా అని ప్రశ్నించారు. రాజ్యాంగానికి అనుగుణంగా బీజేపీ ప్రభుత్వం యథాతథంగా రిజర్వేషన్లను కొనసాగిస్తుందని, ఇదే విషయంపై ప్రమాణం చేసేందుకు తాము సిద్ధమని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రమాణం చేసే దమ్ము మీకుందా అని ప్రశ్నించారు. ఓడిపోతామనే భయంతోనే ఆ రెండు పార్టీలు కలిసి విష ప్రచారం చేస్తున్నాయన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన ఆరోపణలపైనా సంజయ్ తీవ్రంగా స్పందించారు. తాను అవినీతికి పాల్పడితే ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో బీఆర్ఎస్ భూస్థాపితం కావడానికి ప్రధాన కారణం కేటీఆరే అని, ప్రజలు ఛీకొట్టినా బీఆర్ఎస్ నేతలకు అహంకారం తగ్గడం లేదన్నారు. జూన్ 4 తర్వాత బీఆర్ఎస్ పార్టీని ప్రజలు పాతాళంలోకి తొక్కబోతున్నారని అన్నారు.

సచివాలయ ఉద్యోగులకు భూమి కేటాయింపును రద్దు చేయండి

- రూ.525 కోట్ల స్థలాన్ని 3 కోట్లకే ఇచ్చారు
- వారు పేదలు కాదు... సుప్రీంలో వాదనలు
- '155ఎకరాల'పై సర్కార్‌కు నోటీసులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని సచివాలయ ఉద్యోగుల మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి 155 ఎకరాల భూమిని కేటాయించడంపై సోమవారం సుప్రీంకోర్టులో వాదనలు జరిగాయి. న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ద్విసభ ధర్మాసనం విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వానికి, రంగారెడ్డి కలెక్టర్, కోపరేటివ్ హౌసింగ్ సొసైటీకి ధర్మాసనం నోటీసులు ఇచ్చింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం నెక్‌నాంపూర్‌లో 55 ఎకరాలు, శామీర్‌పేట మండలం జవహర్‌నగర్‌లో 100 ఎకరాలు మొత్తం 150 ఎకరాలను కేటాయిస్తూ 2010లో అనాటి ప్రభుత్వం జీవో 509, 510లను జారీ చేసింది. దీన్ని సవాల్ చేస్తూ మనెక్ ఓమిమ్ దేబర, మరొకరు తెలుత రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించగా.. కేటాయింపును సమర్థిస్తూ ఈ ఏడాది జనవరి 3న తీర్పు వచ్చింది. దీనిని సవాల్ చేస్తూ దేబర సుప్రీంకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది గంద్ర మోహన్ రావు, మోహిత్ రావు వాదనలు వినిపించారు. రూ.525కోట్ల విలువైన భూమిని, కేవలం రూ.3.10కోట్లకే కట్టబెట్టారని తెలిపారు. కేవలం రూ.2లక్షలకే ఎకరం చొప్పున ఇచ్చేశారని చెప్పారు. తక్కువ ధరకే భూములు కేటాయించడానికి ఉద్యోగులేమీ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (బీపీఎల్) పేదలేమీ కాదని చెప్పారు. వాదనలు విన్న ధర్మాసనం సర్కార్‌కు నోటీసులు జారీ చేసి తదుపరి విచారణను సెప్టెంబర్ మొదటి వారానికి వాయిదా వేసింది.

ఓయూ సెలవులపై దుమారం!

మే 1 నుంచి 31 వరకు వేసవి సెలవులు ఇస్తున్నట్లు చీఫ్ వార్డెన్ ఉత్తర్వులు

- ఏటా ఇలాగే నీటి, కరెంటు సమస్యను ప్రస్తావిస్తూ సెలవులిస్తామని వెల్లడి
- ఈ సారి సెలవులపై కేసీఆర్ విమర్శలు
- విద్యార్థులు వెళ్లాల్సిన అవసరం లేదు
- నిశ్చింతగా చదువుకోండి: భట్టి

హైదరాబాద్ సిటీ/హైదరాబాద్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీ వేసవి సెలవుల వ్యవహారం రాజకీయ దుమారం రేపింది. మే 1 నుంచి 31వ తేదీ వరకు వర్సిటీకి సెలవులు ప్రకటిస్తూ చీఫ్ వార్డెన్ ఉత్తర్వులు జారీ చేయడం వివాదానికి దారితీసింది. వర్సిటీకి గత కొన్నేళ్లుగా వేసవిలో సెలవులు ఇస్తున్నట్లుగానే.. ఈ ఏడాది కూడా సెలవులు ప్రకటిస్తున్నట్లు ఈ ఉత్తర్వుల్లో చీఫ్ వార్డెన్ పేర్కొన్నా.. వేసవిలో తలెత్తే నీటి సమస్య, కరెంటు కోతల అంశాన్ని ప్రస్తావించడం ఈ వివాదానికి కారణమైంది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఈ అంశంపై 'ఎక్స్'లో ప్రభుత్వంపై విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో విద్యుత్తు కోతలతోపాటు తాగునీటి ఎద్దడి ఎంత తీవ్రంగా ఉన్నాయో చెప్పడానికి ఇదే నిదర్శనమని వారు పేర్కొన్నారు. అయితే ప్రతి ఏటా వర్సిటీకి ఇలాగే వేసవి సెలవులు ఇస్తుంటామని, విద్యుత్తు, నీటి కొరత అంశాన్ని ప్రస్తావిస్తుంటామని చీఫ్ వార్డెన్ తెలిపారు. గత ఏడాది కూడా ఇలాగే ఉత్తర్వుల్లో పేర్కొన్నామని వెల్లడించారు. మరోవైపు ఓయూకు విద్యుత్తు సరఫరాలో ఎటువంటి కోతల్లేవని, తాగునీటి కొరత కూడా లేదని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ప్రకటించారు. నిరంతర విద్యుత్తు సరఫరా జరుగుతున్నట్లుగా డిజిటల్ మీటర్‌లో రీడింగ్ కూడా నమోదైందని తెలిపారు. తప్పుడు ప్రకటన చేసిన చీఫ్ వార్డెన్‌కు ఓయూ రిజిస్ట్రార్ ద్వారా షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు పేర్కొన్నారు. కాగా, పదేళ్లుగా వర్సిటీలో ఇలాంటి సమస్యలే ఉన్నా ఎన్నడూ స్పందించని కేసీఆర్, హరీశ్‌కు ఇప్పుడే కోతలు గుర్తుకొచ్చాయా?అంటూ విద్యార్థి సంఘాలు ప్రశ్నించాయి.

గతేడాది కూడా వేసవి సెలవులు..

ఉస్మానియా వర్సిటీకి గతేడాది కూడా మే 14వ నుంచి జూన్ 4 వరకు వేసవి సెలవులు ప్రకటించారు. ఆ సందర్భంలోనూ నీటి, కరెంటు కొరత సమస్యలతో సెలవులు ప్రకటిస్తున్నట్లు ఉస్మానియా వర్సిటీ నోటీసు నెం.752/సీడబ్ల్యూ/హెచ్అండ్ఎం/ఓయూ/2023తో జారీ చేసింది. ఆ సందర్భంలో విద్యార్థులు సైతం పోటీ పరీక్షల నేపథ్యంలో.. 'మాకు సెలవులు అవసరం లేదు. మెస్, హాస్టళ్లు మూసివేయొద్దు. మేం పోటీ పరీక్షలకు సిద్ధం కావాల్సి ఉంది.' ఓయూలో ఆందోళనలు నిర్వహించారు. అయినా.. అప్పట్లో బలవంతంగానే హాస్టల్స్, మెస్‌ను బంద్ చేశారు. విద్యార్థులు ఖాళీ చేయకపోవడంతో గతేడాది అన్నీ హాస్టల్స్‌కు కరెంటు సరఫరా నిలిపివేశారు. నీటి సరఫరా బంద్ చేశారు. విద్యార్థులను బలవంతంగా వర్సిటీ హాస్టల్స్ నుంచి ఖాళీ చేయించారు. పదేళ్లుగా ఉస్మానియా వర్సిటీలో ప్రతీ ఏడాది సాగుతున్న ప్రక్రియ ఇదీ. కానీ అప్పట్లో సీఎంగా ఉన్న కేసీఆర్, మంత్రి హరీష్‌రావులు స్పందించలేదని పలువురు విద్యార్థులు వాపోతున్నారు.

నీటి ఎద్దడి వాస్తవం: కేసీఆర్



ఓయూకు వేసవి సెలవులపై మాజీ సీఎం కేసీఆర్ స్పందిస్తూ, "రాష్ట్రంలో విద్యుత్తు, సాగు, తాగునీటి సరఫరాపై నాలుగు నెలలుగా సీఎం, డిప్యూటీ సీఎంలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఉస్మానియా వర్సిటీ చీఫ్ వార్డెన్ నోటీసుతో వారి వాదనలన్నీ పటాపంచలయ్యాయి. తెలంగాణలో విద్యుత్ కోతలతో పాటు సాగు, తాగునీటి ఎద్దడి ఉన్నమాట వాస్తవం' అంటూ ఎక్స్‌లో రాసుకొచ్చారు. కేసీఆర్ పోస్టును రీట్వీట్ చేసిన హరీశ్‌రావు కూడా 'వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయానికి కాంగ్రెస్ పాలనలో కరెంటు కొరత, నీళ్ల కొరత ఉందని విద్యార్థులను హాస్టళ్ల నుంచి ఖాళీ చేయించిన చరిత్ర గతంలో ఎన్నడూ లేదు. రాష్ట్రంలో కరెంట్ కోతలు, తాగు నీటి కొరత తీవ్రత ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి ఇంత కంటే పెద్ద సాక్ష్యం ఏముంటుంది? రాష్ట్రంలో కరెంటు కోతలే లేవని దబాయిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే ఇలాంటి సంకుచిత చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం' అంటూ ఎక్స్‌లో హరీశ్‌రావు రాసుకొచ్చారు.

గతేడాది కూడా ఇదేవిధమైన ఉత్తర్వులు : ఓయూ చీఫ్ వార్డెన్

ఓయూ సెలవుల రగడపై 'ఆంధ్రజ్యోతి' వర్సిటీ వీసీ రవీందర్‌కు ఫోన్‌లో ప్రయత్నించగా స్పందించలేదు. చీఫ్ వార్డెన్ శ్రీనివాస్‌రావు నోటీసుపై స్పందించారు. 'అన్ని వర్సిటీలు వేసవి సెలవులిస్తాయి. అందులో భాగంగానే నెల రోజులు సెలవులిచ్చాం. సెలవులు ప్రకటించే సందర్భంలో విద్యుత్తు, నీటి కొరత ఉందన్నట్లుగా నోటీసులో ప్రస్తావిస్తాం. అదే అంశాన్ని తాజా నోటీసులో పేర్కొన్నాం. గతేడాది కూడా ఇదేవిధమైన ఉత్తర్వులిచ్చాం' అని తెలిపారు. అయితే, అధికారుల నిర్వాకంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతోందని ఏబీవీపీ యూనివర్సిటీస్ కన్వీనర్ జీవన్ అన్నారు. కాగా, ఏటా వేసవి సెలవుల పేరుతో విద్యార్థులను ఖాళీ చేయిస్తారని ఎస్ఎఫ్ఐ ఓయూ కార్యదర్శి రవినాయక్ తెలిపారు. ఆ పరిస్థితి లేకుండా స్వేచ్ఛగా చదువుకునే అవకాశం కల్పించాలని కోరారు. ఇప్పుడు స్పందించిన కేసీఆర్, హరీశ్‌రావు గతంలో విద్యార్థులను బలవంతంగా ఖాళీ చేయించిన సంగతి మరిచిపోయారా? అని ప్రశ్నించారు.

విద్యుత్తు, తాగునీటి కొరత లేదు: భట్టి



ఉస్మానియా వర్సిటీ విద్యార్థులు హాస్టళ్లను ఖాళీ చేయాల్సిన అవసరం లేదని, వర్సిటీలో విద్యుత్, తాగునీటి కొరత లేదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. ఉద్దేశపూర్వకంగా చీఫ్ వార్డెన్ తప్పుడు ప్రకటన చేశారని పేర్కొన్నారు. ఈ అంశంపై తాము విచారణకు ఆదేశించామని, విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని ప్రాథమిక నివేదికలో తేలిందని స్పష్టం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ నుంచి రెండు ప్రత్యేక 11 కేవీ ఫీడర్ల ద్వారా నిరంతర విద్యుత్ వర్సిటీకి సరఫరా అవుతుందని, ఈ విషయం డిజిటల్ మీటర్ రీడింగ్‌లో కూడా స్పష్టమైందని అధికారులు నివేదికలో గుర్తు చేశారని తెలిపారు. వాస్తవాలు ధ్రువీకరించుకోకుండా తప్పుడు ప్రకటన చేసిన చీఫ్ వార్డెన్‌కు షోకాజ్ నోటీసు జారీ చేసినట్టు తెలిపారు. ఇక వర్సిటీలో చదువుకునే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని, వారు ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, నిశ్చింతగా చదువుకోవచ్చని అన్నారు. గత ప్రభుత్వం అలవాటు మాదిరిగానే ఈ ఏడాది అధికారులు ప్రకటన చేసినట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. గత ఏడాది జారీ చేసిన ప్రకటన తమ వద్ద ఉందన్నారు. మరోవైపు వాటర్ బోర్డు కూడా ఈ అంశంపై స్పందించింది. వాటర్‌బోర్డు ఉన్నతాధికారులు సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్‌తో కలిసి యూనివర్సిటీని సందర్శించారు. ఒప్పందం కంటే ఎక్కువే నీరు సరఫరా చేస్తున్నట్లు నిర్ధారించారు. అవసరమైతే ఓయూ అధికారుల అభ్యర్థన మేరకు మరింత నీరు సరఫరా చేసేందుకు వాటర్‌బోర్డు సిద్ధంగా ఉందన్నారు. వాటర్‌బోర్డు ఎండీ సుదర్శన్ రెడ్డి.. ఓయూ వీసీ రవీందర్‌తో ఫోన్‌లో మాట్లాడి ఆరా తీశారు. దీంతో వివాదానికి కారణమైన వార్డెన్‌పై వీసీ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

వడదెబ్బకు ఒక్కరోజే 11 మంది మృతి

(మొదటి పేజీ తరువాయి)

మృతి చెందారు. వీరిలో వికారాబాద్ జిల్లాకు చెందిన గుర్తు తెలియని ముగ్గురు యాచకులు కూడా ఉన్నారు. వరంగల్ జిల్లా ఏటూరునాగారం మండలం భూటారంలో అంగన్వాడీ టీచర్ రామగిరి ప్రేమలీల (70), మహబూబాబాద్ జిల్లా కేంద్రం శివారు సాలార్ తండాలో హమాలీ కూలీ భూక్యా మల్సూర్ (45), అదే జిల్లా డోర్నకల్ మండలం అమ్మపాలేనికి చెందిన కూలీ వేముల ఉప్పలయ్య (46), వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపూర్‌కు చెందిన దివ్యాంగుడు బాలరాజు (30) ఎండలకు అస్వస్థత చెంది మృతి చెందారు. అలాగే నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలం అజ్మాపురంలో కౌశిక్ (12), అదే జిల్లా తిప్పర్తి మండలం రామలింగాలగూడెంలో రైతు బిక్షమయ్య (70), ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలం ఎల్కపల్లిలో రవి (22), మంచిర్యాల జిల్లా భీమిని మండలం చిన్నగుడిపేటలో పంబాల నాగయ్య (74), వికారాబాద్ జిల్లా తాండూరు బస్టాండ్ సమీపంలో ఓ యాచకురాలు, శాంతమాల్ చౌరస్తాలో మరో యాచకుడు, యాలాల మండలం తిమ్మాయిపల్లి గేటు సమీపంలో ఇంకో యాచకుడు కూడా వడదెబ్బతో ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో సోమవారం 45 డిగ్రీలపైనే ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. నల్లగొండ జిల్లా మాటూరులో అత్యధికంగా 45.5 డిగ్రీలు నమోదైంది. ఇక ములుగు జిల్లా మంగపేటలో 45.3, భూపాలపల్లి జిల్లా రేగొండలో 45.2, నల్లగొండ జిల్లా తిమ్మాపూర్, వనపర్తి జిల్లా పాన్‌గల్‌లో 45.1, నల్లగొండ జిల్లా మాడుగులపల్లిలో 45, నిడమానూరు, గద్వాల జిల్లా నటర్లా, ఖమ్మం జిల్లా నాగులవంచలో 44.9, ములుగు జిల్లా మల్లూరు, నిజామాబాద్ జిల్లా జకోరలో 44.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు వడగాలుల తీవ్రత కొనసాగుతుందని.. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. 8 జిల్లాల పరిధిలో వడగాలుల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశముందని తెలిపింది. మంగళ, బుధవారాల్లో అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అన్ని చోట్లా 41-46 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వెల్లడించింది.

Printed and Published by **Koganti Venkata Seshagiri Rao** on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda press, Sy no.1054, Madikonda Village, Hanamkonda (Mdl), Warangal (Dist.), Editor: **K. Srinivas.** Ph. No. (0870) 2100480/84,
RNI No:APTEL/2003/9741, **Managing Director : Vemuri Radha Krishna** Founder: K.L.N.Prasad.

ధీరూభాయ్ అంబానీ ఇన్‌స్టిట్యూట్‌లో

డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ

ఆంధ్రజ్యోతి
దిక్సూచి
హైదరాబాద్ ● మంగళవారం 30 ఏప్రిల్ 2024
diksuchi@andhrajyothy.com

గుజరాత్‌లోని ధీరూభాయ్ అంబానీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ(డీఏ-ఐఐసీటీ)- ఇంజనీరింగ్ డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ ప్రోగ్రాములలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ప్రోగ్రామ్‌ని అనుసరించి విడివిడిగా ఎంట్రెన్స్ ఎగ్జామ్‌లు, ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులకు ప్రవేశాలు కల్పిస్తారు.



డిగ్రీ ప్రోగ్రామ్‌లు

బీటెక్, బీటెక్(ఆనర్స్) ప్రోగ్రాములు ఉన్నాయి. ఆలిండియా కేటగిరీలో మొత్తం 225 సీట్లు ఉన్నాయి. ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ(ఐసీటీ)లో 131, ఆనర్స్(ఐసీటీ)లో 47, మేథమెటిక్స్ అండ్ కంప్యూటింగ్‌లో 26, ఎలక్ట్రానిక్స్ అండ్ వీఎల్ఎస్ఐ డిజైన్‌లో 21 సీట్లు ఉన్నాయి. ఒక్కో కోర్సు వ్యవధి నాలుగేళ్లు. మొదటి అయిదు సెమిస్టర్లలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, హ్యూమానిటీస్, మేథమెటిక్స్, బేసిక్ సైన్సెస్ సంబంధిత కోర్సులు ఉంటాయి. అయిదు నుంచి ఎనిమిది సెమిస్టర్లలో ఎలక్టివ్ కోర్సులు, ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్ట్ వర్క్‌లు ఉంటాయి. డిగ్రీ, ఆనర్స్ ప్రోగ్రాములకు కోర్ ఫౌండేషనల్ కోర్సులు ఒకేవిధంగా ఉంటాయి. ఆనర్స్ ప్రోగ్రామ్‌కి మాత్రం నాలుగో సెమిస్టర్‌లో అయిదు కోర్సులను అదనంగా ఎంచుకోవాల్సి ఉంటుంది. అభ్యర్థులను జేఈఈ మెయిన్ 2024 ర్యాంక్ ఆధారంగా ఎంపిక చేస్తారు.

ఎమ్మెస్సీ

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ స్పెషలైజేషన్‌లో 120 సీట్లు, డేటా సైన్స్‌లో 60 సీట్లు, అగ్రికల్చర్ అనలిటిక్స్‌లో 30 సీట్లు ఉన్నాయి. కోర్సు వ్యవధి రెండేళ్లు. ఇందులో నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. మొదటి మూడు సెమిస్టర్లలో కోర్సు వర్క్‌లు, చివరి సెమిస్టర్‌లో ప్రాజెక్ట్ వర్క్ పూర్తిచేయాల్సి ఉంటుంది.

ఎంపిక: దేశవ్యాప్తంగా నిర్వహించే కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. పరీక్ష సమయం 90 నిమిషాలు. ఐటీ విభాగానికి నిర్వహించే పరీక్షలో ఇంటర్ స్థాయిలో మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు అడుగుతారు. మొత్తం 60 ప్రశ్నలకు సమాధానాలు గుర్తించాలి. మేథమెటిక్స్‌కు 30%, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ అండ్ లాజికల్ రీజనింగ్‌కు 20%, సీ ప్రోగ్రామింగ్‌కు 30%, ఇంగ్లీష్ కాంప్రహెన్షన్‌కు 20% వెయిటేజీ ఇస్తారు. డేటా సైన్స్ విభాగానికి నిర్వహించే పరీక్షలో మేథమెటిక్స్, స్టాటిస్టిక్స్, బేసిక్ కంప్యూటర్ సైన్స్(ప్రోగ్రామింగ్), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ సంబంధిత ప్రశ్నలు అడుగుతారు. అగ్రికల్చర్ అనలిటిక్స్ విభాగానికి నిర్వహించే పరీక్షలో మేథమెటిక్స్, సైన్స్, లాజికల్ రీజనింగ్ అంశాల నుంచి ఒక్కోదానిలో 15 చొప్పున మొత్తం 45 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు.

ఎం డిజైన్: స్పెషలైజేషన్ 'విజువల్ కమ్యూనికేషన్ డిజైన్ అండ్ ఇంటరాక్షన్ డిజైన్'. ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. ఇందులో నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. ప్రోగ్రామ్‌లో భాగంగా గ్రాఫిక్ డిజైన్, ఇంటర్ఫేస్ డిజైన్, ఫిల్మ్ మేకింగ్, యానిమేషన్, ఫొటోగ్రఫీ, డిజైన్ రీసెర్చ్ తదితర అంశాలు బోధిస్తారు. మొత్తం సీట్లు 20.

ఎంపిక: అభ్యర్థులను సీడ్ వ్యాలిడ్ స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. సీడ్ స్కోరు లేనివారు సంస్థ నిర్వహించే డిజైన్ ఆప్టిట్యూడ్ టెస్టు రాయాల్సి ఉంటుంది. డీఏటీ ఎగ్జామ్‌లో మూడు పార్ట్‌లు ఉంటాయి. ఒక్కోదానికి 20 మార్కులు కేటాయించారు. మొదటి పార్ట్‌లో డ్రాయింగ్ స్కిల్స్, విజువలైజేషన్ అంశాలపై టెస్ట్ ఉంటుంది. రెండోదానిలో డిజైన్ ఐడియమ్స్, విజువల్ ఆర్ట్స్, సోషల్ అండ్ కల్చరల్ అంశాలపై అవగాహనను పరీక్షిస్తారు. మూడో పార్ట్‌లో కమ్యూనికేషన్ డిజైన్ సంబంధిత ప్రశ్నలు అడుగుతారు. డీఏటీ స్కోర్‌కి 60 శాతం, ఇంటర్వ్యూకి 40 శాతం వెయిటేజీ ఇస్తూ అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

ఎంటెక్(ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ): కోర్సు వ్యవధి రెండేళ్లు. ఈ ప్రోగ్రాములో మొత్తం 56 సీట్లు ఉన్నాయి. గేట్ అభ్యర్థులకు 42, నాన్ గేట్ అభ్యర్థులకు 14 సీట్లు కేటాయించారు. స్పెషలైజేషన్ల వారీగా మెషిన్ లెర్నింగ్‌లో 21 సీట్లు, సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్‌లో 17 సీట్లు, వీఎల్ఎస్ఐ అండ్ ఎంబెడెడ్ సిస్టమ్స్‌లో 11 సీట్లు, వైర్‌లెస్ కమ్యూనికేషన్ అండ్ సిగ్నల్ ప్రాసెసింగ్‌లో 7 సీట్లు ఉన్నాయి.

ఎంపిక: గేట్ స్కోర్ ఉన్న అభ్యర్థులకు ఇంటర్వ్యూ ద్వారా నాన్ గేట్ అభ్యర్థులకు ఎంట్రెన్స్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు. ఎంట్రెన్స్ టెస్ట్‌లో గేట్(ఈసీ/సీఎస్) సిలబస్ ఆధారంగా మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. పరీక్ష సమయం గంటన్నర.

పీహెచ్‌డీ

రెగ్యులర్, పార్ట్‌టైమ్ విధానాలు ఉన్నాయి. అభ్యర్థుల అర్హతలను అనుసరించి ఫైనాన్షియల్ అసిస్టెన్స్, రీసెర్చ్ ఫెలోషిప్, డీఏ-ఐఐసీటీ ఫెలోషిప్ సౌకర్యాలు కల్పిస్తారు.

స్పెషలైజేషన్‌లు: ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ, మేథమెటిక్స్ అండ్ ఫిజికల్ సైన్సెస్, హ్యూమానిటీస్, ఆర్ట్స్, సోషల్ సైన్సెస్, డిజైన్

అర్హత: సంబంధిత విభాగాల్లో ప్రథమ శ్రేణి మార్కులతో ఎంఈ/ఎంటెక్/ఎంసీఏ/ఎమ్మెస్సీ/ఎంఫిల్ పూర్తిచేసి ఉండాలి. నెట్ జేఆర్ఎఫ్/డీఎస్‌టీ ఇన్‌స్పైర్ అర్హత పొంది ఉండాలి.

ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ), ఇంటర్వ్యూ ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు. సీబీటీలో స్పెషలైజేషన్‌కు నిర్దేశించిన ప్రకారం సబ్జెక్ట్ పేపర్లు రాయాల్సి ఉంటుంది. గేట్ వ్యాలిడ్ స్కోర్/నెట్ అర్హత ఉన్నవారికి; ఐఐటీ/ఐఐఎస్సీ/ఐఐఐటీ/డీఏ-ఐఐసీటీ నుంచి ఎంటెక్/ఎంఎస్ రీసెర్చ్ పూర్తిచేసినవారికి; డీఎస్‌టీ ఇన్‌స్పైర్/ఎన్‌బీహెచ్ఎం/జెస్ట్/పీఎంఆర్ఎఫ్/విశ్వేశ్వరాయ/యూజీసీ/సీఎస్ఐఆర్ ఫెలోషిప్ అర్హత ఉన్నవారికి; స్పాన్సర్డ్/ఎక్స్‌టర్నల్ కేటగిరీ అభ్యర్థులకు ఎంట్రెన్స్ టెస్ట్ నుంచి మినహాయింపు వర్తిస్తుంది.

ముఖ్య సమాచారం

- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** డిగ్రీ ప్రోగ్రామ్‌లకు జూన్ 17; పీజీ, పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లకు మే 20
- **పీజీ, పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లకు ఎంట్రెన్స్ టెస్ట్ తేదీ:** జూన్ 16
- **ఎం డిజైన్, ఎమ్మెస్సీ అగ్రికల్చర్ అనలిటిక్స్ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు:** జూన్ 24, 25
- **పీహెచ్‌డీ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు:** జూన్ 26, 27
- **డాక్యుమెంట్స్ వెరిఫికేషన్:** పీజీ, పీహెచ్‌డీ అభ్యర్థులకు జూలై 15న; డిగ్రీ అభ్యర్థులకు జూలై 22న
- **వెబ్‌సైట్:** www.daiict.ac.in/admissions

లిటిల్స్




ప్రజల తెలివి!

అక్బర్ రాజ్యంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారు. ఆయన దగ్గర ఉండే సలహాదారులు, మంత్రులూ కూడా గొప్పవారు. ఇక బీర్బల్ హాస్యచతుర్యత, సమస్యను పరిష్కరించే విధానం అద్భుతం. తన ప్రజలు బావున్నారని ఎప్పుడూ చెప్పేవాడు. అలా ఎప్పుడూ తనకు తాను చెప్పుకుండేవాడు. ఒక రోజు అక్బర్, బీర్బల్ ఇద్దరూ గడ్డిమీద నడుస్తున్నారు. అప్రయత్నంగా 'ఈ ప్రజలెంత మంచి వాళ్లు. నా రాజ్యంలో ఎలాంటి ఇబ్బంది లేదు' కదా అన్నాడు. వెంటనే బీర్బల్ ఇలా అన్నాడు.. 'రాజావారు మీ రాజ్యంలో అందరూ సుభిక్షంగా ఉన్నారు. అయితే మీరు అనుకున్నంత మంచివాళ్లు ప్రజలు కారు' అన్నారు. ఈ మాటతో నేను నీ మాటలతో ఏకీభవించలేను., ఏకీభవించను కూడా అన్నారు. బీర్బల్ నవ్వి ఊరుకున్నాడు. నేను ఓ విషయం చెప్పాలి. 'జనాలను చూస్తేనే కదా.. వారు ఎలా ఉండేది తెలిసేది' అన్నాడు.


ఒక రోజు అక్బర్‌తో రహస్యంగా మాట్లాడాడు బీర్బల్. అక్బర్, బీర్బల్‌తో పాటు సైన్యం ఓ పెద్ద గ్రామానికి వెళ్లింది. అక్కడ ఉండే దారులు, మురికి నీళ్ల పోవటానికి కాలువలు లేవని గుర్తించారు. పేదవారు తమ ఇంటి ముందు స్థలం రహదారి పనుల నిమిత్తం పోయినా.. భయపడాల్సిన పనిలేదని రాజుగారు సెలవిచ్చారు. అధికారులు ఆ తర్వాత రోజువెళ్లి ఆ పనుల గురించి ఆరా తీశారు. పని తెలిసిన వాళ్లు వచ్చారు. రహదారికి ఎంత పోతుంది.. ఇంటి స్థలం ఎంత ప్రభుత్వం పాలవుతుందని చెప్పారు. ఆ తర్వాతనే నష్టపరిహారం కట్టించారు. కూలీలు ఆ తర్వాత వచ్చి పనులు సాగించారు. 'మా ఇల్లు చాలా పెద్దది. మా ఇంటి ముందు స్థలం పోయింది. మా చేను చిన్నదయిపోయింది' లాంటి మాటలు మాట్లాడుతూ జనం రాజుగారి దగ్గరకు వచ్చారు. 'ఆ పనులు చేశారు. మంచిదే. మా జాగా ధర ఎక్కువ. అయితే తమరు తక్కువ డబ్బులు ఇచ్చారు' అంటూ మొరపెట్టుకున్నారు. వెంటనే 'నష్టపరిహారం పెంచండి మహాప్రభూ' అంటూ వేడుకున్నారు. 'పేదవాళ్లు కదా.. అందునా నా దేశ ప్రజలు.. మీరు ఇలా అడగకూడదు. మీకు హక్కు ఉందంటూ అక్బర్ హుకుం జారీ చేశారు అధికారులకు. వాళ్లు వచ్చి పేదలను సంతోషపరిచేట్లు డబ్బు ఎక్కువనే ముట్టచెప్పారు.

ఆ తర్వాత బీర్బల్ మరో ప్రణాళిక వేశారు. దాన్ని రాజుగారు చెప్పారు. ఈ సారి అక్బర్ అక్కడకు వెళ్లలేదు. అదే గ్రామంలో 'భూమి పన్నులు పెంచుతున్నాం. ఇంతకుముందు కంటే ఎక్కువ సవరిస్తాం' అని దండోరా వేయించారు. జనాలు ఒకటే గుంపు. అందరూ సన్నద్ధంగా ఉండాల్సిందే. రాజుగారి మాట కదా! అంటూ గర్వంగా పొంగిపోయాడు అక్బర్. ఆ మరుసటి రోజు రాజ్యంలోకి విపరీతంగా జనాలు వచ్చారు. అయ్యా.. మాకు ఏమీ లేదని వచ్చారు. 'ఒకప్పుడు డబ్బులకోసం ఆస్తి ఎక్కువ ఉందని చూపించిన వాళ్లే ఇలా మాకు ఆస్తి తక్కువ ఉంది అని' చెప్పటం హాస్యంగా అనిపించింది అక్బర్‌కు. వామ్మో ఈ జనాలు తెలివైనవాళ్లే అనుకున్నారు. అప్పుడు అర్థం అయింది అక్బర్‌కు. 'కేవలం జనాలు రాజుగారి మాటలు వింటారు. ఎవరూ కట్టుబడి పని చేయరు. ఎవరు ఏమి చేయాలనుకుంటే అదే చేస్తారు. మనం ఎవరినీ మార్చలేం. ప్రజలేమీ అమాయకులు కాదు' అంటూ బీర్బల్‌కే చెప్పారు అక్బర్. 'నేను చెబితే విన్నారా? జహాపనా. విషయం తెలుసుకున్నారు సంతోషం' అన్నారు. అక్బర్‌కు తెలివి వచ్చింది.


ఎన్ని కేకులు ఉన్నాయి?




దారి కనుక్కోండి



సరైన నీడ ఏది?



10 తేడాలు గుర్తించండి



డైలీ సుడోకు - 294

		8			6	2		
6				4				5
7				2			6	
					7		5	
2	5						8	7
	7		1					
	9			3				4
1				7				8
		2	4			6		

సుడోకు - 293 సమాధానం

2	4	9	5	6	3	1	8	7
8	6	7	1	2	4	5	9	3
3	5	1	7	9	8	2	4	6
5	8	2	9	3	7	4	6	1
9	3	6	4	1	5	7	2	8
7	1	4	6	8	2	3	5	9
1	2	8	3	4	9	6	7	5
6	9	5	2	7	1	8	3	4
4	7	3	8	5	6	9	1	2

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.

ఓయూలో డిప్లొమా

ఉస్మానియా యూనివర్సిటీ(ఓయూ) ఆధ్వర్యంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్‌కు చెందిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫ్రెంచ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ జర్మన్- ఫ్రెంచ్, జర్మన్ భాషల్లో జూనియర్/సీనియర్/అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సులను అందిస్తున్నాయి. జూనియర్/సీనియర్ డిప్లొమా ప్రోగ్రామ్‌ల వ్యవధి నాలుగు నెలలు. అడ్వాన్స్‌డ్ డిప్లొమా వ్యవధి ఏడాది.



అర్హత వివరాలు: జూనియర్ డిప్లొమా ప్రోగ్రామ్‌నకు ఇంటర్/తత్సమాన కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. సీనియర్ డిప్లొమాకు కనీసం 50 శాతం మార్కులతో జూనియర్ డిప్లొమా పూర్తి చేసి ఉండాలి. డిగ్రీ స్థాయిలో ఫ్రెంచ్/జర్మన్ సెకండ్ లాంగ్వేజ్‌గా చదవి కనీసం 50 శాతం మార్కులు సాధించినవారు కూడా అర్హులే. లేదంటే వర్సిటీ నిర్వహించే స్పెషల్ ఎంట్రెన్స్ టెస్ట్ రాయాల్సి ఉంటుంది. అడ్వాన్స్‌డ్ డిప్లొమాకు కనీసం 50 శాతం మార్కులతో సీనియర్ డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి. లేదా ఓయూ నిర్వహించే ఎంట్రెన్స్ టెస్ట్ రాయాల్సి ఉంటుంది.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు సబ్మిషన్‌కు చివరి తేదీ:** జూలై 6
- **తరగతులు ప్రారంభం:** జూలై 8 నుంచి(ఉదయం ఏడు గంటల నుంచి తొమ్మిది గంటల వరకు తరగతులు నిర్వహిస్తారు)
- **వెబ్‌సైట్:** www.osmania.ac.in

మద్రాస్ ఐఐటీలో 'వాటర్ సెక్యూరిటీ' పై పీజీ

మద్రాస్ ఐఐటీ - జర్మనీకి చెందిన రెండు యూనివర్సిటీలతో కలిసి 'వాటర్ సెక్యూరిటీ అండ్ గ్లోబల్ చేంజ్‌'పై మాస్టర్స్ ప్రోగ్రామ్‌ను అందిస్తోంది. ఆర్‌డబ్ల్యూటీహెచ్, ఆచెన్; టీయూ డ్రెసడెన్‌తో కలిసి ఆఫర్ చేస్తోంది. మూడు యూనివర్సిటీల మధ్య మొబిలిటీకి కూడా అవకాశం ఉంది. అంటే ఐఐటీ మద్రాస్‌లో ఒక అకడమిక్ ఇయర్ చదివిన తరవాత ఆ రెండు వర్సిటీల్లో చెరొక సెమిస్టర్ చేయవచ్చు. అలా మూడు వర్సిటీల్లో చదువుకునే అవకాశం ఉంది. సంబంధిత ప్రభుత్వ ఏజెన్సీలు, కంపెనీలు, ఎన్జీవోలతో కలిసి ఇంటర్న్‌షిప్‌లు, మాస్టర్ థీసిస్ చేసే అవకాశం ఉంటుంది. అంతర్జాతీయ, జాతీయ అవసరాలను తీర్చే విధంగా ఈ కోర్సును తీర్చిదిద్దారు. అలాగే విద్యార్థులు ఎంచుకునేందుకు స్పెషలైజేషన్స్ కూడా ఈ కోర్సులో ఉన్నాయి. మొత్తమ్మీద దీన్ని ఇంటర్నేషనల్ ఇంటర్‌డిసిప్లినరీ కోర్సుగా అందిస్తున్నారు. మొదటి బ్యాచ్ ఈ ఏడాది జూలై 29 నుంచి ఆరంభమవుతుంది. అర్హతలు, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఏప్రిల్ 30లోగా దరఖాస్తు చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు వెబ్‌సైట్: https://abcd-centre.org/masterprogram/

గ్రాడ్యుయేట్ ఫార్మసీ ఆప్టిట్యూడ్ టెస్ట్

న్యూఢిల్లీలోని నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్(ఎన్‌బీఈఎంఎస్)- 'గ్రాడ్యుయేట్ ఫార్మసీ ఆప్టిట్యూడ్ టెస్ట్(జీప్యాట్) 2024' నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఇందులో సాధించిన మెరిట్ ఆధారంగా అనుబంధ యూనివర్సిటీలు/కళాశాలలు/సంస్థల్లో ఎంఫార్మసీ, పీహెచ్‌డీ అడ్మిషన్స్ ఇస్తారు. అలాగే స్కాలర్‌షిప్‌లు కూడా అందిస్తారు.



అర్హత: ఇంటర్ తరవాత నాలుగేళ్ల బీఫార్మసీ డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. లేటరల్ ఎంట్రీ అభ్యర్థులు కూడా అర్హులే. ప్రస్తుతం చివరి సంవత్సర పరీక్షలు రాసేవారు కూడా అప్లయ్ చేసుకోవచ్చు. అడ్మిషన్స్ ప్రారంభమయ్యేనాటికి ఫలితాలు వచ్చి ఉండాలి. బీటెక్(ఫార్మాస్యూటికల్ అండ్ ఫైన్ కెమికల్ టెక్నాలజీ)/తత్సమాన కోర్సులు చేసిన అభ్యర్థులు దరఖాస్తుకు అనర్హులు.

జీప్యాట్ వివరాలు: ఈ పరీక్షని సీబీటీ విధానంలో నిర్వహిస్తారు. మొత్తం 125 ప్రశ్నలు అడుగుతారు. ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ అండ్ అలైడ్ సబ్జెక్ట్స్ నుంచి 38, ఫార్మాస్యూటిక్స్ అండ్ అలైడ్ సబ్జెక్ట్స్ నుంచి 38, ఫార్మకాగ్నసీ అండ్ అలైడ్ సబ్జెక్ట్స్ నుంచి 10, ఫార్మకాలజీ అండ్ అలైడ్ సబ్జెక్ట్స్ నుంచి 28, బీఫార్మసీ కోర్సుకు సంబంధించిన ఇతర సబ్జెక్ట్‌ల నుంచి 11 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు నాలుగు మార్కులు చొప్పున మొత్తం మార్కులు 500. ప్రశ్నలను ఆంగ్ల మాధ్యమంలో ఇస్తారు. తప్పుగా గుర్తించిన సమాధానానికి ఒక మార్కు కోత విధిస్తారు. పరీక్ష సమయం మూడు గంటలు.

ముఖ్య సమాచారం

- **పరీక్ష ఫీజు:** జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.3,500; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.2,500
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** మే 8
- **ఎడిట్ విండో ఓపెన్:** మే 11 నుంచి 14 వరకు
- **ప్రీ ఫైనల్ ఎడిట్ విండో ఓపెన్:** మే 21 నుంచి 23
- **ఫైనల్ ఎడిట్ విండో ఓపెన్:** మే 28 నుంచి 30 వరకు
- **డెమో టెస్ట్:** మే 27 నుంచి
- **అడ్మిట్ కార్డ్‌ల డౌన్‌లోడింగ్:** జూన్ 3 నుంచి
- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, గుంటూరు, కర్నూలు, నెల్లూరు, రాజమండ్రి, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం
- **జీప్యాట్ 2024 తేదీ:** జూన్ 8
- **ఫలితాలు విడుదల:** జూలై 8
- **వెబ్‌సైట్:** https://natboard.edu.in

ఎన్‌హెచ్‌పీసీలో అప్రెంటిస్‌లు

మొత్తం ఖాళీలు 57

మండి(హిమాచల్ ప్రదేశ్)లోని నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్... కింద పేర్కొన్న అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

1. ఐటీఐ అప్రెంటిస్: **39 ఖాళీలు**
2. డిప్లొమా అప్రెంటిస్: **13 ఖాళీలు**
3. గ్రాడ్యుయేట్ అప్రెంటిస్: **5 ఖాళీలు**

ట్రేడ్/విభాగం: ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, డ్రాఫ్ట్స్‌మెన్, సర్వేయర్, ప్లంబర్, సివిల్, సీఓపీఏ, ఎలక్ట్రికల్, జీఎన్ఎం, నర్సింగ్, హోటల్ మేనేజ్‌మెంట్, ఫార్మసిస్ట్.

అర్హత: సంబంధిత విభాగంలో ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ ఉత్తీర్ణత.

వయోపరిమితి: 18-30 సంవత్సరాల మధ్య ఉండాలి

శిక్షణ వ్యవధి: ఏడాది

ఎంపిక ప్రక్రియ: ఐటీఐ/డిప్లొమా/గ్రాడ్యుయేషన్ మార్కులు, ఇంటర్వ్యూ, డాక్యుమెంట్ వెరిఫికేషన్ తదితరాల ఆధారంగా

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 30

వెబ్‌సైట్: www.nhpcindia.com

ఐఐసీటీలో ప్రాజెక్ట్ స్టాఫ్

మొత్తం ఖాళీలు 42

హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్... ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ...తాత్కాలిక ప్రాతిపదికన కింద పేర్కొన్న ప్రాజెక్టు స్టాఫ్ భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

పోస్టుల వివరాలు

1. సీనియర్ ప్రాజెక్ట్ అసోసియేట్: **5 పోస్టులు**
2. ప్రాజెక్ట్ అసోసియేట్-1: **25 పోస్టులు**
3. ప్రాజెక్ట్ అసోసియేట్-2: **2 పోస్టులు**
4. ప్రాజెక్ట్ టెక్నికల్ సపోర్ట్-3: **1 పోస్టు**
5. రీసెర్చ్ అసోసియేట్: **2 పోస్టులు**
6. జూనియర్ రీసెర్చ్ ఫెలో: **4 పోస్టులు**
7. ప్రాజెక్ట్ అసిస్టెంట్: **3 పోస్టులు**


అర్హత: పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా, డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత. గేట్, నెట్ స్కోరుతో పాటు పని అనుభవం ఉండాలి.

ఇంటర్వ్యూ తేదీలు: 2024 మే 1, 2

ప్రదేశం: సీఎస్ఐఆర్-ఐఐసీటీ, హైదరాబాద్.

వెబ్‌సైట్: https://www.iict.res.in

హెచ్ఏఎల్‌లో అసిస్టెంట్ మేనేజర్లు



హైదరాబాద్‌లోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్...కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టుల వివరాలు

1. అసిస్టెంట్ ఇంజనీర్(ఎలక్ట్రానిక్స్): **3 పోస్టులు**
2. అసిస్టెంట్ ఇంజనీర్(మెకానికల్): **3 పోస్టులు**

అర్హత: సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పని అనుభవం ఉండాలి.

వయోపరిమితి: 35 సంవత్సరాలు మించకూడదు.

వేతనం: నెలకు రూ.30,000 - రూ.1,20,000

ఎంపిక విధానం: రాత పరీక్ష, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ దరఖాస్తులను ద మేనేజర్(హెచ్ఆర్) రిక్రూట్‌మెంట్, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, ఏవియానిక్స్ డివిజన్, బాలానగర్, హైదరాబాద్ చిరునామాకు పంపాలి.

ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: మే 8

వెబ్‌సైట్: www.hal-india.co.in/career

సీఎంఎస్ఎస్‌లో మేనేజర్లు

న్యూఢిల్లీలోని సెంట్రల్ మెడికల్ సర్వీసెస్ సొసైటీ.... ఒప్పంద ప్రాతిపదికన కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీలు: 15

పోస్టుల వివరాలు

1. అసిస్టెంట్ జనరల్ మేనేజర్: **5 పోస్టులు**
2. మేనేజర్: **8 పోస్టులు**
3. ఆఫీస్ అసిస్టెంట్: **1 పోస్టు**
4. వేర్‌హౌస్ మేనేజర్: **1 పోస్టు**

అర్హత: పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో ఎంబీఏ, ఐసీడబ్ల్యూఏఐ, సీఏ, ఎమ్మెస్సీ, బీకాం, బీఫార్మా, ఎంఫార్మా, బీఈ, బీటెక్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

వయోపరిమితి: అసిస్టెంట్ జనరల్ మేనేజర్, వేర్‌హౌస్ మేనేజర్ పోస్టులకు 45 ఏళ్లు; మేనేజర్ ఆఫీస్ అసిస్టెంట్ పోస్టులకు 40 ఏళ్లు మించకూడదు.

వేతనం: నెలకు రూ.1,00,000 అసిస్టెంట్ మేనేజర్ పోస్టుకు, రూ.50,000 మేనేజర్, వేర్‌హౌస్ పోస్టులకు రూ.30,000 ఆఫీస్ అసిస్టెంట్ పోస్టుకు.

దరఖాస్తుకు చివరి తేదీ: మే 20

వెబ్‌సైట్: https://cmss.gov.in/